HISTORY

(WORLD HISTORY)

T/M

UPSC CSE MAINS

VOLUME-I

NOTES OF

PALLAVI AKURATHI, IAS

AIR-55 (CSE-2008)

రేపటి విజేతలందరికీ శుభాకాంక్షలతో...

ఏ విజయాన్నైనా చాలా మంది కలిసికట్టుగా ప్రయత్నించినప్పుడే సాధించడం వీలవుతుంది. నేను కూడా ఐ.ఏ.ఎస్. సాధించడానికి మా అమ్మ నాన్నలు (శ్రీమతి ఆకురాతి భోగేశ్వరి, డా॥ ఆకురాతి కోదండరామయ్య) ఎంతగానో తోడ్పడ్డారు వారి కృషితో నా కృషిని కలుపుకుని ఈ విజంయ సాధించాను. - **ఆకురాతి పల్లవి**

గత 8 సంవత్సరాల నుంచి ఎనలేని కృషితో పట్టుదలతో శ్రమించి ఇంగ్లీష్‌లో ఉన్న ఎన్నో పుస్తకాలను చదివి తనదైన శైలిలో తెలుగులోకి తర్జుమా చేసి తెలుగులోనే సివిల్స్ వ్రాసి విజయకేతనం ఎగురవేసిన **ఆకురాతి పల్లవి** ఎంతో కష్టపడి తయారు చేసి సంపాదించిన జ్ఞానాన్ని ఆమె వరకే పరిమితం కాకుండా మెటీరియల్ ద్వారా అందరికీ అందుబాటులోకి తెచ్చినందుకు వారికి కృతజ్ఞతలు.

అనువాదం చేసేటప్పుడు చాలా సమస్యలు ఎదురవుతాయి. ఎందుకంటే ఒక భాషా నిర్మాణం మరో భాషా నిర్మాణంతో పూర్తిగా సరిపోదు. అటువంటి ఎన్నో సమస్యలను ఎదుర్కొని ఇంగ్లీషు నుండి తెలుగులోకి అతి సులభ పద్ధతిలో తర్జుమా చేసి ఆ మెటీరియల్‌ను తెలుగు మీడియం విద్యార్థులకు అందుబాటులోకి తేవాలనే నా కోరికను మన్నించినందుకు నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు.

ప్రతి మనిషిలో అనంతమైన శక్తి దాగి ఉంటుంది. దానిని వినియోగంలోకి తెచ్చుకోవడంలోనే మనిషి విజయం ఆధారపడి ఉంటుంది. ఆ శక్తిని ఎవరైతే పూర్తిగా సద్వినియోగం చేసుకోగలుగుతారో వారే ఆకాశమే హద్దుగా విజయాలవైపు అడుగులు వేయగల్గుతారు.

అసహనంతో జరిగే ప్రయోజనమేమీ లేదు. ఓర్పువహించండి. విజయం మిమ్మల్ని తప్పక వరిస్తుంది. కావున మీ లక్ష్యానికి తగ్గట్టుగా పట్టుదలతో నిరంతరం శ్రమించండి. విజయం మీదే !

మంచి స్నేహితునిలా ఈ మెటీరియల్ ఎందరి మనసుల్లో తట్టి లేపి విజయపథం వైపు నడిపిస్తుందని ఆశిస్తున్నాను.

గమనిక: గత 8 సంవత్సరాల నుండి ఎంతో శ్రమ పడి తయారుచేసుకోబడ్డ ఈ మెటీరియల్‌ను అందరికీ అందుబాటులోకి తేవాలనే సంకల్పంతో ఉచితంగా ఈ మెటీరియల్‌ను **శ్రీనివాస జిరాక్స్ సెంటర్**లో ఇవ్వడం జరిగింది. కేవలం జిరాక్స్‌కైన మొత్తమునే చెల్లించి ఈ మెటీరియల్ పొందవచ్చు.

మీ ఉన్నతిని ఆశిస్తూ....

ఎ. మధుసూదన్ రెడ్డి, Civil Aspirant

Books that I referred to prepare this material

WORLD HISTORY

1. Normal Lowe***
2. Mukherjee
3. IGNOU
4. Brilliant Material
5. Gopal Reddy
6. Krishna Reddy
7. Ambedkar
8. Y.D. Mishra
9. News Papers for Globalization & evolution of USA as world power
10. Vikram Guides
11. Hazen Hazen
12. Hyes
13. Telugu Academy M.A. Books
14. Telugu Academy B.A. Books

"WORLD HISTORY"

పల్లవి. కోమటిరెడ్డి

VOL - (1)

No need to read

S.No.	Topic	Page no:
12.	విప్లవానంతరం బోల్షివిక్‌లు ఎదుర్కొన్న సమస్యలు - వారు విజయం సాధించిన తీరు కారణాలు	135
13.	యుద్ధ కమ్యూనిజం	145
14.	నూతన ఆర్థిక విధానము	153
15.	లెనిన్ - సామ్యవాద పిత. విప్లవ సారథి, రష్యా నిర్మాత	163
1		

chapter - 17

Imperialism and colonialism

Q.1. why is the period from 1842-1900 considered as half a century of humiliations in the history of china? what was the reaction of china?

CSE 1995 or divided into spheres of influence by foreign powers, china in the 19th century presented a sorry spectacle. How did china react to it?

జ: క్రీ.శ. 1842-1900 మధ్యకాలంలో చైనా చరిత్రలో దీనిని చరిత్రలో అర్ధ శతాబ్దపు అవమానాల కాలంగా.

చైనాతో పెట్టుబడిదారీ సంబంధం ఏర్పరచుకున్న పాశ్చాత్యదేశం బ్రిటన్. చైనా అసహకారంతో ఏకపక్షంగా చేస్తున్న బ్రిటన్ చైనాలో నల్లమందు వాణిజ్యం విపరీతంగా చేసింది. దీని ఫలితంగా వెండిని లోపలి వాణిజ్యంలో చైనాలో వెండి నిల్వలు తగ్గిపోయి ఆర్థిక సంక్షోభానికి దారి తీయడమే కాక, నల్లమందు వల్ల ప్రజల ఆరోగ్యం క్షీణించి నైతిక పతనావస్థ చెందారు. దీనితో కలత చెందిన చైనా నల్లమందు వ్యాపారాన్ని అణచివేయాలని ప్రయత్నించింది. ఇది ఇంగ్లాండుతో మొదటి నల్లమందు యుద్ధానికి (1840-42) దారితీసింది. ఈ యుద్ధంలో చైనా ఓడిపోవడంతో ఇంగ్లాండుతో "నాన్కింగ్ ఒప్పందాన్ని (1842) కుదుర్చుకుంది. అత్యంత అవమానకరమైన ఈ ఒప్పందం ప్రకారం చైనా హాంకాంగ్ ద్వీపాన్ని బ్రిటన్‌కు వదులుకోవడంతో పాటు ఇంగ్లాండ్ వాణిజ్యానికి, వ్యాపారులకు కాంటన్, ఫూచౌ, నింగ్‌పో, షాంఘై, అమోయ్ అనే ఐదు రేవులను తెరిచింది. (వీటిని ఒప్పంద రేవులంటారు) ఇటువంటి ప్రత్యేక హక్కులు, నిర్బంధాలు లేకుండా బ్రిటీష్ వారు వాణిజ్యం సాగించే వీలును పొందినట్లు 'కోహాంగ్'

పెరుగుతూ గల చైనా వర్తకుల సాంప్రదాయకంగా
వస్తున్న గుత్తాధిపత్యాన్ని రద్దు చేశారు. చైనాను
బలవంతంగా చూపి మిలియం మీద 21 మిలియన్ డాలర్ల
నష్టపరిహారం ~~చెల్లించవలసి~~ విధించారు.

1843 లో ఇంగ్లాండుతో ~~[illegible]~~ 'బోగ్ ఒప్పందం'
అని పిలువబడే మరో ఒప్పందం చైనా కుదుర్చుకోవలసి
వచ్చింది. దీని కింద బ్రిటన్‌కు అసమాన హక్కులు
లభించాయి. వాణిజ్యంలో అత్యంత ప్రధాన దేశం
హోదా బ్రిటన్‌కు లభించింది. చైనాలో [illegible]
[illegible] హక్కు (Extra territorial rights) కల్పించ
బడింది. బ్రిటిష్ వారిపై క్రిమినల్ కేసులకు చైనా
చట్టాలు వర్తించకుండా ~~ఏ~~ హక్కులు కల్పించారు.
ఇదేవిధంగా అమెరికాను, ఇతర యూరోపియన్ దేశాలైన
ఫ్రాన్స్, బెల్జియం, నార్వే, స్వీడన్, పోర్చుగల్ లతోను
కూడా చైనా ఇటువంటి ఒప్పందాలు కుదుర్చుకొని
ఈ ఒప్పందాలు చైనా సార్వభౌమత్వాన్ని బాగా దెబ్బతీశాయి.
ఇటువంటి రాయితీలు ఇవ్వవలసి వచ్చింది* చైనా
యొక్క ఈ బలహీనతలను ఆసరా చేసుకొని పాశ్చాత్య
దేశాలు ఇంకా లాభదాయకమైన రాయితీలను డిమాండు (demand) చేయ
ఆరంభించాయి. ఈ విధంగా పాశ్చాత్య దేశాలు
చైనా ఆర్థిక వనరులపై పూర్తి ~~[illegible]~~ సంకెళ్లు
విధించారు. ~~[illegible]~~ [illegible]
కూడా [illegible] చైనా యొక్క
దేశ రాజకీయాలలో కూడా ప్రమేయం కల్పించుకొన్నారు.
చైనా ప్రజలందరూ ఈ విదేశీ జోక్యాలపాలనను వ్యతిరేకిస్తూ
వచ్చింది. ఈ విరుద్ధ వైఖరులు ప్రతీకార చర్యలకు
దారితీశాయి - 1856 లో బ్రిటన్ పతాకం ఎగరవేసుకొని
వెళ్తున్న చైనా నౌకలో ~~[illegible]~~ సిబ్బందిని కాంటన్
అధికారులు అరెస్టు చేసినందున కారణం పై, బ్రిటన్

శిబిరంలో పెట్టింది. బ్రిటన్ తన బలాల ప్రయోగాన్ని చైనా ప్రతిఘటించటాన్ని నెపంతో రెండవ నల్లమందు యుద్ధం (1857-58) చేసింది. ~~ఈ యుద్ధం లో చైనా ఓడించబడింది~~. ఫ్రెంచి కాథలిక్ మిషనరీ ~~1856-57~~ ఒకరు (1856-57) లో కాన్టన్ శివారులో హత్యగావించబడటం తో ఫ్రాన్స్ సామ్రాజ్యం తో బ్రిటన్ తో చేతులు కలిపి రణరంగంలోకి దిగింది.

భూమిపైనా, సముద్రంలో కూడా బ్రిటన్, ఫ్రాన్సుల సైనిక విజయాలు కారణంగా చైనా గత్యంతరం లేక 1858 లో సంధికి వచ్చింది. ఈ స్థితిని అదనుగా చేసుకొని ఇతర యూరోపియన్ దేశాలు బ్రిటిష్, ఫ్రెంచి వారికిస్తున్న రాయితీలు తమకూ ఇవ్వాలని పట్టుదలగా ఒత్తిడి తెచ్చాయి. 1858 లో చైనా బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికా, రష్యాలతో నాలుగు వేర్వేరు ఒప్పందాలను కుదుర్చుకుంది. వీటిని టియన్‌సిన్ ఒప్పందాలు అంటారు. వీటిలో బ్రిటన్ తో కుదుర్చుకున్న ఒప్పందం ముఖ్యమైనది. దీని ప్రకారం (1) చైనా అదనంగా మరో 10 రేవులు తెరవడానికి అంగీకరించింది (2) పెకింగ్ స్థానంలో బ్రిటిష్ రెసిడెంట్ మంత్రిని నియమించే హక్కు బ్రిటన్ సాధించుకుంది. 3) చైనాలో క్రైస్తవ మతానికి సమానం శాసనబద్ధమైంది 4) టారిఫ్ సుంకాల లో విదేశీ ప్రయోజనాల పరిరక్షణను విధి కల్పించారు. ఇది చైనా సార్వభౌమత్వాన్ని దెబ్బతీసిన సంఘటన. చైనాకి తన స్వంత ఆర్థిక వ్యవహారాలు తన నియంత్రణలో లేకుండా పోయాయి. 5) విదేశీ నౌకలు ఏ రేవుకైనా చేరవచ్చు. లంగరు వేయవచ్చు 6) నల్లమందు వ్యాపారాన్ని చట్టబద్ధం చేయడానికి చైనాను బలవంతంగా ఒప్పించారు. అయితే ఒప్పందంలోని నిబంధనలు అమలు చేయటానికి చైనా నిరాకరించటంతో ఆంగ్లో ఫ్రెంచ్ సేనలు మళ్ళీ దాడులు సాగించి రాజధాని పెకింగ్‌ను ఆక్రమించుకోవడంతో 1860 లో పెకింగ్ సంధి షరతులకు చైనా ఒప్పుకోక

తప్పలేదు. చైనా అంతర్భాగంలోని నదుల్లో ప్రయాణించే హక్కులు యూరోపియన్లకు చైనా కల్పించగానే దేశం మొత్తంపై ~~వారికి~~ వారికి పట్టు ఏర్పడింది. పెకింగ్ ఒప్పందం ప్రకారం విదేశీయులతో సంబంధాలు కొనసాగిస్తూ, వారి స్వదేశీ అధికార్లతో సమానంగా పరిగణించటానికి చైనాను ఒప్పించారు.

1861 నాటికి చైనా పాశ్చాత్యదేశాల ముందు మోకరిల్లినట్టయింది. ఐరోపా వర్తకుల చొరవతో స్వార్థ వర్తక వ్యాపారాల ఆధ్వర్యంలో ఒక సైన్యం ఏర్పాటు చేయబడింది. ఈ సైన్యం చైనా ~~సైన్య~~ సైన్యంతో సహకరిస్తూ తాయిపింగ్ తిరుగుబాటును అణచివేయటానికి సహకరించింది. 1873 లో చైనా చక్రవర్తి విదేశీ రాయబారులను కలుసుకున్నారు. 1877 లో లండన్‌కు మొదటి దౌత్యవేత్త పంపబడ్డాడు. 1878 నాటికి ఐరోపాలోని ముఖ్యదేశాల రాజధానులకు చైనా ప్రతినిధులు పంపబడ్డారు.

1860 తర్వాత పాశ్చాత్యదేశాలు, జపాన్ లాభం, రాజకీయ ప్రాబల్యాలకై సామ్రాజ్యవాదాన్ని ఆరంభించాయి. అవి చైనా యొక్క సమగ్రతను గౌరవించనప్పటికీ, పెకింగ్ సార్వభౌమత్వాన్ని అంగీకరించినా చైనా వెలుపలి భాగాలను కొన్ని గెలుపుల (విజయాల) ద్వారా వశపరచుకొని పంచుకున్నాయి.

ఇంగ్లాండ్ ప్రతినిధి హార్ట్ "ఛెఫూ ఒప్పందా"నికి (1976) దారితీసి, దాని ద్వారా ఇంగ్లాండు చైనా నుండి అనేక ప్రత్యేక హక్కులను పొందగలిగింది. చైనా లికిన్ (దేశంలోపల రవాణాపై విధించే సుంకం) రద్దు (విదేశీయులకు లోబడి) చేయటానికి అంగీకరించింది. 'యాంగ్సీ నది'పై మరో నాలుగు రేవులను తెరవటానికి ఆరు కాలింగ్ స్టేషన్లు (calling stations) ఏర్పాటుకు

అంగీకరించింది. యాంగ్ సీ నది పై తన ఆధిపత్య ప్రాబల్యాన్ని స్థిరపరుచుకోవడం బ్రిటన్ పొందిన అతి గొప్ప విజయం.

రష్యా పసిఫిక్ వైపు విస్తరించసాగింది, అమూర్ నది తూర్పు పెద్ద భూభాగాన్ని పొందింది, సాగర తీరము ని పసిఫిక్ తీరం వెంబడి పొందింది. ఈ తీరంపై ని రష్యా వ్లాడివోస్టాక్ (conqueror of the East) ని నిర్మించింది. జపాన్ తో పోరాడి సఖాలిన్ ను కలుపుకొంది. మధ్య ఆసియాలోని ఇలీ (Ili) నది మైదానాలను (కాష్గర్ తలంపిలు) ఆక్రమించుకొంది.

ఫ్రాన్స్ టాంకిన్, అన్నాము లపై తన ఆధిపత్యాన్ని నెలకొల్పింది. బ్రిటన్ బర్మా పై యుద్ధం చేసి బర్మా, సిక్కింలను ఆక్రమించుకొంది. 1881 నుండి జపాన్ చైనాను కించపరచడం ప్రారంభించింది. కొరియాలో చైనా ఆధిపత్యాన్ని జపాన్ సవాలు చేయటంతో చైనా-జపాన్ యుద్ధం (1894-95) జరిగింది. జపాన్ భూ భాగాలపైనా, సముద్రం పైనా చేరుగలిగిన విజయాలు సాధించటంతో, తక్షణంగా చైనా 'షిమనోసెకి' ఒప్పందాన్ని అంగీకరించక తప్పలేదు. జపాన్ ఫార్మోసా, పెస్కడోర్స్ (pescadores), లియావో-టుంగ్ ద్వీపకల్పాన్ని పొందింది. అయితే ఐరోపా రాజ్యాలు కలుగజేసుకొని కారణంగా లియావో-టుంగ్ ద్వీపకల్పాన్ని వదులుకోవలసి వచ్చినది. పాశ్చాత్య దేశాల వలె జపానుకు కూడ వర్తక రాయితీలు కల్పించబడ్డాయి. జపానుకు నాలుగు రేవులు వాణిజ్యం కోసం తెరవబడ్డాయి. జపాన్ కు యుద్ధం నిమిత్తం నష్టపరిహారం చెల్లించుటకు కూడ చైనా అంగీకరించింది. జపాన్ యుద్ధం చైనా ఔన్నత్యాన్ని, ఆత్మగౌరవాన్ని ఘోరంగా భంగపరిచింది. ఈ చైనా-జపాను యుద్ధం చైనా బలహీనతను బాగా బహిర్గతం చేసింది. చైనాను విభజించాలనే

ఆలోచన ఈ యుద్ధం తరువాత బలపడిందని చెప్పవచ్చు. ఇతర రాయితీలకు, బాడుగ పాలనాపరమైన ప్రాంతాలను (leased territories), పలుకుబడి ప్రాంతాలను (spheres of influence) పోటీ ఏర్పడింది. పెకింగ్ ప్రభుత్వము జపానుకు నష్టపరిహారము చెల్లించుటకు మొదట తాత్కాలికంగా ఋణాల అప్పు కోసం అర్రులు చాచ వలసివచ్చింది. నష్టపరిహారం మొదటి విడత అప్పుగా 1895 లో ఫ్రాన్సు, రష్యా కలిసి ఋణ సహాయం చేశాయి. 1896 లో జర్మనీ, బ్రిటన్ వారలు కలిసి రెండవ విడత కోసం అప్పు చైనాకు ఇచ్చారు. దీనిలో అంతర్జాతీయంగా ప్రభావాలు చైనా తన ఆర్థికంగా మడుల పెట్టి దాన్ని నియంత్రించే విధానానికి తెర లేపబడింది.

ఫ్రాన్స్ టాంకిన్, చైనాల మధ్య గల ప్రాంతం పై ఆర్థికంగా ఆధిపత్యం పొందింది. యున్నాన్ మొదలైన ప్రాంతాలలో గనుల త్రవ్వకాలకు, కొత్త రోడ్లు వేయటానికి, అన్నమ్ రైలుమార్గాలు చైనాకు పొడిగించటానికి అవకాశం పొందింది. 1896 లో ఇటువంటి ప్రత్యేక సౌకర్యాలను రష్యా మంచూరియాలో పొందింది. ఇంతేకాక ట్రాన్స్-సైబీరియన్ రైలు మార్గమును మంచూరియా గుండా వ్లాడివోస్టక్ (Vladivostok) వరకు పొడిగించుటకు, గనుల త్రవ్వకాలకు మరియు ఇతర రాయితీలను (ఆర్థర్ పోర్టు, కియావో-చౌ ను యుద్ధ సమయంలో స్థావరంగా వాడుటకు) పొందింది.

1897 లో జరిగిన ఇద్దరు జర్మనీ కేథలిక్ మిషనరీల హత్యను సాకుగా తీసుకొని జర్మనీ కియావో-చౌ ను ఆక్రమించింది. దీని ఫలితంగా జరిగిన ఒప్పందంలో చైనా, జర్మనీకి కియావో-చౌ ను

99 సంవత్సరాలకు లీజునకు ఇచ్చింది. ఈ లీజున (7)
కిచ్చిన ప్రదేశంలో జర్మనీ ప్రాబల్యం, ఆధిపత్యం కలిగి ఉంటుంది.
దానికి బయట 50 కి.మీ. దూరం వరకు ఉండే తటస్థ
ప్రాంతం [illegible] లో జర్మనీ సేనలు స్వేచ్ఛగా
సంచరించేందుకు అవకాశం ఇవ్వబడింది. షాన్‌టుంగ్
లో రైల్వేలను రాయితీలు కల్పించబడ్డాయి. ఈ
విధంగా జర్మనీ కివ్వబడిన అపారమైన అధికారాలు
చైనా సమగ్రత, సార్వభౌమత్వాలపై గొడ్డలిపెట్టు అని
చెప్పవచ్చు.

ఇతర దేశాలు కూడా ఇటువంటి రాయితీలకు పోటీ
పడి చైనాపై ఒత్తిడి తెచ్చాయి. రష్యా 1897 లో
ఆర్థర్ పోర్టును, Talienwan టాలీన్వాన్‌ను ముట్టడించి
వాటిని చైనా నుంచి లీజుకు తీసుకుంది. ఫ్రాన్స్
క్వాంగ్-చౌ వాన్‌ను లీజుకి, టోన్కిన్ నుండి
యున్నాన్-ఫు వరకు రైలుమార్గం నిర్మించేందుకు
హక్కు డిమాండ్ చేసింది. చైనా ప్రభుత్వం దీని
అధికారిగా ఒక ఫ్రెంచ్ ప్రతినిధి నియమించ
బడ్డాడు. బ్రిటన్ తన బర్మా సరిహద్దులను ~~లో~~
పెంపుదలను ~~పొందగలిగింది~~; హాంకాంగ్ ప్రాంతపు
పొడిగింపును పొందగలిగింది. వీ-హై-వీ ని
లీజుకి పొందింది. ఒక ఆంగ్లేయుడు ~~ఇన్స్పెక్టర్~~
~~జనరల్ ఆఫ్~~ మారిటైమ్ కస్టమ్స్ ఇన్స్పెక్టర్ జనరల్‌గా
నియమించబడ్డాడు. పాశ్చాత్య దేశాలు చైనా
నుంచి, తన దేశంలోని కొన్ని భాగాలను ఏ ఇతర విదేశీ
శక్తులకు పరాధీనం చేయనని హామీని
పొందాయి. ఈ విధంగా చైనా టోన్కిన్ సరిహద్దులుగా
ఉన్న ప్రాంతాలను ఏ ఇతర దేశానికి పరాధీనం
చేయనని హామీ ఇచ్చింది. అట్లాగే బ్రిటన్‌కు
యాంగ్-సే (Yangtze) లోయలోని ఏ ప్రాంతాన్నీ
ఏ ఇతర దేశానికి పరాధీనం చేయనని హామీ

ఇచ్చింది. ఈ విధంగా చైనా సామ్రాజ్యం లో కొన్ని ప్రాంతాలను పెట్టుబడిదేశాలు తమ (ప్రాబల్య ప్రాంతాలు (spheres of influence) గా చేసుకున్నాయి. (ఈ విధంగా ఫ్రాన్స్ హైనాన్, టాంకిన్ సరిహద్దుగా ఉన్న ప్రాంతాన్ని తన ప్రాబల్యం లోకి తీసుకోగా, బ్రిటన్ యాంగ్జీ లోయను, జపాన్ ఫుకీన్‌ను, జర్మనీ షాన్‌టుంగ్‌ను, రష్యా మంచూరియాను, మంగోలియా మరియు చైనీస్ టర్కిస్తాన్‌ను తమ ప్రాబల్యంలోకి తెచ్చుకున్నాయి.)

రైల్వేనిర్మాణానికి ఆర్థిక సహాయం అందించిన విదేశాలు ఎక్కువ లాభాలు పొందాయి. ఈ రైల్వే నిర్మాణం ద్వారా పెట్టుబడిదేశాలు, జపాన్ లాంటి చైనాలో ఆధిపత్యంతో పాటు ప్రాబల్య ప్రాంతాలు సాధించగలిగాయి. విదేశాలు ఈ ప్రాబల్య ప్రాంతాల విభజన చేసిన ఒప్పందాల్లో అనుమతులు, వ్యాపారంపై ఆదాయ అధికారం, ఇచ్చిన భూభాగం లోపలి వరకు రైలు మార్గాలు నడిపేందుకు, రైల్వే మండలాల పైన నిర్వహణ బాధ్యతల సంబంధిత విధానాలను (ప్రకటించి పూర్తి రూపంలో ఉన్నాయి. యూరప్ విదేశాల పెత్తనం లభించిన రైలు మార్గాలలో కొన్ని మంచూరియాలోని రష్యన్, జపనీస్ రైల్వే విభాగాలు కాగా మరికొన్ని షాంటుంగ్ ప్రాంతంలోని జర్మన్ రైల్వే. మిగిలినవి యున్నాన్, క్వాంగ్సీలలోని ఫ్రెంచి రైల్వే వ్యవస్థలు. వాటిని నిర్మించినది, కొంతకాలం పాటు నిర్వహించినది విదేశీ యజమానులే తప్ప, చైనా ప్రభుత్వ యజమానులు ఏమాత్రం కాదు.

([illegible] "సంక్షిప్త చరిత్ర" పే. 162.)

ఈ విధంగా ఆర్థిక, మిలటరీ, రాజకీయ పరమైన ఆధిపత్యం కొరకు చైనాలో రైల్వేలను నిర్మించి. ప్రముఖంగా చేయటం వలన అంతర్యుద్ధంగా గొప్ప పోటీ ఏర్పడింది. అమెరికా మొదటి నుండీ చైనాలో తన సంబంధాలను వర్తక వాణిజ్యాలకే పరిమితం చేసింది. అయితే ప్రాబల్య ప్రాంతాలుగా చైనాలో విభజన జరుగుతుందని ఐరోపా రాజ్యాలను [illegible] భావించిన U.S.A. [illegible] వాణిజ్యానికి తెరచిన ద్వారం (open door) సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది. వర్తకంలో అన్ని దేశాలకు సమాన అవకాశాలు, ఒకే రకమైన సుంకాలు, హార్బరు పన్నులు ఉండాలని పాశ్చాత్య దేశాలకు ఉద్బోధించింది. దీనికి చైనాలో [illegible] తెలియజేసింది పాశ్చాత్య దేశాలు కాని చైనా దేశం కాదు. ఒక విధంగా ఇది అంతర్జాతీయ సహకారానికి ఇంకొక విధంగా చైనా సమగ్రత పరిరక్షణకు పిలుపు. అన్ని దేశాలు U.S.A. ప్రతిపాదించిన తెరచిన తలుపు (open door) సిద్ధాంతాన్ని ఆమోదించాయి. ఈ విధంగా చైనా విదేశాల మధ్య విభజింపబడకుండా ఉండేది మొదట్లో అనుమానం నిజంకాకుండా పోయింది.

చైనా ప్రతిస్పందన: ఈ విధంగా 19వ శతాబ్ది ఉత్తరార్థంలో వచ్చిన అపజయాలు, అవమానాలను గుర్తించిన చైనా మధ్యయుగాల నాటి అహంకార ధోరణి [illegible] పరిస్థితుల నుంచి ఆత్మావలోకనం చేసుకుని పునర్నిర్మాణ స్ఫూర్తి పొందింది. చైనా వారు మెల్లగా క్రమంగా అనేక రంగాలలో పాశ్చాత్య పద్ధతులను అనుసరించసాగారు.

(చూడు: [illegible] "సంస్కృతి [illegible]" పే. 163.)

ముఖ్యంగా సైన్యం. తరువాత ఆర్థిక రంగం, ఆ తరువాత సామాజిక క్షేత్రాలు, చివరకు రాజకీయ రంగంలో పాశ్చాత్య నమూనా వ్యవస్థలను చైనా అనుసరించింది.

రెండో నల్లమందు యుద్ధంలో పరాజయం సంభవించిన నుండి చూడగల కొందరు చైనీస్ మేధావులు తమ సంప్రదాయిక విలువలను, విధానాలను పునః సమీక్షించుకున్నారు. స్వీయ శక్తిని పెంచుకునే ఉద్యమంగా దీనిని పిలిచారు. ఇది 1860లో ప్రారంభం చేయబడింది. అయితే ఈ స్వీయశక్తిని పెంపొందించే ఉద్యమం విఫలమైనది. ఎందుకంటే దీని పునాది గత వైభవ పునరుద్ధరణ అనే భ్రమ తప్ప మరేమీ కాదు.

1895లో జపాన్ చేతిలో చైనా ఓడిన తరువాత, చైనాలో నూతన సంస్కరణ వాదులు మద్దతు సంపాదించ గలిగారు. కాంగ్-సి పశ్చిమ ప్రభావంలో ఉన్న చక్రవర్తి కువాంగ్‌సును తమవైపు తిప్పుకున్నారు. 1898లో చక్రవర్తి 'వంద రోజుల సంస్కరణలు' అని పిలిచే అనేక సంస్కరణలను వరుసగా ప్రకటించారు. అనేక నిరుపయోగమైన సంస్థలను రద్దు చేయడం, ప్రాంతీయ పాలనను పెకింగ్ పాలనలో మరింతగా కేంద్రీకృతం చేయడం, యూరోపియన్ విద్యా వ్యవస్థ మూలాలతో అనేక పాఠశాలలు తెరవడం, పశ్చిమ తరహా ఉత్పత్తి పద్ధతులను ప్రోత్సహించడం, పశ్చిమ దేశాల పద్ధతిలో జాతీయ సైన్యాన్ని అభివృద్ధి చేయడం లక్ష్యంగా ప్రకటించారు. కానీ ఈ సంస్కరణలన్నీ ఆచరణలో రూపుదిద్దుకోకుండా కాగితానికే పరిమితమయ్యాయి. సైన్యం మద్దతుతో పశ్చిమ వ్యతిరేకి ఈ చక్రవర్తిని పదవి నుంచి దించేసి తానే సామ్రాజ్ఞిగా ప్రకటించుకొంది.

అన్ని సంస్కరణ ఉద్యమాలను రద్దు చేసింది. (11)
సంస్కరణ సారధులను ఉరి తీసింది.

19వ శతాబ్దపు చివరికి, పాశ్చాత్య దేశాల ప్రాబల్యం లో పసిగట్టిన చైనీయులు మాంచూ పాలనని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. వారిని విదేశాల నుండి వచ్చిన వారిలాగా భావించారు. మంచూ వంశం యొక్క అసమర్థత, అవినీతి పాలనవల్లనే విదేశానికి ఈ పరిస్థితి దాపురించిందని తెలుసుకున్నారు. దాని వల్ల విపరీతమైన తిరుగుబాటు ధోరణి వ్యక్తమైంది. ఎందుకంటే ~~17వ శతాబ్దంలో~~ మంచూ వంశస్థులు కూడ విదేశీయులే. 17వ శతాబ్దంలో చైనాను జయించి పాలించడం మొదలుపెట్టారు. మంచూ వంశస్థులకు [illegible] సామ్రాజ్యం, మాంచూ పాలన పట్ల చైనావారి కసి విదేశీయులను వ్యతిరేకించు ఆగ్రహంగా మారి, వ్యతిరేకంగా ఉన్న ఉద్యమానికి నాయకత్వం వహించింది. అయితే, కొన్ని రహస్య తీవ్రవాద సమాజాలు ఏర్పడ్డాయి. వాటిలో ముఖ్యమైన ~~(Society of Big Sword)~~ ఇ-హో-టువాన్ (సామరస్య పిడికిళ్ళు) ఇ-హో-టు సమాజం వారినే బాక్సర్లు అని పిలుస్తారు. ఈ తీవ్రవాద సమాజాల కారణంగా విదేశీ వ్యతిరేక ఉద్యమం తీవ్రతరమైనది. ఈ విదేశీయుల వ్యతిరేక ఉద్యమం, బాక్సర్ల కారణంగా బాక్సర్ల ఉద్యమం అని పిలువబడింది * బాక్సర్లు విదేశీయులపై దాడులు ప్రారంభించారు. 1900 సంవత్సరం నాటికి అనేకమంది క్రైస్తవ మత...

పాశ్చాత్యులను బలపరిచే చైనీయులనుగూడ విడిచిపెట్టలేదు
విదేశీయులను ఉత్తర చైనాలో చంపేశారు. ఈ
~~మంచూ ప్రభువు రాజధానిలో~~ అల్లరిమూకలది పైచేయి
అయింది. మంచూ ప్రభువు కోరగా బలగాలు
తిరుగుబాటును అణచివేయడం మొదలవగానే
బాక్సర్లు అందరూ విదేశీయులపై యుద్ధం ప్రకటించి,
పెకింగ్‌లోని అన్ని విదేశీ దౌత్యకార్యాలయాలను
ముట్టడించారు.

కొద్ది నెలలకే అంతర్జాతీయ సైన్యాలు
ముట్టడిని ఛేదించాయి. దౌత్య కార్యాలయాలను
విముక్తం చేశాయి. ~~రాజస్థానం~~ బాక్సర్లను అణచివేశాయి.
రాజస్థానం వారు రాజధాని విడిచి పరారయ్యారు.
విదేశాలు నష్టపరిహారంతో చైనా చేత అవమాన
కరమైన షరతులతో ఒప్పందం చేయించాయి.

వందరోజుల సంస్కరణలు, బాక్సర్ ఉద్యమం
ప్రభుత్వాల పాలనపంలో అధికారం ద్వారా చైనాను
సంస్కరించాలని జరిగే ప్రయత్నాలు వ్యర్థమని
నిరూపితమైనది. సమాజం అట్టడుగు నుండి విప్లవం
తీసుకురావడమే ప్రత్యామ్నాయమని స్పష్టమైంది. 1911లో
అది సంభవించింది. ఈ విప్లవంలో మంచూ రాజవంశం
గద్దె దిగి, దాని స్థానంలో రిపబ్లిక్ అధికారంలోకి
వచ్చింది.

భాస్కరస్వామి — విప్లవం [illegible] పే. 427.

The New Imperialism.

Q. Factors that led to the growth of Imperialism

జ: క్రీ.శ. 1870 నుండి 1914 మధ్య కాలంలో విస్తృతంగా జరుగుతూ వచ్చిన నూతన సామ్రాజ్యవాదానికి ముఖ్యమైన కారణాలు.

1. నూతన ఆర్థిక వత్తిడులు: J.A. హాబ్సన్ (Hobson), లెనిన్ మొదలగువారు, నూతన సామ్రాజ్యవాదం నకు పశ్చిమ, మధ్య యూరప్ నందలి పారిశ్రామికంగా బాగా అభివృద్ధి చెందిన దేశాలలోని నూతన ఆర్థిక వత్తిడులే ముఖ్యకారణమని అభిప్రాయపడినారు. సంపద పంపిణీలో అసమానతల వల్ల ఆ దేశాలలో కొంతమంది వ్యక్తుల వద్ద పెద్దమొత్తాలలో పెట్టుబడి పెట్టేందుకు ధనం పోగుపడి ఉంది. కనుక వారు పెట్టుబడి పెట్టుటానికి నూతన మార్గాలను అన్వేషించసాగారు. 19వ శతాబ్ది చివరలో ఐరోపా నూతన వలసరాజ్యాలు ఏర్పాటు చేసుకోవటానికి, ఆకర్షణీయమైన, భద్రతగల సమగ్రాంతర పెట్టుబడి అవకాశం ముఖ్యకారణమని విశ్వసించారు. లెనిన్ సామ్రాజ్యవాదం పెట్టుబడిదారీ విధాన ముఖ్య

(ప్రపంచ చరిత్ర Set 11 p 12,13 ల నుండి.)

అత్యున్నతస్థాయి అని లెనిన్ వర్ణించాడు.
అయితే సామ్రాజ్యవాదమును దీని సిద్ధాంతంగా చెప్పటానికి వివరంగా పరిగణించలేము. ఎందుకంటే ~~వాణిజ్యమునకు~~ పెట్టుబడిధనం గుట్టలుగా పోగు పడని రోజులలో 15, 16 శతాబ్దాలలోనే ఈ సామ్రాజ్యవాదము ప్రపంచంలో చోటుచేసుకున్నది. పెట్టుబడి ధనం మిగులు నిల్వలు పెద్దగాలేని వాణిజ్యకంగా అంత తీవ్రంగా అభివృద్ధి చెందని ఫ్రాన్స్ దేశం 19వ శతాబ్దపు సామ్రాజ్యవాదంలో చాలా చాలాగా పాల్గొని ఆఫ్రికాలో పెద్దమొత్తంలో వలసలు స్థాపించింది.

2. <u>ముడి పదార్థముల ఆవశ్యకత, ఉత్పత్తి అయిన సరుకుల విక్రయం</u>: ముడి సరుకులు తక్కువ ధరలకే లభ్యమవుతున్నట్లు చూసుకోవాలనే పెట్టుబడిదారుల పేరాశ వలసవాదానికి పురికొల్పింది. వలసదేశాలను, వలస పాలకులు తమకు కావలసిన ముడిపదార్థములను ఉత్పత్తిచేసే ప్రాంతాలుగా మార్చివేసి పరిగణించారు. ఆ వలసదేశాల్లో

పారిశ్రామికీకరణను కూడా వారు ప్రోత్సహించడం అంతంత మాత్రమే. *

అభివృద్ధి చెందుతున్న పారిశ్రామికీకరణతో వస్తూత్పత్తి కూడా చాలా అధికమైనది. దీనికి పెద్దపెద్ద మార్కెటింగ్ సౌకర్యాలు అవసరమైనవి. పరిస్థితులలో 19వ శతాబ్దపు చివరి అర్థభాగంలో పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలు తమ దేశాలలో విధించిన ఆంక్షల (సుంకాలపై) వల్ల మార్కెటింగ్ సౌకర్యాలు సంకుచితమైనాయి. అయితే రాజకీయంగా తమ చెప్పుచేతల్లో ఉండే వలస రాజ్యాలు సురక్షితమైన, అనుకూలమైన మార్కెటింగ్‌కు ఆస్కారం కల్పిస్తాయి. అంతేకాక వాటిలో దిగుమతి సుంకాల విధింపు వంటి పాలకుల చేతుల్లోనే ఉంటుంది కనుక. ముఖ్యంగా వలసల కోసం 19వ శతాబ్దపు చివరి అర్థభాగంలో తీవ్ర ప్రయత్నాలు జరిగాయి.

* ఆసియా, ఆఫ్రికా దేశాలు, యూరప్‌లో యాంత్రిక తరపరగా పెరిగిపోతున్న పరిశ్రమలకు కావలసిన ప్రత్తి, సిల్క్, రబ్బరు, వెజిటబుల్ నూనెలు, తదితర ఖనిజాలు సహజంగా ఆకర్షణీయంగా నిలిచాయి.

3. పెరిగిన జనాభా వత్తిడి : ఐరోపాలో పెరిగిన జనాభా కూడ సామ్రాజ్యవాదానికి ఒక కారణంగా పేర్కొనబడుతోంది. 19వ శతాబ్ద ప్రారంభంలో ఐరోపా జనాభా 160 మిలియన్లు (టర్కీ కాకుండా) 19వ శతాబ్దపు చివరికి అది 436 మిలియన్లు. ఈ కారణం చేత వలసరాజ్యాలను జనాభా తరలే అవకాశం వల్లనూ సామ్రాజ్యవాదం పెరిగినదని భావించబడింది. [అయితే సంప్రదాయకంగా జనాభాని స్వీకరించే దేశాలైన U.S.A. ఆస్ట్రేలియాల కంటే, ఆఫ్రికా, ఆసియా దేశాలు యూరోపియను వలసవాసులను ఎక్కువగా అనుమతించవనేది నిర్వివాదాంశము]

4. శాస్త్ర, సాంకేతిక అభివృద్ధి : అభివృద్ధి చెందిన శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞాన కారణంగా రవాణా ~~సౌకర్యాలు~~, కమ్యూనికేషన్ సౌకర్యాలు బాగా వృద్ధిచెంది సుదూర ప్రాంతాలు తమ వశం చేసుకోవడము, పరిపాలించడము సులభమైంది. వెంట వెంట పేల్చుడానికి వీలైన రైఫిళ్లు, మరతుపాకులు అభివృద్ధి చెందడం వల్ల, ఆఫ్రికాను జయిస్తున్న

సైన్యాలను, ఆఫ్రికాలో అభివృద్ధి చెందిన రాజ్యాల భారీ సేనలను, వెనుకబడ్డ రాజ్యాల సేనలను సులభంగా ఓడించడం సాధ్యమైంది. రైలుమార్గాల వ్యవస్థ కారణంగా విజేత రాజ్యాలు ఆఫ్రికాఖండం లోని లోతట్టు ప్రాంతాల్లోకూడ వలస రాజ్యాలు స్థాపించే ప్రయాసం తగ్గింది. కొత్తగా వచ్చిన ఆవిరి ఓడలతో ఆఫ్రికానుండి సరకులను, మనుషులను వేగంగాను తక్కువ వ్యయంతోను తరలించే వీలయ్యింది.

5. అర్థికేతర కారణాలు: ఆఫ్రికా, దూరప్రాచ్యాలలోని ఉపనివేశాలు నౌకాశ్రయాల నిమిత్తం మాత్రమే గాక, నౌకాదళాలకు స్థావరాలుగాను ఎంతో ముఖ్యమైనవి. వర్తకానికి, పెట్టుబడికి ముఖద్వారాల వంటివిగా భావించవచ్చు. ఆ రోజుల్లో యూరప్‌లో నున్న అంతర్జాతీయ భయాందోళనలు, ప్రపంచవ్యాపకాలు, సాంప్రదాయ యుద్ధ ప్రమాదాల కారణంగా, ఈ అర్థి దేశాలు తమ సైన్యాలను పోరాడానికి సిద్ధంగా లేవు. ఆఫ్రికా విభజనను ఎప్పుడైతే వారు ప్రారంభించిందో, ఆయా రాజ్యాలు అటువంటి వ్యూహాత్మక ప్రాంతాలను ఆక్రమించుకోవడానికి ఒకదానితో ఒకటి వేలంవెర్రిగా పోటీపడ్డాయి. ఈ విధంగా అంతర్జాతీయంగా ఉన్న అరాచకాలు

వలస రాజ్యాల స్థాపనలకు పోటీ పడటానికి ఒక కారణం అయింది. డేవిడ్ థాంసన్ మాటల ప్రకారం "సామ్రాజ్యవాదము ఆర్థికమైనది దానిని తోసివేయడం అర్థసత్యము. ఆర్థిక భయము సామ్రాజ్యవాదమునకు దారి తీసినదనుట కూడ సత్యమే".

6. జాతీయ గౌరవ ప్రతిష్ఠలు: ఒక రాజ్యమునకు సముపార్జించిన జాతీయ గౌరవ ప్రతిష్ఠలు, సామ్రాజ్యవాద విస్తరణకు ఉత్ప్రేరకము (catalyst) వలె పని చేసినవి. నూతనముగా ఏకీకరణ సాధించిన ఇటలీ, జర్మనీ దేశములలో ఈ భావము ఎక్కువగా వుండి, వలస రాజ్యాలు ఎంత ఎక్కువగా తనకు వుంటే ఆ రాజ్యమునకంత గౌరవప్రతిష్ఠలున్న భావన పాతుకొనిపోయినది. పెంపొందిన అన్ని రాజ్యాలలో మితిమీరిన జాతీయతా భావము మరియు దేశభక్తి. దేశమును ప్రేమించుమన్న అన్న భావనను విస్తృతమైన దేశమును ప్రేమించుమన్న అన్న భావనగా మార్చి వేశాయి.

7. ప్రాముఖ్యము గల చిన్న వర్గాలు: ఒక దేశము సామ్రాజ్యవాదిగా మారడం లేదా అనునది

* (Bruce) ... 1774

21

ఆ దేశాలలోని మేధావులు, ఆర్థికవేత్తలు, దేశభక్తిగల (publicists), రాజకీయనాయకుల వంటి ప్రాముఖ్యత గల చిన్న వర్గాలపై ఆధారపడి ఉండినది. బలమైన, ప్రభావశీలంగల నాయకుల వర్గము లేకుండ ఏ దేశము వలసలు సంపాదించలేదు. పారిశ్రామికంగా చాలా త్వరగా అభివృద్ధి చెందిన జర్మనీ, పారిశ్రామికీకరణలో అంతగా అభివృద్ధి చెందని ఫ్రాన్సు కంటె సామ్రాజ్యవాదములో అంతవేగముగా ప్రవర్తించలేదు. సాధారణంగా వలసల విస్తరణ సాంప్రదాయకంగా పాత దేశాలైన బ్రిటన్, ఫ్రాన్సు, డచ్, పోర్చుగీసు దేశాలు వలసల విస్తరణలో ఎక్కువ సాంప్రదాయాలు లేని దేశాలైన జర్మనీ, ఇటలీల కంటె చాల చురుకుగా వ్యవహరించాయి.

8. సాహసికులు, అన్వేషకుల కృషి : సాహసికులు, అన్వేషకుల కృషి కూడ సామ్రాజ్యవాదమునకు దారితీసిన కారణములలో ఒకటని చెప్పవచ్చు. * ఆఫ్రికాలో భూమధ్యరేఖా ప్రాంతములో కృషి చేసిన డు-షెల్లూ (Du Chaillu), డి బ్రజ్జ (De Brazza) అను ఫ్రెంచివారు, కాంగో అన్వేషకుడైన H.M. స్టాన్లీ, తూర్పు ఆఫ్రికాలో కృషి చేసిన కార్ల్ పీటర్స్ మొదలైన

* బ్రూస్ (Bruce) అనే అన్వేషకుడు అబిసీనియాలో నీలి నైలునది మూలం కనుగొన్నాడు. మంగో పార్క్ 1774 ... [illegible]

అన్వేషకులలో సామ్రాజ్యవాద విస్తరణకు తోడ్పడ్డారు

దోహదము చేసినది. శాస్త్రవేత్తలైన అన్వేషకులు దక్షిణ ఆఫ్రికా లో స్థాపించిన

దావసంపద్ అభివృద్ధి, పేదా, సీసిల్ రోడ్స్

(Cecil Rhodes) వంటి ధనవంతులు. అధికారాన్ని

గల మహానుభావులు వారి వారి రాజ్యాలు

వలస రాజ్యాలు ఏర్పాటు చేయటంలో ముఖ్యపాత్ర

వహించారు.

2. <u>క్రైస్తవ మిషనరీలు</u>: వలసవాద విస్తరణలో

క్రైస్తవ మిషనరీలు నిర్వహించిన పాత్ర కూడ

తక్కువైనదేమీ కాదు. లండన్ మిషనరీ సొసైటీ వారి

ఆధ్వర్యంలో ఆఫ్రికాలో వర్తకమునకు, క్రైస్తవ

మత వ్యాప్తికి తోడ్పడేందుకు లివింగ్‌స్టన్ (1840-73) లో

ఆఫ్రికాఖండంలో సంచరించి ఆ ఖండ పటము

స్వరూపమునే మార్చినాడని చెప్పవచ్చు.

జంబేజి నది, న్యాస సరస్సు, టాంగనీకా సరస్సు

లను, విక్టోరియా ఫాల్స్ ను ఆవిష్కరించాడు.

ఫ్రాన్సు యొక్క కాథలిక్ మిషనరీలు ఈ ప్రాంతంలోని

అనేక ప్రాంతాలకు విస్తరించినవి. కార్డినల్

లావిజెరీ (cardinal Lavigerie) సొసైటీ ఆఫ్

ఆఫ్రికన్ మిషనరీస్ ను స్థాపించాడు. 1875 నాటికల్లా

వీరు అల్జీరియా నుండి టునీషియాలకు వ్యాప్తి

చెందినది రాజకీయ శక్తి ఆధారంగాను
ఆరంభమనదగిన మూల రక్షణోపాయాలని
ఏర్పాటు చేశారని చెప్పవచ్చు. బెర్లిన్
మహాసభలు కాంగ్రెస్ 1878 నుండి జరిగిన
పాత్రను నిర్వహించాయి.

10. సైనికుడే పాలకునిగా అయిన వ్యక్తులు: సైనికుడ, పాలకుడైన ఫ్రెంచ్, ఆఫ్రికన్ సామ్రాజ్యవాద వ్యక్తికి గాధ వహించినట్లు. తెల్లజాతులు గలవారు భ్రమలో, సరళ పాలకుడనలు ఆవిర్భవించారు సామ్రాజ్యవాదానికి ప్రత్యేక పెద్ద చూపించారని ~~చెప్పవచ్చు~~. సామ్రాజ్యవాద ప్రతినిధులుగా మెలగినారనవచ్చు. ఆఫ్రికాలో ఈజిప్ట్‌లో లార్డ్ క్రోమర్ (Lord Cromer) నైజీరియాలో లార్డ్ లుగార్డ్ (Lord Lugard), కేప్ వద్ద లార్డ్ మిల్నర్, మొరాకోలో మార్షల్ లియటాట్, జర్మన్ తూర్పు ఆఫ్రికాలో కార్ల్ పీటర్స్ వంటివారు వీరంతా తమ దేశాల కోసం, ఆఫ్రికాలో అంతర్గత ప్రాంతాలలో పట్టు సంపాదించుకుండ ఉండలేదు.

11. 'జాతుల కారణంగా' అనుసిద్ధాంతాలు: హెగెల్, నీట్షే బెర్న్‌హార్డి (Neitzsche Bernhardi), గోబినియా (Gobineau) మొదలైన సిద్ధాంతాలు ప్రచారం చేశారు ముఖ్యంగా జర్మనీలు శ్రేష్ఠమైన జాతివారని, తక్కువ జాతి వారిని ఆక్రమించి ~~వారి~~ తమలో సమానంగా

నాగరికులుగ మార్చవలెనని, ఇది వారి (శ్వేతజాతీయుల) నైతిక కర్తవ్యమని చాటారు. దీనినే "తెల్లవాని కర్తవ్య~~ము~~ సిద్ధాంతం" అంటారు. జాతీయ దురహంకారము (National aggression) వలసవిస్తరణను వేగవంత సమర్థించాయి. ఇలాంటి భావనలు సామ్రాజ్యవాద విస్తరణకు దోహదపడ్డాయి.

24.9.03 New Imperialism - South Africa (27)

నెపోలియన్ యుద్ధం కాలంలో, డచ్ వారికి చెందిన కేప్ కాలనీ (cape colony) ని ఇంగ్లాండు ఆక్రమించగా 1815 లో వియన్నా ఒప్పందం ద్వారా అది ఇంగ్లాండ్ నుండి హాలండ్ ఒప్పగించడం జరిగింది. ఇది జరిగిన వెంటనే ఇంగ్లాండ్ కేప్ కాలనీని హాలండ్ నుండి ఆరు మిలియన్ పౌండ్లకు కొనుగోలు చేసినది. కేప్ కాలనీ లో రెండు లక్షలమంది స్థానికులుంటే, 25000 మంది డచ్ సెట్లర్స్ (Dutch settlers) or African Dutch ఉండేవారు. వీరినే బోయర్స్ (Boers) అనేవారు.

స్థానికులను బోయర్స్ బానిసలుగా వాడుకొనేవారు. (బ్రిటిష్ వారు స్థానికులను మానవతా దృష్టితో చూసి సంస్కరణల ద్వారా వారిని ఉద్ధరించాలని అనేవారు. ఈ కారణంగా బోయర్స్‌కు, బ్రిటిష్ వారికి 1830-40 దశాబ్దకాలంలో ఘర్షణ తలెత్తింది. కాగా మధ్య ఆఫ్రికా నుండి దక్షిణాఫ్రికా వైపుకు చొచ్చుకు వస్తున్న యుద్ధప్రియులైన కాఫిర్లు (నల్లు జాతివారు) బోయర్లను సంహరిస్తున్నారు. 1812 మరియు 1819 లలో ప్రమాదకరమైన కాఫిర్ దాడులు జరిగాయి. ఈ కారణంగా

బోయర్స్ స్థానికుల పట్ల సుముఖంగా లేరు.
1833లో బానిసలకు విముక్తి కల్పించబడిన బ్రిటిష్
దక్షిణాఫ్రికా కాలనీ (అంచనాలో సగం ఖరీదు బానిసల
వరకే నష్టపరిహారం చెల్లించబడటం వల్ల
బోయర్స్ అసంతృప్తికి లోనయ్యారు. అంతలో
జరిగిన కాఫిర్ల దాడి వలన బోయర్స్ కు భారీ
నష్టం సంభవించినది. గవర్నర్, కాఫిర్స్ ను వెనుకకు
మరలించి వారి ఉంటున్న ప్రాంతమును ~~ఆక్రమించి~~
ఆక్రమించాడు కాని కలోనియల్ సెక్రటరీ (colonial
secretary) కాఫిర్స్ జరిపిన దాడికి బోయర్స్
చేతిలో వారు పొందిన అన్యాయమే కారణముగా
భావించి గవర్నరుని వెనుకకు పిలిపించాడు.
దీంతో బోయర్స్ ఓర్పు నశించి 1836లో దాదాపు
16000 బోయర్ రైతులు కేప్ కాలనీని వదలి
ఆరెంజ్ నది (orange river) ని దాటి
ఆరెంజ్ ఫ్రీ స్టేట్ [~~Orag~~ orange ~~free~~ Free State (OFS)]
ను చేరుకున్నారు. దీనినే గ్రేట్ ట్రెక్ (great Trek)
అంటారు. అక్కడ స్థానిక సైన్యాలను ఓడించి
బోయర్లు చిన్న రిపబ్లిక్ ను సొంతంగా ఏర్పరచారు.

వీరిలో కొంతమంది ట్రాన్స్‌వాల్ (Transvaal)
ప్రాంతాలకు ప్రవేశించి దానిని ఆక్రమించుకున్నారు.
1836లో బోయర్లలో కొంతభాగం డ్రాకెన్స్‌బర్గ్
(Drakensberg) పర్వతముల దాటి వచ్చి తూర్పుగా
ఉన్న నాటల్ (Natal) ప్రాంతంలో ప్రవేశించారు.
అయితే అక్కడ స్థానికులైన జులుస్ (Zulus) అనే
తెగవారు నాటల్‌పై దాడి జరిపి కొంతమంది
బోయర్స్‌ను వధించారు. దీంతో బోయర్లు జులు
రాజ్యముపై దాడి జరిపి బ్లడ్ నది (blood river) వద్ద
వారి సైన్యమును ఓడించి క్రొత్త జులు రాజును
ప్రతిష్ఠించారు. మూడు సంవత్సరములలో బోయర్లు
నాటాల్ సామ్రాజ్యమును స్థాపించుకున్నారు.

బోయర్ల పట్ల బ్రిటిష్ విధానము ఏమీ
మారలేదు. నాటల్ బోయర్ల స్వాతంత్ర్యమును
బ్రిటిష్ అంగీకరించలేదు, కాఫిర్స్, బోయర్ల
అంతర్యుద్ధాల కారణంగా 1842లో నాటల్ (Natal)ను
బ్రిటిష్ వశపరచుకొంది. 1848లో OFS ను కూడా
కలుపుకొంది. బోయర్లు తిరిగి ట్రాన్స్‌వాల్ కు తరలి
పోయారు. 1852 లో బ్రిటిష్ ట్రాన్స్‌వాల్ స్వాతంత్ర్యాన్ని
గుర్తించింది. 1854లో OFS స్వాతంత్ర్యాన్ని కూడా గుర్తించింది.

OFS కు సరిహద్దులో ఉన్న బసుటోలాండ్ (Basutoland) ప్రాంతంలో స్థానికులు బోయర్ల ~~తో~~ దాడి జరపగా, OFS అంత శక్తిమంతమైనది కాక పోవటంతో బ్రిటిష్ వారు బసుటోలను ఆదుకొని, వారి ప్రాంతాన్ని ఆక్రమించింది. 1869 లో బసుటోలాండ్ బ్రిటిష్ రక్షిత రాజ్యంగా ప్రకటించబడింది.

కింబర్లే (Kimberley) వద్ద వజ్రాలు కనుగొనబడినప్పుడు OFS, స్థానిక గిర్కాస్ (Girquas) అనుతెగ ఆ ప్రాంతం కోసం గొడవ పడగా, బ్రిటిష్ కలుగజేసుకొని గిర్కాస్ అంగీకారముతో, పశ్చిమ గిర్కాలాండ్ (Girqualand) ను కింబర్లీ లో సహా ~~ఆక్ర~~ కలుపుకొంది. OFS కు నష్టపరిహారం చెల్లించింది.

అయితే ట్రాన్స్‌వాల్‌లో అరాచకము ప్రబలింది. బోయర్లు జులుస్ ~~స~~ అధిపాలకుడైన సెటివాయొ (cetywayo) తో సరిగా నుండక అతనిదని భావిస్తున్న ప్రాంతాన్ని వశపరచుకొన్నారు. జులుస్‌లో యుద్ధం కనుక ~~...~~ సంభవిస్తే పైన ప్రమాదములను దారితీయునని బ్రిటన్ 1877 లో ట్రాన్స్‌వాల్‌ను తనకు కలుపుకొంది. దీని లో అంతవరకు బ్రిటిష్ వారిపట్ల స్నేహంగా నున్న జులుస్, ట్రాన్స్‌వాల్ బ్రిటన్ కలుపుకోవటాన్ని తమను ~~జరిగిన~~ అవమానంగా భావించి 1879 లో

బ్రిటన్‌తో యుద్ధానికి దిగారు. దాని జులూస్ ను ఓడింపబడి సెటెవాయో గద్దె దింపబడ్డాడు. అయితే ఆయనను బ్రిటన్ లో బ్రిటిష్ ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందం ద్వారా తన దేశంలో చాలా భాగం సెటెవాయోకు ఇవ్వబడింది. అయినా జులూలాండ్ లోను, ట్రాన్స్‌వాల్ లోను 1887 వరకు గడబిడ సాగుతూనే ఉన్నాయి.

ట్రాన్స్‌వాల్‌ను బ్రిటన్ కలుపుకోవడం

బోయర్లకు సహజంగానే ఆగ్రహం కల్గించింది. స్వయం పాలనాధికారం తీసివేయడం తో వాళ్లు యుద్ధానికి దారితీస్తుందనే అవకాశం ఏర్పడింది. అయితే బ్రిటిష్ ప్రధానమంత్రి గ్లాడ్‌స్టోన్ బోయర్లకు 1881 లో స్వాతంత్ర్యం ఇచ్చాడు. విదేశీ వత్తిడి ట్రాన్స్‌వాల్, సౌత్ ఆఫ్రికన్ రిపబ్లిక్ ఆఫ్ ట్రాన్స్‌వాల్‌గా అవతరించటంతో, ట్రాన్స్‌వాల్ స్వాతంత్ర్యం పూర్తిగా సంతరించుకుంది.

ఈ సమయానికి ఆఫ్రికా తెరపైకి ఇద్దరు ప్రముఖవ్యక్తులు వచ్చారు. వారు సెసిల్ రోడ్స్ (Cecil Rhodes), మరియు పాల్ క్రూగర్ (Paul Kruger) పాల్ క్రూగర్ ఒక బోయర్ రైతు కొడుకు. 13 ఏళ్ల వయస్సులోనే జులూస్ తో యుద్ధంలో పాల్గొన్నాడు. 1883 లో సౌత్ ఆఫ్రికన్ రిపబ్లిక్ లో అతి ప్రధానమైన వ్యక్తిగా

అవతరించి, దానికి అధ్యక్షుడిగా ఎన్నుకోబడ్డాడు.
దక్షిణాఫ్రికాలో బోయర్ సామ్రాజ్యాన్ని స్థాపించాలని
కలలుకన్నాడు.

సిసిల్ రోడ్స్ ఒక ఇంగ్లీషు ప్రీస్టు ని
కుమారుడు. వైద్యం నిమిత్తం దక్షిణా పంపబడి
తరువాత ఆక్స్‌ఫర్డ్‌కు వెళ్ళాడు. ప్రపంచ సంపదల సగాన్ని
ఆఫ్రికాలో గడిపాడు. బ్రిటిష్ సామ్రాజ్యవాద
భక్తి ప్రపత్తులు గలిగి ఉండేవాడు. దక్షిణాఫ్రికాలో
డచ్ x బ్రిటిష్ వారిని ఒక గొప్ప ఫెడరల్ రాజ్యం
క్రింద ఏకం చేయాలని కలలుకనేవాడు. ఈ
సమయంలో బోయర్లు ఆకస్మికంగా దాడి చేసి
దేశంలో యుద్ధం చేసి [illegible] జులులాండ్ లో
నూతన రిపబ్లిక్ (New Republic) ను స్థాపించారు.
బ్రిటిష్ ప్రభుత్వం దీనిని గుర్తించింది కాని
ఇంకా అందులోని భాగ్యాలను రానివ్వకుండా ఉండేందుకు
1888లో జులులాండ్ ను కలుపుకున్నది.
(annexed). స్వాజిలాండ్ (Swaziland) లోని
స్థావరాలను వదిలించి [illegible] వారి [illegible]
బెచువానాలాండ్ (Bechuanaland) లోకు
పంపగా వారు అక్కడ రెండు రిపబ్లిక్కులను
స్థాపించారు. అయితే ఈ ప్రాంతాలను ఉత్తర
ఆఫ్రికాకు తమ్ముని [illegible] లైన [illegible]

వల్ల. జర్మన్ నైరుతి ఆఫ్రికాలో స్థిరపడ్డ జర్మనీలలో
చొరబాటుకలిపె అవకాశం ఉండటంవల్ల రోడ్స్
కారణంపై బ్రిటిష్ బలగం పంపబడింది.
బెచువానాలాండ్ దక్షిణ భాగం కేప్ కాలనీకి
కలుపబడింది. ఉత్తర భాగం బ్రిటిష్ రక్షిత
రాజ్యంగా ప్రకటించబడింది. ఉత్తరం (రోడ్స్ ఆధ్వర్యంలో ఎదురుగా నాడీకి అని సాధించబడి)
సార్వభౌమాధికారం మటబెలిలాండ్, మషోనాలాండ్ అవి
ఉత్తర ప్రాంతాలవైపు వ్యాప్తి చెందడానికి
మార్గం సుగమమైంది. 1887లో రోడ్స్ మటబెలె
రాజు నుండి మైనింగ్ హక్కులను పొందాడు. తరువాత
రోడ్స్ బ్రిటిష్ సౌత్ ఆఫ్రికన్ కంపెనీని స్థాపించి
1889లో బ్రిటిష్ ప్రభుత్వం నుండి ట్రాన్స్వాల్
ఉత్తర సరిహద్దు నుండి టాంగనీకా (Tangamyika)
సరస్సు వరకు గల ప్రాంతం పై
వలసీకరణ చేసేందుకు అనుమతి పొందాడు.
దీంతో ఆందోళన చెందిన మటబెలి యోధులు
తిరుగుబాటు చేయగా వారిని అణచివేసి వారి
రాజ్యాన్ని బ్రిటిష్ కలుపుకుంది. ఈ విధంగా ఖనిజ
సంపద బాగా కలిగి ఏ పంటకైనా బాగా అనుకూలించే
భూభాగం తెల్లవారి వశమయింది.

ట్రాన్స్వాల్ సరిహద్దుల వరకు గల బెచువానాలాండ్,

రాజీమార్గాలను తెలుసుకొనే సరికి, ఆఫ్రికన్లు అసహనులుగా మారారు. 1884లో ట్రాన్స్వాల్ లో బంగారం కనుగొనబడి తెల్ల బ్రిటిష్ వారు ట్రాన్స్వాల్ లో చొరబడగా క్రూగర్ లాంటి సంస్కర్తలకి ఇష్టం లేకపోయినా అలా బ్రిటిష్ వారికి పౌరహక్కులు నిరాకరించారు. కేప్ కాలనీకి ప్రధాన మంత్రిగా ఉన్న రోడ్స్ ప్రేరణతో జేమ్సన్ (Jameson) ఆధ్వర్యంలో ట్రాన్స్వాల్ పై ఒక ప్రమాదకరమైన దాడి జరిగింది. దీంతో దక్షిణాఫ్రికాలోని డచ్ వారు సామ్రాజ్యవాదంతో ఆఫ్రికనర్ యుద్ధానికి (1899-1902) దారితీసింది. ప్రారంభంలో బ్రిటిష్ వారు ఓడ నష్టానికి గురైనా చివరికి ఆఫ్రికన్లను ఓడించారు. ఆఫ్రికన్లు తమ రిపబ్లిక్కులను బ్రిటన్ లో కలుపుకోవడానికి అంగీకరించారు, స్వయం పాలన పొందారు. బ్రిటిష్ వారు సాంస్కృతిక స్వభావం, యుద్ధానికి ఆఫ్రికన్ల నష్టపరిహారాన్ని తిరిగి చెల్లించారు. ఆఫ్రికన్లకు ఇష్టం లేకున్నా, 1909లో బ్రిటిష్ పార్లమెంట్, అంగీకారంతో కేప్ కాలనీ, నాటల్, ట్రాన్స్వాల్, OFS లను కలుపుకొని యూనియన్ ఆఫ్ సౌత్ ఆఫ్రికా (Union of South Africa) ను ఏర్పాటు చేయబడింది.

అయితే ఒక విధంగా ఇది కాంగ్రెసు విజయమని చెప్పవచ్చు. గాంధీగారి కోర్కెలన్నింటిని ఆమోదించి సత్యాగ్రహము కాంగ్రెస్ ఉపసంహరించగలిగె, బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన బోయర్ జాతి అను నాయకుడు ప్రధాన మంత్రి అయినాడు. 1910 వరకు అధికారంలో ఉన్నాడు. ఇతని తర్వాత స్మట్స్ (Smuts) అనునతడు అధికారమునకు వచ్చి బ్రిటిష్ వారికి వ్యతిరేకముగ పోరాడినాడు.

ఆఫ్రికా విభజన

క్రీ.శ. 1800 ముందు వలస పాలకులు ఆఫ్రికాలో అంత ఎక్కువ సంఖ్యలో లేరు. కొన్ని ప్రాంతాలకే అవి పరిమితమయ్యాయి. కొన్ని దేశాలలో చాలా భాగం, లోతట్టు ప్రాంతాలు అప్పటికి ఇంకా స్వతంత్రంగానే ఉన్నాయి. 1875-1914 మధ్య సాగిన నూతన సామ్రాజ్యవాదం ఫలితంగానే ఆఫ్రికా విభజన జరిగింది.

పారిశ్రామికాభివృద్ధి జరిగిన పాశ్చాత్య దేశాలలోని పెట్టుబడిదారుల వద్ద పోగుపడిన ధనాన్ని పెట్టుబడులు పెట్టేందుకు సురక్షితమైన పెట్టుబడి మార్గాలను అన్వేషించడము, పరిశ్రమలకు కావలసిన ముడి సరుకులను తక్కువ ధరలకే పొందాలనే ఆశ, తయారీ సరుకులకు రక్షిత విదేశీ మార్కెట్లను సమకూర్చుకోవాల్సిన అవసరం, పాశ్చాత్య దేశాలలో పెరిగిన జనాభా వత్తిడి, జాతీయ గౌరవప్రతిష్ఠలు ఆ దేశం ఆక్రమించుకున్ననే వలసల పరంగా ఇనుమడిస్తాయనే భావన, క్రైస్తవ మతమును వ్యాపింపచేయవలెనని క్రైస్తవ మతసంస్థల తృష్ణ,

ఆఫ్రికా ప్రజల నుద్ధరించి నాగరికులను చేయాలనే అంతర వ్యక్తుల (వలసవాసులు) సంకల్పము, అభివృద్ధి చెందిన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం కారణంగా రవాణా కమ్యూనికేషన్స్ సౌకర్యాలు వృద్ధిచెందడం మొదలైన కారణాలు ఆఫ్రికా విభజన కు దారితీసాయి.

పెద్ద ఆశయాలు కలిగిన రాజులు కూడ వలసరాజ్య ఏర్పడడానికి దోహదపడింది. ~~[illegible]~~ మధ్య ఆఫ్రికాలో కాలుమోపి తన ఆధిపత్యం నెలకొల్పిన వారు బెల్జియం రాజు లియోపాల్డ్ II. ఆఫ్రికా యొక్క భూముల్లోను గ్రహించిన ఇతడు బ్రస్సెల్స్ లో ఆఫ్రికాను తెరచుటపై ఒక సమావేశమును ఏర్పాటు చేసాడు. ఒక అంతర్జాతీయ ఆఫ్రికన్ అసోసియేషన్ ఏర్పాటు చేయబడింది. పెద్ద దేశాలలో (~~[illegible]~~) రాజులున్న ఈ అసోసియేషన్ కు ఆర్థిక సహాయాన్ని లియోపోల్డ్ అతని వ్యక్తిగతంగా ఇచ్చాడు. ఈ అసోసియేషన్ ఆర్థిక సహాయంతో స్టాన్లీ 1879-1884 లమధ్య కాంగో బేసిన్ ను అన్వేషించాడు. అతడు అనేక కేంద్రాలు స్థాపించి, అక్కడి తెగల నాయకులతో ఒప్పందాలు చేసుకొని కాంగో ఫ్రీ స్టేట్ ను స్థాపించాడు. ఫ్రాన్స్,

పోర్చుగల్, ఈ పరిణామం పట్ల ఆందోళన చెందడం,
బెర్లిన్‌లో 1884-85 లో ఆఫ్రికా రాజ్యాల సమావేశం
ఏర్పాటుకి దారి తీసింది. బెర్లిన్ యాక్ట్ సంతకం చేయ
బడింది. ఈ యాక్ట్ ప్రకారం ఆఫ్రికన్ ప్రాంతీయులకు
కాంగో బేసిన్‌లో పెద్ద భాగం ఇవ్వబడింది. అక్కడ
కాంగో ఫ్రీ స్టేట్ ను ఏర్పాటు చేసింది. దీనిని బెల్జియం
రాజు లియోపాల్డ్ వ్యక్తిగత హోదాలో పరిపాలించాడు.
1908లో బెల్జియం ప్రభుత్వం కాంగో రాజు
వ్యక్తిగత అధిపత్యాన్ని అంతం చేసింది. దీంతో
కాంగో బెల్జియం వలస దేశంగా మారింది.
తరువాత బెల్జియం రువాండా-బురుండీని కూడ
ఆక్రమించింది. ఆ వెనువెంటనే ఇతర యూరోపియన్
రాజ్యాలు కూడ రంగంలోకి దిగాయి. పోర్చుగల్
అంగోలా, మొజాంబిక్ లను ఆక్రమించింది. స్పెయిన్
మొరాకోలో గొప్ప భాగాన్ని, కానరీ ద్వీపాలను
స్వాధీనం చేసుకుంది. ఇటలీ లిబియా, ఎరిట్రియా,
సోమాలీలాండ్‌లను ఆక్రమించింది. కాని అబిసీనియా
(ఇథియోపియా)ను ఆక్రమించడానికి చేసిన ప్రయత్నం
అడోవా వద్ద యుద్ధంలో విఫలమైంది. కానీ టర్కీతో
(1911-12) యుద్ధం చేసి, ఇటలీ ట్రిపోలీ, సైరినైకా
(cyrenaica) లను కలుపుకొంది. ఈ రెండూ కలిసి 1912 లో
ఇటాలియన్ లిబియాగా అవతరించాయి.

ఉత్తర ఆఫ్రికా : 1880 నుండి ఇస్లామిక్ ఉత్తర ఆఫ్రికాలో మిగిలిన భాగాలకు పోయిన దేశం ఫ్రాన్స్. 1830 లోనే (ఫ్రాన్స్) అల్జీర్స్ రేవును పట్టుకుంది. తరువాత విస్తృతమైన యుద్ధాల్లో అల్జీరియా మిగతా భాగాలలో ఫ్రెంచి సైన్యం 50 సంవత్సరాలు తీరిక లేకుండా గడిపింది. తరువాత మొత్తం అల్జీరియా ఫ్రెంచి పాలన క్రిందకు వచ్చింది. ఈ సమయంలో ట్యునీషియా, ఈజిప్టులపై ఆసక్తి కనిపించింది. ఫ్రాన్స్, ఇంగ్లాండ్, ఇటలీ దేశాలు ట్యునీషియా పాలకులకు భారీ అప్పులు ఇచ్చాయి, వారు ఋణాలు తీర్చలేక పోవడంతో ట్యునీషియాపై ఒత్తిడులు పెరిగాయి. పాలకవర్గం ఐరోపా వారి ఆధారంగా ప్రజా విప్లవం ప్రమాదం పెరిగింది. ఇది సహజంగానే ఆ ప్రాంతాలపై కన్నువేసిన ఉన్న విదేశీ రాజ్యాలలో ఏదో ఒకటి ట్యునీషియాను ఆక్రమించే అవకాశం పెంచింది. ఇటలీ ఇదే సన్నాహాలలో ఉండగా ఫ్రాన్స్ 1881లో ట్యునీషియాపై దాడిచేసి, దానిని ఆక్రమించింది.

సూయజ్ కెనాల్ పూర్తి కావడంతో ఈజిప్టులో బ్రిటన్ ప్రాబల్యం పెరిగింది. తరువాత ఈ ఈజిప్టు పాలకులు బ్రిటన్ ఆర్థిక సహాయం పొందింది. అంతేగాక ఫ్రాన్స్ కూడా ఆర్థిక సహాయం పొందింది. ఇది క్రమక్రమంగా ఈ రెండు దేశాలు ఈజిప్టు పాలనను, రాజకీయాల్ని నియంత్రణం ప్రారంభించే సరికి, అరబీ పాషా

ఈజిప్టులో జాతీయోద్యమానికి దారితీసింది. ఫ్రాన్స్ ఇప్పటికే సూయజ్ కాలువ విషయంలో ఆసక్తి కనబరుస్తుండటంతో బ్రిటన్ సహాయంతో ఈ జాతీయోద్యమాన్ని అణచివేసి ఈ ఈజిప్టును ఆక్రమించింది. ఇంగ్లాండు ఈజిప్టు అధీనంలోని సూడాన్‌లో తిరుగుబాటు జరిగింది. బ్రిటన్ తిరుగుబాటుదారులను అణచివేసి సూడాన్‌ను బ్రిటన్, ఈజిప్టుల ఉమ్మడి అధికారంలో ఉంచబడింది. కార్డియల్ ఒప్పందం (1904) ప్రకారం ఈజిప్టులో ఇంగ్లాండు ప్రాబల్యం గుర్తించబడింది అలాగే మొరాకోలో ఫ్రాన్సును బ్రిటన్ సమర్థించవలె.

మొరాకోలో ఫ్రాన్స్ తన పట్టు బిగించడానికి ప్రయత్నించడంతో 1905-6, 1908, 1911 ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. చివరికి 1912 లో మొరాకో ఫ్రెంచి రక్షిత రాజ్యం అయింది. 1896 లో ఫ్రాన్స్ మడగాస్కర్ దీవిని స్వాధీనం చేసుకొంది. సహారా ప్రాంతం అంతా ఫ్రాన్సు పట్టు సాధించింది. అంతేగాక సెనెగల్, ఐవరీ కోస్ట్, కాంగోలలో కొన్ని భూభాగాలను పొందింది. పశ్చిమ ఆఫ్రికాలో జర్మనీ తన టోగోలాండ్, కెమరూన్ భూభాగాలపై పట్టు కోసం ప్రయత్నిస్తుండగా, ఇంగ్లాండ్ ఫ్రాన్సులు తమ భూప్రాంతాలను ఉత్తరదిశగా, తూర్పుదిశగా విస్తరించాయి. నైజీర్ ప్రాంతం ఇంగ్లాండ్ వ్యాపార కార్యకలాపాలకు కేంద్ర స్థానం కనుక దానిపై ఇంగ్లాండ్ దృష్టి కేంద్రీకరించింది.

ఆఫ్రికాలోని కాంగో వరకు తన సామ్రాజ్య సామ్రాజ్యం

విస్తరింపజేసుకుంది. ఫ్రాన్స్ కూడా పెద్దగ

తన వలస సామ్రాజ్యాలను ఏర్పరచింది. దానికి

ప్రతిఘటించిన ప్రదేశాలను, రాజ్యాలను బ్రిటన్,

ఫ్రాన్స్ లు జయించాయి. తరువాత సంవత్సరాల

[illegible] అంగీకారాలు ముఖ్యముగా

ఈ విషయంలో పెద్దవాటా ఫ్రాన్స్ కు దక్కింది.

ఇంతకు ముందే గల కొన్ని భూభాగాలు కాక

ఫ్రాన్స్ కు అదనంగా ట్యునీషియా, ఆఫ్రికా,

భూమధ్యరేఖ సమీపంలోని ఫ్రెంచి ఆఫ్రికా దేశాలు

[illegible] మడగాస్కర్ ను వలస రాజ్యంగా చేసుకుంది.

తుదికి వచ్చిన జర్మనీ ఆఫ్రికాలో వలసరాజ్యాల స్థాపన

రేసులో ఆలస్యంగా బరిలోకి దిగింది. అది

నాలుగు ముఖ్యమైన వలసలను స్థాపించింది. అవి

(i) టోగోలాండ్

(ii) కామెరూన్. దీనికి 1911లో ఫ్రెంచి కాంగోలోని

కొంతభాగాన్ని కలుపుకుంది. ఈ ప్రాంతంలో

జర్మనీలు కోకో, కాఫీ, రబ్బర్, సుగంధద్రవ్యాల

తోటలను పెంపొందించారు.

(iii) జర్మన్ వెస్ట్ ఆఫ్రికా: ఇది [illegible] నుండి

నది వరకు విస్తరించి ఉంది.

(iv) జర్మన్ తూర్పు ఆఫ్రికా: ఇది ఆఫ్రికాలోని జర్మనీ వలసలన్నింటిలో పెద్దది.

బ్రిటిష్ వలస విధానాలు [illegible]

జర్మనీ ప్రభుత్వం [illegible] 1884 లో

కొన్ని సంస్థలను కలిసి ఆఫ్రికా ఖండంలో

ఒక చోట, స్థానిక తెగల నాయకులను [illegible],

ఆ తర్వాత [illegible] 10 రోజులలో

12 ఒప్పందాలను [illegible] 60,000 చ. మైళ్ళ

విస్తీర్ణం గల ప్రాంతాన్ని పొందారు. మరుసటి

సంవత్సరం ఈ ప్రాంతం జర్మనీ దేశానికి అప్పగించబడి

జర్మనీ రక్షిత ప్రాంతం అయింది.

ఈ విధంగా జర్మనీ వలసవాద [illegible]

ఒక్క సైనికుడిని కూడా [illegible] కాని

[illegible] ప్రాంతాల [illegible].

తూర్పు ఆఫ్రికాలో సరిహద్దు విషయం ప్రధానంగా

బ్రిటన్ జర్మనీల మధ్య కుదిరిన ఒప్పందాల ప్రకారం

నిర్ణయమయ్యాయి. 1886 ఆంగ్లో-జర్మన్ ఒప్పందం

ప్రకారం ఆ దేశాలు ఈ ప్రాంతాన్ని [illegible]

[illegible]. చివరకు 1890 ఒప్పందంలో

[illegible] ఏర్పడ్డాయి. [illegible]

జాంజిబార్ లోని హెలిగోలాండ్ దీవి బ్రిటన్ ఈ

ఒప్పందం ద్వారా పొందింది. టాంగన్యికా, రువాండా,

బురుండిలను జర్మనీ [illegible] వలసవాద

రాజ్యం [illegible] ఉండటానికి బ్రిటన్

చెప్పుతుంది. ఉగాండాను తన వలసలలో వుంచు
కోవడానికి (బ్రిటన్ యూరప్) ఆఫ్రికా
రైలుమార్గాన్ని కేప్ టౌన్ నుండి కైరో దాకా నిర్మాణం చేయడం మొదలు
పెట్టింది. ఈ రైలు మార్గానికి (ఇంగ్లాండు వారి లింకు)
మొత్తం ఇంగ్లాండ్ యూరప్ ఆఫ్రికా లింకు
ప్రాంతాన్ని బ్రిటన్ ఏర్పరచింది. ~~ఈ ప్రాంతం~~
ఈ ప్రాంతం తరువాత కాలంలో 'కెన్యా'గా
పిలువబడింది.

<u>దక్షిణాఫ్రికా</u>: ~~~~ హాలెండ్ కేప్ ఆఫ్ గుడ్ హోప్
ను ఆక్రమించింది. ఫ్రాన్స్ నుండి ఆ దేశ వలస
వాదులు డచ్ వారిగా పిలువబడి నాటాల్ ను
ఆక్రమించారు. వీరిని బోయర్లు అంటారు. బ్రిటన్
డచ్ నుండి కేప్ ఆఫ్ గుడ్ హోప్ ను కొనుగోలు
చేసిన తరువాత బ్రిటన్ బోయర్ల ప్రాంతాలను
ఆక్రమించడంవల్ల వారు ఉత్తరం వైపు వెళ్లి
అక్కడ స్వతంత్ర (ట్రాన్స్ వాల్, ఆరెంజ్ ఫ్రీ స్టేట్)
లను స్థాపించారు. కాని ఆ ప్రాంతాలు కూడా
బ్రిటన్ వశమవాలని భావించింది. కాని బోయర్లు
ప్రతిఘటించడంతో 1881 లో స్వాతంత్ర్యం
ప్రకటించిన ట్రాన్స్ వాల్ లో బంగారు గనులు కనుగొనబడ్డాయి.
కాని 1895లో జేమ్సన్ అనే సాహసికుని ఆధ్వర్యంలో
బ్రిటిష్ వారు ట్రాన్స్ వాల్ పై దాడి చేశారు. చివరికి
సంభవించిన బోయర్ల యుద్ధంలో (1899-1902)
బ్రిటన్ గెలిచింది. ఈ యుద్ధంలో 2 వ ...

బోయర్లు 1902 లో బ్రిటిష్ ఆధిపత్యాన్ని అంగీకరించారు. 45
1909 లో కేప్, నాటాల్, ఆరంజ్ ఫ్రీ స్టేట్,
ట్రాన్స్‌వాల్ కలిసి దక్షిణాఫ్రికా యూనియన్‌గా
ఏర్పడ్డాయి.

సిసిల్ రోడ్స్ అనే బ్రిటిష్ సామ్రాజ్యవాది
ఇక్కడ కంపెనీ స్థాపించి, దక్షిణాఫ్రికా యూనియన్‌కు
ఉత్తరాన ఉన్న ప్రాంతాలను ఆక్రమించుకొని
రొడీషియా (ప్రస్తుత జింబాబ్వే, జాంబియా)
అని పేరు పెట్టాడు. తర్వాత బ్రిటన్ ఈ
ప్రాంతాన్ని స్వాధీనం చేసుకుంది. నైజీరియా,
కెన్యా, సోమాలీలాండ్ లో కొంత భాగాన్ని,
ఉగాండా, గోల్డ్ కోస్ట్ (ఘనా), సియెర్రా లియోన్‌లను
కూడా బ్రిటన్ ఆక్రమించింది.

Q. Germany's imperial designs in the African ~~designs~~.

జ: ఆఫ్రికాలో ప్రాంతాలను ఆక్రమించిన దేశాలన్నింటిలోకి ఆలస్యంగా వచ్చిన దేశం జర్మనీ. ~~1888 లో ...~~ చాలా వెనక ఉన్నప్పటికీ. మొదటి దశ.

జర్మనీ సంపాదించిన ముఖ్య వలసలు

(i) టోగోలాండ్: ~~...~~ గినియా తీరప్రాంతం జర్మనీ ఈ ప్రాంతంలోని 9 లక్షల చదరపు మైళ్ళైన పామ్ ఆయిల్‌లను, పత్తిని పండించింది.

ii) కేమరూన్: ~~...~~ కేమరూన్ అనే ప్రాంతం ఫ్రెంచి కాంగోలో ఉండగా, జర్మనీ మొదటగా కేమరూన్ లోని ప్రాంతాన్ని ఆక్రమించుకున్నది. టోగోలాండ్ కు సమీపంలో ఉన్నది. కాలక్రమేణ కేమరూన్ ~~...~~ చాడ్ సరస్సు వరకు ప్రాంతాలలో నుండి వచ్చేటటువంటి ఆ నది ప్రాంతాలు కలిశాయి. 1911 లో ఫ్రెంచి కాంగోలో కొంత భాగం కూడా కలిసింది. ఈ ప్రాంతం పామ్ ఆయిల్ కి, దంతానికి ప్రసిద్ధి. కేమరూన్స్ లో జర్మనీ కోకో, కాఫీ, రబ్బరు, సుగంధ ద్రవ్యాల తోటలను పెంచడం ప్రారంభించింది.

(iii) జర్మన్ నైరుతి ఆఫ్రికా: 1884 లో జర్మనీ మొత్తం నైరుతి ఆఫ్రికాను తన రక్షిత రాజ్యంగా ప్రకటించింది. ఈ ప్రాంతం ~~...~~ జాంబెజి (Zambezi) నది వరకు విస్తరించి ~~...~~ ఉండటం వల్ల, ఆ నది వనరులను కూడా సాధించింది ~~...~~.

~~కామెరూన్~~ వలస ప్రాంతంలో బ్రిటిష్ వద్ద 1908లో వర్తక కేంద్రాలు స్థాపించబడ్డాయి.

1884లో జర్మన్ న్యూ గినియా కంపెనీ ప్రారంభించగా, బ్రిటన్ తో కలహం వచ్చి, న్యూ గినియా జర్మనీ, బ్రిటన్ల మధ్య పంచబడింది.

(iv) జర్మన్ ఈస్ట్ ఆఫ్రికా: జర్మనీ వలసలలో ఇది పెద్దది. ఎక్కువ జనాభా కలది. 1884-85 లో ఇది జర్మనీ వశమైంది. ఆఫ్రికాలో ఈ కాలం సంవత్సరంలోనే జర్మనీ కార్ల్ పీటర్స్ ~~[illegible]~~ ఆ.కి. భూభాగాన్ని సంపాదించింది. పశ్చిమ తీరంలో జర్మనీలు వ్యాపారం చేయుచుండగానే, కనీసం [illegible] స్వదేశం నుండి ఆఫ్రికాకు [illegible] వచ్చింది. జర్మనీలు 1888లో [illegible] వచ్చినప్పటికీ [illegible] ఆఫ్రికాలో జర్మనీ వలసలు [illegible] బ్రిటన్ [illegible] ప్రాంతంలో ప్రధానంగా బ్రిటన్, జర్మనీల మధ్య [illegible] ఒప్పందాల ప్రకారం స్థిరాలు ఏర్పడ్డాయి. ~~[illegible]~~ మొదట జాంజిబార్, టాంగనికా పై ఘర్షణ ఏర్పడింది. 1886లో ఆంగ్లో-జర్మన్ ఒప్పందం ప్రకారం ఈ దేశాలు ప్రాంతాల్లో వేరువేరు ప్రభావ క్షేత్రాలు నెలకొల్పాయి. చివరకు 1890 ఒప్పందంలో దీని పరిష్కారం జరిగాయి. ఉగాండాను ఆక్రమణ చేసి, దానిపై బ్రిటన్

ఆధిపత్యం పొందేలా అంగీకారం కుదిరింది. జాంజిబార్ లోని హెలిగోలాండ్ దీవిని కూడ బ్రిటన్ పొందింది. టాంగన్యీకా, రువాండా, ఉరుండిలను జర్మనీకి ప్రత్యేకంగా విడిచి పెట్టటానికి, ఇటువంటి ఇతర బే ఇనుర్గ్ గండా సంబంధం పెంచటానికి బ్రిటన్ ఒప్పుకుంది.

మొరాకోపై వైరుధ్యం చెలరేగింది

సూత్రాల్లో ఉన్నప్పటికీ, మొరాకోలో ఫ్రాన్సుకి స్వేచ్ఛగా వ్యవహరించే హక్కు ఇవ్వడం, ఈజిప్టు లో బ్రిటన్ ఆధిపత్యాన్ని అంగీకరించటం జరిగింది గాని, జర్మని దీనిని వ్యతిరేకించింది. అప్పటికే జర్మనీకి సమర్థవంతమైన నౌకాదళం, సైన్యం సమకూరాయి. జర్మనీ కూడ వలస పాలనల కోసం రంగంలోకి దిగి ఉద్రిక్తతలు రెచ్చగొట్టిన ఫలితంగా 1906లో అల్జీరియాలో అంతర్జాతీయ మహాసభ జరిగింది. ఈ సభలో స్వల్పకాలంపాటే ఫలితాలు జరిగిన ఒక రాజీ మార్గం కుదిరింది. దాని కింద మొరాకో పై ఆధిపత్యంలో స్పెయిన్ కూడా చేరడం, ఫ్రాన్స్ ప్రయోజనాలను గుర్తించడం, మొరాకోలోకి అధికంగా చొచ్చుకు పోవడానికి, జర్మన

దేశాలకు కూడా ప్రవాహం ఇవ్వటం కొంతకాలం
పాటు సాగింది. కానీ మొదట ఫ్రాన్స్, ఇంగ్లాండ్
పై తన పరిశ్రమలను వాడుకోవడం ఇష్టంలేక
కానాల్లోంకా, ఉత్తర సముద్ర బాల్టిక్ భాగాలను
ఆక్రమించి కొత్తగా బలం సంపాదించింది.
దానితో ఒప్పందం కుదుర్చుకున్న దేశాల
మధ్య ఘర్షణలు తలెత్తాయి. 1911 లో రెండు
ఘర్షణలు మొరాక్కో అగాదీర్ లో,
మొరాక్కోలో ఫ్రెంచి వారు సంభవించింది.
దానికి ఫ్రెంచి సేనలు ఆక్రమించుకున్నందుకు
జర్మనీ బలప్రదర్శనలో భాగంగా యుద్ధ నౌకను
అగాదీర్ పంపించింది. దీని కారణంగా
వలసలు ఏర్పడి మొదట ఉత్తర ఆఫ్రికాను
యూరప్ దేశాలు విభజించి పంచుకోవడం
పూర్తయింది.

ఫ్రాన్స్ కు ఆఫ్రికాలో పెద్దదైన సామ్రాజ్యమే
ఉంది. మొరాక్కో దక్కింది. ఫ్రెంచి కాంగో లోని
అధిక భాగం జర్మనీకి ఇచ్చారు. ఇటలీకి
లిబియాను పూర్తిగా ఇచ్చివేశారు. స్పెయిన్
తన ఆధీనంలో గల ప్రాంతాలను మొరాక్కో
దక్షిణ సరిహద్దులను ఏర్పరుచుకోవడానికి
అవకాశం లభించింది. ఆక్రమించుకున్న

రాజ్యాలు ప్రశాంతంగా తమ వాణిజ్య ప్రయోజనాలు సాధించుకోవడం మొదలెట్టారు. తమ కాలనీలను సుస్థిరం చేసుకోవడం, యూరోపియన్ దేశాల ఆ ప్రాంతాల స్వజాతీయులతో, ఉత్తర ఆఫ్రికా ఇస్లామిక్ పాలకులతో సుదీర్ఘమైన అనుబంధాలు తరచూ సాగించారు.

హాలండ్ కేప్ ఆఫ్ గుడ్ హోప్ ను ఆక్రమించింది. ఆఫ్రికా నుండి ఆ డచ్ వలసదారులు ఉత్తర దిశగా పయనించి నాటాల్ ను ఆక్రమించారు. వీరిని బోయర్లు అంటారు. నెపోలియనిక్ యుద్ధాల కాలంలో బ్రిటిష్ వారు ఈ ప్రాంతాన్ని ఆక్రమించుకొనడం వలన, వారు ఇంకా ఉత్తర దిశగా పయనించి ట్రాన్స్వాల్, ఆరెంజ్ ఫ్రీ స్టేట్లను స్థాపించారు. కాని బ్రిటన్ ఆ ప్రాంతాలు కూడ తనవే అని వాదించింది. కాని బోయర్ల ప్రతిఘటన తీవ్రతరంగా ఉండడంతో వారికి స్వయం పాలన ప్రతిపత్తి ఇవ్వడానికి అంగీకరించింది. కాని 1895 లో జేమ్సన్ అనే బ్రిటిష్ సాహసికుడు, సిసిల్ రోడ్స్ ప్రోత్సాహంతో ట్రాన్స్వాల్ పై దాడి చేశాడు. ~~బోయర్ల ప్రతిఘటన~~ కాని విఫలమైనది. ట్రాన్స్వాల్ ప్రెసిడెంట్ క్రూగర్ ను జర్మనీ కైజరు విలియం II ప్రశంసిస్తూ పంపిన టెలిగ్రామ్

ద్వారా అభినందించగా, ఇది జర్మనీ, ఇంగ్లాండుల మధ్య అగాధాన్ని పెంచింది. దక్షిణాఫ్రికాలో బోయర్ రాజ్యంపై జర్మనీ ప్రాబల్యాన్ని నెలకొల్పడానికి విలియం II ప్రయత్నించాడు కాని బ్రిటన్ దానిని సాగనివ్వలేదు. అదేవిధంగా మొరాకో ఫ్రాన్స్ ప్రాబల్యంలో పడకుండా వారించేందుకు 1905-6, 1908, ~~1911~~ 1911 లలో విలియం గట్టిగా కృషి చేశాడు కాని. అయితే బ్రిటన్ ఫ్రాన్సులు ఆయన బెదిరింపులకు లొంగలేదు. ఆ రెండు రాష్ట్రాలు కూడా (అవగాహనవల్ల), ఆఫ్రికా ఖండంలో జర్మనీ ప్రాబల్యం మరింత పెరగకుండా చర్యలు తీసుకున్నాయి. కైజర్ విలియం II, మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభించడానికి ఇది ఒక ప్రధాన కారణం.

సామ్రాజ్యవాదము - వలసవాదము

(i) నూతన ప్రపంచ పీడన : Exploitation of New World

స్పెయిన్ దేశం విశాలమైన వలస వ్యవస్థను స్థాపించింది. ఈ వలస వ్యవస్థ నిర్వహణను "బోర్డ్ ఆఫ్ సెవిల్లె (Board of Seville) పర్యవేక్షించేది. దీనినే "కౌన్సిల్ ఆఫ్ ఇండియా" (Council of India) అని కూడ అనేవారు. వలసవాద దేశం సాహసం పట్ల ప్రేమ కలిగి, కీర్తి ప్రఖ్యాతుల్లో మాత్రమే కాక, నూతన ప్రపంచ వలసలలో గల సిరిసంపదల (బంగారము, వెండి లోహాల) పట్ల కూడ ఆకర్షించబడింది. బంగారము, వెండి నిజమైన సిరిసంపదలుగా భావించబడుతుండటంతో, స్పెయిన్ లెక్కలేనంత వెండి, బంగారాన్ని సంపాదించి, అతి ధనిక దేశమైంది (adu [illegible]) వెండి, బంగారు నాణెములు అధికంగా మార్కెట్లోకి రావడంతో, ధరలు ఆకాశాన్నంటాయి. భూస్వాములు, మధ్యతరగతి ధనవంతులు మాత్రమే వెండి, బంగారం నిల్వల సహాయం వల్ల లబ్ధి పొందారు. సామాన్య ప్రజలు అధిక ధరలవల్ల నిత్యావసర సరుకులు కూడ కొనలేక పోయినారు.

మార్పు ద్రవ్యం పై ప్రభావం

సాధారణ కూలీలకు పనిచేసినందుకు కొంత ధనము ఇవ్వబడేది. పట్టణాలలో అంతకంటే అధిక వేతనము పట్టు (రోజుకు) చొప్పున ఇచ్చేవారు. ఈ కారణంచేత

మార్పు క్షేత్రంపై కలిగిన ప్రభావం

కార్మికులు పెద్దఎత్తున పట్టణాలకు (2) తరలివెళ్లారు.
అయితే అనతికాలంలోనే పట్టణాలలో కార్మికుల
మిగులు (surplus) ఏర్పడటంతో (3) నిరుద్యోగ
సమస్య ఏర్పడింది. నిరుద్యోగ కార్మికులు
మురికివాడలలో, కటిక పేదరికంలో మగ్గారు.
(4) నేరాలు, దొంగతనాలు దోపిడీలు పెరిగిపోయి
మొత్తం ప్రజలలో నైతిక పతనం పెరిగింది.

యూరోపియన్ సామ్రాజ్యవాదులు భూభాగాలను
(1) గుంజుకొని వలస ప్రాంతాల ప్రజలను జంతువుల
కన్నా హీనంగా చూశారు. వలసలలోని ప్రజలను
(2) బానిసలుగా మార్చి గనులు, వ్యవసాయ పనులలో
వినియోగించారు. అయితే వలసలలోని ప్రజలను
(3) క్రైస్తవ మతంలోనికి మార్చి, మిషనరీలు వారి
స్థితిగతులను కొంత మెరుగుపరిచి, వారి
కష్టాలను కొంతమేరకు తగ్గించారు. నీగ్రో
బానిసలు అందుబాటులోనికి వచ్చాక, రెడ్
(4) ఇండియన్లు పీడన నుండి విముక్తులయ్యారు.
విదేశీయులు స్థానికులతో వివాహ సంబంధాలు నెలకొల్పి
(5) వారి సంస్కృతిని వలస ప్రజలపై రుద్దారు. మధ్య,
దక్షిణ అమెరికా మొత్తం కూడ క్రైస్తవమయం
(6) లాటినీకరణ, హిస్పానో సంస్కృతీకరణం చెందింది.
క్రమంగా ఈ ప్రాంతాలలో అందమైన పట్టణాలు,

పట్టణ భవనములు, హోటళ్ళు, చర్చిలు వెలసి, స్పానిష్ సంస్కృతితోటి లాటిన సంస్కృతి వెల్లి విరియడంలో ఈ ఖండానికి లాటిన అమెరికా అని పేరుపడింది.

Read this carefully

మర్కంటలిజం - పాత వలస విధానము:

వలస రాజ్యాలు తన వలసలలో ఒక ప్రత్యేక విధానాన్ని అవలంబించింది. దీనినే "మర్కంటలిజం" అంటారు. ఈ విధానంలో ఒక దేశ సంపద, అది కలిగివున్న వెండి, బంగారు నిల్వలను బట్టి నిర్ణయించబడుతుంది. ఈ కారణంగా ప్రతి దేశము తన ఎగుమతులను పెంచుకోవడానికి (తద్వారా బంగారం దేశంలోకి వస్తుంది కనుక) దిగుమతులను తగ్గించుకోవడానికి చూస్తుంది. ఎగుమతులను పెంచుకోవడానికి వస్తూత్పత్తి ఎక్కువ చేయాలి. దీనికి ముడి సరుకులు ~~పదార్థాలు~~ కావాలి. ~~...~~ అందుకు వలసలు బాగా ఉపకరిస్తాయి. వలస ప్రాంతాలనుండి ముడి సరుకులను తక్కువ ధరలకే కొని, వాటి నుండి ~~తయారీ~~ వస్తువులను ఉత్పత్తి చేసి, ఆ వస్తువులను అధిక ధరల్లో బంగారం రూపంలో తిరిగి వలస ప్రాంతాలలోనే అమ్మేవారు. వలస ప్రాంతాలు తయారీ వస్తువుల ఉత్పత్తి చేయరాదని, కేవలం

(1)

ముడి సరుకులను మాత్రమే ఉత్పత్తి చేయాలని నిర్బంధం విధించే వారు. వలస విధానాలు కేవలం మాతృ వలస రాజ్యం (2) తోనే వర్తకం చేయాలని, మరే ఇతర దేశాలతో వర్తకం చేయరాదని ~~ఆదేశించే~~ చెప్పేవారు. ఒకవేళ ఏదైనా ఇతర దేశం నుండి ఇతర సరుకులు ఏవైనా కొనవలసి వస్తే, వలస పాలకరాజ్యం (3) ఆమోదం పొందాలి మాతృదేశమే కొనుగోలు చేయాలి, అట్టి సరుకుల రవాణాకు మాతృదేశం (వలస పాలకరాజ్యం) యొక్క (4) ఓడలనే ఉపయోగించాలి. ఈ మర్కంటలిజమ్ అని పిలువబడే ఈ పాత వలస విధానం వలసలు ఉన్నవి మాతృదేశ (వలస పాలక రాజ్యం) లబ్ధి కోసమే అని వక్కాణిస్తుంది. కనుక వలస ప్రాంతాలు వీలైనంత మేరకు కొల్లగొట్టడమే ఈ మర్కంటలిజమ్ ధ్యేయం.

మాతృదేశం పై ప్రభావం

ఈ పాత వలస విధానం ఒక్కొక్కసారి వలస పాలక రాజ్యం పైనే ప్రతికూల ప్రభావాన్ని చూపించింది. ఉదాహరణకు స్పెయిన్, పోర్చుగల్ లు దోచుకొన్న అపారమైన వెండి, బంగారు నిల్వలను ఉపయోగించి ఇతర ఐరోపా దేశాల నుంచి నిత్యావసర సరుకులు, విలాస వస్తువులు అధిక ధరలకు కొనేవి. (5) కాని అవి తయారీ వస్తువుల ఉత్పత్తిని నిర్లక్ష్యం చేయటం వల్ల బంగారు నిల్వలు పెంచుకోలేక వర్తక సమతుల్యతను సాధించలేకపోయాయి. ఒకవేళ ఏదైనా కొత్త వస్తువులను ఉత్పత్తి చేసి ఇతర దేశాలకు

ఎగుమతులు దిగుమతులను నియంత్రించి ఆ దేశాల్లోకి
విదేశీ వస్తువులపై విధించటం దిగుమతుల సుంకం
చాలా అధికంగా ఉండటం వల్ల (రక్షణాత్మక
విధానము వల్ల) అది వీలుపడేది కాదు. ఫ్రాన్సు
చక్రవర్తి అయిన 14వ లూయీ మంత్రి అయిన
కోల్బర్ట్ (Colbert) ఈ విధానాన్ని ఎంతో తరచూ
అనుసరించాడంటే, ఈ విధానానికి అతని పేరు
మీదుగా కోల్బర్టిజమ్ అని పేరు పడింది.
ఈ విధానంలో వలసలను స్థాపించటం, వాటిని పటిష్టంగా
పెట్టి వలసవాద రాజ్యాలు లబ్ధి పొందటం ముఖ్యమైనది.
స్పెయిన్, పోర్చుగల్ వలసలనుంచి వచ్చిన
అపారమైన వెండి, బంగారు నిల్వల వల్ల వాటి పరిశ్రమలను
నిర్లక్ష్యం చేయటం వల్ల దిగుమతులు ఎగుమతుల
కంటే బాగా పెరిగిపోయి వాటి ఆర్థిక వ్యవస్థ చితికి
పోయింది. ఆర్థికంగా అవి ఇతర వలసవాద
దేశాలకంటే వెనుకబడ్డాయి. రాజకీయంగా కూడ బలహీన
పడ్డాయి. ఈ దేశాలు వాటి లోటు బడ్జెట్లను
భర్తీ చేసుకొనేందుకు వలస ప్రాంతాల ప్రజలపై పన్నులను
విపరీతంగా పెంచటంతో, వలసలలోని ప్రజలు
వలసవాద దేశంపై తిరుగుబాటు
చేసి, స్వాతంత్ర్యం పొందటం మొదలు
చేయగలిగారు.

నాలుగవ ప్రపంచంలోని వలస ప్రాంతాలను ఈ విధంగా దోపిడీ

~~అ~~ చేయటం ~~ఒక~~ కేవలం స్పెయిన్, పోర్చుగీసు
లకే పరిమితం కాలేదు. యూరప్ లోని ఇతర దేశాలైన
హాలండ్, ఇంగ్లాండ్, ఫ్రాన్స్ లు కూడ ఇదే విధానాన్ని
అవలంబించాయి. ఉదాహరణకు ఇంగ్లాండ్, అమెరికా
లోని దాని వలస దేశాలను ముడి సరుకుల ఉత్పత్తి
మార్పిడి (1) అనుమతించి, తయారీ సరుకుల ఉత్పత్తి*
~~ఉత్పత్తిని నిషేధించింది. ఒకవేళ వారు తయారీ~~
~~సరుకు ఉత్పత్తి చేయాలను కుంటే ముందస్తు అ~~
~~ఇంగ్లాండ్ అనుమతి పొందాలి.~~ ~~వారు~~ చేయవద్దని ఆదేశించింది.
వారు ఇంగ్లాండ్ తో తప్ప (2), ఏ ఇతర దేశాలతో వర్తకము
చేయటం నిషేధించింది. ఒకవేళ వారు అలా
చేయాలనుకుంటే ఇంగ్లాండ్ నుంచి ముందస్తు
(3) అనుమతి పొందాలి. వారు ఇంగ్లాండ్ తప్ప, ఇతర
దేశాల నుంచైనా సరుకులు కొనరాదని చెప్పింది. వాటి
(4) రవాణాకు కేవలం ఇంగ్లాండ్ ఓడలను మాత్రమే
ఉపయోగించాల్సి వస్తుందని చెప్పింది. అంతే కాదు
ఓడలు ముందు ఇంగ్లాండ్ ఓడరేవుల వద్దకు వచ్చి,
సుంకములను చెల్లించిన తర్వాత మాత్రమే (5) వాటి
గమ్యస్థానములకు వెళ్ళనిచ్చేవారు. ఈ దిగుమతి
సుంకములు కూడ చాల ఎక్కువగా ఉండెడివి.
(6) వలస ప్రాంతాల ప్రజలపై విధించే అంతర్గత పన్నులు
కూడ చాల ఎక్కువగా ఉండేవి. వలస ప్రాంతాల
ప్రజలు సహజంగానే ఇట్టి నిబంధనలను

వ్యతిరేకించు విధంగా ఉద్యమం చేసేవారు. ఆసియాలోని ఉష్ణమండల దేశాలు నూతన ప్రపంచంలోని శీతోష్ణ మండల ప్రాంతాలలోని వలస ప్రాంత ప్రజల పట్ల ఇదే రకమైన విధానాన్ని అవలంబించారు.

(ii) Trans-Atlantic Slave Trade.

వలసవాద చరిత్రలో, బానిసత్వం, బానిస వర్తకము ముఖ్య స్థానాన్ని ఆక్రమిస్తాయి. వలసవాద దోపిడీ యొక్క చెడు ప్రభావములలో ఇది ఒకటి. స్పెయిన్ దేశస్థులు, ఐరోపాలోని ఇతర దేశాలవారు నూతన ప్రపంచంలో స్థిరపడిన ఐరోపా వలస ప్రాంతాల సహజవనరులను వినియోగంలోకి గరిష్ఠంగా తేవడానికి కావలసిన కష్టజీవుల ... చేశారు. వారు వెండి, బంగారు గనుల త్రవ్వకమే కాక, పొగాకు, తేయాకు, కోకో, మొక్కజొన్న, చెరకు మొదలగు పంటలు, ఉత్పత్తి సాగు చేశారు. ఈ పంటలు వలస ప్రాంతాలలో సహజంగా పెరిగేవి. ఐరోపాలోని శీతల ప్రాంతాల నుంచి వచ్చిన వీరు, వలస ప్రాంతాల ఎండ వేడిమిని తట్టుకొని లేకపోయేవారు, వ్యవసాయంలో నిమగ్నం కాలేకపోయారు. ఈ కారణంగా వ్యవసాయానికి కూలీలుగా స్థానికంగా ఉండే రెడ్ ఇండియన్స్ వినియోగించేవారు. కాని ఈ రెడ్ ఇండియన్స్ సమావాలని తక్కువైన

వ్యవసాయపు పనులు ~~చేయుట~~ వారిచే చేయించు
~~కోవ్వు~~ దుస్సాధ్యమని అనతి కాలంలోనే
తెలుసుకున్నారు. పైగా ఈ రెడ్ ఇండియన్లు
reasons చాల ఎక్కువ కూలిని డిమాండ్ చేసేవారు.
తరువాత వలస ~~తెల్లవారు~~ నీగ్రో కూలీలు ఆఫ్రికా ఖండ
వాసులను తీసుకురావటం మంచిదని
ఆలోచించారు. వారైతే ఉష్ణ ప్రాంతంలో కూడ
కష్టపడి పని చేయగలరు అలవాటు పడి ఉన్నారు.
వారు తక్కువ కూలికే సంతృప్తి చెందుతారు.
ఐరోపా వర్తకులు ఆఫ్రికా నీగ్రోలను
దిగుమతి చేసుకొని, వారిని బానిసలుగా
అమెరికాలోని ఎస్టేటు యజమానులకు
అమ్మసాగారు. ఉష్ణమండల ప్రాంతాల
వాతావరణానికి అలవాటు పడి ఉన్న
నీగ్రోలు ~~వ్యవసాయ~~ క్రొత్త ప్రపంచంలోని
వలసలలో వ్యవసాయ కూలీలుగా బాగా
నప్పారు.

స్పెయిన్, పోర్చుగీసు, హాలండ్, ఇంగ్లాండ్
ఎలా జరిగేది. మొదలైన దేశాల బానిస వర్తకులు ఆఫ్రికాలోని
ప్రాంతాలలోని వర్తక స్థావరాల వద్ద ఉండి,
తీరంలో ఉండే నీగ్రోలను, లోపలి
ప్రాంతంలో ఉండే నీగ్రోలపై దాడి జరిపి
పట్టుకోవడానికి వినియోగించేవారు.

అట్లా పట్టుబడిన నీగ్రోలను కాల్ప వారి పట్టుల్లో కాని, నాగరిక ప్రపంచానికి బానిసలుగా (రవాణా చేసి) అక్కడ వస్తువుల వ్యవసాయాలకు చాల అధిక మొత్తానికి అమ్మారు. ~~...~~ బానిస వర్తకము చాలా తేలికైన లాభసాటి వ్యాపారం అయింది. చివరికి రాజులు, రాణులు కూడ ఈ వర్తకాన్ని ప్రోత్సహించారు. ~~...~~ ఇంగ్లాండుకు చెందిన ఎలిజబెత్ రాణి, సర వాల్టర్ రాలీ, జాన్ హాకిన్స్ మొదలైన బానిస వర్తకులను ప్రోత్సహించి వారి లాభాలలో వాటా పొందినది. నీగ్రోలు ఆఫ్రికా తీరాలలో జంతువుల వలె వేటాడ ~~బడి~~ బడి, అమెరికా లోని వలసలకు ఓడలలో బానిసలుగా పంపబడేవారు. ఓడలలో ~~...~~ అనారోగ్యగ్రస్తులైన వారికి అరలలో కుక్కబడి వలసలకు రవాణా చేయబడేవారు. ఎవరైనా నీగ్రో ఆహారం నిరాకరించి గాని తిరుగుబాటు గాని ఫిర్యాదు చేస్తే ~~...~~ వారిని విపరీతంగా కొట్టి హింసించేవారు. పెద్ద నీగ్రో ~~...~~ బానిసలు రెడ్ ఇండియన్ బానిసలు స్పెయిన్, పోర్చుగీసు వ్యవసాయాల నిర్వహణకు treatment కు ~~...~~ బలి అయి ప్రాణాలు కోల్పోయారు. ఇంకా అనేక మంది

నీగ్రో బానిసల గవ్యస్థనము వేరే వారిది సీమలో వ్యాప్తి చెందారు.

స్పెయిన్ దేశస్థులు దక్షిణ అమెరికాలో ప్రైవేట్ నిమిత్తం బానిసలను దిగుమతి చేసుకుంటే, ఆంగ్లేయులు ఉత్తర అమెరికాలో తోటలకు, ఇళ్ళ పనులలో వ్యవసాయ పనుల నిమిత్తం బానిసలను కొనుగోలు చేసేవారు. 1619 లో వర్జీనియా లోకి మొదటి నీగ్రో బానిస దిగుమతి చేయబడ్డారు. అక్కడి నుండి రెండు శతాబ్దాల పాటు నీగ్రో బానిస వర్తకము ప్రాముఖ్యత పొందుతూ నిరాటంకముగా విలసిల్లినది. USA లో స్వాతంత్ర్య పత్రము వ్రాసిన తర్వాత దక్షిణ ప్రాంతాలలో బానిసత్వాన్ని పాటించారు. పారిశ్రామికీకరణ బాగా వృద్ధి చెందిన ఉత్తర ప్రాంతాలలో [ఉదాహరణకు కొత్తగా విస్తరణ చేయబడిన లూసియానా(Lousiana)] బానిసత్వాన్ని వ్యతిరేకించారు. 1793 లో ప్రత్తి నుండి గింజలను వేరు చేయు యంత్రము కనిపెట్టబడి ప్రత్తి పరిశ్రమకు ఒక ఊపునిచ్చినది. దీంతో దక్షిణాది ప్రత్తి పెంపకం దారులు బానిస వ్యవస్థకు వత్తాసు పలికారు. వీరిలో కొంత మంది, బానిస వ్యవస్థను

వ్యాపారికి ఉన్న ~~...~~ ఉత్తర ప్రాంత వాళ్లు
కొంత మందిని చంపి వేశారు కూడ. USA లో
ఉత్తర, దక్షిణ ప్రాంత వలస వాదుల జరిగిన
అంతర్ యుద్ధానికి కారణాలలో ఒకటి బానిస
వ్యవస్థను రద్దు చేయటం. ఆ సమయం లోన
USA ప్రెసిడెంట్ అయిన
బానిస వ్యతిరేక ఉద్యమాన్ని బలపరచాడు.
అలాగే అంతర్ యుద్ధం అంతం కాగానే, 1865 లో
బానిసవ్యవస్థను పూర్తిగా రద్దు చేశారు. USA
రాజ్యాంగానికి చేసిన 13వ సవరణ ద్వారా ఇది సాధ్యమైంది.

1793 లో ఫ్రెంచి విప్లవకారులు, బానిసత్వం,
బానిస వర్తకాలు చట్ట విరుద్ధమైనవని
ప్రకటించారు. ఫ్రాన్సులో చట్ట చివరకు
1848 లో బానిసత్వం నిర్మూలించబడింది.
ఇంగ్లాండు లో కూడ బానిసత్వ వ్యతిరేక ఉద్యమం
ప్రారంభమైనది. 1808 లో విలియం విల్బర్‌ఫోర్స్
అను పార్లమెంట్ సభ్యుని వాక్పటిమల కారణంగా
బ్రిటిష్ వలస ప్రాంతాలలో బానిస వ్యాపారం
నిర్మూలించబడింది. 1833 లో బ్రిటిష్ సామ్రాజ్యం
అంతటా బానిసత్వాన్ని నిర్మూలించేందుకు
బ్రిటిష్ పార్లమెంటు చట్టం చేసింది. మిగిలిన
ఇతర దేశాలు కూడ బానిసత్వాన్ని నిషేధించాయి.
బ్రెజిల్ లో బానిసత్వం 1888 వరకు కొనసాగింది. ఇప్పటికీ
ఆఫ్రికా, ఆసియా ఖండాలలోని కొన్ని దేశాలలో చట్టం నిషేధిస్తున్నా
ఒక రకమైన బానిసత్వం ఉంది.

(iii) Tribute from Asian conquests

ఆసియాలోని ఇతర ప్రాంతాలలో పాశ్చాత్య దేశాలకు చెందిన వాణిజ్య వర్తక కంపెనీలు రాజకీయ అధికారాన్ని సంపాదించాయి. విదేశీ రాజ్యాలు ఇట్టి వర్తక కంపెనీల నుండి కొంత డబ్బు వసూలు చేసేవి. ఈ చెల్లింపులనే కప్పములు (tributes) అంటారు.

ప్లాసీ యుద్ధంలో విజయం సాధించడం ద్వారా బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ ఇండియాలో అత్యంత ధనిక ప్రాంతమైన బెంగాల్ పై తన ఆధిపత్యాన్ని పొందింది. ఈ కంపెనీ ప్రధానంగా వర్తకం కోసం వాళ్ళచేత స్థాపించబడినది. ఇంగ్లండు నుండి సుదూర ప్రాంతం కావున ఇండియాలోని కంపెనీ, కార్యకలాపాల నిర్వహణ బ్రిటిష్ ప్రభుత్వానికి అంతగా తెలియదు. బెంగాల్‌లో కంపెనీ యొక్క అధికారులు పెద్ద సంఖ్యలో నున్న అధికారాల చేత చెలాయించి అయ్యారు. ఈ అధికారుల చేతిలో పెద్ద మొత్తాలు ఉండేవి కాని ఈ అధికారులు ఇంగ్లాండ్ ప్రభుత్వం అనుమతి ~~పొందవలసిన~~ ~~అవసరం~~ ఉండేది కాదు.

ఈ అధికారాలతో కొందరు

నిజాయితీ ధృవీకృత్యం చేస్తుపడినవారు. సంపదను కొల్లగొట్టుకుంటు వీరికి ఏ విధేమ సాధ్యమైన అధికారాలు. వీటిలో పై అధికారాల లేని ప్రాపకం కోసం క్రొత్తగా ఉండిబాను రాజుల x ఉండిన అధికారాల నుంచి గ్రహించి బహుమానాల రూపంలో విపరీతమైన భూస్వామ్య ప్రాగాణిస్తారు. తతుర్వ రాజుల కొంది దానపత్రాల అధికారాల (ఉపిండిలు తంపేని అధికారాలు) ప్రైవేటు పౌరులకు ద్వారా వారి వనరుల పెంచుకున్నారు, పిల్లలు అవరోధ సంకలనాల ద్వారా దాన్ని సంపాదించినారు. భూరీలు ప్రముఖుల (nobles) దొరల సామంతులు (chiefs)కి ఇచ్చిన బహుమానాలు వీరు అధికారం పొందినవారు. ఈ విధంగా తంపేని నేల భూలేత భూములో లోతుగా అనలు కాలంలో సంపదను సాధ పెట్టుబడి, ఇంగ్లండులో సమాజంలోని అన్ని వర్గాల ప్రజలలో లో భూస్వామ్య (అర్థికతను) ప్రోత్సహించింది. ఉన్నందున కంపెనీ లాభాలను, అనర్హులైన పదవులలో లేని బంధువులకు నియమించి

వారి కంపెనీపై వచ్చిన విమర్శలు [illegible]. పైగా
షేర్ల డివిడెండ్ల కోసం ప్రశ్నించసాగారు.
1767లో డివిడెండు 10 శాతం కాగా, 1771
లోపల 12.5 శాతానికి పెంచాలని కోరారు. పాలక
మంత్రులు, ఇంగ్లీషు పార్లమెంటు సభ్యులు కూడా
ఈ సంపద జాబితాకి లోనయ్యారు. ఇంగ్లాండు
జాతీయ ఋణాన్ని తీర్చడానికి ఇండియాను
వాడుకోవచ్చునని ఆలోచన ప్రబలింది. ఒక
తరహావారు, ఇండియాపై ఇంగ్లాండు
ప్రత్యక్ష పాలన సాగిస్తే, ఇంగ్లాండ్ జాతీయ
ఋణం తీర్చేందుకు వీలుగా లాభాలు దండిగా
వస్తాయని సూచించారు. మరికొంతమంది మంత్రులు,
పార్లమెంట్ సభ్యులు ఈస్టిండియా కంపెనీని
బ్రిటీష్ ప్రభుత్వానికి కప్పము (tribute)
చెల్లించాలని వచ్చిన విమర్శల ద్వారా ప్రజల
పన్నుల భారం పెరగకుండా చూశారు. అట్టి
కప్పము (tributes) వల్ల ఇంగ్లాండ్ ఋణం
తీరటమే కాక ప్రజలపై అధికంగా పన్నుల
భారం తగ్గించవచ్చునని వీరు
అభిప్రాయపడ్డారు. వీరి సర్వసమానుల

ఈస్టిండియా కంపెనీ బ్రిటిష్ ప్రభుత్వానికి ప్రతియేటా 400,000 పౌండ్లు తప్పని చెల్లించాలని చేసిన చట్టము. W.E.H Lecky నుడివినట్లుగా ఇటువంటి చట్టపరమైన సామ్రాజ్యపు లోనుండానే ఇంగ్లాండు ప్రజలు ఈస్టిండియా కంపెనీ యొక్క వర్తక ఆదాయము, వారి అధి రాజకీయ అధికారము సంపాదించిన (ఇండియాలో) ప్రాంతాల రెవిన్యూలు, రెండింటికి తేడా లేదు చూసారు. రెండవ రకమైన ఆదాయాన్ని నష్టం వసూలు పెద్దమొత్తంతో భావించాము కంపెనీపై విధించారు. అది స్థిరమైన బద్ధంగా కట్టే మొత్తము కాక, ఏటా 4,00,000 పౌండ్లు చెల్లింపు ఏర్పాటు. కంపెనీ ఆర్థిక పరిస్థితి ఇందుకు అనుకూలించక పోయినను విధించారు. బలవంతంగా వసూలు చేసిన మొత్తము వల్లనే కంపెనీ దివాలా తీసే పరిస్థితి దాపురించింది. ఒక అంచనా ప్రకారం ఏటా ఇక్కడినుంచి ప్రతియేటా కంపెనీనుండి బ్రిటిష్ ప్రభుత్వానికి రెండు మిలియన్ పౌండ్లు చెల్లింపు జరుగుతుండేది.

హాలండ్ (చెందిన) డచ్ ఈస్టిండియా కంపెనీ కూడా వర్తకం
పైనే ఆసక్తి కలిగివుండేది కాని గవర్నమెంటును
స్థాపించాలనుకోలేదు. కాని వర్తకము, ప్రభుత్వ
(స్థాపించాలన్న) పై ఆధారపడి వుండటంతో క్రమేణా కాలంలో
గ్రహించింది. ఈ కారణంగా 1750 నాటికి భూభాగాలపై
రాజకీయంగా ప్రాబల్యం సాధించింది. స్థానిక పాలకుల
ఒప్పందాలు కుదుర్చుకొని, ఈ కంపెనీ తన వర్తక
స్థావరాల నుండి అధిపతులు (ఇండోనేషియా) పెద్ద
పెద్ద భూభాగాలపై పరోక్షంగా అధికారం సాధించింది.
అయితే ఈ విధానంలో ~~[illegible]~~ క్రమంగా లాభాలు
క్షీణించటం ప్రారంభించటం చివరకు కంపెనీ దివాళా
తీసే నట్లు, డచ్ ప్రభుత్వం మొత్తం కంపెనీని
1800లో తనే స్వాధీనం చేసుకుంది. క్రమంగా తప్పకుండా
డచ్ ప్రభుత్వానికి తప్పులు చెల్లించబడేవి
ఉండేది. 1834 నుండి ~~1877~~ 1877 లమధ్య
~~[illegible]~~ దీవుల నుండి (ఇండోనేషియా?)
837,400,000 గిల్డర్లు డచ్ ప్రభుత్వానికి
ముట్టింది.

ఫిలిప్పైన్స్‌లో కూడా స్పెయిన్ పాలన ~~[illegible]~~
గవర్నర్-జనరల్ ద్వారా సాగింది. అక్కడ విధించిన పన్ను
విధానము ప్రత్యేక తరహాలో ఉండేది. గవర్నర్ జనరల్
కాని ప్రాబల్యం తన సొంత ప్రతినిధులు నియమించి ఉన్న ప్రదేశాలలో పౌర గవర్నర్ల ద్వారా,
అలా కాని ప్రాంతాలలో మిలటరీ అధికారుల
ద్వారాను పన్నులు ప్రత్యక్షంగా వసూలు చేయించేవారు

29.9.03 2. Types of Empires, settlement & non-settlement (71)

మానవ చరిత్ర ప్రారంభంలో ఏర్పరచ బడిన వలస సామ్రాజ్యాలు రెండు రకాలు - స్థావర నివాస (settlement) వలస సామ్రాజ్యాలు, స్థావర నివాస రహిత (non-settlement) వలస సామ్రాజ్యాలు. ఒక దేశానికి చెందిన వ్యక్తులు గాని, వ్యక్తుల సమూహాలు గాని, ఇతర దేశాలకు వెళ్లి అక్కడ శాశ్వతంగా స్థిరపడి, అక్కడ ప్రాంతంగా వలసల ను ఏర్పాటు చేసినట్లైతే, మాతృదేశము యొక్క సార్వభౌమాధికారము క్రింద నిర్వహించుకొనుచున్నప్పుడు వాటిని settlements (స్థిరనివాసాలు) అని అంటారు. అట్టి వలసలు పెద్ద ఒక మాతృదేశానికి చెందినవి అయితే వాటిని స్థిరనివాస సామ్రాజ్యాలు అంటారు.

అట్లు కాక కొందరు వ్యక్తులుగాని, వ్యక్తుల సమూహాలుగాని ఒక విదేశానికి వెళ్లి, ~~శాశ్వత~~ వర్తక, వ్యాపారముల కొరకు తాత్కాలిక వలసలను ఏర్పాటు చేసుకొని, ఆ నాటి ప్రదేశంలో ~~[illegible]~~ ఎలాంటి [illegible] ప్రాంతాలను జయించి [illegible] శాశ్వత నివాసము ఏర్పరచుకొనక, వాటిని మాతృదేశ సార్వభౌమాధికారము క్రింద పరిపాలిస్తే అట్టి వానిని స్థావరనివాసములు కాని సామ్రాజ్యం అంటారు.

పాత ప్రపంచంలో ఏర్పడిన [illegible] ప్రాచీన సామ్రాజ్యం, ఉత్తర అమెరికా [illegible] ఆస్ట్రేలియా, న్యూజిలాండ్లలో ఏర్పడిన బ్రిటిష్ సామ్రాజ్యాలు సెటిల్మెంట్ సామ్రాజ్యాలకు ఉదాహరణలు.

ఇండొనేషియాలో డచ్ సామ్రాజ్యము, ఇండియాలో
బ్రిటిష్ సామ్రాజ్యము, ఆసియా, ఆఫ్రికాలలో
ఫ్రెంచ్ సామ్రాజ్యము నాన్-సెటిల్మెంట్ సామ్రాజ్యా
కు ఉదాహరణలుగా పేర్కొనవచ్చు.

30.9.03 **Latin అమెరికా:** లాటిన్ భాష నుండి
ఉద్భవించిన స్పానిష్, పోర్చుగీస్, ఫ్రెంచ్ మొదలైన
భాషలు మాట్లాడే ప్రజలుగల దక్షిణ, మధ్య అమెరికా
దేశాలను లాటిన్ అమెరికా అని పిలుస్తారు.
కారిబ్బియన్ దీవులు కూడ దీని క్రిందకు వస్తాయి.
ఫ్రెంచ్ భాష మాట్లాడబడే హైతి ఫ్రెంచ్ గయానా,
ఫ్రెంచ్ వెస్ట్ఇండీస్ లను కూడ లాటిన్ అమెరికాలో
చేర్చవచ్చు. లాటిన్ అమెరికాలో మొత్తం 20
రిపబ్లిక్స్ ఉన్నాయి- మధ్య అమెరికాలో 7,
కారిబ్బియన్ లో 3, దక్షిణ అమెరికాలో 10.

బ్రెజిల్ మినహా మిగిలిన లాటిన్ అమెరికాలో
అత్యధిక భాగం స్పెయిన్ చక్రవర్తిచే పరిపాలించ
బడగా, బ్రెజిల్ పోర్చుగల్ రాజుచే పాలించ
బడేది. ఈ వలస ప్రాంతాలు మాతృదేశం
(వలస పాలన రాజ్యం) చే నియమించబడిన
గవర్నర్లచే పాలించబడేవి. ప్రతి ఏటా ఈ
గవర్నర్లు ఓడల నిండుగా బంగారం, వెండి, ముడి
సరుకులు మొదలైనవాని మాతృదేశపు చక్రవర్తు
లకు పంపేవారు. వీరు ప్రజలపై అధిక పన్నుల
భారం మోపేవారు. స్థానికులలో అధిక శాతం

అతిసంపన్నులైన భూస్వాముల చేతుల్లో ఉండేవి. ఈ
భూస్వాములకు ప్రత్యేకమైన రాజకీయ, సాంఘిక
ప్రతిపత్తి ఉండేది. స్పెయిన్‌లో పుట్టిన స్పెయిన్
వారు, పోర్చుగల్‌లో పుట్టిన పోర్చుగీసు వారు
ముఖ్యమైన అన్ని ప్రభుత్వోద్యోగాలను పొందేవారు.
భూములలో అధిక భాగం కూడ వీరి క్రిందే ఉండేది.
స్థానికంగా ఉండే ఇండియన్లు (రెడ్ ఇండియన్లు)ను
(బానిసలుగా పట్టుబడినవారు) చేతగాని, ఆఫ్రికా
బానిసల చేతగాని ఈ భూములలో వ్యవసాయం
చేయించేవారు. ఈ బానిసలు అణచివేయబడి
దారిద్ర్యానికి గురి అయ్యేవారు. క్రియోల్సు అనగా
లాటిన్ అమెరికాలో పుట్టిన స్పెయిన్ జాతి వారు,
పోర్చుగీస్ జాతి వారు లేదా ఫ్రెంచ్ జాతి వారు
రెండవ తరగతి పౌరులుగా చూడబడేవారు. వీరికి
~~ఈ~~ పాలకులు ~~ఇంకా~~ అధికారంగాని ప్రతిష్ఠ ప్రతిపత్తి
గాని ~~x~~ లభించేవి కావు.

మాతృదేశాలైన పోర్చుగల్, స్పెయిన్‌లు
పాలన పద్ధతిని (మర్కంటైలిజమును) అనుసరించేవారు.

స్పెయిన్ చక్రవర్తులు తమ వలస దేశాల
ప్రజల ఆధునీకరణకు, విజ్ఞానసంపత్తి పెంపు
ప్రోత్సహించక, క్రైస్తవ మతవ్యాప్తికరణకు కృషి చేశారు.
వారు శాంటో డొమింగో, లిమా, మెక్సికన్ నగరాలలో
విశ్వవిద్యాలయాలు నెలకొల్పారు. అచ్చు ప్రింటింగ్ ప్రెస్సులు

గ్రంథాలయాలను మొదటిసారిగా నెలకొల్పారు. కొద్దిమంది స్పెయిన దేశస్థులు, పోర్చుగీస్ వారు రెడ్ ఇండియన్స్ ను చంపేటంతోపాటు బానిసలుగా వ్యాపారం చేసినప్పటికి, ఎక్కువ మంది వారితో వివాహ సంబంధాలు నెలకొల్పి మిశ్రమ జాతి ఉత్పత్తికి దోహదం చేశారు. పోర్చుగీసు సెట్లర్స్, స్పానిస సెట్లర్స్ కంటే అధిక స్వేచ్ఛను అనుభవించేవారు. లాటినా స్థలలో ఏర్పడిన వలసలు స్వయం పరిపాలన హక్కు కూడా ఇవ్వబడినాయి.

ఇండొనేషియా: ఇప్పుడు ఇండొనేషియా గా పిలువబడుతున్న డచ్ ఈస్ట్ ఇండీస్ 3000పైగా ద్వీపాలను కలిగి ఉంది. ఈ ద్వీప సముదాయము 6400 కి.మీ పొడవు 1600 కి.మీ. వెడల్పు కలిగి ఉంది. జావా, సుమత్రా, బోర్నియో, సెలెబెస్ ముఖ్య ద్వీపాలలో అతి పెద్దవి. జావా ఈ ద్వీప సముదాయానికి దాదాపు మధ్యలో ఉంది. ఇతర ద్వీపాలను బాహ్య ద్వీపాలు (outer islands) అంటారు. ఈ ఈస్ట్ ఇండీస్ సహజ వనరులకు అతి ప్రసిద్ధి చెందిన ప్రాంతం.

16వ శతాబ్దంలో పోర్చుగీసువారు ఈ ప్రాంతానికి వచ్చారు. వారు సుగంధ ద్రవ్యాలు పండే దీవుల వల్ల ఆకర్షితులయ్యారు. అయితే కాథలిక్ క్రైస్తవ మత వ్యాప్తి ధోరణి వారి వైఫల్యానికి దారితీసింది. 1602 లో నెదర్లాండ్స్ యునైటెడ్ ఈస్ట్ ఇండియా కంపెనీ ఏర్పాటు చేయబడింది. ఈ కంపెనీ ప్రభుత్వము చే నియంత్రించబడేది. కావలసిన మూలధనాన్ని సమకూర్చి, కంపెనీ డైరెక్టర్లను ప్రభుత్వమే నియమించింది. 21 సంవత్సరాల పాటు తూర్పు ప్రాంతాల వర్తకము పై ఈ కంపెనీకి గుత్తాధికారం ఉండేది. డచ్ వారికి వర్తకమే ధ్యేయం కాని భూభాగాలు ఆక్రమించాలని ఉండేది కాదు. బ్రిటిష్ వారికి ఈ ద్వీప సముదాయంలో కొన్ని స్థావరాలు ఉండేవి. వాటిలో ముఖ్యమైనది జావా ద్వీపం.

లోని బటావా, సుమత్రా ద్వీపంలోని బెనకులెన్.
1623 లో వర్తకంలో పోటీ కారణంగా పదిమంది
బ్రిటిష్ వారు, తొమ్మిది మంది జపాను వారు ఈ ద్వీపాలలో
డచ్ వారిచే వధించబడ్డారు. దీనినే అంబాయన
దురాగతం (Amboyna Massacre) అంటారు. 1624 లో
బ్రిటిష్ వారు ఈ ప్రాంతంలో గల వారి స్థావరాలను
ఇండియాలో గల డచ్ స్థావరాలతో మార్పిడి
చేసుకున్నారు. ఆమ్స్టర్‌డామ్ లో కంపెనీ
డైరెక్టర్ల నిర్ణయంతో కదిలియున్నను, 17వ
శతాబ్దంలో డచ్ ఈస్టిండియా కంపెనీ
ఈస్టిండీస్ లో మలుకుల మిరియాల వ్యాపార
కార్యకలాపాలకు పాల్పడవలసి వచ్చింది.

18వ శతాబ్దినికల్లా, ఈ డచ్ కంపెనీ
జావాలో తన ప్రాబల్యాన్ని స్థాపించినా, దానిలో
తక్కువ ప్రాంతాన్ని మాత్రమే నేరుగా పాలించేది.
అప్పటికి చైనా నుంచి వలస వచ్చిన వారి సంఖ్య
పూర్తిగా పెరిగియుండగా, కంపెనీ చైనా వారిని వర్తకంలో
మధ్యదళారులుగను, పన్నుల వసూలులో
మధ్యవర్తులుగను నియోగించేది. జావా
బయటి ప్రాంతాలకు కంపెనీ ప్రాబల్యం
విస్తరించలేదు. 18వ శతాబ్ది రెండవ అర్ధ భాగంలో
ద్వీప సమూహాల వర్తకంపై కంపెనీకి గల
పట్టు బలహీనపడింది. కంపెనీ అధికారులలో

అవినీతి పెచ్చు మీరి, కంపెనీ ఋణ భారం ఒక్కసారిగా పెరిగిపోయింది. 1799 లో కంపెనీ క్లిష్ట స్థితిలో ఉండగా నెదర్లాండ్స్ ప్రభుత్వమే ముందుకు వచ్చి కంపెనీని తన చేతుల్లోకి తీసుకుంది.

ఈ సమయంలో ఐరోపాలో నెపోలియన్ యుద్ధం వచ్చింది. బెల్జియం, హాలెండ్ మున్నగు దేశాలు నెపోలియన్ ఆధిపత్యంలోకి వచ్చాయి. నెపోలియన్ సోదరులలో ఒకడైన లూయిస్ బోనపార్టీ హాలెండ్ కు రాజు కావించబడి, కొంతకాలంపాటు హాలెండ్ తన సామ్రాజ్యమును ఇంగ్లాండు వారికి కోల్పోయింది. 1811, 1816 ల మధ్య నెదర్లాండ్ యొక్క ఇండోనేషియా ప్రాంతాలను, బ్రిటిష్ వారు పరిపాలించారు. ఈ కాలంలో జావాలో చాల కొత్త రోడ్లు నిర్మించబడి, గ్రామీణ పరిపాలన పటిష్ఠం కావింపబడి క్రమబద్ధీకరించబడింది. ఆంగ్ల గవర్నరైన "రాఫిల్స్" భూమిశిస్తు పద్ధతి ప్రవేశ పెట్టాడు. దీని వల్ల ద్వీపాలలోని గ్రామ పెద్దలకు, ప్రభుత్వానికి మొదటిసారిగా ప్రత్యక్ష సంబంధాలు ఏర్పడినవి. 1816 లో ద్వీపసముదాయం లోని వలసలు తిరిగి హాలెండ్ చేతికి వచ్చాయి, 1830 లో హాలెండ్ "కల్చర వ్యవస్థ" అను బలవంతపు సాగు విధానాన్ని ప్రవేశపెట్టింది.

ఈ కల్చరవ్యవస్థ ద్వీపంలోని భూమిని

గ్రామీణులను దోచుకోవటానికి ఉద్దేశించినది. ఈ ~~ఈ~~ విధానంలో భూములని రైతులు పాలకుల కోసం వ్యాపారపంటలు తమ పొలాల్లో పండించాలి. చట్టరీత్యా 1/5 భూమిలో పండించవలసి ఉన్నా, నిజానికి 2/5 రెండు (అంతకంటే ఎక్కువ భూమిలో వ్యాపారపంటలు ప్రభుత్వం కోసం పండించవలసి వచ్చేది.

ఈ విధానాన్ని అవలంబించడానికి పెద్ద కారణాలున్నాయి. మొదటిది డచ్ గవర్నమెంట్ డచ్ ఈస్టిండియా కంపెనీవలె అధికంగా ఉన్న పద్ధతినుండి. డచ్ కంపెనీ పన్నుల వసూళ్లు చైనా వ్యాపారాలపై ఆధారపడటంవల్ల దానికి గ్రామాలతో సంబంధాలుండేవి కావు. అంతే కాక ఇండోనేషియా ~~భూముల~~ సారవంతమైన భూములనుండి లాభం పొందటానికి అవకాశం లేదు. 1811, 1816 మధ్య ఇంగ్లీషుపరిపాలన డచ్ వారికి కళ్లు తెరిపించింది. ఇప్పుడు వారు ఈ వలసలలో తమ పట్టు బిగించాలని నిశ్చయించుకున్నారు.

ఈ కల్చర్ వ్యవస్థ యొక్క సూత్రాలు క్రింది విధంగా ఉంటాయి.

రైతు తనకున్న భూమిలో 1/5 వంతునుండి 2/5 వంతువరకు, గవర్నమెంట్ తనకు నచ్చిన ఎగుమతి పంటకోసం కేటాయించాలి. రైతులు [illegible] తన కున్న శ్రమలో [illegible]

లో కొంత భాగాన్ని డచ్ గవర్నమెంట్‌కు ఇచ్చేయాలి.
అలాగే (రైతు) ప్రభుత్వాలు కూడా సంకేతముంచిన
భూములలో కేవలం ~~వర్త~~ వాణిజ్య పంటలను మాత్రమే
సాగు చేయాలి.

ఈ కల్చర్ వ్యవస్థ వలన కనపడిన ఫలితాన్ని
మొదటిది గవర్నమెంట్‌కు ఆదాయం ఇబ్బడి
ముబ్బడిగా వచ్చింది. 1834, 1877 సం॥ మధ్య
నెదర్లాండ్స్ ఇండీస్ (ఇండోనేషియా) డచ్ ప్రభుత్వానికి
837,400,000 గిల్డర్సును సమకూర్చింది. ఇది
జావా నుండి తీవ్రమైన "సంపదపహారం" అని
చెప్పవచ్చు. రైతులు విపరీతమైన పీడనకు గురయ్యారు.
జావా రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టి
ఆమ్‌స్టర్‌డామ్ పునరభివృద్ధి చెందింది. జావాలో
ఈ ~~వ్యవస్థ~~ విధానం వల్ల ఆర్థిక పరంగా పెను మార్పులు వచ్చాయి.
ఈ ద్వీపంలో కాఫీ, చెరకు, తేయాకు, పొగాకు,
నీలిమందు, లవంగ, పత్తి మొదలైన పెక్కు
రకాల పంటలు పండించబడినాయి. పెద్ద పెద్ద
ఎస్టేటులలో ఇవి పెంచబడేవి. గ్రామీణ వరి
మాగాణాలలో వరి, చెరకు ఒకదాని తరువాత
ఒకటి మార్చి పండించబడేవి. ఈ పంట
మార్పిడి పద్ధతి గవర్నమెంట్‌కు చాలా లాభదాయకం
కావటంతో ప్రభుత్వం దీనిని బాగా ప్రోత్సహించింది.
అందుచేత జనసాంద్ర ద్వీపంలోని ప్రజల జీవితాలకి

విస్తరించింది. సాగునీటి విధానంలో ఆసక్తి పెరిగింది.
ఈ కల్చర్ వ్యవస్థ, 19వ శతాబ్దములో జావా
జనాభా విపరీతంగా పెరగడానికి దారితీసింది.
సాగునీటి పనులు, వరిసాగు విస్తీర్ణంలో పెంపు,
పారిశుధ్యత పెరగటం, చీడపీడల నివారణ,
మొదలగు వానితో పాటు తమ్మానికి పన్ను సౌకర్యాలు
అభివృద్ధి పరచబడి కరువు కాటకాల
సమయ పునరావాసం గ్రామ స్థాయిలో చేపట్టు
టానికి వీలవడంతో జనాభా పెరుగుదల వచ్చింది.
1875లో 4.5 మిలియన్లు ఉన్న జనాభా
1900 నాటికి 28.4 మిలియన్లు అయింది.

కల్చర్ వ్యవస్థ వలన ~~...~~ రాజకీయపరంగా
కూడ కొన్ని ముఖ్యమైన మార్పులు చోటు చేసు
కున్నాయి. ~~ఈ~~ అది వలసపై ప్రభుత్వం యొక్క
అదుపును బాగా పెంచింది. గ్రామము స్వయంపాలకులపై
గవర్నమెంట్ పలుకుబడి బాగా పెరగడానికి
దోహదపడింది. పంటల సాగు మరియు ఉత్పాదన
విస్తరించబడిన యూరోపియన్ పార అధికారుల
అజమాయిషీలో సాగేది. అయితే ~~...~~
యూరోపియన్ ప్రత్యక్ష స్థానిక పాలకుల అధికారాలను
కూడ పరిమితపరిచింది. చిన్న జిల్లాల పాలకులు
పెద్ద ~~*~~ రీజెంట్స్ (regents) గా నూతన పాలన
యంత్రాంగం ఏర్పాటు చేయబడింది. వారు అందరితో అధికారులు, అజమా
యిషీ సేవలను ప్రతిఫలంగా వారికి కొంత భూమి

ప్రాంతం క్రింద ఇవ్వబడటమే గాక, గ్రామములు (21)
పండించే పంటలో ఇంక కొంత భాగం ఇవ్వబడేది.
తరువాత 100 సంవత్సరాల కాలంలో వలస ~~[illegible]~~
పాలన అధికారానికి, శక్తికి ఈ రీజంట్స్, డచ్
పౌర అధికారులు ఒకవిధమైన ప్రతీకగా మారారు.
గ్రామ పెద్ద స్థితి (position) బలపడింది. డచ్ వారి
పాలనా యంత్రాంగం మీద ఆధిపత్యం సంస్థలో ~~[illegible]~~ సరికి,
వర్తకంలో చైనా వారు డచ్ కంటే ముందంజ
వేయగలిగారు. సాధారణ ఆర్థికాభివృద్ధి కొంత
కుంటుపడింది. దీనికి కారణం పశ్చిమ ప్రైవేటు
పెట్టుబడిదారుల ఆర్థిక వ్యవస్థ నుంచి మినహాయింపబడటమే

మానవత్వపు ప్రవృత్తి, ఆర్థిక కారణాల ప్రవృత్తి

కల్చర్ వ్యవస్థపట్ల 19వ శతాబ్దపు చివరి దశకాల్లో
ఆమ్‌స్టర్‌డామ్‌లో విమర్శలు ప్రారంభమయ్యాయి.
డచ్ లో ఉదారవాద ప్రభుత్వాలు పారిశ్రామిక పెట్టుబడి
దారుల చేతుల్లో ఉంది. వీరు ~~[illegible]~~ వారి వ్యాపారాల్ని విస్తరించి
పెట్టుబడులు పెట్టటానికి, మార్కెటింగ్ సౌకర్యాల
అన్వేషణలో ఉత్సుకతతో ఉన్నారు. దీనికి ఫలితంగా
బలవంతపు మానవతావాద ~~[illegible]~~, ఇండోనేషియా
ప్రైవేటు పెట్టుబడి దారుల చేతులలోనికి
మారింది. జావాలో జరుగుతున్న పీడన (exploitation)
~~[illegible]~~ పట్ల డచ్ లోని ఉదారవాదులు ఆందోళన
చేయటం ప్రారంభించారు. 1899 లో వాన్ డెవెవె
(Van Deneve)

అను ఉదారవాది "ఎ డెబ్ట్ ఆఫ్ ఆనర్"
(A debt of honour) అనే వ్యాసమును
ప్రచురించినాడు. ఈ వ్యాసములో ఆయన
కోట్ల గిల్డర్లను, చెల్లించవలసిన ఇండోనేషియా
స్థానికుల పట్ల నైతిక బాధ్యతలను వహించాల
చాటినాడు. హాలాండ్ రాణి మొగలాయి బాధ్యతలను
విలువైన జావా ప్రజల అభ్యున్నతి, అభివృద్ధి కొరకు కృషి
చేయటం అనే మానవత్వం అనే వాదన బలం
పుంజుకుంది. ఈ వాదన వలస ప్రజలకు సంక్షేమ
నాలు వలె నందనవనం గాని అనాథలే వారిగా
నుండరాదని వక్కాణించబడింది. ఈ
అధికారుల పైనుంచి పట్టలేని తీవ్ర విమర్శలు వెల్లు
వెత్తసాగినవి. "తెల్లవాని కర్తవ్యము" (whiteman's
burden) అన్న నానుడిలాగా అసంఖ్యాకులను
వారు వేవెత్తుకున్నారు. ఈ స్వేచ్ఛావాదులు
పరిస్థితులను క్షేమంకరంగా మలచుకోవాలని,
లిబరల్ పాలకులు వర్తక విధానాలను మార్చాలని
కోరారు. ఈ ఉద్యమకారులు ప్రజల పట్ల
నెదర్లాండ్ యొక్క నైతిక బాధ్యతల "గురించి
ప్రస్తావిస్తూ హాలాండ్ రాణి చేసిన ఎథికల్
పాలసీ (Ethical policy) అను ప్రకటన
కల్చర్ వ్యవస్థ తొలగింపు అదే రూపుమాపి
పోయిందని భావించబడింది.

19వ శతాబ్దం అంతానికి ఆర్థిక మాంద్య పరిస్థితులు పెద్ద పర్వాలు ఉద్భవించి, హాలాండ్, ఈస్టిండీస్ లో డచ్ వ్యవహార కార్యకలాపాల్లో వృద్ధి ఉండాలని ఆకాంక్షించింది. దీనికి తోడు అనేక మానవతా చర్యలు చేపట్టాలని గవర్నమెంట్ నిర్ణయించింది. దానిలో పైన చెప్పిన విధంగా 1901లో 'ఎథికల్ పాలసీ" తీసుకొని, ~~గవర్నమెంట్~~, పెద్దరకముల ఆర్థిక, సాంఘిక సంక్షేమ సేవలు అందించేందుకు గవర్నమెంట్ ప్రత్యక్షంగా చురుకుగా చర్యలు చేపట్టవలసిన పెరిగింది.

ఈ 'ఎథికల్ పాలసీ' వల్ల ఆధునీకరణ, సర్వేపనులు విస్తృతం చేయబడ్డాయి. రైల్వేలు, రోడ్లు నిర్మించబడ్డాయి. ప్రాంతాల మధ్య ఓడల రవాణా పెంపొందించబడింది. అటవీ సంరక్షణ, భూమి అభివృద్ధికి, జలసంపద అభివృద్ధికి ~~పథకాలు ప్రారంభించబడినవి~~. వ్యవసాయం విస్తరించబడి, చేపల ఉత్పత్తి అధికం ~~చేయబడింది~~ దానికి పథకాలు ప్రారంభించబడినవి. సాగునీటి పనులు విస్తరించబడినవి. ప్రజారోగ్య సేవలు కూడా విస్తరించబడినవి.

జావాలో పోల్చిన యెడల, బయటి దీవులు (outer Islands) వలస పాలనను చాలా ఆలస్యంగా చవిచూశాయి. 1870 నాటికి, డచ్ ప్రభుత్వాలు ద్వీపసమూహాలంలో ఇతర ప్రాంతాలను

సాగావేసే అవకాశం ఉంటదనే భావనతో, జావాలో
దీవులపై కూడ ప్రాబల్యాన్ని, పట్టును పెంచింది.
1907 వరకు ఈ ప్రయత్నం కొనసాగింది.
పైగా డచ్ వారి పారిశ్రామిక విస్తరణ నుండి, పరిశ్రమలకు
కావలసిన ముడి సరుకుల సరఫరా కోసం, డచ్
ప్రభుత్వం పై ఒత్తిడి ఎక్కువైంది. కావున
సుమత్రా, బోర్నియో, సెలిబెస్, వెస్సర సుండా
దీవులు, పశ్చిమ న్యూగినియా, మొదలైన దీవులను డచ్
అధికారంలోనికి లోబడి వుండాలని ఒప్పందాలు
చేసుకోవలసినదిగా, డచ్ ప్రభుత్వం కోరింది.
చాలా దీవులు వెంటనే అంగీకరించినవి. అట్లు
అంగీకరించని వాటిని బలవంతంగా ఒప్పించటం
జరిగింది. అచే (Atjeh) (నార్త్ సుమత్రా
దీవులోనిది) భీకర యుద్ధం తర్వాత లొంగింది.
కొత్తగా ఆక్రమించబడిన దీవులు డచ్ సివిల్
సర్వీస్ చే నియంత్రించబడేవి. కొన్ని. అనేకుల
సుల్తానులు, అధిపతులు, గ్రామపు పెద్దలు మొదలైన
ప్రాంతాల నిర్వాహకులు సివిల్ సర్వీస్ కు తోడుగా
పర్యవేక్షించటానికి అధికారం ఇవ్వబడినది.

ఆస్ట్రేలియా

ఆస్ట్రేలియాలో బ్రిటిష్ సామ్రాజ్యవాద ఎంపైర్ ఆఫ్ సెటిల్‌మెంట్ (empire of settlement) కు మంచి ఉదాహరణ. ఇంగ్లీషు నావికుడైన కెప్టెన్ జేమ్స్ కుక్ ఆస్ట్రేలియాను కనుగొన్నారు (1768-69). అప్పటికే అతడు ఆస్ట్రేలియా తూర్పు కోస్తాపై కాలూనాడు. తరువాత దక్షిణ-తూర్పు (ఆగ్నేయ దిశ) కోస్తా చివరి వరకు నౌకాయానం సాగించాడు. ఆ ప్రాంతంలో అతడు ఒక ప్రాంతం పూర్తి ఆకుపచ్చదనంతో కూడి ఉండటం చూసి, దానికి వెంటనే ~~న్యూ సౌత్ వేల్స్~~ 'బోటనీ బే' (Botany Bay) అని నామకరణం చేశాడు. బ్రిటిష్ ప్రభుత్వం అతడు ఆవిష్కరించిన ప్రాంతాలను తన వలస ఏర్పాటు చేసి దాన్ని న్యూ సౌత్ వేల్స్ అని పిలవసాగింది. మొదట్లో బ్రిటన్ ఆస్ట్రేలియాను నేరగాళ్లను ఉంచే వలసలాగా వాడింది. జీవితఖైదీ శిక్ష పడిన కరడుగట్టిన నేరస్తులను అక్కడికి పంపేది. అది తెరచి ఉంచిన జైలు (open air jail) వలె ఉపయోగపడేది. మొదటి దఫా న్యూ సౌత్ వేల్స్‌కు 700 మంది నేరస్తులు పంపబడ్డారు. ఆస్ట్రేలియాకు దక్షిణాన గల టాస్మేనియా అనే ద్వీపాన్ని కూడా నేరస్తుల వలసగా బ్రిటన్ వాడేది. తరువాత ఆవిష్కరణలలో ఆస్ట్రేలియాలోని లోపలి ప్రాంతాల్లో పచ్చిక మైదానాలున్నట్లు కనుగొనబడింది. వెంటనే

బ్రిటిష్ ~~వారి~~ వ్యవసాయదారులు బ్రిటన్ నుండి వచ్చి ఆ పచ్చని మైదానాలలో స్థిరపడి గొర్రెల పెంపకంలో మునిగిపోయారు. ఆస్ట్రేలియాలోని గా ఖైదీల కాలనీగా స్థిరపడిన వీరికి మంచి నాణ్యమైన ఉన్ని అందించటంలో ప్రధాన భూమిక ~~[illegible]~~ పోషించారు. నేరస్థులను, ~~[illegible]~~ *శిక్షాకాలం పూర్తి అయిన తర్వాత ఆస్ట్రేలియాలోనే స్థిరపడి వ్యవసాయం చేపట్టమని బ్రిటిష్ ప్రభుత్వం కోరింది. వారికి భూమిని ఉచితంగా కేటాయించటమే గాక, సాగు చేయటానికి ధన సహాయం కూడ చేసింది. 1840లో బ్రిటన్, నేరస్థులను ఆస్ట్రేలియా పంపటం నిలిపివేసింది. ఇంకా తరువాత అన్వేషణలలో కొత్తగా సారవంతమైన ప్రాంతాలు కనుగొనబడ్డాయి. ఈ ప్రాంతాలను పెద్ద సంఖ్యలో బ్రిటిష్ వారు వలస వచ్చారు. తూర్పు తీరంగా కొత్తగా విక్టోరియా, క్వీన్స్‌లాండ్, సౌత్ ఆస్ట్రేలియా అనే మూడు వలసలు ఏర్పడ్డాయి. అయితే పశ్చిమ ఆస్ట్రేలియా ఎక్కువ ప్రదేశమైన ఎడారి ప్రాంతం కావటం వల్ల తెల్లవారు స్థిరపడటానికి అనుకూలంగా లేక పోవటంతో వలసలు ఏర్పడలేదు. 1851లో పశ్చిమ ఆస్ట్రేలియాలో బంగారు గనులు కనుగొనబడటంతో కొత్తగా వలస ~~[illegible]~~ వచ్చారు.

ఈ విధంగా పశ్చిమ ఆస్ట్రేలియా బ్రిటన్ వలస
ఇంకొక వలస ఏర్పాటైంది. 19వ శతాబ్దం అంతానికి
న్యూ సౌత్ వేల్స్, విక్టోరియా, క్వీన్స్‌లాండ్, పశ్చిమ
ఆస్ట్రేలియా, దక్షిణ ఆస్ట్రేలియా మరియు టాస్మేనియా
భాగాల్లో ఏర్పడిన వలస ప్రాంతాలు అవతరించి వాటి
సొంత ప్రభుత్వాలను, పార్లమెంటులను ఏర్పాటు
చేసుకొన్నాయి. చట్టం ద్వారా వీటి మధ్య సైనిక
సైనిక అంశాలు వాణిజ్య ప్రవేశ్య అగ్రడి
నిషేధించారు. ఎందుకంటే ఆ కాలనీల ఆస్ట్రేలియా
లో బ్రిటిష్ కాలనీల కంటే తక్కువ వేతనాలను
పని చేయడానికి సిద్ధపడుతుండటంతో బ్రిటిష్ కాలనీలకు
గట్టి పోటీదారులుగా ఉండేవారు. 1901 లో
జర్మనీ, ఆస్ట్రేలియాను ఆక్రమించుకొంటామో అనే
అనుమానంతో ఆస్ట్రేలియాలో ఏర్పడిన వివిధ వలస
రాష్ట్రాలు ఏకమై కామన్వెల్త్ ఆఫ్ ఆస్ట్రేలియా అనే రాష్ట్రం
ఏర్పాటు చేసుకున్నాయి. అవి ఫెడరల్ ప్రభుత్వాన్ని
ఏర్పాటు చేసుకున్నాయి. దీనిలో సెనేట్‌లో (ఎగువసభ
పార్లమెంట్) అన్ని రాష్ట్రాలకు సమాన ప్రాతినిధ్యం
ఉంటుంది. వారు అంశాలలో వారి పార్లమెంటరీ
ప్రజాస్వామ్యాన్ని ఏర్పాటుచేసుకొని, వారిపై బ్రిటన్
సార్వభౌమాధికారాన్ని అంగీకరించారు. కాల
క్రమేణా ఆస్ట్రేలియాకు డొమినియన్ (Dominion)
హోదా కల్పించబడింది. దీని ద్వారా విదేశీ వ్యవహారాలు,

రక్షణ మొదలైన అంశాలలో తప్ప, మిగతా అన్ని విషయాలలో పూర్తి స్వేచ్ఛను కలిగివుండేది. మాతృదేశం తో (బ్రిటన్ తో) వలస రాజ్యమైన ఆస్ట్రేలియా సుహృద్భావ సంబంధాలు కలిగి వుండేది. ఇంగ్లండ్ రాణి ఏర్పాటుచేసిన కామన్‌వెల్త్ ఆఫ్ నేషన్స్‌లో ఆస్ట్రేలియా సభ్యురాలిగా చేరింది.

5.10.03

18. Revolution and counter-revolution

Q: First socialist revolution of the world occured in which country and why?

or

causes of the Russian revolution of 1917?

Read ఇం [illegible]

ఆధారం: తెలుగు అకాడమీ B.A. III year guide p: 209. IGNOU EHI-06 block 7 p-40.

A: 1917 లో రష్యాలో బోల్షివిక్ తిరుగుబాటు [illegible] విప్లవము సంభవించడానికి కారణాలు (పరిస్థితులు):

1) రష్యా రాజకీయ పరిస్థితులు: పశ్చిమ దేశాలలో పెట్టుబడిదారి వ్యవస్థ ~~[illegible]~~ [illegible], ఉదారవాద - ప్రజాస్వామ్య [illegible], పార్లమెంటరీ ప్రజాస్వామ్య [illegible] లను [illegible]. అయితే రష్యాలో మాత్రం 1917 వరకు ~~[illegible]~~ జార్ల చక్రవర్తుల నిరంకుశ పాలన కొనసాగింది. [illegible] ~~[illegible]~~ [illegible] [illegible] [illegible]. [illegible] [illegible], [illegible] [illegible] రష్యాలో [illegible] [illegible]. సంస్థల మీద [illegible] (organisations) [illegible] [illegible], [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] ప్రజాస్వామ్య [illegible] [illegible] అభిప్రాయ వ్యక్తీకరణను రష్యాలో [illegible]. జార్ [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible], [illegible], [illegible] [illegible] [illegible] [illegible].

రష్యా సామ్రాజ్యములో రష్యన్ భాష
మాట్లాడే రష్యా జాతి వారికంటే, ~~[illegible]~~ ఇతర భాషలు
మాట్లాడే ప్రజా సమూహములు, ఇతర జాతుల వారు
(ఉదాహరణకు ఉక్రేనియన్స్, సైబీరియన్స్, బాల్టిక్
రాష్ట్రాలకు చెందిన జర్మన్ జాతివారు) ఉన్నారు.
జార్ చక్రవర్తుల నిరంకుశ పాలన, అది
ఇతర (రష్యన్ జాతి కానివారిని) జాతులవారిని
అణచివేతకు గురిచేసింది. వారిని అది
ప్రజాస్వామ్య ఉద్యమాలను దృఢంగా వ్యతిరేకించు
'పోలీసు పాలన' అనే ఖ్యాతి గడించింది.
ఈ విధంగా రష్యా సామ్రాజ్యమునకు నూతన దిశలో
సూచన. రూపు చెందుతున్న సామాజిక, ఆర్థిక
శక్తులకు మధ్య పొసగని ఘర్షణ మైనది.

× జార్ చక్రవర్తుల ప్రవర్తన, దుష్పరిపాలన: జార్
చక్రవర్తులు విలాస జీవితం గడుపుతూ వృధా
ఖర్చులు చేసేవారు. అందుకే ప్రజలను
పీడించి అధిక పన్నులు వేసేవారు. సామ్రాజ్య
పైన వీరు నిరంతరం యుద్ధాలు చేసి రష్యా
ఆర్థిక వ్యవస్థకు ఎంతో నష్టం తెచ్చారు. ఎంతో
జన నష్టం కూడా అయినది.

చివరి జార్ చక్రవర్తి రెండవ నికోలస్ అసమర్థుడై ఉన్నాడు. ఉదార సంస్కరణలను వ్యతిరేకించి, డ్యూమా (పార్లమెంట్) ను రద్దుచేసి ప్రజల హక్కులు లేకుండా చేశాడు. అతని పాలనలో విసిగిపోయిన ప్రజలు 1905 లోనే తీవ్రంగా తిరుగుబాటు చేసినప్పుడు చావుదెబ్బ తిన్నాడు. అయినా గుణపాఠం నేర్చుకోలేదు. అతడు భార్య అలెగ్జాండ్రా చేతిలో కీలుబొమ్మ. ఆమె అనవసరంగా రాజకీయాలలో జోక్యం చేసుకొని నికోలస్‌కు అపకీర్తి తెచ్చింది. తనకు తోడు రాస్‌పుటిన్ అను దుష్టుడు రాజు, రాణిల ప్రాపకంతో అంతఃపురంలో ప్రవేశించి రాజకీయాలలో జోక్యం చేసుకొని, రాజు రాణికి తప్పుడు సలహాలనిచ్చి వారికి ప్రజాభిమానం పోగొట్టాడు.

జార్ చక్రవర్తుల పరిపాలనలో కూడ అనేక లోపాలు గలవు. దేశంలో సరైన న్యాయ వ్యవస్థ లేదు. ఉద్యోగులు లంచగొండులు. పన్నులు విధించడంలో ఒక నిర్దిష్ట విధానము లేక ఉద్యోగులు ఇష్టానుసారం వసూలు చేసేవారు. ఇవన్నీ జార్ చక్రవర్తులను ప్రజలకు దూరం చేసినవి.

జార చక్రవర్తులు జర్మన్ రాజకుటుంబాలకు చెందిన వారిని ఎక్కువగా ఉన్నతోద్యోగాలలో

నిరూపించారు. ఇది ~~రష్యా~~ ~~రష్యన్,~~ రష్యా ప్రభుత్వ ~~...~~ సహించలేని

కంటగింపుగా ఉండేది. వీరిలో కొందరు జార్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రహస్య సంఘాలను కూడ స్థాపించి ప్రజలలో ఉదార భావాలను ప్రచారం చేశారు.

కర్షకులు: రెండో అలెగ్జాండర్ కాలం వరకు రష్యాలో వ్యవసాయం సెర్ఫ్ బానిసత్వం (serfdom) రూపంలో ఉండేది. భూస్వాముల భూములను సాగుచేయడానికి చిన్నచిన్న కర్షకులు గలరు. వారి పేరుకు రైతులే గాని వాస్తవానికి సెర్ఫ్ బానిసలు. ~~సెర్ఫ్ బానిసలు~~ వారు భూస్వాముల ఎస్టేట్లకు అనుబంధంగా ఉంటారు. సెర్ఫ్ బానిసలకు భూమి మీద ఎలాంటి హక్కులు ఉండవు. వీరికి పనుల భారం అధికం. వీరు ఎలాంటి ~~పనికి~~ కఠినమైన పనులకైనా సిద్ధంగా ఉండాలి. తప్పు చేసిన వారిని భూస్వాములు తమ ఇష్టానుసారంగా శిక్షించవచ్చు.

రష్యాలో 1861 లో చట్టరీత్యా సెర్ఫ్ బానిసత్వం రద్దయింది. ప్రభుత్వ భూములలో పనిచేస్తున్న బానిసలకు విముక్తి లభించి, భూమి సాగుచేసుకుంటున్న భూములకు వారు యజమానులయ్యారు. ~~...~~ అయితే భూస్వాముల ఎస్టేట్లలో పనిచేస్తున్న బానిసలకోసం

ఒక నిర్ణయం తీసుకోబడింది. గ్రామం లోని కొంత
భాగమైన భూకమతాలను గ్రామ సముదాయం మెరుగైన
కేటాయిస్తారు. అట్లాంటి భూమి వ్యక్తిగతంగా ఎవరికీ
చెందదు. సేద్యం నిమిత్తం దాన్ని రైతులకు
పంచుతారు. గ్రామ సముదాయానికి కొంత భూమిని
కేటాయించినందువల్లగాని ప్రభుత్వం నష్టపరిహారం
ఇచ్చి భూకమతాలను కొంత ఇబ్బంది ముక్కలు
చేస్తుంది. ఈ ఇబ్బంది నలభై సంవత్సరాల
వాయిదాలో ప్రభుత్వం రైతుల నుంచి రావల్సియుండడం
భూ శిస్తు బకాయి సత్వరం రద్దువల్ల రైతుల ఆర్థిక
ఇబ్బందులు తొలగినట్లయింది. ఆ సంతృప్తి వెనకటి
వలెనే ఉంది. భూకమతాలను ఈ ప్రాతిపదిక
ముక్కలు చెయ్యటాన్ని వెయ్యలకన్నా ప్రభుత్వ
వాయిదాలు రైతులకు భారంగా తోచాయి. తన
భూమికి తానే ఖరీదు చెల్లించుకుంటున్నాననే
భావం రైతుల్లో ఏర్పడింది. గ్రామాల్లో జనాభా
పెరిగి గ్రామ సముదాయాల కోసం కేటాయించిన
మేతాలపైన ఒత్తిడి పెరిగింది. ఈ విధంగా రైతులు
ప్రాంతాల్లో భూమి మీద హక్కు, వేలం పాటలు
మొదలైన ప్రశ్నలపై భూస్వాములకు, కర్షకులకు
ఉన్న ప్రాథమిక గొడవలు అదే విధంగా కొనసాగాయి.

కాన సామాజిక భూస్వాముల సాంఘిక, ఆర్థిక
ప్రాబల్యం, రాజకీయ ప్రాబల్యం నిలువరించటానికి
దోహదం చేసింది. అయితే 1861 లో రష్యాలో గ్రామీణ
నిర్మాణం నాటికి కర్షక ఉద్యమాలు రాజకీయ
ఉద్యమాలుగా మారేందుకు దోహదం చేసింది.
భూస్వామ్య విధానం రద్దు పరచి, కర్షకులకు భూమిని
పంచాలి అనే కోర్కెను బూర్జువా విప్లవాలు
తప్ప, నిరంకుశ జార్ ప్రభుత్వాలుగాని,
లేదా ఏ ఇతర రాజకీయ పక్షం గాని అంగీకరించటా
నికి సిద్ధంగా లేవు. తప్పనిసరిగా కర్షక
తిరుగుబాట్లు జరిగాయి. 1917 అక్టోబర్
విప్లవానికి రైతులకు భూమి మీద హక్కు
అనునది బలీయమైన శక్తిగా పనిచేసినది.
కార్మికులు: * రష్యాలో పారిశ్రామికీకరణం జరిగిన సమయము,
దాని ప్రభావము, కార్మిక పోరాట ప్రభావం
(militant nature) రాజకీయ ప్రభావం తరిగిన
కార్మికోద్యమము ఏర్పడేందుకు దోహదం చేసింది.
అయితే రష్యా సమాజంలో గల ప్రత్యేక వైరుధ్యాలు,
రాజకీయాలు ఈ కార్మికోద్యమము సంస్కరణ స్వభావము
కలదిగా కాక విప్లవాత్మకమైన స్వభావాన్ని
సంతరించుకునేందుకు తోడ్పడినాయి. [illegible],

* ఒక పక్క పశ్చిమ ఐరోపా దేశాలలో పారిశ్రామికాభివృద్ధి ఉరకలు, పరుగులు వేస్తూ ఉంటే, రష్యాలో మాత్రం అతి కుంటుతూ మాత్రంగా సాగింది. అరా మాత్రంగా అభివృద్ధి అయిన పరిశ్రమలు కూడ విదేశీ పెట్టుబడుల ప్రాబల్యంలో ఉండటం. ఫలితంగా రష్యన్ కార్మికులు స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారుల దోపిడీకి గురికావలసి వచ్చింది. కార్మికులు చాలీచాలని కూలికి రోజుకు 16 గంటలు పని చేయవలసి రావటంతో వారి పరిస్థితి అధ్వాన్నంగా ఉంది.

ఫ్రాన్సు దేశాలలో పారిశ్రామికాభివృద్ధి క్రమంగానూ,
నిలకడగాను జరిగింది. రష్యాలో ఆవిధంగా కాక,
పారిశ్రామికీకరణ ఆలస్యంగా అవడం వలంగా
పశ్చిమ యూరపు దేశాల స్థాయి అందుకోవాలంటే
త్వరితగతిలోనే భారీ పారిశ్రామిక అవసరాలు ఏర్పడింది.
ఈ కారణంగా ~~పెట్టుబడి~~ బూర్జువా వ్యవస్థ సాంఘికంగా,
రాజకీయంగా బలీయం కాక మునుపే, ప్రారంభ దశలోనే
తీవ్రంగా వర్గ స్పృహ ఏర్పడి, కార్మికోద్యమాలకు దారి
తీసింది. రష్యాలో కార్మికోద్యమాల వాడి (thrust)
అక్రమ పాలన కంటే వ్యతిరేకమో బూర్జువాలకు
అంత వ్యతిరేకము; నిరంకుశ పాలన కంటే వ్యతిరేకమో
పెట్టుబడి దారి విధానము నకంటే వ్యతిరేకము. దీనికి తోడు
ట్రేడ్ యూనియన్ వారిపై కఠినమైన చట్టం
లేకపోవడంతో, ఆర్థిక పరమైన కోర్కెలపై చేసే
~~పోరాటం~~ ఉద్యమాలు కూడ రాజకీయ ~~రంగు~~ రూపాన్ని సంతరించుకొనేవి.
ఎందువల్లనంటే సమ్మె చేయటం ~~[illegible]~~
~~[illegible]~~ అనేది చట్టవిరుద్ధం కనుక. ప్రభుత్వ
సంస్థలలో గల బలహీనత, కార్మికోద్యమము ఆ ప్రభుత్వ
సంస్థలలో సామాజిక, రాజకీయ సమూహాలకు అధిక
ప్రాతినిధ్యం కల్పిస్తూ నిరంకుశత్వంచే ప్రతిఘటించే
లేదని (జర్మనీ, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మని దేశాలలో

జరిగినట్లు). ఆ సంస్థలను మేలమాస్కోంటులే విప్లవాత్మకమైన ప్రజాస్వామ్యాన్ని పెంపొందించి. నిర్మాణానికి ట్రేడ్ యూనియన్లు 1905 విప్లవ ఉద్యమ కాలంలో ఉద్భవించాయి. నగర, పట్టణ పరిశ్రమల ద్వారంగా గ్రామీణ ప్రాంతాలలో పెద్ద పరిశ్రమలు నెలకొల్పబడటం వల్ల వైరుధ్యాలు పెరిగాయి. వైరుధ్యాలు తీవ్ర భిన్న తరగతులు గ్రామీణులలో ఉద్యోగాల నుండి తేని భావాలలో ప్రభావాన్ని కొనసాగించారు. రైతులలో, కార్మికవర్గాలు పెద్ద పట్టణ ప్రాంతాలకే పరిమితం కాక గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించబడింది.

జాతీయ స్వేచ్ఛ - స్వయం నిర్ణయాధికారం: జార్ సామ్రాజ్యములో జాతీయ అణచివేత నుండి స్వాతంత్ర్యం, సోషలిస్టు విప్లవం యొక్క విజయంలో ఒక పాత్ర పోషించాయి. బాల్టిక్ ప్రాంతం, మధ్య ఆసియా, ట్రాన్స్ కాకేసియా ప్రాంత ప్రజలు వారి వల్ల చూపిన రాజకీయ, సాంస్కృతిక విభక్తుల మూలంగా విరోధ భావంలో ఉన్నారు. అంతేకాక జారిస్టు ప్రభుత్వం యొక్క ఆర్థిక విధానాల కారణంగా ఆర్థికంగా వెనుకబడిన ఈ ప్రాంతాలు వ్యవసాయం పైనా ప్రధానంగా ఆధారపడటం కొనసాగి, భూముల కోసం ఆరాటం చూపారు. ఈ ప్రాంతాల్లో వారి స్వంత భాషలు, సంస్కృతి

సమాన ప్రాతినిధ్యం కోసం. ఇంకా చెప్పాలంటే
రాజకీయంగా విడిగా ఉన్నట్లు వెనుకబడిన మానవ హక్కుల
కోసం డిమాండ్ చేస్తూ జాతుల స్వయం నిర్ణయాధికార
ఉద్యమాలు తలెత్తాయి. బోల్షివిక్‌లు కార్మికులను
భూమి కోరిన, రాజకీయంగా విడిపోవాలని
కోరికలను బలపరిచారు. ఈ కారణంగా జార్
నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సోషలిస్టుల సాధించిన
విజయంలో, ఈ రెండో కార్మికులు కీలక పాత్ర
పోషించారు. వీరు అన్ని ఉదారవాద విధానాలను
లోనై ఉన్నారు.

భావ విస్తారం:

భావజాలం, సంఘాలు (Ideas & organisations):

20వ శతాబ్దం ప్రారంభంలో రష్యాలో కొనసాగిన మూడు
రాజకీయ ధోరణులు i) సోషలిస్టు విప్లవకారులు
(Socialist revolutionaries) [వీరు ~~విప్లవకారులను~~
~~ప్రజల రక్షణ~~ కార్మికులను విప్లవకారులుగా (బలహీనులకు
గుర్తించి వారి కోసం పోరుపడ్డారు] (ii) ఉదారవాదులు
వీరు రష్యాలో పశ్చిమ యూరోపా దేశాలవలె పార్లమెంటరీ
(ప్రజాస్వామ్యం ను ఆశించారు (iii) మార్క్సిస్టులు లేదా
సోషల్ డెమొక్రాట్లు (కమ్యూనిస్టులు) వీరు మార్క్సు
యొక్క కమ్యూనిస్టు మానిఫెస్టో నుండి ప్రేరణ
పొందిన వారు. రాడికల్ మేధావివర్గాలు ప్రత్యేకంగా
యూరోపాలో 1848 లో సంభవించిన విప్లవంలో

బూర్జువాలు ఏ విధంగా ఆ విప్లవాన్ని నియంత్రణలో
ఉంచుకోవాలని చూస్తున్నారు. వీరు ~~మార్క్స్ మార్క్స్~~
~~పెట్టుబడిదారీ వర్గం పై మార్క్స్ విమర్శల చే~~
~~ప్రభావితులై ఉన్నారు.~~ విప్లవమునకు శ్రామికులు
బలమైన శక్తి అని వెన్నెముక అని నిశ్చయించారు.
శ్రామికులు నిరంతరం విప్లవాత్మకంగా ఉండే బలమైన
శక్తిగా ఉండగా, బూర్జువాలు ఆ విప్లవాన్ని
ఏ విధంగా ద్రోహం చేసి తమ ఆధీనంలో ఉంచుకోవాలనుకున్నారు.
ఈ కారణంవల్ల పశ్చిమ యూరప్ నుండి ఉదారవాదం
కంటే బలమైన రాడికల్ భావాలనే రష్యా ప్రజలు
గ్రహించింది.

రష్యాలో మొదటి నుంచి బూర్జువాల
ఉదారభావాలు బలహీనంగానే ఉండేవి. రాడికల్
మేధావి వర్గం యొక్క సామ్యవాద ధోరణులు,
విప్లవానికి నాయకత్వం కలిగే పాత్ర వహిస్తూ
వచ్చాయి. విప్లవానంతరం ఏర్పడే ప్రభుత్వం లో
సామ్యవాద విజయానికి ప్రతీకగా బోల్షివిక్
విజయం నిలిచింది.

లెనిన్ బోల్షివిక్ పార్టీకి అతి ముఖ్య నాయకుడు.
బోల్షివిక్‌లు మార్క్సిజం ను రష్యాకు వర్తించే విధంగా
అన్వయించాలని భావించక, రష్యాలో విప్లవం వచ్చే
సమస్యలకు మార్క్సిజం పరిధిలోనే సమాధానాలు

వెనుకబడిన దేశాలలో

కనుగొన్నారు. వారు రష్యాలో ఉన్న పరిస్థితులలో, బూర్జువాల బలహీనతను బట్టి, బూర్జువా ప్రజాస్వామ్య విప్లవంలో బూర్జువాల పాత్ర చాలా అస్థిరమైనదని ~~భావించారు~~ వాదించారు. శ్రామికవర్గాన్ని ఎదుర్కొంటున్న రష్యా బూర్జువాలు, ఇంగ్లాండ్, ఫ్రాన్స్ దేశాలలోని బూర్జువాలు పోషించిన పాత్రను పోషించలేరని భావించారు. విప్లవం యొక్క మొదటి దశయైన బూర్జువా-ప్రజాస్వామ్య దశలోను, రెండవ దశయైన సామ్యవాద దశలోను శ్రామిక వర్గ ప్రాబల్యం (ఆధిపత్యం) అవసరమని భావించారు. రష్యాలో అధికంగా ఉన్న ~~రైతు~~ కర్షక జనసంఖ్య, తక్కువగా ఉన్న శ్రామిక జనసంఖ్యల దృష్ట్యా, ఈ ~~రెండు~~ కర్షక-కార్మికుల మధ్య సమన్వయం ఏర్పరిచి విప్లవ ధ్యేయాన్ని నిర్వహించడం బోల్షివిక్‌ల ఘనతగా పేర్కొన్నారు. ఈ విధంగా విప్లవం యొక్క రెండు దశల భావనను, శ్రామిక వర్గం యొక్క ప్రముఖ పాత్రను వారు పరిశీలిస్తూ వచ్చారు. 20వ శతాబ్ది ప్రారంభంలోని విప్లవ అనుభవాలు వారి కృషిని తేటతెల్లం చేశాయి.

భావ విప్లవం : 19వ శతాబ్దంలో కారల్ మార్క్స్ అను ప్రష్యా దేశస్థుడు, హెగెల్ ఆదర్శవాద సిద్ధాంతానికి లోనై ఏంజెల్స్ అనునాతని సహకారంతో నాటి సాంఘిక వ్యవస్థను వ్యతిరేకంగా శాస్త్రీయ సామ్యవాద సిద్ధాంతాన్ని రూపొందించారు. ఈ సిద్ధాంతం ప్రకారం ఉత్పత్తి కారకులయిన కార్మికుల కష్టాన్ని పెట్టుబడిదారులు దోచుకుంటున్నారని, కనుక కార్మికులంతా ఏకమై పెట్టుబడిదారీ వ్యవస్థను నాశనం చేసి, ఆర్థిక రాజకీయ ప్రజాస్వామ్యాన్ని సాధించుకోవాలని, అందుకు వర్గ సంఘర్షణ అవసరం అని ఉద్ఘాటించారు. రష్యా కార్మిక, కర్షకులు ఈ సిద్ధాంతంచే ఆకర్షింపబడి సంఘటితులుగా ఏర్పడి హక్కుల కొరకు పోరాడ సాగి, 1917 విప్లవంలో అత్యంత కీలక పాత్రను నిర్వహించారు.

ఇతర వైజ్ఞానిక రచనలు: టాల్‌స్టాయ్, గోర్కీ, తుర్గనేవ్, చెకోవ్ అను ప్రముఖులు తమ రచనల ద్వారా సామ్యవాద సిద్ధాంతాలను ప్రచారం చేశారు. వీరి రచనలు ప్రజలలో చైతన్యం కలిగించినవి.

బ్లడ్ సండే (1905 సంఘటన) :- 1904-1905 లలో జరిగిన జపాన్-రష్యా యుద్ధం కారణంగా రష్యాకు చాలా నష్టం జరిగినది. జార్ రెండవ నికలస్ అసమర్థత బయటపడినది. అతని పాలనకు వ్యతిరేకంగా దేశమంతటా సమ్మెలు జరిగినవి. ఫాదర్ జార్జ్ గాపన్ (Father George Gapon) అనే నాయకుని నాయకత్వమున 1905 జనవరి 22న (ఆదివారం) ~~కార్మికులు~~ దాదాపు 2 లక్షల మంది కార్మికులు చక్రవర్తి భవనం ముందు ధర్నా చేశారు. జార్ వారిపై నిర్దాక్షిణ్యంగా కాల్పులు జరిపించగా వెయ్యి మందికి పైగా మరణించారు. రెండు వేలమందికి పైగా గాయపడ్డారు. అందువలన 'బ్లడ్ సండే' అంటారు. దీంతో ప్రజలు తిరుగుబాటు ప్రారంభించారు. జార్ పాలకులు తప్పులు ఒప్పుకొన్నారు. ప్రజలకు భయపడి జార్ డ్యూమా (పార్లమెంటును) ఏర్పాటు చేశారు.

డ్యూమాల పోరాటం: 1906 లో మొదటి డ్యూమా ఏర్పడినది. అది రాజ్యాంగపరమైన హక్కుల కొరకు పోరాడినది. దానితో ఇబ్బందులు వచ్చినందున దానిని రద్దు చేశారు. డ్యూమా సభ్యులు ఫిన్‌లాండ్ రాజధానికి పారిపోయి ప్రజలను పన్నులు కట్టవద్దని ప్రోత్సహించారు. అందువల్ల భయపడి జార్ 1907 లో డ్యూమాను ఏర్పాటు చేయగా అది సంస్కరణలను కోరడంతో దానిని ~~రద్దు~~ రద్దు చేశారు. తిరిగి 1908 లో ఏర్పడిన మూడవ డ్యూమాను రద్దు

చేశాడు. తరువాత 1912 లో నాల్గవ డ్యూమా ఏర్పడినది. అందు అతివాద పెట్టుబడిదారుల పక్షమే ఎక్కువలు కారణ మారదు సాగాను.

<u>రష్యాను కారణం - మొదటి ప్రపంచ యుద్ధం</u> : పెట్టుబడిదారీ దేశాలలో ప్రముఖ స్థానమైన రష్యా 1914లో యుద్ధంలోకి దిగింది. ప్రభుత్వం అన్ని యుద్ధాలు బలవంతంగా సైన్యంలో చేర్చి యుద్ధరంగాలకు పంపింది. కాని వారికి అవసరమైన ఆయుధాలు, ఆహార పదార్థాలు, ఇతర అత్యవసర సరుకులు సమకూర్చలేకపోయింది. రష్యా 40 లక్షల మంది సైనికులు చనిపోగా 35 లక్షల మంది ఖైదీలుగా పట్టుబడ్డారు. అనంతరం జర్మనీ చేతిలో ఓడిపోయిన సైనికులు ప్రభుత్వానికి వ్యతిరేకులయ్యారు.

1914 నాటికి రష్యాలో ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా తయారైంది. మొదటి ప్రపంచ యుద్ధం ఈ పరిస్థితిని మరింత దిగజార్చింది. కరువు కాటకాలు ప్రజలను పీడనం చేశాయి. ముఖ్యంగా రష్యా ప్రజలకు ఆహారపదార్థాల కొరత ఏర్పడింది. <u>1917 మార్చి 8వ తేదీన పెట్రోగ్రాడ్‌లోని మహిళలు, పని స్త్రీలు రొట్టెల కొరకు సమ్మె చేశారు</u>. ~~ఆ మహిళలు ప్రజలు~~ ఆహార పదార్థాల సరఫరా కోసం ప్రజలు ప్రదర్శనలు ప్రారంభించారు. రైల్వేలలోను, పరిశ్రమలలోను కార్మికులు, సైనికులు కలిసి సోవియట్లను (స్థానిక పరిపాలనా సంస్థలు) ఏర్పరచి అధికారాన్ని స్వాధీనం చేసుకొనవలసిందిగా నిర్ణయించారు. కార్మికులు

సమ్మెయందు దిగాను. తరువాత సాంఘిక వస్త్రవర్తకుల
సమ్మెకు నాయకత్వం వహించింది.

12.10.03

రష్యా లో విప్లవ నాయకులు

ఈ విప్లవం రెండు దశలు < మార్చి / నవంబరు

[illegible]

మార్చి విప్లవం [illegible]

గ్రెగోరియన్ (క్రొత్త) సం|| 1917 మార్చి 8 న

12.10.03

రష్యాలో 1917 విప్లవ గమనము

Q: The Russian Revolution of 1917 was a single revolution which developed two phases. Elucidate.

జ: 1917లో రష్యాలో రెండు విప్లవాలు సంభవించాయని ~~భావించడం~~ అనుకోవడం కంటె వాటిని ఒకే విప్లవం యొక్క రెండు దశలుగా భావించడం సమంజసం. మొదటిది రాజకీయ దశ. దీనిని ఫిబ్రవరి విప్లవం అంటారు. ఇది 1917 ఫిబ్రవరిలో జరిగినది. దీని ఫలితంగా నిరంకుశత్వము (autocracy) నశించినది. రెండవదశ సామాజిక దశ. (social phase). దీనిని నవంబర్ విప్లవమని లేదా బోల్షివిక్ విప్లవమని పిలుస్తారు. ఇది 1917 నవంబరులో సంభవించినది. దీని ఫలితంగా ప్రపంచ చరిత్రలో మొదటిసారిగా శ్రామికుల ~~[illegible]~~ నియంతృత్వం ప్రవేశించినది. రష్యా యొక్క పాత కేలండరు అంతర్జాతీయ (ప్రస్తుత రష్యా కాలెండరు కూడ ఇదే) కాలెండర్ కంటె 13 రోజులు వెనుకబడి వుంది. ఆ పాత కేలండరు ప్రకారం రష్యా విప్లవం మొదటిదశ ఫిబ్రవరిలోను, రెండవదశ అక్టోబరులోను జరిగింది.

1914 నాటికి రష్యాలో ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా తయారైంది. మొదటి ప్రపంచ యుద్ధం ఈ పరిస్థితిని మరింత దిగజార్చింది. ఈ యుద్ధంలో

విపరీతమైన జననష్టం, ధననష్టం కలిగాయి. తరుచు కాటకాలు విలయ తాండవం చేశాయి. ముఖ్యంగా రష్యన్ ప్రజలకు ఆహార పదార్థాల కొరత ఏర్పడింది. రవాణా సౌకర్యాలు దెబ్బతినడంతో ఆహార కొరత మరింత తీవ్రమయింది.

మార్చి (1917) విప్లవము పథకం ప్రకారం పకడ్బందీగా జరిగింది కాదు. అది దానంతటదే స్వయంగా సంభవించినది. విప్లవ వర్గాలను సైతం ఇది ఆశ్చర్య పరచింది.

1917 మార్చి 8వ తేదీ (అంతర్జాతీయ మహిళా దినోత్సవం) నాడు రష్యా రాజధాని పెట్రోగ్రాడ్‌లో నూలుమిల్లు లోని స్త్రీలు రొట్టె కావాలంటూ సమ్మె చేయటంతో విప్లవ జ్వాలలు లేచాయి. 1917 మార్చి 8న రష్యన్ మహిళలు ఎర్ర జెండాలు చేబూని "జార్ నిరంకుశత్వం నశించాలి" అన్న నినాదాలతో పెట్రోగ్రాడ్ వీధులలో ఊరేగింపులు జరిపారు. 90 వేల మంది కార్మికులు సమ్మె ప్రారంభించారు. కార్మిక వర్గానికి మధ్య తరగతి ప్రజలు సానుభూతిని ప్రకటించారు. ప్రజా ప్రదర్శనలు చెదరగొట్టడానికి జార్ ప్రభుత్వం కొసాక్కులను పిలిపించింది. పెట్రోగ్రాడ్ సైనిక గవర్నర్ ఖబలోవ్ (Khabalov) తొలుత బలగాలను

ప్రారంభానికి ప్రయత్నం ఫలించక మార్చి 10వ తేదీన
పెట్రోగ్రాడ్ అన్ని ప్రాంతాలకు సమ్మె వ్యాపించింది.
విప్లవ కారుల కృషి ఫలితంగా ప్రదర్శనలను
చెదరగొట్టుటానికి ప్రభుత్వం పిలిపించిన కొసక్కుల
విప్లవోద్యమానికి మద్దతునిచ్చారు.

మార్చి 10వ తేదీన ప్రదర్శకుల సంఖ్య
ఎక్కువైంది. బోల్షివిక్, మెన్షివిక్, సోషలిస్ట్ రివల్యూషనరీ
పార్టీల నాయకులు సమైక్యంగా వ్యవహరించే ఒక
కమిటీగా ఏర్పడ్డారు. ఈ కమిటీ మూడు రోజుల
సార్వత్రిక సమ్మెకు పిలుపు నిచ్చింది. మార్చి 11న
ప్రజలు పెట్రోగ్రాడ్ పోలీస్ స్టేషన్లపై దాడిచేసి
పెద్ద సంఖ్యలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.
నగరంలో గుమికూడిన కార్మికులపై సైనికులు కాల్పులు
జరిపారు. సైనికులను తమవైపు త్రిప్పుకోవడానికి
కార్మికులు చాలా కృషి చేశారు.

మార్చి 11న, పెట్రోగ్రాడ్ రెజిమెంట్ అనే ఒక
దానిలోని సైనికులు తిరుగుబాటు చేశారు. మాస్కోలోని
కొన్ని రెజిమెంటులు కూడ తిరుగుబాటు చేశాయి.
విప్లవగీతం గానం చేస్తూ సైనికులు మాస్కో నగర
వీధులలో ఊరేగారు.

~~కాల్చి చంపారు.~~

మార్చి 12న సైనిక దళాలు విప్లవానికి మద్దతును ప్రకటించాయి. సైనికులు జారిస్టు అధికారులను కాల్చి చంపారు. 1917 మార్చి 12న, సాయంత్రానికల్లా పెట్రోగ్రాడ్ విప్లవకారుల వశమయింది. తరువాత డ్యూమా సభ్యులు ఒక తాత్కాలిక కమిటీని ఎన్నుకున్నారు. అదే రోజు పెట్రోగ్రాడ్ సోవియట్ కూడా ఆవిర్భవించింది. ఈ సోవియట్‌లో బోల్షివిక్కులు, మెన్షివిక్కులు, సోషలిస్టు రివల్యూషనరీలు సభ్యులు. కార్మిక, సైనిక ప్రతినిధులతో సంఘటిత వ్యవస్థను ఏర్పాటు చేశారు.

మార్చి 13న తన కుటుంబ సభ్యులను కలుసుకోవడానికి ప్రత్యేక రైల్లో బయలుదేరిన జారును రైల్వే కార్మికులు రైలు మళ్లించి పెట్రోగ్రాడులో అడుగుపెట్టనివ్వలేదు. దీంతో నలువైపులా విప్లవోద్యమం ప్రజ్వరిల్లి విజయవంతమైంది. విప్లవకారులు మాస్కోను మార్చి 14న ఆక్రమించుకున్నారు.

1917 మార్చి 15న, జార్ తన సోదరుడు గ్రాండ్ డ్యూక్ మైఖేల్‌కు అనుకూలంగా రాజ్య పరిత్యాగం చేశాడు. కాని మైఖేల్, పెట్రోగ్రాడ్‌లో

(ప్ర: రష్యాలో 1917 మార్చి విప్లవం ఎట్లా ప్రారంభమై ముగిసింది. చర్చించండి. (200 పదాలు)

రాజరికం పట్ల సర్వత్రా తీవ్రమైన వ్యతిరేకభావం ఉన్నదని గ్రహించి సింహాసనాన్ని నిరాకరించాడు.

మార్చి 16వ తేదీన రష్యాలో జార్జ్ ల్వోవ్ (George Lvov) ప్రధాన మంత్రిగా తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. ఈ విధంగా ఫిబ్రవరి విప్లవ ఫలితంగా రష్యాలో జారిస్టు నిరంకుశ పాలన ~~అంతమైంది~~. డ్యూమా తాత్కాలిక కమిటీ తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పరచింది. ఈ ప్రభుత్వాన్ని పెట్రోగ్రాడ్ సోవియట్ సమర్థించింది. ఇట్లు మొదటిసారిగా రష్యాలో లిబరల్ ప్రభుత్వం ఏర్పడింది.

తాత్కాలిక ప్రభుత్వం విప్లవం వల్ల ఏర్పడినదైనప్పటికి, దీనిలో అధిక సంఖ్యాకులు మధ్యతరగతి ఉదారవాదానికి ప్రాతినిధ్యం వహించారు. దేశంలో శాంతి నెలకొల్పడానికి, జర్మనీతో యుద్ధం కొనసాగించటానికి, మిత్ర రాజ్యాలతో జార ప్రభుత్వం కుదుర్చుకున్న రహస్య సంధులను మన్నించడానికి తాత్కాలిక ప్రభుత్వం నిశ్చయించింది. కాని పెట్రోగ్రాడ్, ఇతర చోట్ల ఏర్పడ్డ సోవియట్ల ఆలోచనలు మరోవిధంగా ఉన్నాయి. కార్మికుల పనివేళలు తగ్గించాలని, రైతులకు భూమి పంచిపెట్టాలని, జారిస్టు ప్రభుత్వం చేసుకున్న రహస్య సంధులను గర్హించాలని, యుద్ధం నుంచి

ద్వారా బైటు పడాలనేది సోవియట్ల విధానం ⊕

మార్చి విప్లవం తర్వాత ద్వంద్వాధికారం మొదలైంది. సైనికులు, రైలు మార్గాలు, వార్తా సాధనాలు సోవియట్ అధీనంలో ఉండటంవల్ల సోవియట్ ఆమోదిస్తే తప్ప తాత్కాలిక ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు అమలు జరగవు. తాత్కాలిక ప్రభుత్వానికి సైనిక దళాల సహకారం, మద్దతు పూర్తిగా తగ్గిపోయాయి.

తాత్కాలిక ప్రభుత్వం రాజకీయ ఖైదీలు అనుభవించిన వారినందరినీ విడుదల చేసింది. పౌర హక్కులను ప్రకటించింది.

స్విట్జర్లాండ్ లో ప్రవాసంలో ఉంటున్న లెనిన్ రష్యాలో జరుగుతున్న పరిణామాలను కనిపెట్టి ఉన్నారు. రష్యన్లు పెట్రోగ్రాడ్ సోవియట్ను పూర్తిగా సమర్థించాలని ప్రకటించారు. జర్మన్ ప్రభుత్వ సహకారంతో జర్మనీ నుండి ప్రత్యేక రైలులో ఏప్రిల్ 16న పెట్రోగ్రాడ్ కు చేరిన లెనిన్ కు అఖండ స్వాగతం లభించింది. ఆనాటి రష్యా స్థితిగతులను గురించి లెనిన్ తన అభిప్రాయాలను ఏప్రిల్ థీసిస్ (April Thesis) లో వివరించారు. పెట్టుబడి దారీ వర్గాలు యుద్ధమే సామ్రాజ్యవాదమని, ఈ సామ్రాజ్యవాదం వల్ల

⊕ ఈ లక్ష్యం గల సంఘాల ద్వారా సైనికులు యుద్ధరంగాలను వదలి పెట్టి స్వగ్రామాలకు తిరిగి వచ్చారు. గ్రామాలలో
యుద్ధం (రష్యా) భూస్వాముల భూములను రైతులు స్వాధీనం చేసుకున్నారు.

ప్రపంచంలో విప్లవాలు రగులుకుంటున్నాయని, రానున్న
ప్రజా విప్లవానికి మార్క్సిస్టులు, సోషలిస్టులు నాయకత్వం
వహిస్తారని, మార్చి విప్లవం బూర్జువా విప్లవమని,
రెండో ఘట్టంలో తాత్కాలిక ప్రభుత్వం నుంచి కార్మికులు,
కర్షకులు సైనికులు సోవియట్ ప్రభుత్వాన్ని ఏర్పరుస్తారని
ఏప్రిల్ థీసిస్ లో లెనిన్ విశదీకరించాడు.

1917 మార్చి విప్లవం జరిగిన తర్వాత
నవంబర్ విప్లవం ప్రజ్వరిల్లే లోపల జరిగిన
సంఘటనలను ఏప్రిల్ దినాలని, మే సంక్షోభమని,
జూన్ ప్రదర్శనలని, జులై దినాలని, విప్లవ వ్యతిరేక
ఉద్యమమని రష్యన్ చరిత్రను విభజించవచ్చు.
"ఏప్రిల్ దినాల్లో" ప్రజలు తాత్కాలిక ప్రభుత్వ విదేశీ
విధానాన్ని వ్యతిరేకించారు. యుద్ధాన్ని త్వరగా
ముగించాలని బలమైన ప్రదర్శనల ఫలితంగా
మే నెలలో విదేశాంగ మంత్రిని, యుద్ధ మంత్రిని,
కొందరు ఇతర మంత్రులను తొలగించారు. ఇదే
"మే" సంక్షోభం. "జూన్ ప్రదర్శనల్లో" బోల్షివిక్
పార్టీ బలపడింది. కార్మికుల, సైనికుల మద్దతు
బోల్షివిక్ లకు లభించింది.

"జూలై లో" రాజకీయ సంక్షోభం మరీ
పెరిగింది. తాత్కాలిక ప్రభుత్వాన్ని తొలగించి, సోవియట్

పరిపాలనాధికారాలు స్వీకరించాలని జూలై 16న పెద్దలాంటి ప్రజలు ప్రదర్శనలు జరిపారు. పరిస్థితులు ఉద్రిక్తంగా తయారైంది. జూలై 17న క్రానస్టాడ్ (Kranstadt) నౌకాస్థావరానికి చెందిన 6000 మంది నావికులు విప్లవోద్యమానికి సహాయపడటానికి నౌకలలో పెట్రోగ్రాడ్ చేరుకున్నారు. లిటెనీ (Litenay) వంతెన వద్ద తాత్కాలిక ప్రభుత్వానికి మద్దతు నిస్తున్న కొసెక్కులకు, నావికులకు భీకర పోరు జరిగింది. ఈ సంఘర్షణలో అనేకులు మరణించారు.

మొదటి ప్రపంచ యుద్ధంలో జర్మనీ చేతిలో

ఓటములు ఎదుర్కోవలసి రావడం, రాజధానిలో తిరుగుబాట్లులో తాత్కాలిక ప్రభుత్వం గట్టి పరిస్థితులనెదుర్కొంది. ఇటువంటి పరిస్థితులలో 1917 జూలైలో లివోవ్ (Livov) ను పదవినుంచి తొలగించి కెరనెస్కీ (ప్రధానమంత్రి) తను సర్వాధికారాలను హస్తగతం చేసుకున్నాడు. అతడు కార్నిలోవ్ (Kornilov) ను సర్వసైన్యాధ్యక్షునిగా నియమించాడు. కెరనెస్కీ కార్నిలోవ్ లు తమను కాపాడగలరని రష్యన్ ఉదారవాదులు, సంప్రదాయక వర్గాలవారు ఆశించారు. కెరనెస్కీ ప్రభుత్వాన్ని బలోపేతం చేయటానికి కొన్ని చర్యలు తీసుకున్నప్పటికీ, అతనికి

1917 జూలై 16న, బోల్షివిక్‌లు పెట్రోగ్రాడ్‌లో సాయుధ తిరుగుబాటుకు మొదటి ప్రయత్నం చేశారు. పెట్రోగ్రాడ్ గారిసన్ (సైన్యం)లో కొంత భాగం ప్రభుత్వానికి ఎదురుతిరిగింది. కాని కెరెన్‌స్కీ 60,000 మంది విధేయ సైనికులను పంపాడు. రెండు రోజుల పాటు వీధులలో పోరాటం తర్వాత, బోల్షివిక్‌లు, అరాచకవాదులు, సైనికులు అణచివేయబడ్డారు. లెనిన్ తాత్కాలిక ప్రభుత్వాన్ని పడగొట్టాలనే ఆలోచన విరమించి, సైనిక వర్గాల నుంచి తనపై దాడి తప్పించుకునేందుకు [illegible] నిర్ణయించాడు.

విప్లవ వ్యతిరేక శక్తుల నుండి ప్రమాదం ఎదురయ్యింది. బోల్షివిక్‌లు శ్రామిక నిరంకుశత్వాన్ని డిమాండ్ చేయగా, సంప్రదాయవాదులు (conservatives) మిలిటరీ నిరంకుశత్వాన్ని డిమాండ్ చేశారు.

1917 సెప్టెంబరులో కార్నిలోవ్ తిరుగుబాటు చేశాడు. కెరెన్‌స్కీ ఆదేశాలను ధిక్కరించి పెట్రోగ్రాడ్ వైపు సైన్యాలను తరలించి, పెట్రోగ్రాడ్‌లో మార్షల్ లా ప్రకటించాలని, తాత్కాలిక ప్రభుత్వం రాజీనామా చేయాలని హెచ్చరిక చేశాడు. కెరెన్‌స్కీ అతని హెచ్చరికను ఖాతరు చేయక కార్నిలోవ్‌ను అరెస్టు చేయించాడు. ఈ విధంగా ప్రతీఘాతుక ఉద్యమం లేదా విప్లవ వ్యతిరేక ఉద్యమం (Counter Revolutionary Movement) విఫలమైంది. ఇది బోల్షివిక్‌లకు అనుకూల వాతావరణాన్ని కల్పించింది. ప్రజలు కెరెన్‌స్కీ, తమకు వ్యతిరేకమని భావించారు. బోల్షివిక్‌లు పరిస్థితులను తమకు అనువుగా మలుచుకున్నారు. తాత్కాలిక ప్రభుత్వం పట్ల ప్రజలలో విశ్వాసం బాగా సన్నగిల్లింది. సోవియట్‌లలో విప్లవధోరణి పెరిగింది. మితవాదులు బాగా బలహీనపడ్డారు. పెట్రోగ్రాడ్ సోవియట్‌లో కార్మికుల్లో సైనికుల్లో మొదటిసారిగా బోల్షివిక్‌లు మెజారిటీ సాధించారు.

రష్యాలో అల్లకల్లోల పరిస్థితులు నెలకొన్నాయి. జర్మనీ సైన్యం ముందుకు చొచ్చుకువస్తోంది. సైన్యం

పరిస్థితి నిస్సారమంగా ఉంది. వారు యుద్ధాన్ని వదిలి వస్తున్నారు. రష్యా ఆర్థిక పరిస్థితి, పరిశ్రమలు మూతపడ్డాయి. గ్రామీణ ప్రాంతాల్లో కర్షకులు భూస్వామ్య తమ చేతుల్లోకి తీసుకొని, భూమిని బలవంతంగా లాగేసుకుంటున్నారు. ఇట్టి పరిస్థితులలో బోల్షివిక్‌లు క్రింది నినాదాలను ఇచ్చారు.

1) కర్షకులకు భూమి
2) తక్షణమే యుద్ధ విరమణ
3) పరిశ్రమలపై కార్మికుల అదుపు
4) జాతులకు స్వయం నిర్ణయాధికారము అన్నిటికీ మించి
5) రొట్టె (ఆకలిగొన్న ప్రజలకు)

దీంతో బోల్షివిక్‌లు ప్రజాభిమానం చూరగొన్నారు. భూమి కోసం తపిస్తున్న కర్షకులు, పరిశ్రమలపై అదుపుకోసం ఉన్న కార్మికులు, యుద్ధంలో పెద్ద ఇక్కట్లు పడిన సైనికులు బోల్షివిక్‌లను సమర్థించారు. ⊛

లెనిన్ ఇదే అదనుగా భావించాడు. 1917 అక్టోబరులో లెనిన్ అనుయాయుడు ట్రాట్స్కీ 25 వేల మంది రెడ్ గార్డులతో తిరుగుబాటు చేసి పెట్రోగ్రాడ్ సోవియట్‌ను హస్తగతం చేసుకున్నాడు.

నవంబరు 3 న లెనిన్ నాయకత్వంలో బోల్షివిక్‌లు రహస్య సమావేశం ఏర్పాటు చేశారు. నవంబర్ 7 న సాయుధ సంఘర్షణ ప్రారంభించి కెరెన్‌స్కీ ప్రభుత్వాన్ని కూల్చి దాని నిర్మూలనం జరిగింది.

* బోల్షివిక్ విప్లవం మొదటి (ప్రజల మద్దతుతో) ... (Popular character)

కెరెన్స్కీ నవంబరు 5న, మంత్రివర్గ ప్రత్యేక సమావేశాన్ని జరిపి, అత్యవసర పరిస్థితిని ప్రకటించాడు. ట్రాట్స్కీని, ఇతర బోల్షివిక్ నాయకులను నిర్బంధించాలని ప్రభుత్వం ఆదేశించింది.

నవంబర్ 6వ తేదీ రాత్రి బోల్షివికులు సాయుధ సంఘర్షణను ప్రారంభించారు. విప్లవానికి పరిస్థితులు అనుకూలంగా అనుకూలించాయి. ప్రతిఘటన అసలే లేకపోవడంతో బోల్షివికులు వెంటవెంటనే రైల్వే స్టేషన్లను, టెలిఫోన్ ఎక్స్చేంజిలను, బ్యాంకులను, ఆయుధాగారాలను, ప్రభుత్వ కార్యాలయాలను ఆక్రమించారు. నవంబర్ 7వ తేదీ ఉదయం 10గంటలకు తాత్కాలిక ప్రభుత్వం పతనమైనది ట్రాట్స్కీ ప్రకటించాడు.

నవంబర్ 7 మధ్యాహ్నానికి వింటర్ ప్యాలెస్ తప్ప పెట్రోగ్రాడ్ నగరమంతా బోల్షివికుల స్వాధీనమైంది. ఆ రోజు సాయంత్రం 6 గంటలకు బోల్షివిక్ సైన్యాలు 'వింటర్ పాలెస్' ను చుట్టుముట్టాయి. నవంబర్ 8 తెల్లవారుఝామున 'వింటర్ ప్యాలెస్' పతనం కావడంతో తాత్కాలిక ప్రభుత్వం అంతం అయింది. దీనినే బోల్షివిక్ లేదా కమ్యూనిస్టు విప్లవం అంటారు.

నవంబర్ 8న లెనిన్ నాయకత్వంలో బోల్షివికులు మంత్రివర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ మంత్రివర్గాన్ని "సోవియట్ ఆఫ్ పీపుల్స్ కమిసార్స్" (Soviet of Peoples Commissars) అంటారు.

మార్క్సు విప్లవ ఫలితంగా రష్యాలో రాజకీయ

నిరంకుశత్వం నశించి రిపబ్లిక్ ఏర్పడగా, నవంబరు విప్లవంలో రిపబ్లిక్ నశించి, లెనిన్ నాయకత్వంలో కమ్యూనిస్టు నియంతృత్వం ఏర్పడినది. ఈ విధంగా మొదటి సోషలిస్టు ప్రభుత్వం రష్యాలో ఏర్పడినది.

పెట్రోగ్రాడ్ నగరం తేలికగా బోల్షివిక్‌ల స్వాధీనమైన మాట నిజమే. కాని ఇతర ప్రాంతాలలో వారు గొప్ప ప్రతిఘటనను ఎదుర్కొన్నారు. మాస్కోలో బోల్షివిక్‌లకు, వారి వ్యతిరేకులకు మధ్య వారం రోజుల పాటు పోరాటం జరిగి, చివరకది బోల్షివిక్‌ల అధీనంలోకి వచ్చింది. నవంబరు చివరకు గాని ఇతర నగరాలు సోవియట్ల అధీనంలోకి రాలేదు. గ్రామాలలో తమ అధికారాన్ని ఏర్పాటు చేసుకోవడంలో బోల్షివిక్‌లు ఇంకా ఎక్కువ సమస్యనే ఎదుర్కొన్నారు.

✓ Q. 1917 రష్యా విప్లవంలో కమ్యూనిస్టు విజయానికి కారణాలు
జ: చూడు ఆధునిక ప్రపంచ చరిత్ర పే. 448 (విక్రమ)

✓ Q. 1917 రష్యా విప్లవ ప్రాముఖ్యత · లేక ఫలితాలు ప్రాముఖ్యత
జ: చూడు ఆ. ప్ర. చరిత్ర పే - 212 (విక్రమ సీరీస్)
ఇక్కడ నుండి 3వ పేజీలో ప్రశ్నలు కలవు
Q: Also చూడు ఆధునిక ప్రపంచ చరిత్ర [illegible] p - 415

✓ Q. ఫ్రెంచ్ - రష్యా విప్లవాల పోలికలు - భేదాలు
జ: చూ: ఆధునిక ప్రపంచ చరిత్ర పే. 449 (విక్రమ సిరీస్)

14.10.03 (12)

ప్ర. 1917 లో రష్యాలో జరిగిన విప్లవం లేదా బోల్షివిక్ లేదా కమ్యూనిస్టు విప్లవ యొక్క ప్రాముఖ్యత ఏమి?

జ: 1917 లో రష్యాలో జరిగిన విప్లవము నవ ప్రపంచ చరిత్రలో ఒక విశిష్ట స్థానం ఉన్నది. ఇది రష్యన్ సమాజానికి చెందిన ఆర్థిక, రాజకీయ, మత తదితర రంగాలలో సర్వ ప్రతి ఒక్క రంగాన్ని పూర్తిగా పునర్వ్యవస్థీకరించి కమ్యూనిస్టు సిద్ధాంతాల మార్గంలో పయనింపజేసింది. ఈ విప్లవం కేవలం రష్యాకే గాక మొత్తం (2) మానవాళికి గొప్ప స్ఫూర్తి ప్రదాత. మానవ చరిత్రలో మొట్టమొదటిసారి అది మార్క్సిస్టు (3) విప్లవ సిద్ధాంతాన్ని చాటింది* మానవుని ఆర్థిక జీవన విధానానికి ఈ విప్లవం ఒక మేలుకొలుపు. మానవ చరిత్రలో ఫ్రెంచి విప్లవము తదితర విప్లవాలు వ్యక్తిగత స్వేచ్ఛాస్వాతంత్ర్యాల కొరకు పోరాటం ఫలితంగా, రష్యా విప్లవం ఆర్థిక (4) సమానత్వం సాధించటానికి ప్రేరణయైనది.

రష్యా విప్లవము శ్రామిక వర్గమునకు ఆశాజ్యోతి. "శ్రమించువానిదే రాజ్యము" (5) అను నూతన సిద్ధాంతం ప్రాముఖ్యమించుటకు కారణమయ్యెను. ఈ విప్లవ ఫలితంగా రష్యాయందే కాక ప్రపంచములోని శ్రామికుల స్థితిగతులు మెరుగుపరచుటకు అనేక చర్యలు

* ఇది మార్క్సు ఏంగెల్సు సిద్ధాంతాన్ని ఆర్థిక విధాన వ్యవస్థలో ఆచరణలో ప్రయోగాత్మకంగా నిరూపించింది.

తీసుకొన బడెను.

మార్క్సు సామ్యవాద భావములను ఈ విప్లవం కార్యరూపమున సాధించి ప్రపంచ వ్యాప్త మొనర్చినది. ఈ సామ్యవాదమే నేటి ఆర్థిక రంగమునకు ఒక సవాలుగా నిలిచినది. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ సమాజంలోనే విప్లవం సాధ్యపడు ఉందన్న మార్క్సిస్టు సిద్ధాంతం పూర్తిగా సరికాదని ఈ విప్లవం నిరూపించింది. దీని ద్వారా[6] రష్యావంటి అర్ధపారిశ్రామిక దేశంలో సైతం మార్క్సిస్టు విప్లవం సాధ్యమనని నిరూపితమైంది. ఆ విధంగా మార్క్సిజానికి రష్యా విప్లవం కొత్త ప్రతిపత్తి కల్పించింది.

రష్యా విప్లవమే లేకుంటే[7] మొదటి ప్రపంచ యుద్ధం అంటూనే విల్సన 14 పాయింట్లు ఉండేవి కావు.

వర్తమాన ప్రపంచంలో[8] ప్రచ్ఛన్న యుద్ధం, అగ్ర రాష్ట్రాల మధ్య పోటీకి మూలకారణం ఈ విప్లవమేనని కూడా కొందరు పండితులు చెప్తారు.

అంతవరకు[9] మానవ నాగరికతలో ఎక్కడా ఏకవ్యక్తి ప్రముఖ పాత్ర వహించిన విప్లవం ఏదీ లేదు. రష్యన విప్లవంలో లెనిన్ ప్రముఖ పాత్ర వహించడం కూడా అపూర్వమైన వాస్తవం

రష్యన్ విప్లవం ప్రపంచ వ్యాప్తంగా జాతీయ విముక్తి ఉద్యమాలకు గొప్ప ఉత్తేజాన్ని కల్గించింది. ఈ విప్లవం వల్ల ప్రజల్లో ఆత్మ విశ్వాసం పెంపొందింది. విప్లవోద్యమాలు విజయం సాధించాలంటే సామాన్య ప్రజల బలం మీద ఆధారపడాలని స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న వివిధ దేశాల జాతీయోద్యమ నాయకులు గ్రహించారు.

రష్యన్ విప్లవం చైనా, ఇండియా, స్పెయిన్ మొదలైన దేశాలలోని మేధావులను ప్రభావితం చేసింది. చైనాలో 1921 లో, భారత్‌లో 1922 లో కమ్యూనిస్టు పార్టీలు స్థాపించబడి ఆ దేశ రాజకీయాలలో ప్రముఖ పాత్ర వహించాయి.

రష్యన్ విప్లవం విజయవంతమైన తర్వాత అంతర్జాతీయ రాజకీయాల స్వరూపమే మారిపోయాయి. పెట్టుబడిదారి ప్రపంచానికి పెద్ద గండి పడింది. నవ సమాజ నిర్మాణం కోసం పోరాడే వారందరినీ రష్యన విప్లవం ఉత్తేజ పరచింది.

15.10.03

1917 విప్లవం తర్వాత
రష్యాలో సోషలిజం నిర్మించబడిన తీరు:

విప్లవం సంభవించిన రష్యాలో సోషలిజం
నిర్మాణం ఏ విధంగా జరిగినా అది చాల కష్టసాధ్యం.
ప్రపంచం లో మొదటి సోషలిస్టు సమాజం ఏర్పడి
లేదు. ఉండి ఉంటే దాని అనుభవ పాఠాలలో
నడవటం తేలిక. మార్క్స్ పెట్టుబడి దారీ విధానం
గురించి చేసిన విశ్లేషణ ఉన్నంత వివరంగా
ఆచరణలో సోషలిజం ఎలా ఉండాలి అనే
వివరణాత్మక విశ్లేషణ ఏదీ మొదట అందుబాటులో
లేదు. బోల్షివిక్ లు తమ ఆదర్శాలను, సామ్యవాద
సిద్ధాంతకర్తల స్థూల సూత్రాలను ఆసరాగా
చేసుకొని మార్గాన్ని ముందుగా వేయవలసిన
పరిస్థితి ఎదురయ్యింది. ఆనాటి కాలంలోని యూరప్
దేశాలతో పోల్చినప్పుడు ఆర్థికాభివృద్ధి
పరంగా వెనకబడివున్న రష్యాలో, పెట్టుబడిదారీ
వ్యవస్థకు ~~లో~~ ప్రత్యామ్నాయంగా ఆర్థిక
పురోభివృద్ధికి వ్యూహరచన చేయటం అంటే
తేలికైన పనికాదు. దీనికి తోడు సోషలిస్టు రష్యా
దేశం లోపల భూస్వాములు, పెట్టుబడి దారుల వర్గాల
నుండి అంతర్యుద్ధాన్ని, దేశం వెలుపల పెట్టుబడిదారీ

From Ganti material

దేశాల అగ్రరాజ్యానికి నిత్తి వాటితో అనుబంధాన్ని విడదీయవలసి వస్తుంది.

నిజ జీవితం లో సర్వార్థ అభివృద్ధిని, సామాజిక న్యాయాన్ని, వ్యక్తి ప్రాథమిక హక్కుల్ని సమన్వయం పరచడం సిద్ధాంతాల్లో చెప్పినంత తేలిక కాదు. సోషలిజం నిర్మాణానికి అనుసరించవలసిన వ్యూహాలు, ఎత్తులు, ప్రయోగాల పై వెల్లువ వివాదాలు. భిన్నరాజకీయాల్లో ప్రజలు చూపించే సమస్యలు. అంతర్యుద్ధం, విదేశీ కుట్రల వెనుకబాటుతనం, ఇలాంటి వందల సమస్యల కారణంగా అన్నీ ఒకేసారి సాకారం కాలేవు; అన్ని ఆదర్శాలను, ఆచరణలను ఒకటొకటిగా తీర్చవలసి వస్తుంది. సోషలిస్టులు అనుకున్నట్లు రష్యాలో వలె ఇతర దేశాలలో సామ్రాజ్యవాద శక్తులు చుట్టుముట్టేవి. శ్రామిక రాజ్యాన్ని అన్ని విప్లవాల నుండి రక్షించుకోవలసి వస్తుంది. నిజానికి విప్లవం సంభవించేందుకంటే విప్లవాన్ని రక్షించుకోవడం కోసం ఎక్కువ ఎంతో ప్రాణాలు కోల్పోవలసి వస్తుంది. ఇన్ని అవాంతరాలు ఉన్నా సోషలిస్టులు సామ్యవాదంతో సాధించిన అభివృద్ధికి ప్రత్యామ్నాయ ప్రతీకను ప్రపంచానికి అందించడం

ఈ సభ లక్ష్యాలుగా ఉన్నాయి. కాని ఆచరణలో వారు
సాధించిన ఫలితాలు స్వల్పమే ననాలి.

ఉదారవాదుల శాసనాలు: విప్లవానంతరం ~~(...)~~ లాంటి
రాజులతో చేసిన శాసనాలు పెట్టుబడిదారీ వ్యవస్థ
యొక్క వ్యక్తిపరమైన, ఆర్థిక పరమైన విధానాలను
సాధనం చేయడానికి, సామ్రాజ్యవాద వ్యవస్థ
ప్రాదిని విస్తరణ చేయడానికి ఉద్దేశింపబడినవి. [illegible]
అంతకు పూర్వం ఉన్న విదేశీ విధానాన్ని, పెట్టుబడి
దారీ సిద్ధాంతమైన వ్యక్తివాదము (individualism) లో
వ్యక్తిగత లాభము (private profit) మొదలైన
విధానాలను సవరించి ~~[illegible]~~ గా మార్చడానికి
జరిగిన ప్రయత్నమని చెప్పవచ్చు.

జాకొబిన్లు చేసిన శాసనాలు: భూ ~~ఫ్యూడల్~~ భూస్వామ్య
వ్యవస్థను (1) రద్దు చేసి, భూస్వాములకు ఎలాంటి
నష్టపరిహారం చెల్లించకుండా ప్రభుత్వం భూమిని
స్వాధీనం చేసుకుంది. ఈ విధంగా ప్రజలకు
భూమిపై గల యాజమాన్య హక్కు రద్దు చేయబడింది.
ఆస్తులు తక్కువలకు పంచబడ్డాయి. వారు
అనువంశికంగా వాటిని సాగు చేసుకొని ఫలితం
అనుభవించవచ్చు. అయితే వారు లేదా భూమిని
అమ్మే హక్కు కలిగి ఉండరు. అంతేకాక వారు ~~[illegible]~~
భూమిని ఇతరుల కౌలుకు ఇవ్వడానికి

ఇవ్వడానికి వీలు లేదు. సంప్రదాయక విధానాలు అన్నింటిని
[illegible] ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకుంది.

ఉపయోగించరాదు. ఆ విధంగా వ్యవసాయ సైన్యంలో భూస్వామ్య వ్యవస్థలోని అంతరంగాన్ని యేర్పడిన సంబంధాలను బలహీనం పడనట్లుయుంది.

పరిశ్రమలను ② జాతీయం చేసిన పాటు నిర్వహణ బాధ్యతను కార్మికులకు అప్పచెప్పింది. ఫ్యాక్టరీలు ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకురాబడి, అంటే పనిచేసే శ్రామికుల హక్కులు గుర్తించబడ్డాయి. శ్రామికుల ప్రతినిధులతో పరిశ్రమలు, ఫ్యాక్టరీలలోని ఉత్పాదకత పర్యవేక్షింపబడేది. ××× ③ పాత ప్రభుత్వం చేసిన విదేశీ అప్పులను రద్దుచేశారు. బ్యాంకులు ④ వాణిజ్య నౌకాదళాలు జాతీయం చేయబడ్డాయి. ⑤ ప్రైవేట్ పరిశ్రమలు రద్దయినాయి. పాత క్రైస్తవ స్థానాలలో ⑥ విప్లవ స్థానాలు ఏర్పడ్డాయి. చర్చి ⑦ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. విద్యాలయాలలో ⑧ మత బోధన నిషేధించడం జరిగింది. బంగారాన్ని పూర్తిగా ప్రభుత్వ పరం కిందికి తెచ్చింది. పాత జూలియన్ (Julian) కాలెండర్ స్థానే గ్రెగొరియన్ (Gregarian) కాలెండర్ను ప్రవేశపెట్టింది. ×4

××× అయితే వేతనాలలో వ్యత్యాసం ఉండదని ~~గ్రెగొరియన్ (Gregarian) కాలెండర్ను ప్రవేశపెట్టింది. ×4~~ పెట్టుబడిదారీ వ్యవస్థలో ఉన్నంతకాలం యథావిధిగా ఉంది. శ్రామికులలోని ⑨, పైస్థాయి ఉద్యోగులలో వేతనాలలో గల వ్యత్యాసం గణనీయంగా తగ్గించబడి సామాజిక న్యాయం అందుబాటులోకి వచ్చినదని చెప్పవచ్చు. నాలుగు ...

తప్పుడుగా చూడబడటం పరిపాటయింది. ఏమైనా
మేధ క్రమించుతుంటే ఆదరణను పొందజాలని
అట్టి రచయితలు గుంపుగాచేరి పనిచేయించి
ఆదరణం పొందలేరు.

(10) రాజకీయపరంగా రష్యా ప్రాధమిక నియంతృత్వం 15.10.
క్రిందుగా వచ్చింది. అనగా సామ్యవాద ప్రజాస్వామ్యం
నెలకొల్పబడినదన వల్ల. ఈ విధంగా పైనాటి
ప్రజల పత్రికలు మెజారిటీ ప్రజల పత్రికల చే
ఆధిపత్యం చెలాయించబడును. ఎందుచేతననగా
బూర్జువాల్ని తొలగిస్తే అధికారంపొందుటకు
1917. పెట్టుబడిదారీ వ్యవస్థ, బూర్జువా ప్రజాస్వామ్య
వ్యవస్థ ~~~~ లలోని బూర్జువాలు, పెట్టుబడిదారులు
జాతీయ వనరులపై ప్రైవేటు నియంత్రణ ద్వారా
పీడించేవారు. అయితే విప్లవం వీరి
దీనిద్వారా ~~~~ కష్టజీవుల రాజకీయ ఆధిపత్యాన్ని
తెరతీసింది. యూనియన్ నూతన రాజ్యం,
~~~~ ప్రజాస్వామ్య వ్యవస్థలోని ~~సామాన్యమైన~~
(11) "వ్యక్తి అవసరాలు తీర్చటం రాజ్యము యొక్క బాధ్యత"
అనే సామాన్యమైన ~~~~ సిద్ధాంతాన్ని ఆచరణలోకి
తెచ్చి ప్రయత్నం చేసింది. రాజ్యము ~~యొక్క~~
కలుగజేసుకొనకుండా ఉండటం వల్ల వచ్చే
~~~~

వ్యక్తి స్వేచ్ఛ రూపమైన స్వేచ్ఛా వాణిజ్యం (laissez faire) విధానాన్ని కాకుండా ఫ్రెంచ్ వారసత్వమైన వ్యక్తి అవసరాలను దేశం తీర్చటం అనే భావన ~~అం~~ అంతర్లీనంగా పొందుపరచబడింది.

15.10.03

విప్లవం తర్వాత కొద్ది నెలలకే, రష్యన్ ప్రభుత్వం, పాత ప్రభుత్వం యొక్క రహస్య ఒప్పందాలను ప్రచురించి బహిర్గతం చేసింది. అంతే కాక సోవియట్ రష్యా గానీ ఇతర దేశాలు జరిగే ఏ ఒప్పందం అయినా బహిర్గతం చేయబడుతుందని, ప్రజలకు తెలిసే-బడుతుందని ప్రకటించారు. ఈ కాలం శాసనంలోని ఏ ప్రాంతాలను కలుపుకోకుండా, ఎలాంటి నష్టపరిహార చెల్లింపులు లేకుండా శాంతి నెలకొల్పబడునని పేర్కొనబడింది. జారిస్ట్ ప్రభుత్వం, బూర్జువా ప్రభుత్వాలు ఏ ప్రాంతాలపై ఆధిపత్యం కోసమైతే పోరాటం జరిపినవో వాటిపైన కూడా క్లెయిమ్ వదులుకోబడింది. వలసవాదమునకు ~~వ్యతిరేకంగా~~ విధానమునకు తాము వ్యతిరేకులమని బహిరంగంగా సుస్పష్టపరచి, అన్ని జాతుల స్వాతంత్ర్య పోరాటములను మద్దతునిచ్చి ప్రకటింపబడినది. జారిస్ట్ సామ్రాజ్యములో ఉన్న అన్ని ప్రాంతాలలో బానిసలకు అన్ని జాతుల స్వయం నిర్ణయాధికారమును గుర్తించారు. సోవియట్ రష్యానుంచి వేరుపడాలన్నా అభ్యంతరం లేదని తెలిపారు.

ప్రజల చొరవ: పాత రాజరిక పాలనా వ్యవస్థ నిర్మాణాలను రూపుమాపి, క్రొత్త వ్యవస్థను ప్రోది చేసి స్వాతంత్ర్య వాగ్దానములను నిలబెట్టుకొనుటకు బోల్షివిక్ నాయకత్వము వీరోచిత ప్రయత్నం చేయగా, శ్రామికులు, కర్షకులు విప్లవోత్సాహమైన రూపాంతరముల కొరకు తమవంతు చేయూతనిచ్చారు. విప్లవానంతరము ప్రారంభ సంవత్సరాలలో వారు స్థానిక ~~[illegible]~~ స్థాయిలో స్వేచ్ఛగా, క్రమపద్ధతిలో పని చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో లాండ్ కమ్యూన్లు
(14) (land communes), గ్రామ సమావేశాలు (village gatherings), కర్షక సోవియట్లు (peasant soviets), సాంఘిక, రాజకీయ రూపాంతరంలో స్వతంత్ర అంగాలుగా పనిచేశాయి. (15)
బోల్షివిక్ లు ప్రసాదించిన వ్యవసాయిక విప్లవం, నిజానికి వీరి చేతనే ఆచరణలోకి తీసుకురాబడినది. (16) విప్లవానంతర కాలంలోని గ్రామీణ నిర్మాణంలో వీరే కేంద్ర బిందువయ్యారు. విప్లవం సంభవించిన కొద్ది సంవత్సరముల కాలంలోనే మిగిలియున్న కొలది వతనముల భూమి చేతులుమారి కర్షకులకు ~~[illegible]~~ విభజింపబడినది. గ్రామీణ ప్రాంతంలోని పాత రాజరిక ప్రభుత్వ నిర్మాణము పూర్తిగా రూపుమాపబడినది.

నగరాలలోనే కాక "సోవియట్లకే (131)

అధికారం అంతా" (all power to the Soviets)

అను నినాదమును అమలు జరుపుటలో కూడ

యేటువంటి ధోరణి ప్రదర్శింపబడినది.

ఫ్యాక్టరీలలో ముఖ్యంగా రెండు పద్ధతుల మీదన

జాతీయకరణ స్థానిక నిర్వహణ ~~…~~ మీదకే

జరిగినది. ఫ్యాక్టరీలపై కార్మిక నియంత్రణ అనగా

కార్మికులతో ఫ్యాక్టరీలను తమ ఆధీనంలోకి

తీసుకొని ఉత్పత్తి చేయటం అమలులోనికి

వచ్చింది. ~~పెట్టుబడులపై నిబంధన~~ (అంటే

ట్రేడ్ యూనియన్లు, ఫ్యాక్టరీ కమిటీలు, కార్మిక

సోవియట్లు (workers soviets) మొదలైనవాటి

సంఘముల విస్తృతమైన (net work)

(15) పెట్టుబడిని స్వాధీనం చేసుకోవటంను సాధించగలిగింది
(జాతీయం చేయటంను)

సాధారణంగా ధోరణి ప్రజాస్వామికంగాను,

(16) వికేంద్రీకరణగాను, స్థానిక చొరవ తో కూడి ~~…~~

~~…~~ అధికారం ప్రజల ~~…~~ నిర్వహణల ~~…~~

కనుగుణంగా ఉండేది. కార్మికుల శాసనముల

నుండి అభివృద్ధి కాని వ్యవస్థల నిర్మాణమునకు

తోడ్పడినవి.

బ్రెస్ట్‌లిటోవిస్క్ సంధి:

యుద్ధం నుండి రష్యాను విరమించు ఉపసంహరింపజేయడం లెనిన్ ఎదుర్కొన్న సమస్యలలో ఒకటి. 1917లో డిసెంబరులో రష్యా మధ్యరాజ్యాలవారితో కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకొంది. ఆ తరవాత జరిగిన చర్చలలో ట్రాట్స్కీ తన డిమాండ్లను తగ్గించుకోమని మధ్యరాజ్యాలవారిని అర్థించాడు. కానీ జర్మన్లు
దానికి అంగీకరించలేదు. బాల్టిక్ ప్రాంతంలో జర్మనీలో (18)
యుద్ధం అంతమొందించుటానికి గత్యంతరం లేక
1918 మార్చి 3న అవమానకరమైన బ్రెస్ట్‌లిటోవిస్క్
(17) లిటోవిస్క్ (Brestlitovisk) సంధిని చేసుకొంది.

ఈ సంధి వల్ల పోలెండ్, ఎస్తోనియా, లాట్వియా, లిథువేనియా, యుక్రెయిన్, జార్జియా, ఫిన్లాండ్, పోలెండులను రష్యా వదులుకోవలసి వచ్చినది. రష్యా 56 మిలియన్ల ప్రజలు నివసించే 4,84,000 చదరపు కిలోమీటర్ల సారవంతమైన భూభాగాన్ని కోల్పోయింది. ఈ సంధి వల్ల రష్యా 1/3 వంతు జనాభా, 1/4 వంతు భూభాగం, 1/2 వంతు పరిశ్రమలు, బొగ్గు గనుల ఆదాయాన్ని కోల్పోయింది. అంతే కాకుండా

జార్జియా, యుక్రెయిన్ల స్వాతంత్ర్యాన్ని గుర్తించ
డానికి, ఫిన్లాండ్ స్వాతంత్ర్యాన్ని మన్నించడానికి
సోవియట్ ప్రభుత్వం అంగీకరించింది. దీని
కోసం బోల్షివిక్‌లు చాలా త్యాగమే చేశారు.
రష్యా కోలుకోవడానికి ఇది అవసరమని భావించారు.
జర్మనీలో విప్లవం సంభవిస్తుందనీ, అప్పుడు
రష్యా పోగొట్టుకున్న భాగాలను తిరిగి
సంపాదించుకోవచ్చునని లెనిన్ ఆశించాడు.

(18) సోవియట్ రాజ్యాంగం: సోవియట్ యూనియన్లో
1918 జూలై 10న కొత్త రాజ్యాంగం అమలులోకి
వచ్చింది. ఇది 1931 వరకు అమలులో ఉంది.
ఈ రాజ్యాంగం రష్యాను 'కార్మిక, కర్షక, సైనిక
డిప్యూటీల రిపబ్లిక్'గా ప్రకటించింది. అప్పటి నుంచి
రష్యాను "రష్యన్ సోషలిస్టు ఫెడరేటెడ్ సోవియట్
రిపబ్లిక్" (Russian Socialist Federated
Soviet Republic) గా వ్యవహరించారు. రాజ్యాంగం
సివిల్ హక్కులను ఆమోదించింది. రష్యా సంధి
యుగంలో ఉన్నదని, అందువల్ల దేశాన్ని శ్రామిక వర్గ
నియంతృత్వం పాలిస్తుందని, బూర్జువా వ్యవస్థను
పూర్తిగా అణచివేస్తుందని, పీడిత ప్రజానీక వ్యతిరేక
శక్తులను అణచివేయడమే సోవియట్ కర్తవ్యమని
రాజ్యాంగం ప్రకటించింది. ప్రతి వ్యక్తి పనిచేయాలని

పరాన్న భుక్కుగా ఎవరూ బ్రతకడానికి వీల్లేదని రాజ్యాంగం స్పష్టపరిచింది. రోమనావ్ రాజ వంశ సభ్యులు, పోలీస్ ఏజెంట్లు, మతాధికారులు, వ్యాపార వర్గాల ప్రతినిధులు, పిచ్చివారు, నేరస్థులు ఓటు చేయడానికి వీలులేదు.

అధికారం నగర, గ్రామీణ సోవియట్ల నుండి మొదలౌతుంది. ప్రాంతీయ సోవియట్లపైన కేంటన్లను, జిల్లాలను, రాష్ట్రాలను సోవియట్ కాంగ్రెస్‌లను ఏర్పాటు చేశారు. ఈ సోవియట్లను ప్రతినిధులను పరోక్షపద్ధతి ద్వారా ఎన్నుకుంటారు. అఖిల రష్యన్ సోవియట్ కాంగ్రెస్ అత్యున్నత శాసనసభ. ఈ కాంగ్రెస్ కార్యనిర్వాహక కమిటీకి శాసన సభ నుండి ప్రతినిధులను ఎన్నుకుంటుంది. పరిపాలనా నిర్వహణను 18 మంది కమిసార్లను కేంద్ర నిర్వాహక కమిటీ ఎన్నుకుంది. వారే సోవియట్ రష్యా మంత్రి మండలి.

Gist

Intro → మనుష్య దోపి. లేదు అందువల్ల నిర్మించడం కష్టం.

1. భూస్వామ్య వ్యవస్థ రద్దు
2. పరిశ్రమల జాతీయం - శ్రామికులకి బాధ్యత
3. విదేశీ అప్పుల ఎగవేత
4. బ్యాంకులు, వాణిజ్య నౌకలు జాతీయీకరణ
5. ప్రైవేటు యాజమాన్యం రద్దు
6. పాలిత శ్రమ స్వే. స్వ. ఒకరు ఎన్నుకొను స్వే. స్వ.
7. చర్చి భూములు స్వాధీనం
8. విద్యా యాజమాన్యం మతాధిపతుల పై నిషేధం
9. 'వ్యక్తి అవసరాలు: శక్తి మేర'
10. పెట్టుబడుల జాతీయకరణ
11. ప్రాథమిక విద్య నిర్బంధం
12. ప్రజల చొరవ
13. కేంద్రీకరణ, స్థానిక చొరవ
14. వయోజనులకి ప్రాతినిధ్యం
15. బ్రెస్ట్ లిటోవిస్క్ సంధి
16. రాజ్యాంగం 1918
17. శ్రామికులు - వైతాళికులు
18.

ప్ర: విప్లవానంతరం బోల్షివిక్‌లు ఎదుర్కొన్న సమస్యలేవి? వాటిపై వారి విజయం సాధించటానికి కారణాలేవి?

జ: విప్లవానంతరం బోల్షివిక్‌లు ఎదుర్కొన్న ముఖ్య సమస్యలు అంతర్యుద్ధం, విదేశీ జోక్యం. బోల్షివిక్ ప్రభుత్వం, రాజకీయంగాను, సామాజికంగాను, ఆర్థికంగాను పాత వ్యవస్థను మొత్తంగా పెను మార్పులతో ఒక్కసారిగా విప్లవాత్మకమైన కొత్త వ్యవస్థను రూపొందించటంతో సహజంగా దానిపట్ల వ్యతిరేకత ఏర్పడింది. బోల్షివిక్‌లను కార్మికులు, కర్షకులు, సామాన్యులు మాత్రమే సమర్థించారు. కొన్ని ఆర్థిక సంస్కరణలవల్ల ఆస్తులు కోల్పోయిన భూస్వాములు, ప్రత్యేక హక్కులు కోల్పోయిన పారిశ్రామిక వేత్తలు, మతాధిపతులు, కులక్‌లు, మెన్షివిక్‌లు, ఉదారవాదులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు. యుక్రెయిన్, బాల్టిక్ ప్రాంతాలు కూడ తిరుగుబాటులో చేరినవి. ఈ ప్రాంతాలలో అంతర్యుద్ధం మూడేళ్ళపాటు కొనసాగింది. విప్లవ వ్యతిరేక వర్గాలు పాత జార్ ఆధీనములైన సైనికులతో సైన్యాలను సమకూర్చుకున్నాయి. బోల్షివిక్ విప్లవ వ్యతిరేక సైన్యాలకు తెల్ల సైన్యాలు (white armies) అని పేరు. ఈ సైన్యాలకు బ్రిటిష్, ఫ్రెంచ్, అమెరికన్, జపనీస్ ప్రభుత్వాలు ఆయుధాలను, ఆర్థిక వనరులను సమకూర్చిపెట్టాయి. విదేశీ సైన్యాలను, స్వదేశీ తెల్ల సైన్యాలను

ప్రతిఘటించడానికి బోల్షివిక్‌లు ఎర్రసైన్యాన్ని (Red army) నిర్మించుకున్నారు. ఎర్రసైన్యాన్ని ఏర్పాటు చేయటంలోను, పటిష్టం చేయడంలోను, ట్రాట్స్కీ ప్రముఖ పాత్ర నిర్వహించాడు. అంతర్యుద్ధం ప్రజ్వరిల్లిన ప్రాంతాలకి ట్రాట్స్కీ స్వయంగా వెళ్లి ఆత్మస్థైర్యాన్ని, ధైర్యాన్ని ఎర్రసైనికులకు ఇతోధికంగా కలిగించాడు. ఎర్ర సైన్యంలో సెమ్యాన్ బుడేని (Semyan Budeny), క్లెమెంట్ వొరొషిలోవ్ (Clement Voroshilov), జోసెఫ్ స్టాలిన్ (Joseph Stalin) ముఖ్యాధికారులుగా వ్యవహరించారు.

16.10.03

అంతకుముందు నౌకాదళాధిపతిగా వ్యవహరించిన అడ్మిరల్ కోల్చాక్ (Admiral Kolchak), సైబీరియాలో 'తెల్ల ప్రభుత్వాన్ని' ఏర్పాటు చేశాడు. పెద్ద తెల్ల సైన్యంతో జనరల్ డెనికిన్ (General Denikin) కాకసస్‌లో బోల్షివిక్ ప్రభుత్వాన్ని ఓడించడానికి సిద్ధంగా ఉన్నాడు. అన్నిటికన్నా మించి, కెరెన్స్కీ ప్రభుత్వకాలంలో జర్మనులకు వ్యతిరేకంగా పోరాటం చేసి ఉన్న చెకొస్లొవాక్ లీజియన్ (Czechoslovak Legion) అనబడే 40,000 మంది సైనికులు ఓమ్స్క్ (Omsk) ప్రాంతంలో ట్రాన్స్-సైబీరియన్ రైల్వేలో చాలా భాగాన్ని ఆక్రమించుకున్నారు. బోల్షివిక్‌లపైన, వారిని సమర్థించే వారిపైన తెల్ల సైన్యాలు భీభత్సాన్ని

(⊗) [illegible]

సృష్టించాయి. 1919 ప్రారంభంలో కొల్చాక్ సోవియట్ల మెరుపువేగంలో
కొత్త రాజధాని మాస్కోని ముట్టడించి సైన్యాలను
తరలించాడు. బోల్షివిక్‌ల పతనానంతరం, కొల్చాక్
బోల్షివిక్ వ్యతిరేక ప్రభుత్వానికి నాయకత్వం
వహిస్తాడని మిత్ర రాజ్యాలవారు భావించారు.

కాని ట్రాట్‌స్కీ నాయకత్వంలోని ఎర్ర
సైన్యం మంచి క్రమశిక్షణ ప్రదర్శించి, కొల్చాక్
సైన్యాన్ని వెనకకు నెట్టివేశాయి. తరువాత అతడిని
బందీగా పట్టుకొని ఉరితీసి చంపారు. చెకోస్లొవేకియన్
ను కూడా ఓడించి చెకోస్లొవేకియా స్వాధీనం నుంచి
ట్రాన్స్-సైబీరియా రైలు మార్గాలను తిరిగి స్వాధీనం
చేసుకున్నారు. ~~ఈ~~ ఎర్ర సైన్యం, దక్షిణ దిశ నుంచి
మాస్కో మీదికి దాడి వెడలిన జనరల్ డెనికిన్‌ను
కూడా వెనక్కు తరిమివేసింది. 1919 చివరి నాటికి
రష్యాలో సంభవించిన అంతర్యుద్ధం అంతమైనది.
తెల్ల సైన్యాలు పూర్తిగా ధ్వంసం అయినాయి.

విదేశీ జోక్యం : పెట్టుబడిదారీ ప్రపంచంలో సోషలిస్టు
రాజ్యం ఏర్పడటం, ఈ సోషలిస్టు ప్రభుత్వం మొదటి
ప్రపంచ యుద్ధం నుంచి రష్యాను ఉపసంహరించి
నందువల్ల బ్రిటన్, ఫ్రాన్స్‌లు తీవ్రంగా ఆందోళన
చెందాయి. మొదటి ప్రపంచ యుద్ధం వల్ల ఐరోపాలోని
పశ్చిమ దేశాల ఆర్థిక రంగం బహుముఖంగా దెబ్బతింది.

ఈ సమయంలో సోవియట్ రష్యాలో వలె తమ దేశంలో కూడ కార్మిక శక్తులు తిరుగుబాటు చేస్తాయన్న భయాందోళనలు పాశ్చాత్య దేశాలకు కలిగాయి. 'ప్రపంచ కార్మికులారా ఏకంకండి' అనే నినాదంతో ప్రపంచ వ్యాపిత సోషలిస్టు విప్లవం కోసం బోల్షివిక్‌లు పిలుపు కూడా ఇవ్వటంతో సోవియట్ ప్రభుత్వానికి ~~మరింత శత్రువైపోయింది.~~ గుర్తింపునివ్వడానికి మిత్రమండలి రాజ్యాలు నిరాకరించాయి. రష్యా యొక్క పూర్వపు ప్రభుత్వాలు విదేశాలకు బకాయిపడ్డ రుణాలు చెల్లించడానికి లెనిన్ నిరాకరించడంతో సోవియట్ ప్రభుత్వం మరింత శత్రువైపోయింది. దీనితో రష్యాలో జోక్యం చేసుకోవాలని విదేశాలు తీర్మానించుకున్నాయి. ఆసియాఖండంలో రష్యన్ ప్రభావాన్ని తగ్గించి తన ప్రభావాన్ని పెంచుకొనే ఉద్దేశంతో జపాన్ ఉన్నది. మిత్ర రాజ్యాల ఉన్నత యుద్ధ సమితి రష్యాలో సైనికంగా జోక్యం చేసుకోవడానికి 1918లో జూలైలో నిర్ణయించింది. దీనితో రష్యాలో విదేశీ జోక్యం ప్రారంభమైంది.

విదేశాలవారు ద్విముఖ వ్యూహం అవలంబించారు. మొదటిది రష్యాలోని కల్లోల పరిస్థితిని తమకు అనుకూలంగా మలచుకొంటూ జర్మనీని

నిరోధించడం. రెండవది, 1917-20 మధ్య సాగిన వేర్పాటు విప్లవ ప్రతిఘాత ఉద్యమాలను బలపరచడం ద్వారా బోల్షివిక్ ప్రభుత్వాన్ని కూలదోయడం.

ఉత్తర రష్యాలోని బోల్షివిక్ వ్యతిరేక శక్తులకు మద్దతుగా మిత్రకూటమి దేశాలు 'బలగాలు' పంపాయి. దాదాపు 15000 సైనికులు (మిత్ర దేశాలకు చెందిన) ఆర్ఖంజల్, ముర్మాన్స్క్‌లలో దిగాయి. బ్రిటిష్ సైన్యాలు కాకసస్‌లోని చమురు గనులను, బాకూను ఆక్రమించుకున్నాయి. 1918 జూలైలో అమెరికన్-ఆసియా నౌకాదళం అధిపతి ఆస్టిన్ నైట్ (Admiral Austin ~~Kni~~ Knight) నాయకత్వంలో వ్లాడివోస్టోక్‌ను ఆక్రమించింది. ఫ్రెంచి సేనలు దక్షిణ రష్యాలోని కొన్ని ప్రదేశాలను తమ స్థావరాలుగా చేసుకున్నాయి. విప్లవ ప్రతిఘాత ఉద్యమాలకు వెన్నుదన్నునివ్వడం వీటి ఉద్దేశం. ఫ్రాన్స్ రెచ్చగొట్టడంతో పోలెండ్ తన భూపరిధులను విస్తరించుకొనే లక్ష్యంతో ఉక్రెయిన్ మీదకు దండెత్తింది. దేశంలో పరిస్థితి మరింత దిగజారింది.

బోల్షివిక్ ప్రభుత్వం కూలిపోవడం ఖాయమని మొదట్లో అనిపించింది. విదేశీ జోక్యాన్ని, దేశంలోని విప్లవ వ్యతిరేక వర్గాల తిరుగుబాట్లను అధిగమించడం దాని తరం కాదని కూడా అనుకున్నారు.

ఈ సవాళ్లను ఎదుర్కొనడంలో లెనిన్

ట్రాట్స్కీని యుద్ధమంత్రిగా నియమించారు. ట్రాట్స్కీ సుశిక్షితమైన ఎర్రసైన్యాన్ని నిర్మించడంలో చాలా గణనీయమైన కృషి చేశారు. ప్రతి కార్మికునికి తప్పని సరిగా సైనిక శిక్షణ ఇవ్వాలని అతను విశ్వసించారు. పూర్వపు జార్ ప్రభుత్వాలలోని వేలాదిమంది అనుభవజ్ఞులైన అధికారులను కూడా ఎర్రసైన్యంలో చేర్చుకున్నారు.

పటిష్టమైన ఎర్రసైన్యం ట్రాట్స్కీ నేతృత్వంలో అంతర్యుద్ధ సమయంలో, విదేశీ జోక్యాన్ని సమర్థవంతంగా ఎదుర్కొని బోల్షివిక్ ప్రభుత్వాన్ని నిలబెట్టింది. సమయానుకూల నిర్ణయాలు తీసుకునే లెనిన్ ప్రతిభ కూడా ఇందుకు తోడ్పడింది. ఇట్టి విపత్కర పరిస్థితులలో దేశంలోని రహస్యాలు తెలుసుకోవడానికి లెనిన్ 'చెకా' అను రహస్య పోలీసు దళాన్ని ఏర్పాటు చేశారు. దీనికి 'ఓగ్పు' (OGPU) అని కూడా పేరు కలదు. చెకా సహాయంతో దేశ, విదేశాల రహస్యాలు తెలుసుకొని లెనిన్ తన ప్రభుత్వాన్ని రక్షించుకున్నారు.

క్రూర ప్రభుత్వం (reign of terror):

ఎర్రసైన్యాలు, తెల్లసైన్యాలు దాదాపు 3 సం।। పాటు పోరాటం సాగించినవి. బోల్షివికుల

వధించి కొన్నారు. రష్యా దేశం రక్తసిక్తమయింది.
*రాజపక్షం వారు, మెన్షివిక్ పార్టీ వారు, మఠాధికారులు,
విప్లవ వ్యతిరేకులు లక్షలాది మంది హతులైనారు.
~~విప్లవమును రక్షించుకొనుటలో~~ నిజానికి, విప్లవము సంభవించుటకు
మరణించిన వారి కంటె, విప్లవమును రక్షించుకొనుటలో
~~ఎక్కు~~ చాల అధిక సంఖ్యలో ప్రజలు మరణించారు.

~~బోల్షివిక్‌ల విజయానికి కారణాలు:~~

17.10.03 అంతర్యుద్ధ కల్లోలం ఆగిపోగానే ఎర్రసైన్యం పోలెండ్‌ను ఓడించి తరిమి వేసింది. అంతట రష్యా పోలెండ్లు ~~1920~~ 1921లో (Rega)రీగా సంధి చేసుకొని యుద్ధ విరమణ చేసినవి.

బోల్షివిక్‌ల విజయానికి కారణాలు:

అంతర్యుద్ధంలో బోల్షివిక్‌లు (ఎర్రసైన్యం) సాధించిన విజయానికి చాలా కారణాలున్నాయి

1. విప్లవ ప్రతిఘాతక శక్తులలో అనేక భేదాభిప్రాయాలు ఉన్నాయి. అవి ఏకతాటిపై లేవు. దీర్ఘకాలం పోరాటం జరపటం అసంభవమయింది. రాచరికప్పు (royalists)లను, రిపబ్లికన్‌లను పడదు. అలాగే సైనికాధికారులకు రాజకీయవాదులంటే వ్యతిరేకత తమలో తాము [illegible] పరస్పర విభేదాలు కలవడం వల్ల విప్లవ ప్రతిఘాతక శక్తులు [illegible]
2. తెల్ల సైన్యాలకు మంచి వ్యవస్థగాని, క్రమశిక్షణగాని లేవు. బాల్టిక్, ఉక్రెయిన్‌ల మధ్య సమన్వయము కుదరలేదు.

3. బోల్షివిక్ వ్యతిరేకులకు కర్షకుల సహకారం లభించలేదు. బోల్షివిక్ వ్యతిరేకులు అంటే అధికారంలోకి వస్తే తమకు లభించిన హక్కులు, భూములు అంటే వదులుకో వలసి వస్తుందని కర్షకులు భావించారు. కార్మికులు సరేసరి. వారి మద్దతు బోల్షివిక్ లకు వెన్నెముక. సైన్యంలో అధిక భాగం కూడా బోల్షివిక్ లకు మద్దతుగానే నిలిచారు.

4. పెద్ద పరిశ్రమలు జాతీయం చేసినారు. పెద్ద భూ కమతాలను రైతులకు పంచిపెట్టారు. ప్రజా న్యాయస్థానాల ద్వారా విచారణలు. ప్రజా వ్యతిరేకులు శిక్షింపబడ్డారు. ఈ చర్యల వల్ల బోల్షివిక్ లు ప్రజాదరణ పొందగలిగారు.

5. విదేశాల జోక్యం ఎదుర్కొంటూ తమది జాతీయ ప్రభుత్వమని లెనిన్ ప్రజలకు నచ్చ చెప్పగలిగాడు. విదేశాలతో పెట్టుబడి సంబంధాలవల్ల తెల్లసైన్యాల నాయకులు విదేశీయుల తొత్తులనే అభిప్రాయం సామాన్య రష్యన్ జనసందోహానికి కలిగింది. అంతేకాక తెల్లసైన్యం ప్రతి చోట తెల్ల భీభత్సాన్ని సృష్టించింది. దీనితో ప్రజలలో వీరిపట్ల ద్వేషభావం జనించింది.

6. లెనిన్, ట్రాట్స్కీ నాయకత్వంలో ఏర్పాటైన ఎర్రసైన్యం ప్రచండమైన క్రమశిక్షణను ప్రదర్శించింది. అవసరానికి తగిన చర్యలు తీసుకోగల సామర్థ్యం లెనిన్ కు

ఉన్నది. లెనిన్ తను ఏర్పాటు చేసిన చెకా లేదా ఒగెపు అని పిలువబడే రహస్య పోలీసు దళం సాయంతో దేశ, విదేశాలలో రహస్యాలు తెలుసుకొని వాటికి తగిన చర్యలు తీసుకొని లెనిన్ తన ప్రభుత్వాన్ని రక్షించుకున్నాడు.

7. మిత్రకూటమి రాజ్యాల జోక్యం కూడా అరకొరగా ఇష్టం లేని పనిచేస్తున్న విధంగా సాగింది. మొదటి ప్రపంచ యుద్ధంలో అలసి సొలసి ఉన్న పశ్చిమదేశాలు, యుద్ధానంతర సమస్యలతో తలమునకలై ఉన్నాయి. రష్యావంటి పెద్ద దేశాన్ని లొంగదీసుకోవడానికి అవసరమైన భారీ సైనికచర్య జరిపే ఓపిక వాటికి ఆ కాలంలో లేదు. ఈ కారణాల వల్ల 1919 లో అవి తమ సేనలను ఉపసంహరించుకున్నాయి.

8. భౌగోళికంగా చూసినట్లయితే రష్యా చాలా విశాలమైన పెద్ద దేశం. అంతటి విశాలమైన సరిహద్దులను చుట్టుముట్టడం విదేశీసైన్యాలకు ~~సాధ్యమయ్యే పని~~ కాదు తలకు మించిన భారం అయింది.

19.10.[illegible]

We[illegible]

19.10.03

యుద్ధ కమ్యూనిజం (1918-1921)

విప్లవానంతర ప్రతికూల పరిణామం, 1918 మధ్య
కల్లా ఉధృతంగా సంక్షోభంలో పడింది. ఇంటా బయటా ప్రత్యర్థులు
భూస్వాములు, బూర్జువాలు పెట్టుబడి తొలగించిన విప్లవ వ్యతిరేక
శక్తులు, విప్లవ శత్రువులు సామ్రాజ్యవాదులకు తోడుగా దేశంలో
తీవ్రమైన అంతర్యుద్ధం చెలరేగింది. దీనికి తోడు
ఈ విప్లవ ప్రతీఘాత శక్తులతో పెట్టుబడిదారి
వ్యవస్థ దేశాలు కూడా కలిపి సైనిక జోక్యానికి
పాల్పడి నవ సోవియట్ రాజ్యాన్ని పతనమొందించే
ప్రయత్నం చేశాయి. ఉత్పత్తి పడిపోయింది.
రవాణా బాగా అంతరాయం ఏర్పడింది. ఆర్థికపరంగా
ప్రాముఖ్యాన్ని పట్టణాల సరఫరాలు కోల్పోవలసి వచ్చింది. అది సమాజంలో సోవియట్
ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ప్రాంతాల వినియోగ/వినిమయ సరుకుల
అవ్యవస్థలో సంబంధాలు కొల్లాయి ఆహార సరఫరా
నిలిచిపోయాయి. ప్రజలు ఆకలితో అలమటించారు.
అంటువ్యాధులు పెరిగింది, రోగాలు, వ్యాధులు వ్యాపించాయి. రవాణా
కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీనికి తోడు స్థానికంగా
కర్షకులు, కార్మికులు కొత్తగా ఏర్పడిన సోవియట్ ప్రభుత్వ
భావాలను వారికి తోచిన విధంగా అన్వయించుకొని
స్వచ్ఛందం (spontaneously)గా చర్యలు చేపట్టగా వర్గ పోరాటం
అన్ని రంగాల్లో ఉధృతమైంది. ఈ విధంగా దేశం

ఈ పరిస్థితులు ఎలా ఏర్పడ్డాయి

అప్పటికల్లా పరిస్థితులు విషమించాయి. 1918 జూన్ లో బోల్షెవిక్ ప్రభుత్వం పెద్ద ఎత్తున ఆర్థిక. రాజకీయ చర్యలను చేపట్టింది. దీనినే యుద్ధ కమ్యూనిజం అని అంటారు. యుద్ధకాలంలో ఈ చర్యలు చేపట్టడం అయినందుచేత, విదేశీ యుద్ధకారణంగా[1] ఏర్పడిన పరిస్థితుల వలన అవటం వలన, ఈ చర్యలు పెద్ద ఎత్తున మార్క్సు కమ్యూనిస్టు[2] సిద్ధాంతాలను ప్రతిబింబించటం లేదు ఈ చర్యలను యుద్ధకమ్యూనిజంగా అభివర్ణించబడ్డాయి.

Why was it called as War Communism?

<u>ఆర్థిక పరమైన చర్యలు</u>: యుద్ధ పరిస్థితుల వల్ల ఆహార సమస్య తీవ్ర రూపం దాల్చిందనటంలో సందేహం లేదు. కానీ, ~~విప్లవం ప్రవేశపెట్టిన మౌలిక~~ నిర్మాణంలో విప్లవం ప్రవేశపెట్టిన మౌలిక మార్పులు కూడా ఈ ఆహార సమస్యకు సమాన బాధ్యత వహిస్తాయి. రైతులకు భూమిని పంచటం వల్ల వ్యవసాయ ఉత్పత్తులు పెరగక రైతుల స్థాయి ఉత్పత్తికి పడిపోయింది. కర్షకులు పొలంలో తను పడే కష్టం తను అధిక ఆదాయాన్ని సంపాదించి, వినిమయ వస్తువుల కొనే శక్తి నిచ్చి తన జీవన ప్రమాణం మెరుగుపడటం ఆశిస్తారు ~~...~~ కొరకు ఉపయోగం చేస్తేనే అధిక దిగుబడి కొరకు కావలసినంత కృషి చేస్తారు. యుద్ధంలో ఆర్థిక వనరులు బాగా క్షీణించటం, పరిశ్రమలు మూతపడటం, యుద్ధావసరాలకు అనుగుణంగా ఉత్పత్తి సామర్థ్యాన్ని

ఉద్యమాన్ని కొనసాగించటంలో, వినిమయ వస్తువుల
ఉత్పత్తి తగ్గిపోయింది. ఈ నేపథ్యంలో రైతు తన
అవసరాల ~~కావలసిన~~ మేరకే ఆహారధాన్యాలను పండించుకోవటం
మొదలుపెట్టటంతో ~~మార్కెట్టుకు ధాన్యం రావటం~~ ~~అమ్మకానికి~~ రైతుల ద్వారా
అమ్మకానికి మార్కెట్లకి ~~ఆ~~ ఆహార ధాన్యాలు రావటం
తగ్గిపోయింది. దీంతో ~~[illegible]~~ పట్టణ ప్రాంతాలలో,
యుద్ధ ప్రాంతాలలో తీవ్ర ఆహార కొరత ఏర్పడింది.
ఈ కారణంగా పట్టణ ప్రాంతాల ప్రజలకు, గ్రామీణ ప్రాంతాల
కర్షకుల మధ్య ఘర్షణ లేదా ~~[illegible]~~ పరిస్థితి
ఏర్పడింది. ~~ఈ~~ ఈ పరిస్థితి, ఆహార కొరత సమస్య
బోల్షివిక్ ప్రభుత్వ మనుగడకే సవాలుగా నిలిచాయి.

~~ఈ~~ ఇట్టి పరిస్థితులలో సోవియట్ ప్రభుత్వం
పట్టణాల్లోని పేదల మరియు సైనికుల ఆహార సమస్యని
పరిష్కరించేందుకు కర్షకుల నుండి ~~[illegible]~~ మిగులు ధాన్యాన్ని
బలవంతంగా రిక్విజిషన్ చేసింది. ~~అంతేగాక పరిశ్రమలను~~
~~పునరుద్ధరించటానికి (revive) చేయటానికి ప్రభుత్వం వాటిని తన~~
~~ఆధీనంలోకి తీసుకుంది.~~ ప్రభుత్వ నిర్ణయించిన నిర్దేశిత ధరలకి ~~ఆహార~~ ధాన్యం, యుద్ధకాలం
లో అన్ని ఆహార పదార్థాల రిక్విజిషన్, పట్టణ సైనికుల
అవసరాలకు ఆహార సేకరణ ప్రచారాల ద్వారా జరిగింది. ప్రైవేటు
వర్తకం నిషేధింపబడింది. ~~[illegible]~~, పౌర సరఫరా వ్యవస్థ
ఏర్పాటు చేయబడింది. రేషనింగ్ ప్రవేశ పెట్టబడింది.
కర్షకులు వారి ఉత్పత్తి అంతా బాగా తగ్గించారు. ప్రారంభంలో
బాగానే ఉన్న ధాన్య సేకరణ క్రమక్రమంగా తగ్గిపోయి

ఆహార సమస్య తీవ్ర రూపం దాల్చింది. ఇది 1920-21 కాలంలో తరువాత మాసంలో స్పష్టం అయింది. అప్పట్లో వర్తకులు భారీగా ఆహార ధాన్యాన్ని దాచివేత (hoarding), బ్లాక్ మార్కెటింగ్ ద్వారా లబ్ధి బాగా పొందారు. దీంతో ధాన్యసేకరణ ఏర్పాటు చేసిన వ్యవస్థ విచ్ఛిన్నమైపోయింది. [illegible] సమసిపోగానే, వర్తకులు సొంతలాభం ప్రభుత్వానికి వ్యతిరేకంగా బాహాటంగా [illegible] చేశారు. అంతవరకు [illegible] [illegible] [illegible] బాధితులకు [illegible] రక్షిస్తూ వచ్చిన సహకార వ్యవస్థలు, ప్రభుత్వ భాగస్వామ్యం వంటి విధానాలలో ఆహారోత్పత్తి చేసి ఉత్పత్తి స్థాయి ఉత్పత్తి అధిక విధానాలను పాటించడం చేసే ప్రయోగ ప్రయత్నాలు జరగాయి కాని మొత్తం వ్యవసాయంలో చూసినట్లయితే ఇది చాలా తక్కువ శాతం మాత్రమే.

అలాగే పరిశ్రమలను పునరుద్ధరించడానికి ప్రభుత్వం [illegible] [illegible] వనరుల సమీకరణ [illegible] పరిశ్రమల జాతీయకరణం వేగవంతం చేయబడింది. 1918 [illegible] [illegible] అధీనంలో నౌకా రైల్వేలు [illegible] [illegible] అధ్వర్యంలోకి మార్చారు. 1919 సెప్టెంబరు నాటికి దాదాపు 80%-90% భారీ పరిశ్రమలు జాతీయం చేయబడినాయి. 1920 నవంబరు నాటికి కనీసం [illegible] గల చిన్న పరిశ్రమలు కూడ

[illegible]

[illegible]

ప్రభుత్వ ప్రమేయం లోకి చొరబడినా ~~[illegible]~~ విపరీత
మైన జాతీయీకరణం దాన్ని దా ఆర్థిక భారాన్ని/మోపింది.
కేంద్రీకృతమైన నిర్వహణ కారణం, ~~కారణంగా~~,
పాలనా యంత్రాంగం ~~వల్ల~~ కారణాలవల్ల ముడిసరుకుల
పంపిణీ, ఉత్పత్తి, మార్కెటింగ్ వగైరా అస్తవ్యస్తమయింది.
~~అయింది~~ [కార్మిక సంస్థలు] సరుకుల బదులు, కూపన్లు కేవలం కాగితాలకే
పరిమితం అయ్యాయి. రూబుల్ విలువ బాగా ~~[illegible]~~
~~[illegible]~~ పడిపోవడంతో వస్తు మారక ~~[illegible]~~ రూపంలో
లావాదేవీలు జరిగేవి. 1920-21 కాలంలో ఉత్పత్తి,
పరిశ్రమలు, మైనింగ్ పరిశ్రమల ఉత్పత్తి ~~[illegible]~~ యుద్ధ
~~[illegible]~~ కాలానికి ముందున్న ఉత్పత్తిలో ~~1/~~ 1/6 వంతుకు
పడిపోయింది. వినియోగ వస్తువుల ఉత్పత్తి ఇంకా బాగా
పడిపోయింది ⊗[B] కర్షకుల, కార్మికులకు మధ్య ఘర్షణ
అనివార్యమనిపించింది. ~~సరుకుల రవాణా స్తంభించి~~ ~~[illegible]~~

A జాతీయీకరణ ప్రతి రంగానికి విస్తరించింది.
లఘు పరిశ్రమల రంగంతో పాటు, వాణిజ్య సంస్థలు, సేవా
సంస్థలు కూడా జాతీయం అయ్యాయి. కార్మికుల
యాజమాన్యం ఉత్పత్తికి అవరోధమని లెనిన్ దాన్ని
తిరస్కరించాడు. కార్మిక యాజమాన్యం స్థానే పరిశ్రమలపై
పనిచేసే నిపుణుల యాజమాన్యం ఉత్తమమని లెనిన్
నిర్ధారించాడు. మాస్కోలో ఉండే చీఫ్ అడ్మినిస్ట్రేటర్లు
ప్రతి పరిశ్రమ యాజమాన్య నిర్వహణకు ప్రధాన
బాధ్యులుగా ఉంటారు. (పరిశ్రమల్లో పైన నిపుణులు
యాజమాన్య వ్యవహారాలు చూస్తారు)

⊗ [illegible] ప్రభుత్వ వశమయింది. వాణిజ్య సంస్థలు, సేవా సంస్థలు [illegible] జాతీయం అయ్యాయి.
⊗ [illegible] రవాణా [illegible] [illegible]

విప్లవ కమ్యూనిజం యొక్క రాజకీయ దృక్పథ కోణాలు (aspects)

తరచూ విప్లవ కమ్యూనిజం ను ఆర్థిక వర్గాల పరంగా, వాటికి లోనుకాని / (ప్రతి వర్గాల పరంగా ప్రత్యేకించి పరిశీలించడం కష్టం. నిజానికి దానికి పెద్ద ముఖ్య పార్శ్వాలు రెండు ఉన్నాయి. దాని పట్ల వ్యతిరేకత వ్యక్తం అవడానికి, ~~కారణం~~ కేవలం అది కలిగించిన కష్టాలు, బాధలే కారణం కాదు. (1) ప్రజాస్వామ్య మానవ విలువలు, రాజకీయ (2), వ్యక్తి స్వేచ్ఛ మొదలైన సంబంధం, వ్యాపించిన వ్యవస్థల వాస్తవాలు కొనసాగాయి. (3) విప్లవ కమ్యూనిజం సత్యాల పైన విశ్వాసం ఉంచాలనేక విప్లవకారుని (the red) పై విశ్వాసం ఉంచాలం అనే సందిగ్ధతను కలిగించింది. అలాగే (4) మేధావుల, కర్షకుల అవసరాలకు, సామ్యవాదం నిర్మాణావస్థకలో మధ్య, కర్షకుల అవసరాలకు (5), ~~కార్మి~~ కార్మికుల అవసరాలకు మధ్య సందిగ్ధతను కలుగజేసింది. ఇది (6) వీర పోరాటాలకు ~~[illegible]~~ లొంగి, సోవియట్ల ~~సంఘాల~~ కూర్పుల (composition) పైన, స్వభావం (nature) పైన ప్రభావం చూపింది. ఆర్థిక రంగంలో (7) వైఫల్యం (8) కర్షకుల పోరాటాలకు, ~~[illegible]~~ పద్ధతుల పైన విశ్వాసం లేకు దారితీసి, (9) బ్లాక్ మార్కెటింగ్ (చీకటి బజారు) సామాజిక భావాలను విరుద్ధ నియమాలను ప్రోత్సహించు న్నట్లుగుంది. (10) స్వేచ్ఛావాదము (voluntarism) స్థిరత్వ లేకపోవడానికి దారితీసిన్నది. ప్రపంచ సామ్యవాద విప్లవం

అన్న స్వప్నం సాకారం కాదని తేలిపోయినది. ఎర్ర సైన్యం లోని రిక్రూట్‌మెంట్ సమస్యాత్మకంగా మారినది. పరిశ్రమలపై ప్రభుత్వ ఆధిపత్యానికి కార్మికులు ~~[illegible]~~ వ్యతిరేకించారు. కర్షకులు ~~[illegible]~~ చాలా ప్రాంతాలలో తిరుగుబాట్లు లేవదీశారు. 1921 మార్చిలో క్రాన్‌స్టాట్ (Kronstadt) లో నౌకాదళం తీవ్ర స్థాయిలో సైనిక తిరుగుబాటు జరిపింది.

ఈ కారణాల దృష్ట్యా లెనిన్, విధానము ను మార్చ వలసిన ఆవశ్యకత ఏర్పడిందని ప్రకటించాడు. ~~[illegible]~~ అయితే బోల్షివిక్‌ల విధానాలను ఆచరణలోకి తీసుకురావడంతో ఏర్పరచబడిన వ్యవస్థాగతములు సంపూర్ణంగా మార్పు చేయడం జరగదని బోల్షివిక్కులు తరువాతి కాలంలో తెలుసుకున్నారు. మార్క్సిస్టు ప్రజాస్వామ్య రాజకీయ పరంగా ఈ ~~[illegible]~~ సామ్యవాద కమ్యూనిజం ~~[illegible]~~ అనుభవంలోని సంక్లిష్టతను ఎదుర్కొంది. ఉదాహరణగా 'ప్రపంచ మార్క్సిస్టు విప్లవం' అనే ఆశ అడుగంటినది.

20.10.03

20.10.03

నూతన ఆర్థిక విధానము (New Economic Policy) [ఎన్.ఇ.పి.].

లెనిన్, 1921లో యుద్ధ కమ్యూనిజంను అకస్మాత్తుగా ఉపసంహరించుకున్నాడు. దీనికి దేశంలోని కర్షకుల వైఖరి ఒక ముఖ్యకారణము. రష్యాలో అంతర్యుద్ధ కాలంలో విప్లవ ప్రతిఘటన శక్తులు, భూస్వాములు తిరిగి అధికారంలోకి వస్తే, తమ భూములను తిరిగి లాక్కోవలసి వస్తుందనే భయంతో, కర్షకులు అయిష్టంగానే యుద్ధ కమ్యూనిజమును భరించారు. 1920 నాటికి అంతర్యుద్ధం, విదేశీ జోక్యం వంటి అంశం అయ్యేసరికి కర్షకులు ప్రభుత్వ తిరుగుబాట్లు చేయటం ప్రారంభించారు. దేశంలో దాదాపు అన్ని ప్రాంతాల్లో పెద్ద తిరుగుబాట్లు జరగటం ప్రారంభమయ్యాయి.

ధాన్యాన్ని, ఆహార పదార్థాలను ప్రభుత్వం నిర్బంధంగా వసూలు చేయటంవల్ల రైతులు తమకు అవసరమైన దానికన్నా ఎక్కువ పండించడం మానివేశారు. నిరంకుశ ప్రభుత్వం అసమర్థతవల్ల కార్మికులు కూడా తీవ్ర బాధలను అనుభవించారు. పారిశ్రామిక ఉత్పత్తి 15% పడిపోయింది. రష్యాలో సంభవించిన కరువు (1920-21) వల్ల లక్షలాది ప్రజలు మరణించారు. యుద్ధ కమ్యూనిజం రష్యా ఆర్థిక వ్యవస్థను పూర్తిగా కుప్పకూల్చివేసింది.

ఈ పరిస్థితులలో లెనిన్ వాస్తవదృక్పథంతో ఆలోచించాడు. ఆయన కేవలం సిద్ధాంతకారుడే కాదు. పరిణతి చెందిన రాజకీయవేత్త. గొప్ప రాజకీయ ప్రేరణతో దేశంలో అలాగే తన పార్టీ మనుగడకే సవాలుగా నిలిచిన దుష్పరిస్థితులను నివారించి, దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దేటందుకు చర్యలు చేపట్టాడు. వెనుకబడి, వ్యవసాయిక దేశంగానే ఉన్న రష్యాను పారిశ్రామిక దేశంగా మార్చాలని లెనిన్ భావించాడు. 1921 మార్చిలో లెనిన్ కమ్యూనిస్టు సిద్ధాంతాలతో సమన్వయం పరచి కొత్త ఆర్థిక విధానాన్ని (NEP) ప్రవేశపెట్టాడు. ఈ NEP సోషలిస్టు పరిణామ క్రమంలో మార్పుని సూచిస్తుంది. ముఖ్యంగా ఇది ఆర్థిక అంశాల మార్పులతో కూడి ఉన్నా ఇందులో రాజకీయ, ఆర్థిక ~~సమస్యలను~~ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు ప్రత్యేకంగా భావించవచ్చు. ~~ఇది [illegible]~~ ఇది (NEP) సామాజిక - ఆర్థిక శక్తుల సమతుల్యతలో మార్పులతో కూడి ఉన్నట్లు ~~[illegible] (NEP)~~ గ్రహించవచ్చు.

ఈ నూతన ఆర్థిక విధానం (NEP) ప్రకారం

1. అంతకు ముందు రోజుల 'రిక్విజిషన్' నిబంధనలు తొలగించబడి, దాని స్థానే పలు రకాల పన్ను రూపంలో నిర్ణీతమైన మొత్తం చెల్లించే విధానం అమలుపరచబడింది. ఈ మొత్తం 'రిక్విజిషన్' లక్ష్యం కంటే బాగా తక్కువ.

మొత్తం చెల్లించగా మిగిలిన ధాన్యాన్ని ఉద్యోగులు రైతులు వారి అట్టిపెట్టుకొనవచ్చు; ప్రైవేటుగా అమ్ముకొని వ్యక్తిగతంగా లబ్ధి పొందవచ్చు.

2. లఘు పరిశ్రమలను జాతీయ తరణం నుంచి తొలగించారు. వాటిలో కొన్నింటిని పూర్వపు యజమానులకు అప్పగించారు. ~~కేవలం బ్యాంకింగ్, విదేశీ వర్తకము~~, దీనిలో చిన్నచిన్న వర్తక, వాణిజ్యవేత్తల ఎదుగుదల సాధ్యపడింది. వీరికి 'నెప్‌మెన్' అని పేరు.

3. కీలకమైన ఆర్థిక నిర్వహణను ఆజ్ఞాపించు శిఖరములు (commanding heights of economy) గా వర్ణించు బ్యాంకింగ్, విదేశీ వర్తకము, భారీ పరిశ్రమలు ~~మొదలైన~~ ప్రభుత్వ యాజమాన్యం క్రింద కొనసాగాయి. వీటికి తోడు రవాణా రంగం, ప్రసారసాధనాలు, భారీ సహజ వనరులు ప్రభుత్వ అధీనంలో ఉన్నాయి.

4. ట్రస్ట్ వ్యవస్థ, మార్కెట్ ఆర్థిక వ్యవస్థలను పునరుద్ధరించారు.

5. వ్యక్తిగత వ్యాపారాన్ని పాక్షికంగా అనుమతించారు. దానివల్ల వ్యాపారస్థులకు చిల్లర వర్తకం చేసుకోడానికి అనుమతి లభించింది.

6. ప్రభుత్వ యాజమాన్య రంగాలలోకూడ పూర్వపు పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థ దిశగా వెనకడుగు వేసిన చర్యలు ఎన్నో తీసుకున్నారు. వ్యక్తిగత

వృత్తి పరమైన నిపుణుల యాజమాన్యం పునరుద్ధరించారు. లాభం, నష్టం లెక్కతేల్చే పద్ధతులనికూడ పునరుద్ధరించారు. ప్రభుత్వ యాజమాన్య సంస్థలు కూడ ఒక-దానితో ఒకటి పోటీపడి జరుపుకొని లాభాలు గడించాయి. పరిశ్రమల యాజమాన్యం ముడిసరుకుల సేకరణ, ప్రధానంగా నిర్వహణను కాంట్రాక్టుల ద్వారా తమ ఉత్పత్తుల మార్కెటింగును తామే పర్యవేక్షించసాగాయి. ఇదంతా కూడా నిర్ణయాధికార వికేంద్రీకరణకు, పోటీ తత్వానికి, వ్యాపారాత్మకతకు దారితీస్తుందని చెప్పనక్కరలేదు. ఇది పెట్టుబడి దారీ విధానాల తరహాగా ఉండి సహకారరంగంలో ఉన్న పరిశ్రమలను, ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భారీ పరిశ్రమలపై కూడ తన ప్రభావాన్ని చూపింది.

7. వేతనాలు, భత్యాలు బాధ్యతలను బట్టి, కృషిని బట్టి నిర్ణయించారు. ఇది కూడ మార్క్స్ చెప్పిన సమానత్వ లక్ష్యానికి పొంతనలేని విధానమే.

ఈ చర్యలన్నీ ప్రభుత్వాన్ని ఎంతో న్యాయబద్ధమైనదిగా చూపి, ఒక రూపం కల్పించాయి. కాని దీనికోసం కమ్యూనిజం ఘోషించే ఉమ్మడి లక్ష్యాలను, శ్రేయోరాజ్య ఆదర్శాలను వదులుకొంటూ

8. రష్యన్ ఆర్థిక వ్యవస్థ పునర్నిర్మాణానికి పెట్టుబడులను సమకూర్చడానికి సోవియట్ ప్రభుత్వం విదేశీ కంపెనీలకు
[illegible]
[illegible]

ప్రయోగం చేయవలసి వచ్చింది. విప్లవానంతర
విధానమైన ఉమ్మడి వ్యవసాయం (collectivization)
వంటి తాత్కాలిక నిలుపుదల (temporary halt)
గా దీన్ని పేర్కొనవచ్చు. ఈ NEP ను
రెండడుగులు ముందుకు వేయటానికి, ఒక అడుగు
వెనుకకు వేయటంగా భావించవచ్చు. ఈ
చర్యలు సోషలిజం సాధించటానికి వెనుకంజ లాంటివి
అయినా, ఇవి ఆనాటి పరిస్థితులకు అనుగుణమైనవని,
కేవలం తాత్కాలికమైనవని లెనిన్ స్పష్టపరిచాడు.
ఇప్పటికిప్పుడు కమ్యూనిజం లక్ష్యాలు సాధించడం
కుదరదు గనక ప్రభుత్వ ఆధ్వర్యంలో పెట్టుబడిదారీ
వ్యవస్థని సృష్టించేదిగా తన నూతన ఆర్థిక
విధానాన్ని లెనిన్ స్పష్టంగా వర్ణించాడు. దీన్ని
కమ్యూనిజం లక్ష్యానికి వెనుకంజగా చెప్పొచ్చు.
NEP చర్యలు సూచిస్తున్న మధ్యమార్గాన్ని సోషలిజం,
పెట్టుబడిదారీ విధానాల సహజీవనంగా వర్ణించడం
జరిగింది. నూతన ఆర్థిక విధానం సంధి దశకు
చెందింది. పెట్టుబడిదారీ వ్యవస్థ నుండి సోషలిస్టు
వ్యవస్థకు మార్పు జరుగుతున్న సంధి దశలో కార్మికుల,
కర్షకుల మధ్య సమైక్యతా సాధనకై నూతన ఆర్థిక
విధానాన్ని లెనిన్ ప్రభుత్వం అనుసరించింది.

23.10.05

సోవియట్ ప్రభుత్వం నూతన ఆర్థిక విధానాన్ని కొందరు కమ్యూనిస్టులు విప్లవానికి వెన్నుపోటుగా భావించారు. 1922 జనవరి లో జరిగిన కమ్యూనిస్టు పార్టీ సమావేశంలో కొందరు సభ్యులు "ఆర్థిక రంగంలో వెనుకంజను నిరోధించాలని" కోరారు.

<u>NEP ఫలితాలు</u>: NEP ~~[illegible]~~ రష్యాలో వ్యవసాయం, పారిశ్రామిక ఉత్పత్తి ద్వారా కోలుకునేందుకు దోహదపడింది. * NEP యొక్క సన్నివేశాల ఫలితాల వల్ల దేశ ఆర్థిక పరిస్థితి కొంత వరకు చక్కబడినది.

* మెజారిటీ కర్షకులను విప్లవానికి చేరువ చేసింది.

అయితే ఆర్థిక భవిష్యత్తుకు సంబంధించిన లక్ష్యాలు గురించి ప్రధాన వివాదం బయలుదేరింది. క్రమానుగతంగా మార్కెట్ సోషలిజం వృద్ధికి చర్యలు తీసుకోవాలని వారిలో బుఖారిన్, అత్యున్నత స్థాయి పారిశ్రామికీకరణకు ప్రత్యేకమైన ప్రణాళికలు రూపొందించాలని వారు ట్రాట్‌స్కీ, సైద్ధాంతిక వాదనలు ఉధృతం చేశారు. నూతన ఆర్థిక విధాన కాలంలో రాజకీయ అధికారం కోసం సాగిన పెనుగులాట యుద్ధ వివాదాన్ని తెచ్చింది.

23.10.03 సోషలిజం వైపు పరిణామానికి NEP ఒక వ్యూహం : (159)

(NEP as a strategy for transition to Socialism):

వాస్తవాన్ని నిజమే, విప్లవ అనంతర రష్యా సమస్యలను అధిగమించి విప్లవాన్ని ఏ విధంగా స్థిరీకరించడం (consolidate) చేయాలనే వాస్తవికతలకు దగ్గరగా అయినా, అప్పట్లో NEP అమలు చేసిన సంవత్సరాలలో ఆర్థిక పరిస్థితి కోలుకోవడం ప్రారంభమైంది. మెజారిటీ కర్షకుల విశ్వాసాన్ని చూరగొంది. తాత్కాలిక ప్రయోజనాల కోసం ప్రారంభమైన NEP విధానాలు ఫలితాలు ఎన్నో ఇచ్చినా కాని సాగించ బడ్డాయి.

1920 నాటికి ప్రారంభమైన ఆర్థిక పరిస్థితి మెరుగుదల 1923 నాటికి యుద్ధకాల పూర్వస్థాయి ఉత్పత్తిని స్థాయిని చేరింది. అయితే వ్యవసాయ రంగంలో అభివృద్ధి పారిశ్రామిక రంగం కంటే ఎక్కువగా ఉంది. యుద్ధ కమ్యూనిజం కాలం కంటే వ్యవసాయ ఉత్పత్తులు 40% పెరిగాయి. సాగుభూమి పెరుగుదల 45% ఉంది. ఈ కారణంగా వ్యవసాయ ఉత్పత్తుల ధరలు తగ్గాయి, పారిశ్రామిక ఉత్పత్తుల ధరలు ~~అధికంగా~~ విపరీతంగా పెరిగాయి. ధరలు పెరిగిన కారణంగా పారిశ్రామిక ఉత్పత్తుల అమ్మకాలు సమస్యలు ఎదురవగా, గ్రామీణ కర్షకుల నుండి, పట్టణ శ్రామికుల నుండి ధాన్యం సేకరణ కొంత తగ్గింది కాని, పారిశ్రామిక రంగంపై ధరల తగ్గింపు ఒత్తిడి తెచ్చింది. ఈ సమస్య దీర్ఘకాలం కొనసాగింది

ఐరోపియన్ యూనియన్ వ్యవసాయ రంగం ఎక్కువ శాతం
ప్రైవేటు రంగం క్రింద ఉంటే పారిశ్రామిక రంగం
ఎక్కువ శాతం ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉంది.

NEP వల్ల సామాజిక వైరుధ్యాలు, సమస్యలు
పరిష్కారం చూపలేకపోయాయి. అందుకే కారణం
మార్కెట్ల సంస్థలు ఉండి
వ్యవసాయ ధరలకు కల్పించిన ప్రాముఖ్యత సామ్యవాద నిర్మాణం
వెలుపల ప్రవేశపెట్టబడింది. వ్యక్తిగత కర్షక ఆర్థిక వ్యవస్థల
వర్గ పోరాటాన్ని అనుసరించి చాలా ముఖ్యమైన ప్రశ్న. అది
బూర్జువా సంస్కృతిని పెంచే విధంగా
(పెట్టుబడిదారులను పెంచుతాయని చెప్పవచ్చు). బూర్జువా వ్యక్తిగత
ఆర్థిక వ్యవస్థ, సాగు వ్యక్తిగత (చిన్న రైతులు) స్వేచ్ఛగా
జరిగినంత కాలం, అట్టి వ్యక్తిగత ఆదాయాలు
పెరిగే అవకాశం ఉన్నంత కాలం, వ్యవసాయాన్ని
సామ్యవాద సిద్ధాంత పరంగా వైపు మరలించబడతా?
కర్షకులకు ప్రోత్సాహం తక్కువ. NEP,
సహకారం ద్వారా కర్షకులను, ఉమ్మడి విధానం
(collectivism) లాభాలను ఆశించి చేసుకొంటారని
భావించింది. కానీ ప్రభుత్వ సంస్థలు సహకార
విధానం అట్టి వ్యవసాయ ఉత్పత్తుల సహకార
పద్ధతిలో వినియోగించటం వంటివి సమస్యను
దూరం చేయలేదు. దీనికి కారణం సహకార రంగంలో
కాని, ఉమ్మడి రంగంలో కాని వ్యక్తిగత విధానంలో
లేదా మార్కెటింగ్, లాభాల సిద్ధాంతాలపై నడిచింది.

నిజానికి ఈ కాలంలో NEP వలన సహకార సంఘాల సంఖ్య కాని, ఉన్నదెక్కడ అందులో సభ్యుల సంఖ్య కాని చెప్పుకోదగ్గ స్థాయిలో పెరగలేదు.

మార్కెట్ ఆర్థిక వ్యవస్థ తిరిగి ప్రవేశపెట్టబడటం, వల్ల వ్యవసాయ రంగంలో వచ్చిన స్ట్రాటిఫికేషన్ (stratification), అలాగే పరిశ్రమల రంగంలో ప్రైవేటు యాజమాన్యం మొదలైనవి కమ్యూనిస్టు భావజాలంలో ఇమిడి ఉన్న సమానత్వం (egalitarianism) ను వ్యతిరేక ధోరణులే. స్వచ్ఛంద ధోరణి (voluntarism) స్థానంలో ఆర్థిక లాభాపేక్ష చోటు చేసుకుంది. ఒక వ్యక్తిగా, ఉన్నది సామాజిక లబ్ధికి పరిమాణం పెంచడం కాకుండా, సామాజిక సమస్యలను వ్యక్తిగత కర్షక పరంగా చూడటానికి దారితీసింది.

వ్యక్తిగత లేదా ప్రైవేటు సెక్టర్ నుండి సామ్యవాద వ్యవస్థ పైన రచనలు బదిలీ చేసేందుకు NEP లో ప్రధానం ప్రభుత్వం నిర్వహణలు రంగాన్ని నిలుపుకుంటూ విధానానికి భారంగా ఉండటంలో ఇది ఎంతో పెద్ద సమస్యగా మారింది. ఉన్న లభ్యమైన వనరులను బట్టి, ఈ సాధించటం, పరిమితి చెందిన మార్కెట్టు సహజంగా మారడంగాని, వ్యక్తిగతంగా పౌరుల జీవన ప్రమాణంలో గణనీయమైన మార్పుగాని తెచ్చేందుకు NEP చర్యలు తోడ్పడలేదు

చెప్పవచ్చు. ట్రేడ్ యూనియన్లు, సోవియట్లు, [illegible] (ప్రజా సంఘాలు) [illegible] [illegible] [illegible] [illegible] 2 25.10.08

అది స్వచ్ఛంద వాదం (voluntarism) [illegible]

ఆర్థిక [illegible] [illegible] [illegible] (వ్యవసాయం [illegible] [illegible]

[illegible] కాలంలో [illegible] జరిగిన [illegible],

సమిష్టి వ్యవస్థ ~~[illegible]~~ (collectivisation)

కోసం ఆరాటం, అలాగే [illegible] [illegible] [illegible],

(ప్రజా సంఘాలకు [illegible] [illegible] [illegible]

[illegible] [illegible] అని చెప్పవచ్చు.

ప్ర.

25.10.03
శనివారం

Q: In Russia, Lenin was "the father of socialism, organiser of the revolution and founder of the new Russian Society". Examine the Statement.

ఉ.

జ: రష్యాలో సామ్యవాద పితామహుడైన లెనిన్:: 1871లో పారిస్ కమ్యూన్ విఫలమవడంతో, మార్క్సిజం నూతన దశలోకి ~~మలుపు~~ అడుగిడింది. పాశ్చాత్య దేశాలలో సోషల్ డెమొక్రటిక్ పార్టీలు అభివృద్ధి చెందాయి. రష్యాలో 1898లో సోషల్ డెమొక్రటిక్ పార్టీ స్థాపించబడింది. ఇది మార్క్స్ సిద్ధాంతాలను కార్మికులలో ప్రచారం చేసింది. ~~ఈ~~ 1903 వరకు ఈ పార్టీ కార్మికుల వర్గ ప్రయోజనాలకు ~~కృషి చేసి~~ వారికి రాజకీయపరమైన నిర్మాణం కోసం కృషి చేసింది. కానీ 1903 నుంచి లెనిన్ నాయకత్వాన దీని స్వరూపం మారినది.

(1870లో తులన రాష్ట్రంలో జన్మించిన లెనిన్ తన సోదరుని ఉరితీసినందున, జార్ ప్రభుత్వంపై ద్వేషాన్ని పెంచుకొని విప్లవవాదిగా మారాడు. కజన్ విశ్వవిద్యాలయంలో చదువుకుంటూ విప్లవ కార్యక్రమాలలో పాల్గొన్నాడు. అందువల్ల అతనిని విద్యాలయం నుండి బహిష్కరించారు. తనకు ప్రైవేటుగా చదివి సెంట్ పీటర్స్‌బర్గ్ విశ్వవిద్యాలయం నుండి లా డిగ్రీ పుచ్చుకున్నాడు) లెనిన్ మార్క్స్ సిద్ధాంతాలను ~~చదివి~~, ~~సామ్యవాదిగా మారాడు~~ ప్రభావితుడై, అనేక మార్పు

దీనాలను సందర్శించి సామ్యవాదులను బాగా ఆకర్షించుచున్నారు. రష్యాలో కార్మిక ఉద్యమం నడిపినందుకు 14 నెలలు జైలుశిక్ష అనుభవించాడు. తదనంతరం సైబీరియాకు ప్రవాసం పంపబడ్డాడు. అచట 1898 లో రష్యా పెట్టుబడి విధానంపై ఒక గ్రంథం వ్రాశాడు. 1900 లో సైబీరియా నుండి విడుదల పొందాడు. 1917 వరకు స్విట్జర్లాండ్ లో ప్రవాసంలో ఉన్నాడు. ~~ఆ~~ 12 సం॥ కాలంలో రష్యన్ సోషల్ డెమొక్రాటిక్ పార్టీ పనిలో నిమగ్నమైనాడు. సామ్యవాద సిద్ధాంతాలను ప్రచారం చేసే ఇస్క్రా అను విప్లవ పత్రికకు ఎడిటర్ గా పనిచేశాడు. ఇది రష్యన్ సోషల్ డెమొక్రటిక్ పార్టీ పత్రిక. ఈ స్విట్జర్లాండ్ ప్రవాసంలో ఉన్న అప్పుడప్పుడు రహస్యంగా రష్యా సందర్శించి విప్లవ వాదులతో సంబంధాలు కొనసాగించాడు.

1903లో జరిగిన సోషల్ డెమొక్రటిక్ పార్టీ రెండవ సదస్సులో లెనిన్ పార్టీకి దృఢమైన క్రమశిక్షణ ఉండాలి అందరు సభ్యులు (పార్టీ సంఘాలలో ఏదో ఒక దానిలో చురుకుగా పాల్గొన్నవారే) సభ్యులుగా ఉండవలెనని వాదించాడు ⊗ ~~[illegible]~~ మార్టొవ్ (Martov) నాయకత్వం క్రింద కొందరు పార్టీసభ్యత్వంలో అందరికీ సమానావకాశముండాలని పార్టీ అభిమానులకు కూడా పార్టీలో సభ్యత్వం ఇవ్వవలెనని వారు భావించారు. మధ్యతరగతి వారు

* [illegible]

ఉదారవాదులు, స్వేచ్ఛావాదులు కూడా పార్టీలో పాలుపంచుకొనవచ్చునని వారు వివరించారు. అంతేకాక కార్మిక సామ్యవాదం ప్రజాస్వామికంగానే, రష్యలో కాని రాగలదని వారు భావించారు.

చివరికి లెనిన్ గ్రూపు రెండుగా చీలి మెజారిటీతో విజయం సాధించి మెజారిటీ పక్షం (బోల్షివిక్ పక్షం) గా ప్రవర్తించగా, మార్టోవ్ పక్షం మైనారిటీ (మెన్షివిక్) పక్షంగా ప్రవర్తించారు. బోల్షివికలు తమ విప్లవ విధానంలో ~~సిద్ధాంతాలలో రాజీపడక~~ ~~నిబద్ధులుగా~~ నిబద్ధులుగా ఉండేవారు. ఈ విధంగా శ్రామిక వర్గ నియంతృత్వ దేశాలకు ~~ఆదర్శమైన~~ ప్రత్యేకమైన రష్యాలో ~~కేంద్రీకృతమైన~~ బోల్షివిజం ప్రవర్తించింది. లెనిన్ దీనికి కారకుడు కనుక ప్రభువుని ~~...~~ రష్యాలో సామ్యవాద పితా ప్రముఖుల ప్రత్యేకమైన ఏ మార్పులేదు.

1917 విప్లవ ~~నిర్మాతగా~~ సారథిగా లెనిన్:

1917 లో రష్యాలో జరిగిన ~~1917~~ విప్లవంలో రెండు దశలున్నాయి. ఒకటి ఫిబ్రవరి విప్లవము (1917 ఫిబ్రవరిలో జరిగినది). రెండవది నవంబరు విప్లవము (1917 నవంబరులో జరిగినది). ఫిబ్రవరి (1917) విప్లవము పథకం ప్రకారం పకడ్బందీగా జరిగింది కాదు. అది హఠాత్తుగా స్వయంగా సంభవించినది. విప్లవ వర్గాలను సైతం అది ఆశ్చర్యపరచింది. ఫిబ్రవరి విప్లవ ఫలితంగా రష్యాలో జారిష్టు నిరంకుశపాలన అంతమై డ్యూమా తాత్కాలిక కమిటీ తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పరచింది. జార్జ్ ల్వోవ్ (George Lvov) ప్రధాన మంత్రిగా బాధ్యత వహించాడు

ఇట్లు రష్యా రిపబ్లిక్ గా ప్రకటించింది. రాజకీయ
ప్రత్యర్థుల పై నిర్బంధాలు తొలగించబడినప్పటికీ
శ్రామికుల, సైనిక ప్రతినిధులతో ఏర్పడిన సోవియట్లు
ఏజన్సీ ద్వారా ప్రభుత్వాన్ని నియంత్రించారు.
జూలైలో ల్వోవ్ స్థానంలో కెరెన్స్కీ ప్రధాన మంత్రి
అయినాడు. తాత్కాలిక ప్రభుత్వం పెద్ద
సంస్కరణలను చేపట్టింది కాని ప్రజలకు ~~కావలసిన~~ చేరువకాలేకపోయింది.
~~రొట్టె, శాశ్వత శాంతి సమస్యలను, కార్మికుల~~
~~సమస్యల పరిష్కారానికి~~ మొదటైన వాటికి
మొదటి నుంచి ఈ రెండు ముఖ్య విధానాలను విస్మరించడమే
కారణం. రష్యన్ల ఈ ముఖ్య వుద్దేశ్యం శాంతి, భూ పంపిణీని
ఇది నిర్లక్ష్యం చేసింది. రైతులు సైనికులలో రగ
అసంతృప్తి పెరిగిపోయింది. రష్యాలో అల్లకల్లోల పరిస్థితులు
ఏర్పడినాయి.

స్విట్జర్లాండ్ లో ప్రవాసంలో ఉంటున్న లెనిన్
రష్యాలో జరుగుతున్న పరిణామాలను కనిపెట్టి ఉన్నాడు.
రష్యన్లు పెట్రోగ్రాడ్ సోవియట్ల ద్వారా సమర్థించాలని
ప్రకటించాడు. జర్మన్ ప్రభుత్వ సహకారంతో,
జర్మన్ నుండి ఏప్రిల్ 16న పెట్రోగ్రాడ్ కు చేరిన
లెనిన్ కు ఘనమైన స్వాగతం లభించింది. ఆ నాటి
సిద్ధాంతాలను మార్చి తెలిపిన తన అభిప్రాయాలను
ఏప్రిల్ థీసిస్ లో వివరించాడు. పెట్టుబడిదారీ
విధానం పూర్తిగా నాశనమైపోవాలని, రష్యా సామ్రాజ్యవాదం

చూడు ఆధునిక ప్రపంచ చరిత్ర p-410.

(167)

వల్ల ప్రపంచంలో విప్లవాలు రగులు తుంటాయని. రష్యా ప్రజావిప్లవానికి మార్క్సిస్టులు, సోషలిస్టులు నాయకత్వం వహిస్తారని. సోషలిస్టు విప్లవం బూర్జువా విప్లవంగాను, రెండో ఘట్టంలో తాత్కాలిక ప్రభుత్వం నుంచి కార్మికులు, కర్షకులు, సైనికులు సోవియట్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారని ఏప్రిల్ థీసిస్ లో లెనిన్ వివరించాడు.

1917 జులై 16న బోల్షివిక్ లు పెట్రోగ్రాడ్ లో సాయుధ తిరుగుబాటుకు మొదటి ప్రయత్నం చేశారు. కానీ ~~ఇది విఫలమైంది~~. పెట్రోగ్రాడ్ గారిసన్ లో కొంత భాగం ప్రభుత్వానికి ఎదురు తిరిగింది కాని కెరెన్స్కీ 60,000 విధేయులు సైనికులు తెచ్చి ఈ తిరుగుబాటును అణచి వేశాడు. లెనిన్ ఫిన్లాండ్ పారిపోయాడు. ఇప్పుడు తాత్కాలిక ప్రభుత్వాన్ని వెంటనే కూల్చాలనే ఆలోచన విరమించి, సైనిక వర్గాల నమ్మకాన్ని తన వైపుకు త్రిప్పు కొనేందుకు ప్రయత్నం చేయాలని నిర్ణయించాడు.

దీనంతటిలో ఏర్పడిన పరిస్థితుల వల్ల లెనిన్ నాయకత్వంలో బోల్షివిక్ లు క్రింది నినాదాలు ఇచ్చారు.

1) కర్షకులకు భూమి
2) ఆకలిగొన్నవారికి ఆహారం
3) పరిశ్రమలపై కార్మికుల అదుపు
4) జాతులకు స్వయం నిర్ణయాధికారం
~~అన్నింటికి మించి~~
5) అధికారాన్ని ప్రజలకు ఇవ్వాలి.

దీంతో బోల్షివిక్ లు ప్రజాభిమానం

చూరగొన్నారు. భూమికోసం ఎదిరిస్తున్న రైతులు, పరిశ్రమలపై హక్కు అడుగుతున్న కార్మికులు, యుద్ధంలో చచ్చి ఇక్కట్లు పడుతున్న సైనికులు బోల్షివిక్ లను సమర్థించారు.

లెనిన్ పిలుపు అక్టోబర్ విప్లవం.

1917 అక్టోబర్ లో లెనిన్ అనుయాయులు ట్రాట్స్కీ 25000 మంది రెడ్ గార్డులతో సాయుధులను చేసి పెట్రోగ్రాడ్ సోవియట్ ను హస్తగతం చేసుకున్నారు.

నవంబర్ 3న లెనిన్ నాయకత్వంలో బోల్షివిక్ ల రహస్య సమావేశం జరుపుకొన్నారు. నవంబర్ 7న సాయుధ సంఘర్షణ ప్రారంభించి కెరెన్స్కీ ప్రభుత్వ కూల్చివేతకు నిర్ణయం జరిగింది. 26.10.05

నవంబర్ 6వ తేదీ రాత్రి బోల్షివిక్ లు సాయుధ సంఘర్షణను ప్రారంభించారు. విప్లవానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని లెనిన్ ప్రకటించి అనుమతించడంతో బోల్షివిక్ లు వెంటవెంటనే రైల్వే స్టేషన్లను, టెలిఫోన్ ఎక్స్చేంజ్ లను, బ్యాంకులను, ముద్రణాలయాలను, ప్రభుత్వ కార్యాలయాలను ఆక్రమించారు. నవంబర్ 7 మధ్యాహ్నానికి వింటర్ పాలెస్ తప్ప పెట్రోగ్రాడ్ నగరమంతా

[illegible]

బోల్షివిక్‌ల స్వాధీనమైంది. నవంబర్ 8. త్సారిస్ట్
రష్యాను రోమనోవ్ వంశ పతనం కావడంతో
బూర్జువా ప్రభుత్వం అంతమైంది. నవంబర్ 8న
లెనిన్ నాయకత్వంలో ~~(రిపబ్లిక్ నిర్మించి)~~
కమ్యూనిస్ట్ నియంతృత్వం ఏర్పడింది. క్రమంగా
రిపబ్లిక్ నిర్మించి, మొదటి సోషలిస్టు ప్రభుత్వం
రష్యాలో ఏర్పడినది.

26.10.03 రష్యాలో నవసమాజ నిర్మాతగా లెనిన్:

విప్లవం సంభవించిన రష్యాలో సోషలిజం
నిర్మాణం ఏ విధంగా జరుగునా కాదా చాలా కష్టసాధ్యం.
ప్రపంచంలో ఎక్కడా సోషలిస్టు సమాజం ఏర్పడి
లేదు. అంటే దాని అడుగుజాడలలో నడవటం
లేదిక. లెనిన్ తన పార్టీ ఆదర్శాలను, సామ్యవాద
సిద్ధాంతకర్తల సూత్రాలను ఆసరాగా
చేసుకొని మార్గమే వెతుకవలసిన
పరిస్థితి ఎదురయ్యింది. దీనికి తోడు దేశంలో
అంతర్యుద్ధం, విదేశీ సైనిక జోక్యం ఎదుర్కోవలసి
వచ్చింది. ఇన్ని కఠిన సవాళ్ల కారణంగా ఎన్నో
కలలు సాకారం కాలేదు. ~~ఆ~~ ఎన్నో ఆదర్శాలతో,
~~ఆశయాలను~~ ఎలాగోల కాలివ్వవలసి వచ్చింది. ఇన్ని
ఆటంకాలు ఎదురైనా లెనిన్ నాయకత్వంలో

* మూడు సంవత్సరాల పాటు అంతర్గత విప్లవ ప్రభుత్వాన్ని ఎదుర్కొన్నది.

బోల్షివిక్‌లు సామ్యవాదంలో కూడిన అభివృద్ధికి ప్రత్యామ్నాయ ప్రతీకను ప్రపంచానికి అందించడంలో సఫలీకృతులైనారు. కొన్ని అంశాలలో వారి సాఫల్యాలు ఫలితాలు శాశ్వతమైనవి.

విప్లవానంతరం లెనిన్ నాయకత్వంలో చేసిన శాసనాల ద్వారా (i) భూస్వామ్య వ్యవస్థను రద్దు చేసి, భూస్వాములకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా ప్రభుత్వం భూమిని స్వాధీనం చేసుకుంది. రైతులకు భూములు పంచబడ్డాయి. (ii) బ్యాంకులు, వాణిజ్య సంస్థలు జాతీయం చేయబడినాయి. (iii) ప్రభుత్వం పరిశ్రమలను జాతీయం చేసి వాటి నిర్వహణ బాధ్యతను కార్మికులకు అప్పచెప్పింది - (iv) శారీరక శ్రమ తప్పనిసరిగా చేయబడటం జరిగింది. ఎవరూ కూడా శ్రమించకుండా ఆదాయము పొందరాదు. అట్లే తమ బదులు ఇంకొకరిచేత పనిచేయించి ఆదాయం పొందరాదు.

ఈ విధంగా పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క చట్టపరమైన, ఆర్థిక పరమైన మూలాలను నాశనం చేయటానికి, సామ్యవాద వ్యవస్థ ఉనికి ఏర్పాటు చేసే ప్రయత్నం ~~[illegible]~~ చేశారు లెనిన్. "వ్యక్తి అవసరాలు చూడటం రాజ్యం యొక్క బాధ్యత" అనే సూక్ష్మమైన సిద్ధాంతాన్ని ఆచరణలోకి తెచ్చే ప్రయత్నం చేశారు.

సోవియట్ రాజ్యాంగం : లెనిన్ కాలం రాజ్యాంగం లేదా చేయబడి 1918 జూలై 10 నుండి సోవియట్ రష్యాలో ప్రమాణంలోకి తెచ్చారు. ఇది 1931 వరకు అమలులో ఉంది. ఈ రాజ్యాంగం రష్యాను "కార్మిక, కర్షక, సైనిక ప్రతినిధుల" రిపబ్లిక్ గా ప్రకటించింది అప్పటినుంచి రష్యాను "రష్యన్ ~~ఫెడరేటెడ్~~ సోషలిస్ట్ ఫెడరేటెడ్ సోవియట్ రిపబ్లిక్" గా వ్యవహరించారు. రాజ్యాంగం సివిల్ హక్కులను ఆమోదించింది. రష్యా సంపద అందరిలో ఉందని, అందువల్ల దేశాన్ని శ్రామిక వర్గ నియంతృత్వం పాలిస్తుందని, బూర్జువా వ్యవస్థను పూర్తిగా అంతం చేస్తుందని, పీడిత ప్రజానీక వ్యతిరేక శక్తులను అణచివేయడమే సోవియట్ కర్తవ్యమని రాజ్యాంగం ప్రకటించింది.

చెకా మరియు ఎర్ర సైన్యము : ~~అంతరంగ~~ అంతర్గత యుద్ధం, విదేశీ శక్తుల నుండి విప్లవమును కాపాడి, దేశమును రక్షించుటకు కొరకు లెనిన్ తీవ్రమైన చర్యలు గైకొన్నారు. విప్లవ వ్యతిరేక శక్తులనణచుటకు చెకా (చేక ఏజెన్సీ) అను రహస్య పోలీసు దళమును ఏర్పాటు చేసి, వీరి విదేశీయుల రహస్యాలు తెలుసుకొని లెనిన్ లేక ప్రభుత్వాన్ని రక్షించుట కొరకు.

ట్రాట్స్కీని యుద్ధమంత్రిగా నియమించారు. అతని నేతృత్వంలో విప్లవ భావ ప్రేరితులైన, సుశిక్షితులైన, క్రమశిక్షణ కలిగిన ఎర్రసైన్యాన్ని

తయారు చేసి, విప్లవ ప్రతీఘాత శక్తుల
తెల్ల సైన్యాలు, విదేశీ సేనలు ఓడించడం ద్వారా
ప్రభుత్వాన్ని రక్షించుకున్నారు.

యుద్ధ కమ్యూనిజం: 1917 నుండి 1921 వరకు
కొనసాగిన్న రాజకీయ, ఆర్థిక చర్యలను యుద్ధ
కమ్యూనిజం అంటారు. యుద్ధ కారణంగాను,
భూమిని రైతులకు పంచటం వల్ల విభజన
చిన్న కమతాల కారణంగాను ఆహారోత్పత్తి బాగా
పడిపోయి తీవ్ర ఆహార సమస్య ఏర్పడింది.
ఈ కారణంగా రైతుల నుండి మిగులు ధాన్యం (2)
బలవంతంగా (1) సేకరణ చేయబడింది. ప్రైవేటు
వర్తకం నిషేధించబడింది. పెద్ద పరిశ్రమల (3) స్వాధీన
ఏర్పాటు చేయబడింది. రేషనింగ్ (4) ప్రవేశపెట్ట
బడింది. అయితే రైతులు వారి ఉత్పత్తిని
చాలా బాగా తగ్గించారు. క్రమంగా బాగా
~~తగ్గ~~ ఆహార సేకరణ క్రమంగా తగ్గిపోయి
ఆహార సమస్య తీవ్రతరం అయ్యింది. పారిశ్రామిక
వ్యవస్థ స్తంభించిపోయింది.

ప్రత్యే పరిమాణాలలో (5) జీతాలు
ధాన్యం రూపంలో చెల్లించబడి 1919 సెప్టెంబర్
నాటికి వేతనాలు 80-90% జాతీయీకరణలు
జరిగాయి చేయబడినాయి. 1920 నవంబరు
నాటికి 5 వేల పరిశ్రమలు జాతీయం చేస్తే

వర్తకాలు కూడా ప్రభుత్వ అధీనం లోకి తేవాలని కొనసాగాయి. విపరీతమైన [illegible] దాన్ని దుష్ప్రభావాన్ని చూపింది. 1920-21 నాటికి పరిశ్రమలలోను, వ్యవసాయ పరిశ్రమలలోను ఉత్పత్తి యుద్ధ కాలానికి ముందున్న ఉత్పత్తుల్లో 1/6 వంతుకు పడిపోయింది. సామాజిక వ్యవస్థ అస్తవ్యస్తమైనందువల్ల కార్మికులు కూడా తమ నాయకత్వాన్ని వ్యతిరేకించడం సాగటానికి కారణాలు.

ఈ విధంగా వార్ కమ్యూనిజం రష్యా ఆర్థిక వ్యవస్థను పూర్తిగా దెబ్బతీసింది. ఈ పరిస్థితులలో లెనిన్ వాస్తవ దృక్పథంతో ఆలోచించాడు. ఆయన కేవలం సిద్ధాంతకర్తే కాదు. ఎంతో గొప్ప రాజనీతిజ్ఞుడు కూడా. గొప్ప రాజకీయ ప్రేరణతో దేశము అంతటా తన పార్టీ పనులను గతికి సమానంగా మలచిన ఈ పరిస్థితులను నివారించి దేశ ఆర్థిక పరిస్థితులను చక్కబరచుటకై 1921 మార్చిలో లెనిన్ నూతన ఆర్థిక విధానమును (NEP) ప్రవేశ పెట్టాడు.

(ఇచట NEP ని గూర్చి క్లుప్తంగా వ్రాయవలెను)

లెనిన్ ఘనత: రష్యాలో సామ్యవాద పితగా, బోల్షివిక్ కమ్యూనిస్టు విప్లవ సారథిగా, రష్యాలో నవసమాజ నిర్మాణ స్థాపకునిగా (లేక ఆధునిక రష్యా నిర్మాతగా) లెనిన్ రష్యా చరిత్రలోనే కాక, ప్రపంచ చరిత్రలోనే సుస్థిర స్థానాన్ని సంపాదించుకొన్నాడు అనవచ్చు. జీవితమంతా అనేక బాధలు పడ్డాడు. [illegible]

చేశాడు. నిరంతరము విప్లవాన్ని నడిపించి ఉత్తేజపరచిన వాడు. విప్లవ సాధన విప్లవాన్ని కలవరించిన వాడు. అభివృద్ధి సంకల్పము కాబట్టే పైనాటి వర్ణపైన బోల్షివిక్ పార్టీని అంతర్జాతీయంగా మొదటిలో పార్టీగా మార్చి, అధికారం సంపాదించి (సమయోచిత విప్లవ వ్యూహం) సాధించి ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా నిలిచాడు. సమాజానికి లెనిన్ సేవలు అనుభవాల రచనల్ని, లెనిన్ ప్రపంచాన్ని అంతర్యుద్ధం నుంచి, విదేశీ శక్తుల నుంచి రక్షించుకోగలిగాడు. మార్క్స్ కన్న కలలను నిజం చేశాడు. మార్క్స్ ఆదర్శవాది. లెనిన్ కార్యవాది. లెనిన్ కృషి వల్లనే ప్రపంచంలో ~~మొదటిసారిగా~~ శ్రామిక రాజ్య వ్యవస్థ ~~విప్లవం ద్వారా~~ ఆవిర్భవించింది. ఇది లెనిన్ సాధ్యం అయింది. కనుకనే లెనిన్ ప్రపంచ చరిత్రలో ప్రముఖమైన స్థానం లభించింది.

---

1. 1905 రష్యా రక్తపాతం 1917 విప్లవానికి రిహార్సలా?

జ: చూడు పేజి 301 – Norman Lowe book.

2. లెనిన్ నాయకత్వంలో బోల్షివిక్‌లు (1917-24) ఎదురైన సమస్యలను ఎట్లా పరిష్కరించారు.

జ: చూడు పేజి 308 – Norman Lowe book.

శుభం

పల్లవి. [illegible]

WORLD HISTORY

VOL - (2)

28.10.03

Chapter – 18

The Chinese Revolution of 1949

Q: Examine the circumstances in China in the years 1945-49. What did the United States do to resolve the conflict between the Nationalists and the communists there. (CSE 2002)

or

Review the political circumstances in China in the years 1945-49 leading to the establishment of the communist rule in the land. How did the U.S. seek to resolve the conflict between the Nationalists and the communists in the period.

or

Discuss the internal problems of China after the /second world war and account for the establishment of communist rule in 1949.

29.10.03

1945-49 మధ్య చైనాలోని పరిస్థితులు : జపాన్ లొంగుబాటు తర్వాత చైనాలోని అంతర్గత కల్లోలం యుద్ధానంతర కొమింటాంగ్ వైపు మొగ్గినట్లు అనిపించింది. కానీ రెండో ప్రపంచ యుద్ధం అంతానికి ప్రపంచ వ్యాప్తంగా నాజీయిజం, ఫాసిజం విమోచనోద్యమాలు బలం పుంజుకోవడంలో అంతర్జాతీయ పరిస్థితులు చైనా కమ్యూనిస్టు పార్టీకి బాగా అనుకూలంగా పరిణమించాయి.

(1) 1945 చివరినాటికి కొమింటాంగ్ జాతీయవాదులు చైనా భూభాగంలో ఎక్కువ భాగంపై నియంత్రణ (యు.ఎస్. సాయం పొంది, ఆర్థిక, సైనిక రంగాలలో ను, పాలనా, సమాచార యంత్రాంగాల విషయంలోను కమ్యూనిస్టుల కంటే బాగా ముందంజలో ఉంది. అప్పట్లో చైనా సమాజంలోని పలుకుబడి (అధికారం) గల వర్గాల అండ కూడా దానికి ఉంది. అయినప్పటికి కమ్యూనిస్టులకు అవకాశం లేదు అని మాత్రం ఎవరూ అనలేని పరిస్థితి ఉంది. 1945లో అన్ని అంతర్జాతీయ దేశాలు కొమింటాంగ్ ను గుర్తించాయి కానీ చైనా ప్రజలలో ~~అపారమైన~~ గణనీయమైన అండ (support) చైనా కమ్యూనిస్టు పార్టీకి ఉందని అంతర్జాతీయంగా కూడా గుర్తించబడవలసి ఉంది.

(2) విదేశీ ప్రాంతాలలోని ప్రజలు జియాన్‌యాంగ్,
కమ్యూనిస్టుల పాలనను బలపరిచేకొద్దీ, కమ్యూనిస్టుల
వైపు మొగ్గుచూపారు. కియాంగ్సీ (Kiangsi),
యెనాన్ (Yenan) ప్రాంతాలలో సోవియట్ల
తర్వాతనే ఇవి ప్రభుత్వంగా ఏర్పడ్డాయి. చైనాకి
ప్రాంతాల్లో రక్షణ లేని భూస్వాముల వ్యవస్థ
బాధ్యత తర్వాత సంస్థాగత ద్వారా ప్రత్యేకంగా వహించే పద్ధతి,
కమ్యూనిస్టులకు గల జనాదరణకు నిదర్శనం.

ఇంకో వైపున కొమిన్‌టాంగ్ ఆధ్వర్యంలోగల
(3) ప్రాంతాలలో అస్థిరత్వం బాగా వ్యాపించి, అవ్యవస్థత్వం కొనసాగింది.
ప్రభుత్వ యంత్రాంగం, సైనిక యంత్రాంగం అవినీతికి
ఆలవాలమైనవి. పెద్ద నగరాలకు దూరంగా ఉన్న ప్రాంతాలలో
కేంద్ర ప్రభుత్వ అధికారాలు సన్నగిల్లింది. ప్రభుత్వానికి
భారీ సైన్యానికి, ఉద్యోగ సిబ్బందికి ఆహార సేకరణ
కూడా కష్టమైపోవడం ప్రారంభించింది. ద్రవ్యోల్బణం
కూడ కొనసాగిన నిర్బంధ సైనిక విధానము,
పన్ను వసూళ్ళ, నిర్దయాత్మకమైన ప్రవర్తన విధానాల
వల్ల కొమింటాంగ్ ప్రాబల్య ప్రాంతాలలోని
తరగతులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఆర్థిక
సంక్షోభం వల్ల ఏర్పడిన ద్రవ్యోల్బణం కారణంగా
జీతభత్యాలపై ఆధారపడే వర్గాలు బాగా బాధలను

సభ్యులు: కొమింటాంగ్ రాజకీయ నిర్మాణం. ఆంగ్లేయుల కాలంగా మేధావి వర్గాల్ని బుజ్జగించడం పోయి, ప్రత్యక్ష ~~రాజకీయ~~ రాజకీయాల్లో వేర్పాటువాదులలో అసంతృప్తి పెరిగింది.

(4) కమ్యూనిస్టు ప్రాబల్య ప్రాంతాలు, కొమింటాంగ్ ప్రాబల్య ప్రాంతాలలో గల ఈ భిన్న పరిస్థితులతో కమ్యూనిస్టులు, కొమింటాంగ్ ల మధ్య పోరాటానికి సామాజిక నేపథ్యంగా పరిణమించాయి. ఒకవైపు కమ్యూనిస్టులు జనబాహుళ్యానికి చేరువయ్యారు, మరోవైపు పెద్ద భూస్వాములు, భూస్వామ్య కొమింటాంగ్ ~~ప్రాబల్యం వహించింది~~ (అమెరికా సహకారంతో) ఆధిపత్యం వహించింది. చైనాలోని రాజకీయ, సామాజిక క్షేత్రాలలో కూడా ముఖ్యమైన వైరుధ్యం స్పష్టమైంది. చైనాలో రాజకీయ ప్రజాస్వామ్యము, సామాజిక విముక్తి ప్రముఖ అంశాలుగా చూపుతున్నాయి. ఈ రెండు రాజకీయ వర్గాల ఆధిపత్యంలో గల భూభాగం ఎవరికి ఎక్కువ ఉంది అనే అంశం కాకుండా, ఎవరి ఆధిపత్యంలో ఉన్న ప్రజల జీవన స్థితిగతులు మెరుగ్గా ఉన్నాయనే అంశం, వివిధ వర్గాలు కమ్యూనిస్టుల వైపు రాజకీయ సంబంధాల పరంగా మొగ్గు చూపడానికి నిర్ణయాత్మకం ~~అయింది~~ అయింది.

30-10-03 <u>అంతర్యుద్ధం ప్రారంభం</u>: చైనాలో జపాన్ దాసోహం అనంతరం ప్రజలు, ప్రాంతాలు, ఆస్తులు, ~~[illegible]~~ మొదలైనటువంటి సాధన సంపత్తికి పెనుగులాట ప్రారంభమైంది. చియాంగ్ కై షెక్ తన అధికార ఆధిపత్యాన్ని అడ్డుపెట్టుకొని 10.9 లక్షల దళాల్ని, ఆయుధ సంపత్తిని <u>హస్తగతం</u> చేసుకున్నాడు. జపాన్ తో యుద్ధంలో కామింటాంగ్ తో సమానంగా యుద్ధంలో పాలుపంచుకున్న <u>కమ్యూనిస్టులు</u>,

(6) <u>చైనాలో కామింటాంగ్ ఏకైక రాజకీయ శక్తిగా అవతరించటానికి అడ్డుగోడ అని తెలుసుకున్నారు.</u> మావో సే టుంగ్ రెడ్ ఆర్మీ దళాలను లోపల్లో మంగోలియా, మంచూరియా, షీన్సీ కి ఉత్తర ప్రాంతాల దిశలో కవాతు చే~~సినట్లు ఆజ్ఞాపించాడు~~. కమ్యూనిస్టు సైన్యాలను ఎదుర్కొన<u>మని</u> ఆజ్ఞాపించాడు. చాలా వరకు సైన్యాలకు నాయకత్వం వహించాడు. కామింటాంగ్ కమ్యూనిస్టులను ప్రజా ద్రోహులుగా చిత్రీకరిస్తే, కమ్యూనిస్టులు కామింటాంగ్ ను చైనా ప్రజలపై అంతర్యుద్ధానికి దిగారని ఆరోపించారు.

కామింటాంగ్ సైన్యం 30 లక్షలకు పైగా ఉండేది. కమ్యూనిస్టుల సైన్యం 10 లక్షలు.

అయినా కమ్యూనిస్టులు ~~ఆధిపత్యం పొందిన~~ మంచూరియాను ~~[illegible] మొదలయ్యింది. [illegible]~~ ఆక్రమించుకో గలిగారు. దీంతో మంచూరియా నుండి కొరియా

(7) పక్షాలకు పోరాటానికి తెరలేచింది. <u>అంతర్యుద్ధం</u> <u>చైనాలో</u> తన ప్రయోజనాలను దెబ్బ<u>తీస్తుం</u>దని అమెరికాకు తెలుసు. <u>అందుచేత</u> ఇరువర్గాల మధ్య సయోధ్యకు

అమెరికా ప్రభుత్వం భావించింది. అమెరికా అధ్యక్షుడు ట్రూమాన్ జనరల్ జి.సి. మార్షల్‌ను తన ప్రభుత్వ దూతగా చైనాకు పంపాడు. కమ్యూనిస్టులు ఆక్రమించిన మంచూరియాను తమకు స్వాధీనం చేయాలని ~~కొమింటాంగ్ ప్రభు~~ చియాంగ్ కై షేక్ పట్టుబట్టగా కమ్యూనిస్టులు అందుకు అంగీకరించలేదు. 1946 వసంత ఋతువు నాటికే చర్చలు విఫలం కావడంతో పూర్తిస్థాయిలో అంతర్యుద్ధం ఆరంభమైంది.

ఇలా ఉండగా, ద్రవ్యోల్బణము, పెరుగుతున్న ధరలు కారణంగా కొమింటాంగ్ అధీనంలో ఉన్న ప్రాంతాలలో ఉన్న ప్రజల్లో అంతర్యుద్ధానికి తీసే ప్రమాదం ఏర్పడింది. కొత్తగా ఏర్పడిన విముక్తి ప్రాంతాలలో కమ్యూనిస్టులు భూస్వాములకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని ప్రారంభించారు. ఉదాహరణకు జపాన్ వారికి కొమ్ము కాసిన భూస్వాములను గ్రామ సభలలో నిర్బంధించారు / ఖండించారు (denounced). 1946 లో అంతకు ముందు ఇచ్చిన ఒక ఆదేశాన్ని ఆధారంచేసుకొని కౌలు, వడ్డీ రేట్లు తగ్గించారు. పేద మధ్యతరగతి కర్షకుల అంతకుముందు చేసిన అప్పులను రద్దు చేశారు. 1946 మేలో 'దున్నేవాడిదే భూమి' అనే నినాదానికి ప్రాచుర్యం కల్పించారు. భూస్వాముల భూములపై అధిక పన్నులు కూడా విధించబడ్డాయి. ఈ విధంగా కొమింటాంగ్ ప్రభుత్వ ప్రాంతాల్లో, విముక్తి ప్రాంతాల్లో తలెత్తిన పరిస్థితులు, అంతర్యుద్ధానికి వర్గపోరాటం ఒక మలుపైన

పాక్షికంగా కూడా బిడ్డ కానేందుకు దారి పడ్డారు. (7)
చైనీయులు సంవత్సరాల తరబడి యుద్ధంలో వినాశనం
ఉన్నప్పటికీ ఇంకో యుద్ధానికి సన్నద్ధమయ్యారు. ఈ
సారి యుద్ధం వారి సాంప్రదాయకులను పరిరక్షించుకోవటం
కోసం కాక ప్రజల తిరుగుబాటు కోసం చేస్తున్నారు.

2.11.03
~~కొమింటాంగ్ దాడులు - వారి విజయం (1946-47)~~ (8) కొమింటాంగ్
విజయ సంక్షోభం (1946-47): 1946 జూలైలో
కొమింటాంగ్ 20 లక్షల మంది సైనికులతో ఉత్తర చైనా
చైనాలో గల కమ్యూనిస్టు స్థావరాలపై దాడులు జరిపి
మంచూరియా మైదానాలు, యాంగ్ సీ (Yangtze) నదీ తీరాల
నుండి కమ్యూనిస్టు సేనలను వెనుకకు నెట్టివేశారు.
లాంగ్ మార్చ్ కాలం నుండి కమ్యూనిస్టుల
స్థావరము (కేంద్రం) గా ఉన్న యేనాన్ (Yenan)
ను కొమింటాంగ్‌లు ఆక్రమించారు. అయితే ఈ
విజయాలు నిజమైన విజయాలు కావు. కమ్యూనిస్టులు
బలగాలను తగ్గించకుండా, వారి బలగాల సమస్యలని
తమ గమ్యమైన ఉద్దేశ్యంలో ప్రయోజనం
పొందలేకపోయారు. వారి ప్రాంతాల రక్షణకు తగిన
ప్రాణనష్టం లేదు. వారి కేంద్ర ప్రదేశాలలో ఉండే
బలగాలను ~~కమ్యూనిస్టులు~~ శక్తి వలన తరలించి
రక్షణగా (mobile defence), గెరిల్లా యుద్ధాలకు

Leading 1 GNOLL ...

సన్నద్ధం చేశారు. కొమింటాంగ్ తన సైన్యాలను భారీ సంఖ్యలో కమ్యూనిస్టులు కొత్తగా కొల్లగొట్టిన ప్రాంతాలలో మోహరించవలసిన పరిస్థితి ఏర్పడింది. ఎందుకంటే కమ్యూనిస్టుల పాలనలో కాక జపానీయుల చేజారిన ప్రాంతాల ప్రజలు కొమింటాంగ్ పట్ల విముఖత ప్రదర్శించారు. ఈ విధంగా కమ్యూనిస్టులు వారి వనరులను బట్టి దాడి చేయవలసిన ప్రాంతాలను ఎంచుకొంటుండగా, కొమింటాంగ్ బలహీనంగా ఉన్న ప్రాంతాలలో తన సేనలను కేంద్రీకరించుకొనుటకు వీలుకల్పించింది.

(13) ఎర్రసైన్యాన్ని కొత్తగా ప్రజావిముక్తి సైన్యంగా

పి.ఎల్.ఎ. (peoples Liberation Army) అని నామకరణం చేయటం జరిగింది. ఈ సైన్యం 1947 వసంతంలో మంచూరియాలో లిన్ పియావో (Lin Piao) నేతృత్వంలో ~~నగర ప్రాంతాల్లో~~ కొమింటాంగ్ సేనల పై పెద్ద దాడులను చేసింది. తీరంలోని నగర ప్రాంతాల్లో కేంద్రీకృతమై ఉన్న కొమింటాంగ్ సేనలు నిర్వీర్యమై కలవరపడ్డాయి. నగరాలు తప్పించి మంచూరియాను కమ్యూనిస్టులు వశం చేసుకున్నారు. 1947 ఫిబ్రవరిలో చైనా కమ్యూనిస్టు పార్టీ (CPC) కేంద్ర కమిటీ కొమింటాంగ్ జాతీయ ప్రభుత్వం కూల్చివేయాలని పిలుపు నిచ్చింది. 1947లో జరిగిన పెకింగ్ ఆందోళనలలో

దాదాపు ¼ వంతు కొమింటాంగ్ సైన్యాన్ని ఓడించి, (9)
1947 చివరికల్లా ప్రజావిమోచన సైన్యాలు హెబీ (Hebei) షాన్టుంగ్ (Shantung),
షాన్సీ (Shansi) ప్రాంతాలపై పట్టు సాధించాయి.

1948 వసంతకాలం ముగిసేనాటికి
పి. ఎల్. ఎ. పచ్చ నది (Yellow river) కి ఉత్తరాన
గల ముఖ్య నగరాలను ఆక్రమించి చాలా ప్రాంతాన్ని
తన అధీనం చేసుకుంది. 1948లో PLA
(21) జరిపిన మూడు ముఖ్యమైన దండయాత్రల్లో
కొమింటాంగ్ బలగాలు పూర్తిగా ఓడించబడ్డాయి.
మొదటి దండయాత్ర ద్వారా ఉత్తర చైనా ప్రాంతంలో
చేజిక్కిన షాన్టుంగ్ (Shantung) ప్రావిన్స్ విముక్తి
పొందింది. ఈశాన్య చైనాలో రెండో దండయాత్ర
ద్వారా షెన్యాంగ్ (Shenyang), ఈశాన్య చైనా
ప్రాంతాలు విముక్తి కల్పించబడింది. మూడో
దండయాత్రలో హువై (Huai) నదికి ఉత్తరాన
దక్షిణాన ఉన్న ప్రాంతాలు ప్రజా సైన్యాల
వశమయ్యాయి.

1948 Dec. 1949 జనవరిలో మరో దండయాత్రలో
పీకింగ్ (Peking) విముక్తి చేయబడింది. 1949
(22) ఏప్రిల్‌లో మొత్తం దక్షిణ విముక్తి చేయడానికి
ప్రజా సైన్యాలు పోరు సాగించాయి.
చైనా భూభాగాన్ని 20 సంవత్సరాలకు పైగా కొమింటాంగ్
ప్రభుత్వానికి అధికార పీఠమైన నాన్‌కింగ్ ను

వరకు పరిపాలన సాగించారు. తరువాత కౌమిన్‌టాంగ్ పాలన ప్రారంభమైనది. ఈ కాలంలో జరిగిన చైనాలో అస్థిరతలను కమ్యూనిస్టులు గుర్తు కున్నారు. చియాంగ్ కై షేక్ కాలంలో నైరాశ్యంలో తైవాన్ పారిపోయాడు. పశ్చిమ ప్రావిన్స్ లో ~~వార్‌లార్డ్స్ (warlords)~~ స్వేచ్ఛగా పాలన కొనసాగిస్తున్న వార్‌లార్డ్స్ (warlords) ఆధిపత్యాలు విచ్ఛిన్నంచి కమ్యూనిస్టుల పాలనను స్థాపించారు. ఈ విధంగా గ్రామీణ ప్రాంతాలలో కమ్యూనిస్టులు విజేతలుగా నిలిచారు. చైనా ప్రజలు మొదటి సారిగా దేశం అంతటా ఏకస్వామ్య ప్రభుత్వం కలిగి ఉన్నది. కమ్యూనిస్టులు కౌమిన్‌టాంగ్ ను ఓడించిన కమ్యూనిస్టులు ~~ప్రజాస్వామ్య~~ శక్తులతో సహా, ప్రతి ప్రజాస్వామ్య శక్తులతో విశాలమైన రాజకీయ పొత్తులను ఏర్పరచుకొని జాతీయ పునర్నిర్మాణానికి కృషి చేశారు. చైనా ప్రజల ఆశలను ప్రతిబింబిస్తూ ఒక సాధారణ కార్యక్రమం ~~ఆ~~ ఆధారంగా నూతన ప్రజా రిపబ్లిక్ ను నెలకొల్పారు. 1949 అక్టోబరు 1న మావో సే టుంగ్ అధ్యక్షుడుగా, చౌ- ఎన్- లై ప్రధానమంత్రిగా పెకింగ్ లో చైనా ప్రజా రిపబ్లిక్ ఏర్పడింది.

1945-49 మధ్య చైనాలోని పరిస్థితులు:

ఆర్థిక సంక్షోభం: కొమిన్ టాంగ్ అధికారం క్రింద ఉన్న కొమిన్ టాంగ్, యు.ఎస్. లు ఇస్తున్న సహకారం వలనగా ఆర్థిక సంక్షోభం లేవెత్తింది. జపాన్ లొంగుబాటు పిదప,
(5) జపాను పరిశ్రమలను, బాంకింగ్ వ్యవస్థను, ఆర్థిక వ్యవస్థను జాతీయ ప్రభుత్వానికి (కొమిన్ టాంగ్) కి అందజేసింది కమ్యూనిస్టులకు ఏమీ దక్కలేదు. మొత్తం ఆస్తుల విలువ దాదాపు 1800 మిలియన్ డాలర్లని అంచనా. అయితే ఈ పెట్టుబడులు అలా లక్షల సంస్థలలో ఉన్న పెద్ద పారిశ్రామిక వర్గాలచే నియంత్రించబడేవి. చైనాలోని పారిశ్రామిక పెట్టుబడుల మొత్తంలో 70-80 శాతం కేవలం నాలుగు పెద్ద కుటుంబాల నియంత్రణలో ఉండేవి. ~~కొమిన్టాంగ్~~ జపాన్ చైనా ప్రజలనుండి లాగుకొన్న ద్రవ నిధులన్నీ తిరిగి ఉన్నట్లుగా జాతీయ ప్రభుత్వపు హస్తగతం
(9) చేసుకొంది. కమ్యూనిస్టులతో యుద్ధం చేయడానికి అమెరికా చేసిన సహాయానికి బదులుగా, స్వతంత్ర ఆర్థిక వ్యవస్థ నిర్మించటం కాదు, పైన పేర్కొన్న నాలుగు పెద్ద కుటుంబాలు వారి ప్రయోజనాలు (కొమిన్టాంగ్ నియంత్రణ ([illegible])) ~~జాతీయ ప్రభుత్వ~~ చైనా ఆర్థికరంగాన్ని మొత్తం యు.ఎస్. కు తాకట్టు పెట్టేలాగా జాతీయ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. అంతర్యుద్ధ కాలంలోనే 1946 నవంబర్ లో కొమిన్ టాంగ్ సినో-అమెరికన్ ~~ఒప్పందం~~ వర్తక-నౌకా

ఒప్పందం (the Sino-American Treaty of Commerce and Navigation) ఏ.యుద్ధ, ఇం.ద. ద్వారా చైనా, అమెరికన్ ఉద్యోగులకు ద్వారాలు తెరిచినట్లు అయినది. 1947 నాటికి ~~వాటి~~ చైనా లోని [illegible] అనుమతుల, [illegible] 50% పైగా U.S. కు చెందినవి ఉన్నాయి. అనేక వాణిజ్య సంస్థలలో [illegible], సిబ్బంది ట్రైనింగ్ కూడ U.S. నిర్వహణలో మెంట్ ఉండేది. U.S. చైనాలో పత్రికలు నెలకొల్పి అనేక ప్రత్యేక హక్కులు పొందింది. అమెరికన్లు జాతీయ పెట్టుబడి రంగాలను పన్నుల ఎగవేతకు, ముడిసరుకుల సేకరణకు, మార్కెటింగ్ నిర్వహణకు, రవాణా సదుపాయాలకు మొదలైన వాటికి వాడుకున్నారు. మొత్తం మీద చూసినట్లయితే అమెరికన్ పెట్టుబడిదారులు, చైనా ఆర్థిక వ్యవస్థను వలస ఆర్థిక వ్యవస్థగా మార్చివేశారని చెప్పవచ్చు. ఇది చైనాలో జాతీయ పరిశ్రమలు, వర్తక వాణిజ్యాల అభివృద్ధిని నిరోధించింది. అధికారంలో ఉన్న పారిశ్రామిక వేత్తల, వాణిజ్య వేత్తల, బూర్జువాల ప్రయోజనాలను గట్టి దెబ్బగా పరిమితం చేసింది.

అంతర్యుద్ధపరంగా చూసినట్లయితే వాణిజ్య, పారిశ్రామిక బూర్జువా వర్గాలలో అధికారం చాలా మంది, దాంట్లో వీరిలో చైనాలోని కమ్యూనిస్టులను సమర్థించేందుకు సిద్ధమయ్యారు. దీనిబట్టి కమ్యూనిస్టులకు అనుకూలంగా సామాజిక శక్తుల పునరేకీకరణ జరిగిందని చెప్పవచ్చు.

(10) ధరల పెరుగుదల ఆకాశాన్నంటేలా పెరిగింది, కొమింటాంగ్ అధికార ప్రాంతాల్లో తీవ్ర సామాజిక, ఆర్థిక సంక్షోభానికి దారితీసింది. ధరల సూచిక 1937 లో 100 ఉంటే 1947 నాటికి అది 210 రెట్లు పెరిగింది. చైనా ప్రజలు నిత్యావసరాలు, [illegible] అనులోనే ఇట్టి మార్పునైనను ఆహ్వానించేందుకు సిద్ధమయ్యారు.

(11) చైనీయులు చాలా ఏళ్ళ తరబడి జపాను దేశం నుండి జపానును వెళ్లగొడితే, కొమింటాంగ్ ప్రభుత్వం తాగి చైనాను అమెరికన్లకు అప్పగించేందుకు సిద్ధపడనదని ఆగ్రహావేశాలతో తీవ్ర భావనను వ్యక్తపరిచారు. వారు క్రొత్తగా సాధించుకున్న స్వేచ్ఛ లెక్కనికి గండి కొట్టబడినదని, కమ్యూనిస్టులు మాత్రమే నిరంతరం విదేశీ శక్తులతో పోరాడతారని నమ్మారు.

కొమింటాంగ్ అధికార ప్రాంతాలలోను, జపాను ప్రాంతాలలోను సమాజంలోని అన్ని వర్గాలలో కొమింటాంగ్ ప్రభుత్వం పట్ల అసంతృప్తి బాగా ప్రబలింది. దీనికి కొమింటాంగ్ విధానాలే మూల

(12) కారణం. 1946 సెప్టెంబర్ లో కమ్యూనిస్టు యూనివర్సిటీల నినాదమైన "చైనాను వదలి వెళ్లు" (leave China) బాగా ప్రసిద్ధి చెందింది. ప్రజా ఉద్యమం

చేపట్టింది. ఈ ఉద్యమం మద్యపానాలు ఆపేదాకా
దశాబ్దపు చివరిదాకా వదలి వెళ్ళే వరకు కొనసాగిన
సాగిస్తామని ప్రకటించారు. ఈ ఉద్యమాన్ని భిన్న
ప్రాంతాలలో భిన్న రూపాలను సంతరించుకుంది.
ఉదాహరణకు హాంగ్‌ఝౌలో ప్రజలు లేని అవసరాలకు
ఫుట్‌పాత్/పేవ్‌మెంట్ దుకాణాల వద్ద
కూర్చున్నట్లు చేసేవారు. అక్కడ పెద్ద సంఖ్యలో
ఫుట్‌పాత్ కొల్ల వ్యాపారం చేస్తుండేవారు.
కామన్‌టౌన్ ప్రెస్ ద్వారా తన మద్దతు దాన్ని
పెద్ద వ్యాపార వర్గాలనూ మార్కెటింగ్ పై నిషేధం
మొత్తం కోసం పేవ్‌మెంట్ వ్యాపారాన్ని నిషేధించింది.
ఈ జీవనోపాధి కోల్పోయిన పరిస్థితులలో ప్రెస్
ఫోకస్ సభ్యులు నిషేధం ఎత్తివేయాలని కోరితే
కామన్‌టౌన్ తక్షణంగా ప్రవర్తించింది. హాంగ్‌ఝౌ నగరం చేతుల
ప్రెస్ లాండ్ అమెరికన్ దుర్ఘటన సహకారానికి పెద్ద
కేంద్రం కావటంలో చైనీయులు ఈ సందర్భంలో
పట్ల అపూర్వంగా స్పందించారు. పీకింగ్
యూనివర్సిటీకి చెందిన మహిళా విద్యార్థిని
ఒక అమెరికన్ సైనికుడు రేప్ చేయటంలో
పరిస్థితి విషమించింది. నాటికి యూనివర్సిటీల
నుండి కలిసి వచ్చిన యువత సమ్మెలను
దిగి, ఆ నిరసన ప్రదర్శనలు జరిపారు.

(14) మే 1947లో న్యూ మే ఫోర్త్ ఉద్యమం (13)
(New May Fourth Movement) కొమింటాంగ్
ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రకటించ
బడింది. ఈ ఉద్యమాన్ని కొమింటాంగ్ తీవ్రంగా
అణచివేసింది. వందలకొద్దీ విద్యార్థులు
గాయపడ్డారు. వేల మంది అరెస్టు చేయబడ్డారు.
అయితే ~~ఈ ఉద్యమం~~ ఇది ప్రజాస్వామ్య,
దేశభక్తి ఉద్యమాన్ని ఇంకా ఉన్నతస్థాయికి
తీసుకెళ్ళింది. ప్రజా శిబిర మూలాలు కల్గిన
ఇది ప్రతిపక్షాల పరిరక్షణ ద్వారంగా
రూపుదిద్దుకుంది.

చాలా కాలం నుండి స్తబ్దంగా ఉన్న కార్మిక
(15) ఉద్యమానికి ఊపందుకుంది. 1947 May లో కార్మికుల
అల్లర్లు, సమ్మెలు షాంఘై లో తలెత్తాయి. దీనికి
కారణం పెరిగిన జీవన వ్యయం, ఆకలి. యాంగ్సీ
(Yangtze) నది దిగువ భాగాన ఉన్న నగరాలలోనూ
అల్లర్లు చెలరేగాయి. ఈ అన్ని నగరాలలోనూ
ప్రగతి నిరోధక శక్తుల్ని ఎదిరించనారంభించారు.
~~ప్రజలు~~ ఎప్పుడూ వ్యతిరేకించే పోరాట శక్తులను
వ్యతిరేకంగా జరిగే ఆకలి పోరాటంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

కొమింటాంగ్ పాలనలో, ప్రభుత్వ
(16) పాలనలో కర్షక ఉద్యమ ప్రదర్శనలు, అల్లర్లు,
సమ్మెలు, కూలి చెల్లింపులకు నిరాకరణ, తిరుగుబాటులు

అధికారంలోకి రావటం చూపటంలో వ్యక్తమైంది.
మావో సేటుంగ్ పాలనకు తైవానీయులు ప్రతిఘటన
జరిగింది.

మావో సేటుంగ్ ప్రభుత్వం [illegible]
సమాధానం చెప్పింది. ప్రజాస్వామ్య ఉద్యమంలో
పాల్గొన్న వెన్-ఐ-తో (wen-i-tuo)
అనే కవి హత్యగావించబడ్డాడు. 1947 లో
సమ్మెలు, నిరసన ప్రదర్శనలు, 10 మంది కంటే
ఎక్కువ మంది కలిసి ఫిర్యాదు చేయటం [illegible]
కూడ నిషేధించబడింది. ఈ విధంగా
(17) రాజకీయంగా నిరసన తెలిపే మార్గాలు అన్నీ
మూసి వేయటంతో మావో సేటుంగ్ కు
కమ్యూనిస్టులకు మద్దతుగా ఉన్నారు
మావో సేటుంగ్ ప్రభుత్వ విధానాలు, అధికార
దుర్వినియోగంగా కమ్యూనిస్టుల పైన పెరిగాయి.
అయితే వారికి ప్రభుత్వం [illegible]
బాధలతో కమ్యూనిస్టుల ఉద్యమం వల్ల, ఆ
ప్రభుత్వం [illegible]
ప్రజలు స్వేచ్ఛగా ఉన్నారు.
1947 అక్టోబర్ లో ప్రవేశపెట్టిన వ్యవసాయ
(18) సంస్కరణల చట్టం (Agrarian Reform Law)

(5)

ప్రాంతం కమ్యూనిస్టుల లేదా ప్రజాధన వారందరి

పరిష్కారం చేసుకున్నారు. ఈ చట్టం భూస్వాముల

భూముల్ని స్వాధీనం చేసుకొనేందుకు ఉద్దేశించింది.

అంచనాలకు మించి పరిణామాలు కంటే అధికంగా

ఉన్న భూములను వ్యవసాయ కూలీ రైతులు

పొందలేకపోయింది. భూస్వాములకు, కూలీ

రైతులకు, పెద్ద భూస్వాములకు, చిన్న భూస్వాములకు

ఈ చట్టాలు వేరువేరుగా పరిగణించాలని ఉన్నా ఆదేశ

భూమి 'ఆర్థిక [illegible] అమలు చేయబడింది.

కాగా ఈ విధానం కేవలం పాలనా యంత్రాంగం

చేత పైనుండి అమలు పరచబడలేదు. పేద,

మధ్యతరగతి రైతులు ఈ ప్రభుత్వ సంస్థలకు

తెలియకుండా జరిగాయి. భూమి పంపకం క్రింది

స్థాయిలో జరిగింది.

స్థానిక తర్వాత [illegible] గ్రామ రైతులు

భూములను, భూస్వాముల నుండి భూములను సేకరించి

ఆ స్థానిక [illegible] ఇతర భూములతో

కలిపి [illegible] ప్రతి కుటుంబానికి భూమి

పంచిపెట్టారు. ఇలా పంపకం [illegible] వ్యక్తికి

వచ్చే భూమి పరిమాణంలో గాని, ఉత్పాదకత

గాని సమానంగా ఉండేటట్లు చూసేవారు. ఈ

చట్టం అమలులోకి వచ్చిన ఒక సంవత్సరంలోనే

వందలు 10 వేల్ల తర్మ కులకు ఎగువకి తెలంగాణ

ప్రజల పంచాయితీ జరిగింది. కమ్యూనిస్టుల

తర్మకులు ప్రత్యేకంగా సహకార పద్ధతి ~~[illegible]~~

మొదలైన వ్యవసాయ పద్ధతులను అనుసరించి,

వ్యవసాయ ఉత్పాదకతను పెంచుటుంకోసం

ఉద్యమం నడిపారు.

చివరికి 1947లో కమ్యూనిస్టుల ఉద్యమం

19 కేవలం సైనిక పరంగా చూస్తే సిద్ధించినది

కాదని తెలుస్తుంది. [illegible],

కమ్యూనిస్టుల పోరాటాల ~~[illegible]~~ జన్మస్థానాలలో

ఉన్న "[illegible]" [illegible]ను

బలమైన పద్ధతులు. కమ్యూనిస్టులను బలహీనం

చేసాయి. ఇలా కమ్యూనిస్టుల బలహీనతతో [illegible]

చిన్న చిన్న పోరాటాలు జరిగింది. భూమిని

పొందిన రైతులు [illegible] ప్రాంతంలో [illegible]

లో కమ్యూనిస్టుల వైపు నుండి పోరాడారు. ~~[illegible]~~

యుద్ధ కాలంలో 4,30,000 ఉన్న సైనిక బలగా

20 సైన్యం 1947 నాటికి 3,70,000 కు తగ్గిపోయి

~~[illegible]~~ [illegible]. సైన్యం 12,00,000 నుండి

20,00,000 పెరిగింది. [illegible] యుద్ధ

[illegible] ఒక పెద్ద మార్పు వచ్చినది.

గత 20 ఏళ్లలో [illegible] విధానంలో

యుద్ధం గాని సాగించిన తప్పిదాలు, మొదటి (17)

సారిగా జాతీయోద్యమ యుద్ధం పోరాటం ప్రారంభించారు.

కొమిన్‌టాంగ్ ప్రాంతాలలోకి ~~ఈ-PLA~~ పి.ఎల్.ఎ. బాహ్యుత్తి ~~పోరాటం~~ పోయింది. మావో సే టుంగ్ ~~దీనిని~~ ఈ స్థితిని "యుద్ధంలో ఒక గొప్ప మలుపు" అని పేర్కొన్నారు.

---

(1) 1945 చివరినాటికి శాంతియుద్ధాల నియంత్రణ

(2) విముక్త ప్రాంతాల్లో → కమ్యూనిస్టు

(3) కొమిన్‌టాంగ్ ఆధిపత్యంలోని ప్రాంతాలు

(4) కమ్యూ - కొమిన భిన్న పరిస్థితులతో పోరాటానికి

(5) జపాన్ లొంగుబాటు తర్వాత ఆధిపత్యవ్యవస్థని కొమిన్‌టాంగ్ కి ఇవ్వాలిందని, కమ్యూ ఏమీ చేయలేదు.

(6) కొమిన పెద్ద శక్తి ... కాని ఎమ్మోగడ ... రెడ్ ఆర్మీ దళాలకి ఆజ్ఞ

(7) మంచూరియాపై అంతర్యుద్ధం - అమెరికా సామ్రాజ్యవాద యత్నం

(8) 1946 జూన్ కొమిన్‌టాంగ్ కమ్యూ లపై విజయాలు - నిజమైన విజయాలు కావు.

(9) సాయం చేసినందుకు అమెరికా తో 1946 నవం. సి.ని - అమెరికన్ వర్తక నౌకా ఒప్పందం - చైనా ఆ.వ్య. ని వలస ఆ.వ్య.గా...

(**) చాలా కమ్యూ అనుకూలంగా సామాజిక శక్తుల సమీకరణమైనట్లు

(10) కొమిన ప్రాంతాల్లో తీవ్ర ఆ, సాం సంక్షోభం

(11) జపాన్ తరిమేస్తే మళ్లీ అమెరికాకి అప్పగిస్తుంటని

(12) 1946 సెప్టెంబరు - 'చైనా వదిలివెళ్లు ఉద్యమం' భిన్న ప్రాంతాల్లో భిన్న రూపాలు

(13) PLA → 1947 ఫిబ్రవరి 'కొమిన ఆర్మీ "పిలుపు"'

(14) 1947 మే 'న్యాయ మెథార్థ ఉద్యమం'
↓
1947 చివరికి పౌరహక్కుల పరిరక్షణోద్యమంగా

(15) కార్మికులు, నగరాల్లో చైతన్యం.

(16) ఆయిన గ్రామాల్లో రైతుల తిరుగుబాట్లు – గెరిల్లా
ప్రాంతాల లో సమాధానం.

(17) జపాన్ – చ్యాంగ్ మధ్యస్థంగా → చ్యాంగ్

(18) 1947 అక్టోబర్ వ్యవసాయ చట్టం – పేదరైతులకే అమలు

(19) చ్యాంగ్ విజయం 1947 తర్వాత కేవలం ప్రారంభమైంది కాదని
వర్గ పోరాటాలు ఆయిన ని బలి తీసి
భూమి పొందిన రైతులు చ్యాంగ్ తో బేరి

(20) చ్యాంగ్ మొదటిసారి దూకుడు యుద్ధం

(21) 1948 PLA 3 ముఖ్య దాడులు

(22) 1949 చైనా మొత్తం దేశాన్ని విముక్తి...

1949 అక్టో 1 న ...

8.11.03

జాతీయవాదులు, కమ్యూనిస్టుల మధ్య పోరాటాన్ని నివారించటానికి యు.ఎస్. ప్రయత్నాలు:

కొమింటాంగ్, కమ్యూనిస్టుల మధ్య సర్దుబాటు కుదర్చటానికి యు.ఎస్. ప్రభుత్వం 1944 సెప్టెంబర్‌లో పాట్రిక్ జె. హర్లీ (Patrik J. Hurley) ని చైనాకు పంపింది. కానీ హర్లీ రాయబారం విఫలమైంది. 1945 డిసెంబర్‌లో U.S. అధ్యక్షుడు ట్రూమన్ ఇరుపక్షాల మధ్య అంగీకారం కుదర్చటానికి జనరల్ జార్జ్ సి. మార్షల్ (General George C. Marshall) ను చైనాకు పంపించాడు.

ఉభయ పక్షాలు ఆమోదించిన విధానాలు, కార్యక్రమాల ప్రాతిపదికగా కొమింటాంగ్, కమ్యూనిస్టు పక్షాలు కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పరచాలని, రాష్ట్రాలలో ఏ పక్షం బలంగా ఉంటే అది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవచ్చునని మార్షల్ ప్రతిపాదించాడు. కేంద్ర ప్రభుత్వం అనుసరించవలసిన విధానాలను, కార్యక్రమాలను సంబంధించి ఆయన కొన్ని సూచనలు కూడా చేశాడు. చైనా పునర్నిర్మాణానికి అవసరమైన నిధులను, సహాయాన్ని తన దేశం సమకూర్చగలదని వాగ్దానం చేశాడు.

ఈ ప్రతిపాదనలపై ఇరుపక్షాల మధ్య

8:30

సుదీర్ఘ చర్చలు జరిగాయి. కమ్యూనిస్టులతో సమాన ప్రాతిపదికపై కేంద్రప్రభుత్వాన్ని ఏర్పరచడానికి చాంగ్-కై-షేక్ అంగీకరించలేదు. ప్రభుత్వంలో తన వర్గానికి అధిక స్థానాలు కావాలని పట్టుబట్టాడు. కమ్యూనిస్టులు ఆక్రమించిన మంచూరియా రాష్ట్రాన్ని తనకు స్వాధీనం చెయ్యాలని కూడా డిమాండ్ చేశాడు. భూస్వామ్య వ్యవస్థను రద్దు చేయడానికి, ప్రభుత్వ సైనిక వ్యవస్థలలో సంస్కరణలను తీసుకురావడానికి ఆయన అంగీకరించలేదు. ఆయన ప్రభుత్వంలో చేరడానికి, కమ్యూనిస్టులు కొన్ని షరతులు విధించారు. అవి (1) తమను నాశనం చెయ్యడానికి కంకణం కట్టుకున్న చాయాంగ్ కై షేక్, ఆయన అనుచర వర్గం అధికారం నుంచి వైదొలగాలి (2) అన్ని పక్షాలకు సమాన హోదా ప్రాతిపదిక పై కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడాలి. (3) ఆ ప్రభుత్వం ప్రగతిశీల విధానాలను చేపట్టాలి (4) భూసంస్కరణలను ప్రవేశపెట్టాలి (5) పాలనా యంత్రాంగాన్ని, సైనిక వ్యవస్థను సంస్కరించాలి. (6) ప్రజాస్వామిక విలువలకు ప్రాధాన్యమిచ్చే రీతిలో నూతన రాజ్యాంగాన్ని తయారు చెయ్యాలి (7) కొమింటాంగ్ ప్రభుత్వం కమ్యూనిస్టు స్థావరాలపై జరుపుతున్న దాడులను తక్షణం నిలుపు చెయ్యాలి. కొమింటాంగ్ ~~ప్రభుత్వ~~ [illegible]

ఏర్పరిచే రాష్ట్రప్రభుత్వానికి మంచూరియాను స్వాధీనం చెయ్యటానికి వారు అంగీకరించలేదు. తమ దేశం సమాన హోదా ప్రతిపత్తిపై అమెరికాతో ఆర్థిక, వాణిజ్య సంబంధాలను నెలకొల్పుకొనేందుకు కమ్యూనిష్టులు అభ్యంతరం చెప్పలేదు. కానీ చైనాలో తమ దేశానికి ప్రత్యేక సదుపాయాలు, హక్కులు ఉండాలనే అమెరికన ప్రభుత్వ ప్రతిపాదనకు వారు అంగీకరించలేదు. తమ దేశంపై ఎటువంటి అమెరికా రాజకీయ, ఆర్థిక ప్రాబల్యాన్ని కాని సహించమని స్పష్టం చేశారు. చియాంగ్ కై షేక్ కాని, అమెరికా కాని కమ్యూనిష్టు పక్ష షరతులను అంగీకరించనందు వలన అంతర్యుద్ధం అనివార్యమైంది.

3-11-03 చైనా విప్లవ ప్రాముఖ్యత : చైనా విప్లవము యొక్క

4. ప్రాముఖ్యతను, ప్రపంచ వ్యాప్తంగా దాని ప్రభావాన్ని (impact)ను అంచనా వేయుటకు దాని చారిత్రక ధృక్కోణములో పరిశీలించ వలసి యున్నది.

1. 1949 నాటికి చైనా ప్రపంచంలో (జనాభా దృష్ట్యా) అతిపెద్ద దేశము. చైనాలో విప్లవోద్యమము విజయవంతమై పాలనవ్యవస్థ అందులో ప్రజారిపబ్లిక్ స్థాపించబడటం వలన ప్రపంచ జనాభాలో పెద్ద భాగం జనుల జీవనప్రమాణంలో మార్పు వచ్చినది. ఈ విధంగా చూచినప్పుడు ఈ విప్లవం చైనా దేశ చరిత్రలోనే కాక మానవ చరిత్రలోనే ఒక ప్రముఖ సంఘటనగా పేర్కొనవచ్చు.

2. స్వేచ్ఛ, సమానత్వము, సౌభ్రాతృత్వము, ప్రజాస్వామ్యము జనబాహుళ్య సార్వభౌమత్వము అనెడి భావాలు, పాశ్చాత్య దేశాలలో బయలుదేరి, వెనుకబడిన సమాజాల ప్రజల మనోభావాలలో మార్పును తీసుకువచ్చాయి. అయితే ఈ భావాలు ~~నామమాత్రముగా నున్న~~ ప్రాప్తి చెందుటకు అనుకూలమైన మార్పు ఆ వెనుకబడిన సమాజాలలో వచ్చినప్పుడే ఇది సాధ్యం అవుతుంది. చైనా ~~లో~~ విప్లవంలో కూడ ఇదే జరిగింది. ప్రజాస్వామ్యము, సమానత్వం నిజంగా ఉండాలనుకుంటే ఆర్థిక సమానత్వము, ఆకలి నుంచి విముక్తి కలిగినప్పుడే సాధ్యమౌతుంది. ఉత్పత్తి, వ్యవస్థ, పంపిణీ ఉత్పత్తికి క్రమబంధం చూసి వారికి లబ్ధి జరుగునట్లు తీర్చిదిద్దబడినప్పుడే ఈ భావాలు వేళ్ళూనగలవు. జనాభాలో అధిక శాతం ఉండే పేద శ్రామికుల బాగోగుల పట్ల శ్రద్ధ వహించినప్పుడు,

వారిని పరిపాలించువారుగా మారుటలో వారి చేతికి భాగస్వామ్య
మున్నప్పుడే ప్రజాస్వామ్యమునకు అర్థం వుంటుంది.
చైనా విప్లవము (1949) ప్రత్యేకంగా అటువంటి
సమాజము, ~~రాజ్యాంగం~~ రాజకీయవ్యవస్థను (polity) నకు పునాది వేసినది.
సామాజిక న్యాయం కోసము, సమానత్వం కోసము జరిపే
పోరాటాలకు చైనా విప్లవం స్ఫూర్తి నిచ్చినది. ఇది
కేవలము వెనుకబడిన దేశములకే పరిమితం కాక
పెట్టుబడిగల అభివృద్ధి చెందిన దేశాలకు కూడ
వర్తిస్తుంది. చైనా విప్లవము తర్వాత ప్రగతిశీల
భావాలు, వాటి ఆచరణ కేవలము పాశ్చాత్య దేశాలలో
ఉద్భవించినవని ఎవరూ వాదించ జాలరు.

3. చైనా విప్లవము వలసవిధానం అంతమునకు కూడ
దోహదపడినది. విప్లవమునకు ముందు చైనాలో
సామ్రాజ్యవాద దేశాల ఆదేశాలకు మడుగులొత్తే
వలసి వచ్చినది. ~~చైనా~~ అంతేకాక చైనా ప్రజలు
వార్‌లార్డ్స్ (warlords) భూస్వామ్య వ్యవస్థ క్రింద
నలిగి పెక్కు కష్టనష్టములకు గురైనారు. కర్షకులలో
పేద తరగతుల వారు ఆకలి, పేదరికంలో మరణించటం
సాధారణమైనది. భూస్వామ్యవాదం యొక్క సామాజిక,
ఆర్థిక పునాదులను నాశనం చేసిన చైనా విప్లవం,
చైనాలో సామ్రాజ్యవాద శక్తులకు అనుకూలంగా ఉన్న సామాజిక
వ్యవస్థను కూడ నాశనం చేసింది. సామ్రాజ్యవాద

శత్రువులతో రాజీలేని పోరాటం నడిపిన చైనా
విప్లవోద్యమ కారులైన ప్రజా బాహుళ్యం, పాశ్చాత్య
దేశాలను ~~[illegible]~~ ఒక కుదుపు కుదిపారు. చైనా
విప్లవం రాజకీయ శత్రువుల బలహీనత సామ్రాజ్యవాదం,
జాతీయ విమోచనం పట్ల మెలకువ వెల్లువ చేసింది.
జాతీయ స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న
ఆసియా ఖండంలోని దేశాలన్నిటికీ, చైనా విప్లవం
స్ఫూర్తిమంతమైన ఉదాహరణగా నిలిచినది.

4. వెనకబడిన సమాజాలలో విప్లవాత్మకమైన
మార్పులు తెచ్చుటలో కర్షకుల పాత్ర, వారి
రాజకీయ సామర్థ్యాలను చైనా విప్లవం ఒక
ఉదాహరణగా నిలిచినది. వెనకబడిన దేశాల
స్థితిలో కమ్యూనిస్టు ఉద్యమాలు చైనా అనుభవం
నుంచి ప్రభావితమయ్యాయి. ఆసియా దేశాల
లోని కమ్యూనిస్టు పార్టీలు తమ కార్యక్రమాలలో,
~~చైనా విప్లవ భావన ఐన~~ "ప్రజల ప్రజాస్వామ్య విప్లవం" ను
అనే చైనా విప్లవ భావనను గ్రహించి ~~[illegible]~~ ప్రవేశ
పెట్టారు.

5. చైనా విప్లవము చైనీయుల జీవిత గమనమును
అన్ని పార్శ్వములలో అనగా రాజకీయ, సామాజిక,
ఆర్థిక, మత పరంగా మార్చివేసి, ప్రపంచ
చరిత్ర యను నాటక రంగంపై ~~[illegible]~~ చైనా ప్రజలను
ప్రముఖ నటులుగా నిలబెట్టినది.

5. చైనా విప్లవం అంతర్జాతీయ కమ్యూనిజానికి సిద్ధాంతాలు, ఆచరణ విషయాలలో కొత్త శక్తినిచ్చింది. ఉన్నతంగా పారిశ్రామికీకరణ చెందిన దేశాలు, అర్ధ పారిశ్రామికీకరణ చెందిన దేశాలలోనే గాక, చైనా వంటి వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ గల దేశాల్లో కూడ కమ్యూనిష్టు విప్లవం సాధ్యమేనని నిరూపించింది.

6. వ్యవసాయ కార్మికులు ప్రధానశక్తిగా కమ్యూనిష్టు విప్లవం విజయవంతం కాగలదని కూడ లోకానికి నిరూపించింది. కమ్యూనిష్టు విప్లవానికి పారిశ్రామిక కార్మికులే ప్రధాన శక్తి అని అంతవరకు నమ్ముతూ వచ్చారు. అది తప్పని చైనాలో కమ్యూనిష్టు విప్లవం నిరూపించింది.

7. అంతవరకూ ప్రపంచంలో ఏకైక కమ్యూనిష్టు దేశం సోవియట్ యూనియన్ ఒక్కటే. చైనా కూడ కమ్యూనిజాన్ని సుస్థిరం చేసుకుని అంతర్జాతీయ కమ్యూనిజానికి బలాన్ని అందించింది.

3.11.03 చైనా విప్లవం (1949) - కమ్యూనిస్టుల విజయానికి కారణాలు:

1. కొమిన్‌టాంగ్ పార్టీ - భూస్వాముల సారథ్యం: జపనీయులు చైనా పట్టణాలను, పారిశ్రామిక ప్రాంతాలను ఆక్రమించుకున్నప్పుడు చాలామంది పెట్టుబడిదారులు లోతట్టు ప్రాంతాలకు వలస పోయారు. పార్టీపై వారికి మునుపు ఉన్న అధికార పలుకుబడి ఇప్పుడు భూస్వాముల చేతుల్లోకి మారిపోయాయి. భూస్వాముల నిరంకుశత్వంలో కొమిన్‌టాంగ్ పెట్టుబడిదారుల వ్యతిరేక పార్టీగా మారింది. మార్క్సిస్టుల తరహా వ్యతిరేకత కాదిది. పారిశ్రామికీకరణకి ముందునాటి వ్యతిరేకత ఇది. పార్టీ ఇలా తిరోగమన-వాదంలో పడటం మేధావులకూ, మధ్యతరగతి వారికీ కోపం తెప్పించింది. వారే కొమిన్‌టాంగ్ కు ప్రధాన మద్దతుదారులు. జపాన్ పతనం తరువాత జపానువాదులు చైనా పాలకుల ఆధీన ఆస్తులనన్నిటినీ లేని సంపాదించి భూములు గల గ్రామీణ భూస్వాముల నాయకత్వంలో ప్రభుత్వం పరిపాలించ సాగింది. వీరు అసమర్థులు అవినీతిపరులు కూడ.

2. చియాంగ్ కై షేక్ తప్పిదాలు: 1930 దశకంలో చైనా ప్రజలు చియాంగ్ కై షేక్ కి మద్దతు తెలిపారు. ఆయనను వారు సన్-యట్-సెన్ వారసుడిగా చూశారు. దేశాన్ని సమైక్యం చేసిన సైనిక నాయకునిగా ఆరాధించారు. అనాడు తమని ప్రజల మద్దతులో

తగినంతగా లేనందువల్లనే కమ్యూనిస్టులు దేశ
వ్యాప్త పోరాటానికి తరలిపోవలసి వచ్చింది. కాని
క్రమక్రమంగా చియాంగ్ కై షేక్, సన్-యాట్-సెన్
విధానాలను స్వస్తి చెప్పి ప్రజలకు దూరం అవుతూ
వచ్చాడు. సన్-యాట్-సెన్ రిపబ్లిక్‌ను మొట్టమొదట
గుర్తించి దానికి సహకారం చేసింది కమ్యూనిస్టు
రష్యా. చివరి సమయంలో కూడా, భవిష్యత్తులో
సోవియట్ రష్యా, స్వతంత్ర చైనాలు చేతులు
కలిపి ప్రయోగించగలవని ఆశిస్తూ సన్-యాట్-సెన్
కన్నుమూశాడు.

అయితే (1) చియాంగ్ కై షేక్ దీనికి భిన్నంగా
రష్యాకు దూరమై తన దేశాన్ని ఏనాటి నుండో
దోపిడీ చేస్తున్న ఇంగ్లండ్, ఫ్రాన్స్‌లకు సన్నిహితుడయ్యాడు.
వాటి మిత్రదేశమైన జపానుకి వ్యతిరేకంగా
పోరాడటానికి మొదట అంగీకరించలేదు. పైగా
స్వదేశీయులైన కమ్యూనిస్టులను అణచివేయడానికే
తన శక్తియుక్తులన్నీ కేంద్రీకరించాడు. చైనా
ప్రజలు ఈ వైఖరిని హర్షించలేకపోయారు.
(2) సన్-యాట్-సెన్ ఏర్పరిచిన ప్రజాస్వామ్య వ్యవస్థలను
చియాంగ్ కై షేక్ విస్మరించి తన ఆధ్వర్యంలో
సైనిక నియంతృత్వాన్ని ఏర్పరిచాడు. సన్-యాట్-సెన్

ఆశించిన భూసంస్కరణలను (3) చియాంగ్-కై-షేక్ అమలు జరపలేదు. ప్రజలకు (4) జీవనోపాధిని కల్పించలేదు. పైగా ఆయన ప్రభుత్వం (5) అవినీతి, అసమర్థులకు ఆలవాలమైంది. (6) ద్రవ్యోల్బణం, నిరుద్యోగంతో ప్రజల కష్టాలు పరాకాష్ఠకు చేరాయి. అందుచేత ప్రజలు ఆయన ప్రభుత్వ పతనాన్ని వాంఛించారు.

కమ్యూనిస్టుల ప్రచారం వల్ల చాలామంది సైనికులు చియాంగ్ కై షేక్ పట్ల వ్యతిరేకత పెంచుకొని క్రమంగా కమ్యూనిస్టుల ఆశ్రయంలోకి వెళ్ళిపోయారు. కమ్యూనిస్టులతో యుద్ధంలో చివరదశలో చియాంగ్ కూడా (7) తన వ్యూహరచనలో అనేక పొరపాట్లు చేశాడు. పోరాటంలో ఓటమిని అంగీకరించే తత్వం అతనికి లేదు. ఓడిపోయే సందర్భంలో సైన్యాన్ని వెనుకకు పిలిపించడానికి హిట్లర్ వలె చియాంగ్ కి కూడా మనస్కరించేది కాదు. దీనితో అతని సైన్యం దిక్కుతోచని పరిస్థితిలో పూర్తిగా చెల్లాచెదురై కమ్యూనిస్టు సేనలకు లొంగిపోయింది. పెకింగ్, షాంఘై లలో ఇలాగే జరిగింది.

3. కమ్యూనిస్టుల ప్రజోపయోగ విధానాలు: వేలాది పర్వ,

కమ్యూనిస్టులు విదేశీ ప్రాబల్యాన్ని (1) వ్యతిరేకించారు.
జపాన్‌కి వ్యతిరేకంగా వృద్ధ వీరులతో పోరాడారు.
సన్-యాట్-సెన్ విధానాలను అమలు జరపాలని
ఆందోళన చేశారు. వారు (2) ఆక్రమించిన ప్రాంతాల్లో
భూ సంస్కరణలు అమలు జరిపారు. ఈ భూమి కొత్త
విధానంతో తొలిసారిగా కమ్యూనిస్టులు ప్రజల మద్దతుల్ని
గెలుచుకుంటూ వచ్చారు. వీరి భూమి హక్కు విధానం
ప్రాంతాన్ని బట్టి మార్పు చెందే వెసులుబాటు కలది.
కొన్ని ప్రాంతాలు పూర్తిగా భారీ భూస్వాముల
ఎస్టేట్లతో నిండి ఉండే, మరికొన్ని ప్రాంతాల్లో
ఆ ఎస్టేట్ భూములను పూర్తిగా స్వాధీనం చేసుకొని
పేదలకు పంచేవారు. కొన్ని ప్రాంతాలలో భూమి
కౌలు నిబంధనలు మాత్రమే విధించారు.

పైగా కమ్యూనిస్టులు (3) క్రమశిక్షణ గలవారు.
కమ్యూనిస్టు పరిపాలనలు అవినీతికి దూరం. బల్ల-శుద్ధి,
ఆరోగ్య నిరతి ఎక్కువ. కష్టాలలో ఉన్న ప్రజలను
మానవతా దృక్పథంతో చేదోడు వాదోడుగా నిలిచారు.
వారి సైనికులు క్రమశిక్షణతో మెలిగి ప్రజల
అభిమానాన్ని పొందారు. అందుచేతనే అంతర్యుద్ధ
కాలంలో కమ్యూనిస్టు సైన్యాలను సాధారణ ప్రజలు

సర్వత్రా ఆహ్వానించి, సహాయపడి, వారికి అఖండ విజయాన్ని సమకూర్చిపెట్టారు. నిజానికి యుద్ధ భవిష్యత్తును నిర్ణయించడంలో ~~ఆ~~ సైనిక శక్తి, ఆయుధ శక్తి పాత్ర కంటే చైనా ప్రజల వైఖరే ప్రముఖ పాత్ర వహించింది.

కమ్యూనిస్టు నాయకుల ప్రత్యేక పాత్రలు: సి.పి.సి. నాయకులు మావో-సే-టుంగ్, చౌ ఎన్ లై లు సునిశిత దృష్టితో కొమింటాంగ్ బలహీనతలను ~~అనగా~~ అదనుగా తీసుకొని ~~వ్యూహ~~ యుద్ధనీతి వ్యూహాలను రచించారు. వీరు పార్టీకి అంకితమై పనిచేసే నాయకులు. అలాగే కమ్యూనిస్టుల సైన్య ప్రముఖులైన ఛూటే, లిన్ పియావో (Lin Piao), చెన్ యీ (Chen Yi) లు సైన్యాన్ని ఎంతో జాగ్రత్తగా శిక్షణ ఇచ్చి వృద్ధి చేశారు. వ్యూహ రచనలో కూడా వీరికి సరిపోయే వారు కొమింటాంగ్ సైన్యంలో లేరు.

అదనపు ప్రశ్నలు.

1. చైనా విప్లవానంతరం ఏర్పడిన కొత్త పాలనకు ఎదురైన సమస్యలేవి?
జ: చూడు పేజీ: 57 EHI-06 (8).

2. క్రొత్త ప్రభుత్వ ఆర్థిక, రాజకీయ, సామాజిక విధానాలు:
జ: చూ: పేజి 59 EHI-06 (8).

9.11.03

ఇటలీలో ఫాసిజం

(Read in vol.6)

Q: "corporate State" was Mussolini's answer to the socio-political problems of his country. Elucidate.

జ: 2 [ఇటలీలో ముస్సోలిని. అలాగే ఫాసిస్టు ప్రభుత్వాలు సాంఘిక (సామాజిక) (social) సంస్కరణల ద్వారా కార్మిక వర్గాల మధ్యలు తొలగించాల్సి వచ్చింది. ఇటలీని ప్రభుత్వం ఉన్న "ఉదారవాదము" స్థానే "కార్పొరేటువాదం" (corporate state) ను స్థాపించ దలచాడు. వ్యక్తిగతవాదం (individualism) ను తొలగించి, పెట్టుబడిదారులు, కార్మికుల మధ్యనున్న విరోధభావమును తగ్గించదలచాడు. ఈ ఆలోచనలను దృష్టిలో ఉంచుకొని 1926 లో చేసిన చట్టము ద్వారా ఫాసిస్టేతర ట్రేడ్ యూనియన్లను రద్దు చేశారు. సమ్మెలు, లాకౌట్లు నిషేధించారు.

13 సిండికేట్లను (syndicates) చట్టబద్ధత కల్పించారు] 2 *

4 *(వీటిలో ఆరు యజమానుల (employers) చే చెందినవి, ఆరు ఉద్యోగుల (employees) కు చెందినవి, మిగిలిన ఒకటి వృత్తి పనివారికి ~~[illegible]~~ (professional men) చెందినది. కార్మిక తగాదాలు (labour disputes) పరిష్కరించుటకు, ఈ 13 సిండికేట్ల ప్రతినిధులు ఉద్యోగులతో (ప్రత్యేక ప్రభుత్వ న్యాయస్థానాలు ఏర్పాటు చేయబడ్డాయి)

* యజమానులు, శ్రామికులు (పనివారలు), రాజ్యము చే
(ప్రభుత్వము చే) ప్రమాణింపబడిన ప్రతినిధివర్గాల
ఏర్పడుట అను సూత్రముపై ఈ కార్పొరేట్ రాజ్య
వ్యవస్థ ఆధారపడి వుంది. ఈ ప్రాతినిధ్య వ్యవస్థ ద్వారా,
జాతీయ ఉత్పాదకలో యజమానులు, పనివారలు
పాలుపంచుకోవటం నిర్ధారించబడి ఉంది.

5 (1927 లో చేసిన 'శ్రామిక శాసనము' (charter of labour)
ప్రైవేటు ప్రయత్నాలను ప్రోత్సహిస్తూ, ప్రైవేటు ఆస్తి
గ్యారంటీని కల్పించింది. వారములో ఒక రోజు సెలవునిచ్చింది,
రోజుకు 8 గంటలు మించి తమ పనివారలచే యజమానులు
పని చేయించుటను ఈ శాసనం నిషేధించింది.
మహిళలో పని చేసే ఉద్యోగిని, అనారోగ్యం కారణంగా కాని
ఉద్యోగిని పనిలోనుంచి తొలగించరాదు. నిరుద్యోగం,
వృద్ధాప్యము, ప్రమాదాలు, అనారోగ్యము మొదలైనవాటికి
~~[illegible]~~ తమ పనివారలకు యజమానులు బీమా)5
[illegible] ఖర్చులతో కల్పించబడెను
సౌకర్యం కల్పించవలెను. ~~[illegible]~~
~~ఉపాధి [illegible] నిర్వహించటానికి, అంతర్జాతీయ~~
~~[illegible] అధికారం కల్పించింది~~ (1928 లో
6 చేయబడిన ఎన్నికల చట్టం (electoral law)
(~~[illegible]~~ ఈ 13 సిండికేట్లకు రాజకీయ విధులను ఏర్పరిచింది.
ఒక్కొక్క సిండికేట్ పార్లమెంటరీ కాండిడేట్లను
నామినేట్ ~~[illegible]~~ చేస్తే ఫాసిస్ట్ పార్టీ గ్రాండ్ కౌన్సిల్

సాధారణ ఎన్నికలలో ఉండదు.
ఈ జాబితాలను సవరిస్తారు (అవసరమైతే).
ఇట్లు సవరించిన జాబితాను ఈ సాధారణ ఎన్నికలలో
~~ఓటర్ల~~ ~~[illegible]~~ ఆమోదానికో, తిరస్కారానికో ఓటర్ల
ముందుంచుతారు. ~~[illegible]~~ ఇది ఒక విధంగా
కాని ఎన్నిక కాదు. ఓటర్లు కేవలం అవును లేక
కాదు అని గుర్తు పెడతారు. ~~ఇట్టి విధానము~~.
'మెజారిటీ పాలన' అను పునాది కలిగిన ఆధునిక
ప్రజాస్వామ్య వ్యవస్థను కాదని, సామర్థ్య పాలన
(capacity rule) అను పునాది కలిగిన రాజకీయ
వ్యవస్థను ఈ విధానము సూచిస్తుంది. ఇది భౌగోళిక
ప్రాతినిధ్యము (geographical representation)
ను కలిగివుండక వృత్తిపరమైన ~~ప్రాతినిధ్యము~~
(vocational representation) ను కలిగివుంది. 6

7 [1930 లో ఈ 13 సిండికేటు సంస్థలను ~~[illegible]~~
~~[illegible]~~ కొన్ని సాధారణ ఫాసిస్టు కాన్ఫెడరేషన్ ఆఫ్
ఇండస్ట్రీ (Fascist Confederation of Industry) క్రింద
సమన్వయం చేయబడినాయి. [ఈ కాన్ఫెడరేషన్లు
~~[illegible]~~ ఈ
యంత్రాంగం) ఉద్యోగాలను పొందలేని వ్యక్తులకు
అలవాటువుండదు. రాజకీయ పరంగా ~~[illegible]~~

సంబంధించిఉన్న అంశాలపై ఫైనాన్స్ గ్రాంట్ కమీషన్
ను సంప్రదించవలసి ఉంటుంది.

వివిధ కార్పొరేషన్ల డిప్యూటీలలో 1934లో నేషనల్ కౌన్సిల్ ఏర్పాటు చేయబడింది. అది ఆర్థిక, సామాజిక చట్టాలపై పార్లమెంటుకు సలహాల నిస్తుంది. అయితే దేశంలో చట్టాలు చేసే అగ్రమైన పార్లమెంటును నీరుగార్చే ఉద్దేశం లేకపోలేదు]. 9

(కార్పొరేట్ సిస్టమ్ లో ముఖ్యమైన సంస్థలు (క్రింది విధంగా ఉన్నాయి.)

(i) సిండికేట్లు: ఆర్థిక పరంగా ఒకే విధమైన ఆసక్తి (interest) గల వ్యక్తులు వృత్తిపరంగా ఏర్పాటు చేసే యూనియన్లే సిండికేట్లు. ఒకొక్క రకమైన పరిశ్రమకు చెందిన యజమానులు (కలిసి) కలిసి ఒక స్థానిక సిండికేట్ గా ఏర్పాటు చేస్తారు. అలాగే ఒకొక్క రకమైన పరిశ్రమలో పనిచేసే కార్మికులు (కలిసి) కలిసి ఒక స్థానిక సిండికేట్ గా ఏర్పాటు చేస్తారు. యజమానుల, పనివారల సిండికేట్లు ఇప్పటికి వేరువేరుగానే ఉంటాయి కాని వారి, వీరి కలిసి ఏర్పడే సిండికేట్ ఉండదు: ఈ సిండికేట్లు చట్టపరమైన గుర్తింపు పొందవలసి ఉంటుంది. ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క కేటగిరి క్రింద ఒక సిండికేట్ ను మాత్రమే అనుమతిస్తారు. [సిండికేట్ లోని సభ్యుల ఆర్థిక ప్రయోజనాల, సాంఘిక పరమైన హక్కులను కాపాడుతూ

లోకి లాభసాటివంటం, వారి విలువ, నైతిక, విద్యా
విషయాలలో చురుకైన పాత్ర నిర్వహించటమే
చూపటం ముఖ్యోద్దేశం)) 3

3 ((ఈ సిండికేట్ల పై ప్రభుత్వం (రాష్ట్ర ముఖ్య
నియంత్రణ బాగా ఉండాలి))3 వీటికి ఎన్నుకోబడిన
ప్రెసిడెంట్ కాని సెక్రటరీ కాని రాష్ట్రము చేత
ఆమోదము పొందిన పిమ్మటే విధులు నిర్వహించాలి.
(ప్రతి సిండికేట్కు బోర్డ్ ఆఫ్ డైరక్టర్స్
ఉంటారు. గవర్నమెంట్ ఈ బోర్డును ఎప్పుడైనా
సరే రద్దు చేయవచ్చు. దాని విధులను ప్రసిడెంట్
కాని, గవర్నమెంట్ చే నియమించబడ్డ ప్రత్యేక
అధికారికి కాని ఇవ్వవచ్చు) 3((సిండికేట్ల చే
ఇచ్చిన నిర్ణయాలను ప్రభుత్వం రద్దు పరచవచ్చు)) 3

3 ((వివిధ రాష్ట్రాలలో ఉన్న వివాదాలలో లేని
సమస్యల ప్రమాణాలను ఈ సిండికేట్లు
పరిరక్షించాలి. లేని పరిధిలో
సామాజిక శ్రామిక కాంట్రాక్టులు ఉద్యోగులు
వీటి బాధ్యత ఈ కాంట్రాక్టులు పని వేళలు,
పని గంటలు, సంవత్సరానికి వేతనంతో కూడిన
సెలవులు, శ్రమ రక్షణ నిబంధనలు, ప్రమాదానికి
గురైన కార్మికులకు ట్రీట్మెంట్ ఇప్పించటం
మొదలైన అంశాలను సంబంధించి ఉంటాయి)) 3

(ii) ఫెడరేషన్స్: సాధారణంగా రెండు పక్షాల అధికారుల మధ్య సమావేశాల ద్వారా కార్మిక వివాదాలు పరిష్కారం చేయబడేవి. ఒక వేళ అంగీకారం కుదరని పక్షంలో వాటిని ఫెడరేషన్స్ కు అప్పజెప్పేవారు. స్థానికంగా ఏదైనా సమస్య పరిష్కారం కాకపోతే లేబర్ ట్రిబ్యునల్ కు ఆ సమస్యను అప్పగించేవారు. ఇంకా అప్పీలు కోర్టునకు అనుబంధంగా ఒక లేబర్ ట్రిబ్యునల్ ఉండేది.

పారిశ్రామిక వివాదాలను సామరస్యంగా పరిష్కరించటం, ఉత్పాదకతను సాధనలో అడ్డంకులేవీ లేకుండా చూడటం, జాతీయ భావం బలపడేటట్లు చేయటం వీటి ముఖ్య ధ్యేయము.

ప్రొటెస్టెంట్ గురువులు కూడా నాజీల బాధలు పడ్డారు. అయితే ~~సా~~ సాధారణంగా సెమెటిక్ జాతి వ్యతిరేక భావాలను. నాజీలు పుణికిపుచ్చుకున్నారు. నాజీ పార్టీలో మతోన్మత్తులైన నాయకులు "జర్మన్ క్రైస్తవుల విశ్వాస ఉద్యమాన్ని" (German Christians' Faith Movement) పెద్ద ఎత్తున సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలు "ఒకే ప్రజ, ఒకే సామ్రాజ్యం, ఒకే నమ్మకం" అని నినాదం చేశాయి. జర్మన్ క్రైస్తవం చెందిన నాయకుడు "ఓల్డ్ టెస్టమెంట్"ను విడిచిపెట్టమని, ~~జీసస్ బోధనలు~~ నాజీ పార్టీకి అనుగుణంగా జీసస్ బోధనలు ఉండేలా "న్యూ టెస్టమెంట్" లోని అంశాలని ఉద్ఘోషించాడు.

బైబిల్ ను, జీసస్ ను నిషేధించడానికి నాజీ తీవ్రవాదులు జరిపిన ప్రయత్నాలు అసమ్మతిని రెచ్చగొట్టాయి. అసమ్మతివాదులు పాస్టర్ నియోమెల్లర్ సారథ్యంలో నాజీ విధానాలకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు జరిపారు. నియోమెల్లర్ 1945 వరకు నిర్బంధ శిబిరం (concentration camp) లో

ఉంచబడ్డాయి. ఏది ఏమైనా ప్రతి ఉద్యోగం
ప్రభుత్వ వర్గంలో 15% మించి విస్తరించలేదు.
మిగిలినవారంతా పౌరులు రాజ్యంలో సమానమైనవారిగా
గుర్తించారు. మొత్తం మీద "చర్చిల" రాజ్యాధిపత్య
విధానాలు తనవరకు ఉనవి. ఆయన సమావేశంలో
'నాజీ చర్చి విధానము' 30 అంశాల ప్రణాళికద్వారా
వ్యక్తం చేయబడింది. దీనిలో క్రైస్తవ బోధనల
~~[illegible]~~ బహిష్కరించటం, బైబిల్ ముద్రణ నిలుపుదల,
దైవపీఠం పై మీనకాంఫ్ పుస్తకము, ఒక కత్తి
తప్ప ఇంకేమీ ఉండరాదని అనేవి ముఖ్యమైనవి.

— • —

✓ Q: జర్మనీ వెర్సై సంధిని ఉల్లంఘించినా, దురాక్రమణ చర్యలకు
పాల్పడినా బ్రిటన్, ఫ్రాన్సులు దానిపై చర్యతీసుకోకుండా
ఉండటానికి కారణాలేవి?

జ: చూడు సంక్షిప్త ప్రపంచ చరిత్ర. వల్లాప్రగడ p - 258 Q.2

✓ Q: "వృద్ధుడు లేని వారికి నేను సంధి సంస్కరణ చేశారు. కాని
దానికి వేటి నిర్ణయించడం మరిచారు" విశ్లేషించండి.

జ: చూడు సంక్షిప్త ప్రపంచ చరిత్ర వల్లాప్రగడ p - 262

✓ Q: "జపానుకు ఈ విషయంలో ఇతర ప్రాంతాలకు
తప్పిదాన్ని మార్చి మాకు చేసే ప్రయత్నం లేదు" వివరించండి.

జ: సంక్షిప్త ప్రపంచ చరిత్ర - వల్లాప్రగడ p - 263.

17-11-03

హిట్లర్ విదేశాంగ విధానము.

వెర్సై సంధి బంధనాలనుంచి జర్మనీని విముక్తి చేయడం, తాను అధికారంలోకి రాని క్రితమే హిట్లర్ జర్మన్ ప్రజలకు చేసిన వాగ్దానాలలో ముఖ్యమైనది. 1933లో తాను అధికారంలోకి రాగానే హిట్లర్ ఈ వాగ్దానాన్ని అమలు జరపడం ప్రారంభించాడు.

బ్రిటన్, ఫ్రాన్సుల వైఖరిని హిట్లర్ సంపూర్ణ ఆకళింపు చేసుకున్నాడు. దానికనుగుణంగా తన చర్యలలో తన విదేశాంగ విధానాన్ని రూపొందించాడు. సోవియట్ యూనియన్కు, జర్మనీకి మధ్య ఎటువంటి ఘర్షణ లేకపోయినప్పటికీ, నిరంతరం కమ్యూనిజాన్ని, రష్యను ముఖ్య శత్రువుగా బ్రిటిష్, ఫ్రెంచి నాయకులను ముగ్ధులను చేసేవాడు. కమ్యూనిజం నాశనం అయ్యేవరకు తాను నిద్రపోనని హామీలు కురిపించేవాడు. బ్రిటిష్ పెట్టుబడిని తన దేశానికి ఆహ్వానించి, లాభాల ఆశ చూపేవాడు. దీంతో బ్రిటన్, ఫ్రాన్సులు ఆనందపడి వెర్సై సంధికి, లోకర్నో ఒప్పందానికి క్రమక్రమంగా తిలోదకాలిచ్చాయి.

1933 లో జర్మనీ మిలిటరీ పరంగా ఇంకా బలహీనంగానే ఉండటంచేత హిట్లర్ ఆచితూచి వ్యవహరించాడు. ఫ్రాన్సుతో సమానంగా జర్మనీకి ఆయుధ పాటవం ఉండటం ఆ దేశానికి (ఫ్రాన్సుకు) ఆమోదం కాబోదనే సాకుతో (సదస్సు) ప్రపంచ నిరాయుధీకరణ

* ఫ్రాన్సు తన మిత్రదేశాలు ... 1921లో Poland తోను, 1924 లో చెకొస్లొవేకియాతోను, 1926 లో రుమేనియాతోను ...

[illegible]

సదస్సు నుండి, నానాజాతి సమితి నుండి వైదొలగుతుందని
ప్రకటించాడు. నానాజాతి సమితి నిబంధనావళి
వెర్సై సంధిలో అంతర్భాగం. నానాజాతి సమితి
నుంచి బయటకు రావడమంటే ఆచరణలో వెర్సై
సంధిని జర్మనీ ఖాతరు చెయ్యదని పరోక్షంగా
ప్రకటించడమే. అంతేకాక భవిష్యత్తులో తాను
చేపట్టబోయే దురాక్రమణ చర్యలు నానాజాతి సమితి
తలపెట్టిన భద్రతలకు గుర్తు తనకు తలనొప్పి కలిగించవచ్చు.
అందుకనే హిట్లర్ దూరదృష్టితో ఈ ప్రకటన
విడుదల చేశాడు. దీనికి తోడు జర్మనీ ఇకముందు ఏ
దేశానికీ యుద్ధనష్టపరిహారం చెల్లించదని స్పష్టం చేశాడు.
అయినప్పటికీ బ్రిటన్, ఫ్రాన్స్‌లు నోరు మెదపలేదు. పైగా
ఇదే దశలో మంచూరియాపై దాడి చేసిన జపాన్,
నానాజాతి సమితి ఆదేశాలను ధిక్కరించినా, ఆ సంస్థనుంచి
బయటకు వచ్చినా, ఆ సంస్థ, ఆ దేశంపై ఎటువంటి
చర్య తీసుకోలేదు. హిట్లర్‌కి ఈ సంఘటన మరింత
ధైర్యమిచ్చింది.

పోలిష్ కారిడార్‌ను జర్మనీ తిరిగి తీసుకొనే
ప్రయత్నం చేస్తుందేమోనని గాబరా పడుతున్న
పోలాండ్‌తో 1934 జనవరిలో హిట్లర్
(non-aggression) ఒప్పందం (pact) ను సంతకం చేశాడు.
ఇది హిట్లర్ కొక విజయమని చెప్పవచ్చు. ఈ ఒప్పందం
లిటిల్ ఎన్‌టెన్‌టి (Little Entente)* ని దెబ్బతీసినది,
ఎందువల్లనంటే అది ముఖ్యముగా పోలాండ్‌పై ఆధారపడి

* ఫ్రాన్స్ తన భద్రత కొరకు 1921లో poland తోను, 1924లో చెకొస్లోవేకియా తోను, 1926లో రుమేనియాతోను, 1927లో యుగోస్లేవియాతో సంధి చేసుకొంది. ఈ సంధుల వలనే (network) లిటిల్ ఎన్‌టెన్‌టి అంటారు.

ఉంది కనుక. అంతేకాక జర్మనీ ఒకవేళ ఆస్ట్రియా, జకోస్లోవేకియాలపై దాడి చేసినా పోలండ్ తటస్థంగా ఉంటుందని గ్యారంటీ ఏర్పడింది. ఇది ఫ్రాన్స్, రష్యాల మధ్య సంబంధాలను మెరుగుపరచింది ఈ రెండు దేశాలు నాజీ జర్మనీ ప్రమాదం వల్ల ఆందోళనలో ఉన్నాయి. అంతేకాక బ్రిటన్ ఈ ఒప్పందాన్ని జర్మనీ చుట్టుముట్టే ఆలోచనలకు ఇంకో రూపంగా భావించింది.

ఆస్ట్రియాను జర్మనీలో విలీనం చేయాలని

హిట్లర్ ఆశకు 1934 జూలైలో ఎదురుదెబ్బ తగిలింది. హిట్లర్ చే ప్రోత్సహింపబడి ఆస్ట్రియా నాజీలు తిరుగుబాటు చేసి ఛాన్సలర్ (ఎన్‌జెల్‌బర్ట్ డోల్ఫస్) ను హత్యగావించారు. ఆయనకి ముస్సోలినీ మద్దతు ఉంది. అయితే ముస్సోలినీ ఇటలీ సైన్యాన్ని ఆస్ట్రియన్ సరిహద్దుల వద్ద మోహరించి, ~~హిట్లర్~~ జర్మనీకి బహిరంగముగా హెచ్చరిక జారీ చేయడంతో, తిరుగుబాటు అణగిపోయినది. హిట్లర్ ఈ పరిణామానికి ఆశ్చర్యపోయాడు. జర్మనీ ఈ విషయంలో ముందడుగు వేయటానికి తగిన బలం ఇంకా లేదని గ్రహించాడు. ఆస్ట్రియా నాజీల చర్యలకు తన బాధ్యత ఏమీ లేదని ప్రకటించాడు.

జర్మనీకి చెందిన సార్‌లాండ్ ఖనిజ సంపదకు నిలయం. దానిని 15 సంవత్సరాలపాటు ఫ్రాన్స్ స్వాధీనంలో ఉంచి ఆ తరువాత జనాభిప్రాయ సేకరణ ద్వారా

దాని భవిష్యత్తును నిర్ణయించాలని వెర్సైల్స్ సంధి (95)
నిబంధనల ఆదేశం. దీని ప్రకారం 1935 ఫిబ్రవరిలో
జరిగిన జనాభిప్రాయ సేకరణ ఫలితం జర్మనీకి
నాజీ ప్రచారానికి ఈ ఫలితంలో బాగా దోహదం చేసింది.
అనుకూలంగా వచ్చింది. తనుక మరుసటి నెలలో
సార్‌లాండ్ జర్మనీలో తిరిగి విలీనమైంది.

1935 మార్చిలో హిట్లర్ వెర్సైల్స్ సంధిని ఉల్లంఘించి, తన దేశంలో నిర్బంధ సైనిక శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టడమే కాక, వైమానిక, నావికా దళాల నిర్మాణాన్ని, మరియు ఆయుధాల తయారీని ప్రారంభించాడు. బ్రిటన్ తన వైమానిక దళ శక్తిని పెంచుకొన్నట్లు ప్రకటించడాన్ని, ఫ్రాన్స్ నిర్బంధ సైనిక శిక్షణను 12 నెలల నుంచి 18 నెలలకు పెంచడాన్ని తన చర్యకు సాకుగా చూపించాడు హిట్లర్. అంతేకాక శాంతి సమయంలో సైనిక బలం 6 లక్షల వరకు ~~ఉండేటట్లు~~ పెంచుతానని ప్రకటించి, జర్మనీ సైనిక జనరల్ స్టాఫ్‌ని కాక యావత్ప్రపంచాన్ని విస్మయ పరిచాడు. హిట్లర్ చర్యలకు ఆందోళన చెందిన ఫ్రాన్స్, ఇటలీలు, వాటి వత్తాసుపై బ్రిటన్, జర్మనీ గనుక పొరుగు దేశాలపై దురాక్రమణకు పూనుకుంటే, దానిని నిరోధించేందుకు 1935 ఏప్రిల్‌లో స్ట్రెసా వద్ద ఒక ఒప్పందం చేసుకున్నాయి. స్ట్రెసా కూటమిని విచ్ఛిన్నం చేసేందుకు హిట్లర్ జూన్‌లో బ్రిటన్‌తో ఒక నావికా ఒప్పందం చేసుకున్నాడు.

ఐతే ఆంగ్లో-జర్మన్ నావల్ అగ్రిమెంట్ (జూన్ 1935)
(అందుకు - దీని ద్వారా బ్రిటిష్ నౌకాబలంలో 35 శాతం
నౌకాబలాన్ని మాత్రమే తాను నిర్మించగలనని
బ్రిటన్‌కు హామీ ఇచ్చాడు* దీనితో బ్రిటన్ వర్సై
సంధికి, స్ట్రెసా ఒప్పందానికి తిలోదకాలు పలికింది.
ఈ పరిణామాలకు భయపడిన ఫ్రాన్స్, సోవియట్ రష్యాతో
ఐదు సంవత్సరాల మైత్రీ ఒప్పందం చేసుకుంది.
బ్రిటన్‌కిది ఇష్టం లేదు. ఇది అవకాశంగా తీసుకొని
హిట్లర్ వెర్సై సంధి నిస్సైనిక మండలంగా
ఉండాలని నిర్ణయించిన రైన్‌లాండ్ (రైన్ నదికి
ఇరుప్రక్కలా ఉండే ప్రాంతం) లోకి 1936 మార్చిలో
తన సైన్యాలను పంపి ఆ ప్రాంతంలో అనేక సైనిక
స్థావరాలను నెలకొల్పాడు. ఇది వర్సై సంధిని,
లొకార్నో పాక్ట్‌ను ఉల్లంఘించడమే. అంతేకాక,
ఆనాటికున్న తన దేశ పశ్చిమ సరిహద్దును
తానెన్నటికీ ఉల్లంఘించనని హామీ ఇస్తూ జర్మనీ
1925లో సంతకం చేసిన లొకార్నో ఒప్పందానికి
తాను కట్టుబడి ఉండనని బహిరంగంగా ప్రకటించాడు.
దీనికి ఆందోళన చెందిన ఫ్రాన్స్ తన వైఖరి స్పష్టం
చేయాలని బ్రిటన్‌పై ఒత్తిడి తీసుకువచ్చింది.
బ్రిటన్ సలహాపై తాను ఫ్రాన్స్‌తో నిరాక్రమణ సంధి
చేసుకొనేందుకు సిద్ధమని, సరిహద్దు వెంబడి రెండు
దేశాలూ నిస్సైనిక మండలాలను ఏర్పాటు చేయడం
మంచిదని ప్రతిపాదించాడు. అయితే ఒక ఒప్పందం

* జర్మనీ ఎలాగూ వర్సై సంధిని ఉల్లంఘించబోతున్నది, కనుక ఈ ఒప్పందం వల్ల దాని నౌకాదళ బలం పరిమితంగా ఉంటుందని బ్రిటన్ భావించింది. మిత్రదేశాలైన ఫ్రాన్స్, ఇటలీలను సంప్రదించకుండానే జర్మనీతో సంప్రదింపులు జరిపి ఒప్పందం చేసుకోవడం బ్రిటన్ స్వార్థపూరిత విధానం.

* ఇటలీ అబిసీనియా (ఇథియోపియా)పై చేసిన దాడిని బ్రిటన్, ఫ్రాన్స్‌లు ఖండించడంతో, మిత్రత్వం సన్నగిల్లింది.

ద్వారా దానిని బరాబరు చేయుటకు ముందుకు రాలేదు. సోవియట్ రష్యాపై దాడి చేయడానికి యీను జర్మన్ సైనిక శక్తిని, ఆర్థిక శక్తిని వృద్ధిచేస్తున్నానని హామీ ఇచ్చాడు. ~~[illegible]~~ అబిసీనియా అంశంపై ఇటలీపై ఆంక్షలు విధించబడడంతో (ప్రజాస్వామ్య దేశాలవల్ల) ముస్సోలినీ హిట్లర్ స్నేహం కోసం చేయవలసి వచ్చింది. 1936 జూలైలో జర్మనీ, ఆస్ట్రియాల మధ్య ఒప్పందం కుదిరింది. దీనికి ముస్సోలినీ అంగీకారం ఉంది. దీని ద్వారా నాజీలను ఆస్ట్రియాలో ప్రవేశించడం [illegible] బడినది. 1936 అక్టోబరులో హిట్లర్, ముస్సోలినీ పరస్పరం సహకరించుకోవడానికి ఒక అంగీకారానికి వచ్చారు. 1936 నవంబర్‌లో హిట్లర్ జపాన్‌తో కామిన్‌టర్న్ వ్యతిరేక ఒప్పందాన్ని కుదుర్చుకున్నాడు. ముస్సోలినీ 1937లో జర్మనీ, జపాన్‌లు ఏర్పరచిన కమ్యూనిస్టు వ్యతిరేక కూటమిలో చేరాడు. దీనికి అక్షరాజ్య కూటమి అని, ఈ మూడు దేశాల కూటమి అని పేరు వచ్చినది. రోమ్ - బెర్లిన్ - టోక్యో అక్షము ఏర్పడినది. ముస్సోలినీ ఆస్ట్రియా వ్యవహారంలో జోక్యం చేసుకోనని హిట్లర్‌కి హామీ ఇచ్చాడు. అదే సంవత్సరం (1937) ప్రారంభమైన స్పెయిన్ అంతర్యుద్ధంలో నియంత జనరల్ ఫ్రాంకోకు సహాయం చెయ్యడం ద్వారా హిట్లర్, ముస్సోలినీలు మరింత సన్నిహితులయ్యారు.

దురాక్రమణలు: ఇట్టి స్థితిలో హిట్లర్ దురాక్రమణలను చేపట్టాడు. అప్పటికే జర్మనీకి దాదాపు 8 లక్షల సైన్యం కాక ఆయుధ దళాలు కూడ ఏర్పడినాయి.

1938లో హిట్లర్ మధ్య యూరప్‌లో ఆస్ట్రియా లోని నాజీలు జర్మనీలో తమ దేశం (ఆస్ట్రియా) విలీనం కావాలని కోర్కెన్ని తీవ్ర ప్రదర్శనలు ప్రారంభించారు. ఆస్ట్రియా ప్రభుత్వం వారి డిమాండ్లకు తలవొగ్గాలని లేకపోతే సైనిక చర్య తీసుకోవలసి వస్తుందని హిట్లర్ ఆ దేశ ప్రభుత్వాన్ని హెచ్చరించాడు. ఆనాటి ఆస్ట్రియా ఛాన్సలర్ షూష్నిగ్ తన దేశ నాజీనాయకుడైన ఇంకార్ట్‌ను ఆయన అనుచరులను ~~విలీనం~~ మంత్రివర్గంలోకి తీసుకొని విలీనంపై మార్చి 13న జనాభిప్రాయ సేకరణ జరుగుతుందని ప్రకటించాడు. కాని ప్రజలు విలీనానికి అనుకూలంగా ఓటు వేస్తారని హిట్లర్‌కు నమ్మకం లేదు. కనుక 11 మార్చిన తన సైన్యాలను ఆస్ట్రియా ఆక్రమణకు పంపాడు. రక్షణ శాఖను నిర్వహిస్తున్న ఇంకార్ట్ ఆదేశాలపై ఆస్ట్రియా సైన్యాలు జర్మన్ సైన్యాలను ప్రతిఘటించలేదు. పరిస్థితి తన చెయ్యిదాటిపోయిందని గ్రహించిన షూష్నిగ్ తన పదవికి రాజీనామా ఇచ్చాడు. అతని స్థానంలో అధికారం చేపట్టిన ఇంకార్ట్ తన దేశం జర్మనీలో విలీనమైనదని ప్రకటించాడు. ~~ఈ~~ ఈ విధంగా జర్మనీ ఆస్ట్రియా ఆక్రమణ పూర్తయింది. నానాజాతి సమితి గాని, విదేశీ రాజ్యాలు గాని ఏమీ చేయలేక పోయినవి. దానితో హిట్లర్ విజృంభించాడు.

చెకొస్లోవేకియా ఆక్రమణ: ~~హిట్లర్~~ వెర్సై సంధి జర్మనీ నుంచి సుడెటెన్‌లాండ్‌ను, ఆస్ట్రియా నుంచి బొహేమియాను,

స్లోవేకియాలను మరియు ఆ దేశం గుండా పోలెండ్ 99
నుండి సంపాదించిన ప్రాంతాలను, హంగేరీ నుంచి
కొన్ని ప్రాంతాలను వేరుచేసి వాటిలో జెకొస్లోవేకియా-
-లను ఏర్పాటు చేసింది. ఆ తర్వాత ఆక్రమణ లేకుండా
(జర్మన్ భాష మాట్లాడే ప్రజలు అధికంగా ఉండే ప్రాంతం)
సుడెటెన లాండ్ ను జర్మనీకి లొంగి వదలివెయ్యాలని
హిట్లర జెకొస్లోవేకియా ప్రభుత్వంపై
ఒత్తిడి తేవడం ప్రారంభించాడు. ఆనాటి జెకొస్లోవేకియా
అధ్యక్షుడు బెనెస్ తిరస్కరించాడు. తన దేశానికి
సహాయం చెయ్యాలని ఆయన బ్రిటన్, ఫ్రాన్స్, [illegible]
సోవియట్ యూనియన్లను విజ్ఞప్తి చేశాడు.
1938 సెప్టెంబరు 29న బ్రిటిష్ ప్రధాన మంత్రి
ఛాంబర్లీన్, ఫ్రెంచి ప్రధాన మంత్రి దలదియారు
మ్యూనిచ్ నగరంలో హిట్లర ముస్సోలినీలతో సమావేశమై
యుద్ధాన్ని నివారించడానికి సంప్రదింపులు జరిపారు.
ఈ సమావేశం అక్టోబరు 10లోగా జెకొస్లోవేకియా
సుడెటెన్ లాండ్ నుంచి వైదొలగాలని నిర్ణయించింది.
జెకొస్లోవేకియా సుడెటెన్ లాండ్ నుంచి వైదొలగగానే
పోలెండ్, హంగేరీలు ఆ దేశంలో గల తమ
ప్రాంతాలను ఆక్రమించాయి. స్లోవేకియా, రుథేనియాలు
స్వాతంత్ర్యం ప్రకటించాయి. దేశం అరాచక స్థితిలో
పడింది. ఇది అవకాశంగా తీసుకొని హిట్లర్,
జెకొస్లోవేకియా అధ్యక్షుడైన హాచాను బెదిరించి
విలీనం పత్రంపై సంతకం చేయించాడు. ఆ వెంటనే

1939 మార్చి 15 న జర్మనీ సైన్యాలు జెకోస్లోవేకియాను ఆక్రమించాయి. ఈ పరిణామం ప్రపంచాన్ని దిగ్భ్రాంతిలో ముంచింది.

తరువాత హిట్లర్ తన దృష్టిని పోలెండ్ వైపు మళ్లించి, వెర్సైల్స్ సంధి జర్మనీ నుంచి వేరుచేసి పోలెండ్ అధీనంలో ఉంచిన డాన్జిగ్ రేవు పట్టణాన్ని తిరిగి తన దేశానికి స్వాధీనం చేయాలని పోలెండ్‌పై ఒత్తిడి తేసుకు రావడం ప్రారంభించాడు. 1939 మార్చి 31న పోలెండ్ స్వాతంత్ర్యానికి భంగం కలిగినట్లయితే తాము చక్కవంచునవేకుండా ఆ దేశానికి సహాయం చేస్తామని బ్రిటన్, ఫ్రాన్సులు ప్రకటించాయి. దీంతో ప్రాణం కుదుటపడిన పోలెండ్ హిట్లర్ బెదిరింపులకు లొంగలేదు. పరిస్థితి తనకు ప్రతికూలించిందని గ్రహించిన హిట్లర్, కమ్యూనిస్టు రష్యాను నాశనం చేయాలంటే పోలెండ్‌ను ఆక్రమించక తప్పదని ఇంగ్లండ్, ఫ్రాన్సులకు నచ్చచెప్ప ప్రయత్నించాడు. కాని ఫలితం లేక పోయింది. ఈ స్థితిలో సోవియట్ యూనియన్ ను కూడా కలుపుకుపోదాం అని ఫ్రాన్స్, ఇంగ్లండును ఒప్పించే ప్రయత్నం చేసింది. కాని సోవియట్ యూనియన్ ను ఏకాకి చేయాలనే బ్రిటీష్ వైఖరి కారణంగా అసంతృప్తి చెందిన సోవియట్ యూనియన్ పోలెండ్, రుమేనియాలు

రక్షించడంలో బ్రిటన్, ఫ్రాన్స్‌లతో చేతులు కలపడానికి నిరాకరించింది. తన శత్రు రాజ్యాల మధ్య తలెత్తిన ఈ విభేదాలను హిట్లర్ చక్కగా వినియోగించుకున్నాడు. బ్రిటన్, ఫ్రాన్స్‌లను నమ్మి యుద్ధ ప్రవేశం సాధ్యం కాదనే దృష్టితో పోలెండ్ సమస్యపై సోవియట్ రష్యాతో రహస్య చర్చలు ప్రారంభించాడు. తనపై జర్మనీ దాడిని నిరోధించటం ద్వారా బ్రిటిష్ సామ్రాజ్యాన్ని భగ్నం చేయడం ఏకైక లక్ష్యంగా గల సోవియట్ రష్యా ఈ చర్చలలో పాల్గొంది. ఫలితంగా 1939 ఆగష్టు 23న ఇరు పక్షాల మధ్య నిరాక్రమణ సంధి జరిగింది. ఈ సందర్భంలో ఆ రెండు రాజ్యాల మధ్య ఒక రహస్య ఒప్పందం కూడా జరిగింది. దీని ననుసరించి అవి పోలెండ్‌ను విభజించుకున్నాయి. అంతేకాక సోవియట్ యూనియన్ ఫిన్లాండ్, లాట్వియా, లిథువేనియా, ఎస్తోనియా, ఉక్రెయిన్‌లపై తన ప్రాబల్యాన్ని విస్తరింపజేసుకొనేందుకు హిట్లర్ తన ఆమోదం తెలిపాడు. ఇప్పుడు హిట్లర్ సెప్టెంబర్ 1న పోలెండ్‌పై దాడి ప్రారంభించాడు. అటు పక్క నుంచి తన వంతు పోలెండ్‌ను, ఫిన్లాండ్‌ను, లాట్వియా, లిథువేనియా, ఉక్రెయిన్లను ఆక్రమించడానికి సోవియట్ రష్యా తన సైన్యాలను కదిలించింది. జర్మనీ, సోవియట్ రష్యాల మధ్య యుద్ధం సంభవిస్తుందని

ఆశ చాంబర్లేన్‌లో ఇంకా చావలేదు. కాని రెండో తేదీ రాత్రి తమ ప్రభుత్వాలు నిర్దేశించిన రేఖ వద్ద జర్మన్, రష్యన్ సైన్యాలు పరస్పరం అభినందించుకోవటంతో చాంబర్లేన్ ఖంగుతిన్నాడు. మూడవనాడు ఉదయం బ్రిటన్, ఫ్రాన్సులు జర్మనీపై యుద్ధం ప్రకటించడంతో రెండో ప్రపంచ యుద్ధం ప్రారంభమైంది.

Gist

Intro → వర్సై సంధి బంధనాల నుంచి విముక్తి ...

1) కమ్యూనిజాన్ని ముద్దుబెట్టి బ్రిటన్, ఫ్రాన్సు లని మెప్పించడం
2) బ్రిటిష్ పెట్టుబడుల్ని ఆహ్వానించి లాభాల ఆశ చూపాడు
3) 1933లో అంతర్జాతీయ నిరాయుధ సదస్సు నించి నా.జా.స. నించి వైదొలగాడు.
4) ఇతర దేశాలకి బకాయిలు జర్మనీ చెల్లించబోదని
5) లిటిల్ ఎన్‌టెంట్ ని దెబ్బతీయడం
6) 1934 జూలై ఆస్ట్రియా విలీన యత్నం ముస్సోలినీ వల్ల విఫలమవడం
7) సార్‌లాండ్ విలీనం 1935 ఫిబ్రవరి
8) 1935 మార్చిలో నిర్బంధ సైనిక శిక్షణ — 1935 ఏప్రిల్ స్ట్రెసా pact ఫ్రా, ఇటలీ, బ్రి
9) ఆంగ్లో జర్మన్ నావల్ ఎగ్రిమెంట్ 1935 జూన్
10) రైన్‌లాండ్ ఆక్రమణ 1936 మార్చి
11) ఫ్రాన్స్ - జర్మనీ నిస్సైనిక మండలం ఆలోచన
12) అబిసీనియా పై ఇటలీ దాడి ని సమర్థించడం
13) 1936 జూలై జర్మనీ - ఆస్ట్రియా ల మధ్య ఒప్పందం
14) 1936 నవంబర్ జర్మనీ - జపాన్ కమినటర్న్ వ్యతిరేక ఒప్పందం
15) 1937 రోమ్ - బెర్లిన్ - టోక్యో అక్ష/మధ్య రాజ్య కూటమి
16) స్పెయిన్ ఫ్రాంకో కి సాయం - ఇరువురు మరింత దగ్గరవడం
17) ఆస్ట్రియా ఆక్రమణ 1938
18) చెకొస్లొవేకియా దురాక్రమణ
19) పోలండ్ పై దాడి యోచన 1939 Aug 23న జర్మనీ - రష్యా ఒప్పందం

Q: "[illegible] [illegible] (ఛాంబర్లెన్) [illegible] 200 words

జ: చూడు పేజి - 263 [illegible]

Q: What is meant by the term appeasement? How could such a policy be justified? What part did it play in international affairs, 1933-9?

జ: చూడుము నార్మన్ లోవ్ P-77. మా పే 75 W.H Notes Vol 5

Q: "The Spanish Civil War was in effect a dress rehearsal for a greater drama soon to be played on an ampler stage." comment Vol. 6

జ: చూడుము Modern Europe & world by L Mukherjee P - 376 - 377
Also see EHI 07 - 8 page-8.

Q: "To the Czechs the Munich Agreement was a tragedy. To Britain it brought time to rearm and a shock to the national honour and dignity which meant the real end of the policy of appeasement." comment Vol. 6

జ: చూడు ము ఎల్ ముఖర్జీ book p: 378.

19.11.03

నాజిజం స్వభావము - సిద్ధాంతాలు

జర్మనీలో నాజీ పార్టీ 1918లో డ్రెక్స్లెర్ అను ములవాడి చే స్థాపించబడినది. అయినప్పటికి దాని మూల సిద్ధాంతాలన్నీ హిట్లర్ రూపొందించాడు. హిట్లర్ 1919లో ఈ పార్టీలో చేరి రెండు సం॥లలో దానికి తిరుగులేని నాయకుడయ్యాడు. ఈ పార్టీ అధికార నామం "నేషనల్ సోషలిస్ట్ జర్మన్ వర్కర్స్ పార్టీ". కాని సామాన్యంగా "నాజీ పార్టీ"గా స్థిరపడింది. ఆనాడు దేశంలో సోషలిస్ట్ ఉద్యమాలు విజృంభింపబడు చుండెను. కనుక తన పార్టీ ధ్యేయం కూడ సోషలిజం సాధించడమేనని ప్రకటించాడు. కాని జాతీయ లక్ష్యం వదులుకోరాదని తీర్మానించాడు. అందువల్ల తన పార్టీకి జాతీయవాద సోషలిజం అను రెండు పదాలు కలిసివచ్చేటట్లు 'జాతీయ సోషలిస్ట్ పార్టీ' (జర్మన్ లో 'నాజీ') అని పేరు పెట్టాడు. జర్మనులు నార్డిక్ తెగకు చెందిన ఆర్యజాతి వారు. ఆర్యుల చిహ్నం స్వస్తిక్ కావున స్వస్తికను నాజీపార్టీ సంకేతంగా స్వీకరించాడు. ఈ విధంగా జర్మన్ జాతీయతకు ప్రతీకగా తన నాజీ పార్టీ రూపొందించాడు. సాధారణంగా ప్రతి సిద్ధాంతాలకు కొంత ప్రాముఖ్యత ఉంటుంది. రైట్ వింగ్ (మితవాద) ఉద్యమంగా మొదలై "నేషనల్ సోషలిజమ్" లోని సోషలిజమ్ అనగా సంపదను జాతీయం చేసి తిరిగి పంపిణీ చేయుట అని అర్థం కాదు. సోషలిజమ్ అను

పదము జర్మన్ శ్రామికుల మద్దతును ఆకర్షించుటకు
వైకొన బడినది. అయితే హిట్లర్ శ్రామికులకు
మేలు చేస్తానని వాగ్దానము చేసిన మాట నిజమే.
కాని 'సోషలిజమ్' నిజమైన అర్థములో ఇక్కడ
అన్వయించరాదు.

జర్మన్ నాజీయిజం ముఖ్యలక్షణాలు చాలా
ఇటలీ ఫాసిజాన్ని పోలి వున్నాయి. ఫాసిజానికి
జర్మన్ రూపమే నాజీయిజం అనవచ్చు.

నాజిజం స్వభావం (లేదా భావనలు) (లేదా సిద్ధాంతాలు)

(i) ఫాసిజం వలె నాజిజం ఆశయం కూడ
"సర్వాధిపత్య రాజ్యం" (totalitarian state).
రాజ్యము (దేశం) తన ప్రజల అన్ని రకముల్లైన
కార్యకలాపములపై (సర్వ ప్రజల జీవిత విధానంపై) నియంత్రణ కలిగి వుంటుంది.
రాజకీయమైన, ఆర్థిక పరమైన, సాంస్కృతిక పరమైన
మొదలైన అన్ని కార్యకలాపాలు రాజ్యం
అధీనంలో వుంటాయి.

(ii) ఇటలీలోని ఫాసిజమ్, రష్యాలోని కమ్యూనిజంవలె
నాజిజమ్ "ఏకవ్యక్తి పాలిత రాజ్యం" (authoritarian state) స్థాపించింది.
కేవలం నాజీ పార్టీ తప్ప అన్ని రాజకీయ పార్టీలు రద్దు
చేయబడినవి. ఈ విధంగా ఏక పార్టీ పాలన
అమలు చేయబడినది. దీనిలో వ్యక్తి రాజ్యము వల్ల
వ్యక్తి స్వాతంత్ర్యంతో వ్యక్తపరచడానికి గాని, వర్గ పోరాటాల
గాని తావులేదు. ప్రాదేశిక ప్రభుత్వాలు (రాష్ట్ర
ప్రభుత్వాలు, మునిసిపల్ పాలన వంటి స్థానిక స్వపరిపాలన)
రద్దు పరచబడి కేంద్ర ప్రభుత్వపాలనక్రింద ఉంచారు

వికృతం చేయబడింది.

3) <u>తీవ్ర జాతీయవాదం</u> (extreme nationalism):-

క్షీణదశను చూసిన జాతికి పునరుజ్జీవనం కల్పించి, గొప్పదనాన్ని, ప్రతిష్ఠను పునరుద్ధరించటం, తన జాతి (nation) ఇతర అన్ని జాతుల (nations) కంటే గొప్పది అనే భావన ప్రజలలో కలిగించటం నాజిజం లక్ష్యం. *

హిట్లర్ జర్మన్ జాతిని (అవమానపరచిన వెర్సై సంధిని (అంతం) చేసి, జర్మనీ సామ్రాజ్యాన్ని స్థాపించవలెనని, జర్మనీకి చెందిన కోల్పోయిన ప్రాంతాలు సంపాదించవలెనని ఉద్దేశ్యం) నాజీ జర్మన్ సామ్రాజ్యాన్ని (Third Reich) (పవిత్ర రోమన్ సామ్రాజ్యం మొదటిది, బిస్మార్క్ నిర్మించిన సామ్రాజ్యం రెండవది) నిర్మిస్తానని, అది వెయ్యేళ్ళు పాటు వర్ధిల్లగలదని చెప్పి ప్రజలను ఉత్తేజపరిచాడు * హిట్లర్ రెచ్చగొట్టిన జాతీయవాదం (nationalism) స్వభావం ఎంతో తీవ్రమైనదంటే సైనికవాదానికి, యుద్ధోన్మాదానికి తోడా దారితీసింది. హిట్లర్ పాలన నాటి జర్మనీలోనే కాక, ముస్సోలినీ నాటి ఇటలీలోను, 1922-45ల మధ్య జపాన్‌లోను కూడా సైనికవాదం, యుద్ధోన్మాదం కలగలిసిపోవటాన్ని మనం చూస్తాం.

4. <u>వ్యక్తిస్వాతంత్ర్య వ్యతిరేకవాదం</u>: ఇటలీలోని ఫాసిస్టుల వలె, జర్మనీలోని నాజీలు కూడా వ్యక్తిస్వాతంత్ర్య వ్యతిరేకవాదులు. దేశం కోసం రాజ్యం కోసం వ్యక్తి ఉన్నాడే తప్ప వ్యక్తి కోసం దేశం (రాజ్యం) లేదని భావిస్తారు. వ్యక్తి ప్రయోజనాల కన్నా, రాజ్య ప్రయోజనాలు

* ఆర్యులు (జర్మనులు) ఎంతో గొప్ప జాతి అని, శుద్ధ ఆర్య జాతి అని నాజీల విశ్వాసం.

అత్యుత్తమమైనవి. రాజ్య ప్రయోజనాలకు వ్యక్తులు తమ సర్వస్వాన్ని త్యాగం చేయవలసినదే. ప్రజలకు హక్కులంటూ ఉండవని, సర్వహక్కులుగల రాజ్యంలో వారు అంతర్భాగమని, రాజ్యానికి "ఫ్యూహరర్" (సర్వాధిపతి) ప్రతిబింబం కావట్టి ప్రజలందరూ ఫ్యూహరరుకు విధేయులై ఉండాలని నాజీలు ప్రచారం చేసేవారు. హేతువాద దృక్పథం ప్రబలితే ప్రజలు చైతన్యవంతులై ఫ్యూహరర్ చర్యల సార్థకతను ప్రశ్నిస్తారనే భయంతో వారు ఆ దృక్పథాన్ని నిరసించారు. అంధవిశ్వాసాలను ప్రోత్సహించేవారు.

~~జాత్యహంకార ఆధిక్యత (racial superiority)~~ :

* విశాల సామ్రాజ్యాన్ని స్థాపించాలంటే యుద్ధం చేసి విరోధులను జయించాలి. కనుక యుద్ధోన్మాదాన్ని ప్రచారం చేసేవారు. యుద్ధంలో గెలవాలంటే రాజ్యం సైనికపరంగా అభివృద్ధి చెంది బలిష్ఠంగా రూపొందబడాలి. ఈ కారణంచేత దేశాన్ని మిలిటరీపరంగా పటిష్ఠం చేయడానికి ప్రయత్నాలు. 1938 నాటికి జర్మనీలో సైన్యం 800 000 లకు పెంచబడింది. నౌకదళం, వైమానిక దళం కూడ అభివృద్ధి పరచబడ్డాయి. 1938 నాటికి జర్మనీలో 21 భారీ నౌకలు (యుద్ధనౌకలు, క్రూయిజర్స్, డిస్ట్రాయర్స్), 47 U బోట్లు నిర్మించబడ్డాయి. ~~దాదా~~ 5000 విమానాలు కూడ నిర్మించబడి వైమానికదళం బలపడింది. నాజీ జర్మనీ ఈ తీవ్ర జాతీయవాద భావాలతో రెండో ప్రపంచ యుద్ధానికి దారితీసింది.

(5) జాత్యహంకార ధోరణి: (Racial superiority) ప్రపంచంలో మిగిలిన జాతుల కన్నా ఆర్యజాతులు గొప్పవని, వాటిలో నార్డిక్, ట్యుటానిక్ జాతులు మరింత గొప్పవని, వాటిలో జర్మన్ జాతి (German race) అత్యంత గొప్పదని హిట్లర్ ప్రచారం చేసేవాడు. ఇతర మానవ జాతులు స్లావ్‌లు, లాటిన్‌లు జర్మన్ల కంటే తక్కువ జాతి వారని, యూదులు, నీగ్రోలు అధమ జాతి వారని, వారు లేని జర్మన్ జాతిని తయారుచేయం చేస్తానని చెప్పేవాడు. ఉన్నత జాతులకు అధమ జాతులను పాలించే హక్కు సహజంగా ఉంది కావట్టి, జర్మన జాతికి ప్రపంచాన్ని జయించి పాలించే హక్కు ఉందని, దానిని తాను సఫలీకృతం చేస్తానని ప్రజలలో జాత్యహంకారాన్ని రెచ్చగొట్టేవాడు,

(short ans) యూదుల పట్ల ద్వేషము: యూదుల పట్ల ద్వేషము నాజీ భావజాలంలోని మరొక ప్రధానమైన అంశం. సెమిటిక్ జాతికి చెందిన యూదుల కార్యకలాపాలే జర్మనీ వారి సమస్యలన్నింటికీ మూలమని నాజీలు విశ్వసించారు. జర్మనీపై యూదులు ఆర్థికంగా ఆధిపత్యం సాగించారు. అది జర్మనీ ఆర్థిక సమస్యలకు కారణమని నాజీల భావన. యూదులలో చాలామంది వడ్డీవ్యాపారులు, బ్యాంకర్లు, వర్తక వాణిజ్యవేత్తలు, పరిశ్రమల యజమానులు ఉన్నారు. మొదటి ప్రపంచ యుద్ధానంతరం పాలస్తీనాలో యూదుల స్థానం కల్పిస్తానని బ్రిటన్ ప్రభుత్వం చేసిన వాగ్దానంలో ఆసక్తులైన యూదులు జర్మనీకి

జాత్యహంకారం. మన తెలుగు అకాడమీ book A-532.

(5) [illegible] book A-531 లో ఉన్న [illegible]

ప్రోత్సహించి దాని పెంపుకి కారణభూతులవ్వాలని నాజీల భావన. ఈ విధంగా జర్మనీ యూదుల అధికారపూర్వకమైన ఆధిపత్యానికి వ్యతిరేకంగా వెళ్ళుతున్న ఆసంస్కృతి, జాతి రంగ ప్రముఖమవుతుంది. ~~ఈ నాజీల~~ ~~[illegible]~~ విశ్వ సంపద. జర్మనీ పత్రికలని యూదుల చేతుల్లో ~~నిమిడతనికి~~ [illegible] అని జర్మనీ ద్వారా అధికారవాదుల్లా ఉపయోగంగా ఉండని [illegible] 1935 నవంబరులో చేసిన చట్టాల ద్వారా యూదులకు జర్మనీ పౌరసత్వం రద్దు చేయబడింది. యూదులు "సబ్జెక్ట్ స్టేటస్" (subject status) కి పరిమితం ~~[illegible]~~ చేయబడ్డారు. వివాహ సంబంధాలు, వివాహేతర సంబంధాలు యూదులు - జర్మన్ల మధ్య నిషేధింపబడ్డాయి. జర్మనుల (ఆర్యుల) పవిత్రతను సంరక్షించుకోవాలనే మాటల్లో కూడ నాజీల భావనలో ఒక భాగం. 1935 తరువాత రెండు సంవత్సరాల కాలంలో చేసిన ఈ చట్టాలవల్ల ఈ యూదులు పూర్తిగా భ్రష్టత్వం పొందారు] బెర్లిన్ ఒలింపిక్స్ జరిగిన సంవత్సరంలో ~~[illegible]~~ సగం మంది యూదులు నిరుద్యోగులుగా ఉన్నారు. వారు సాంఘిక బహిష్కరణకు గురిచేయబడ్డారు; వారిని చాలా హీనంగా చూస్తూ [illegible] శారీరక బాధలు, హింసలు పెట్టబడేవి. నాజీల బాధలు భరించలేక 1933-38 మధ్య జర్మనీలోని యూదుల సంఖ్య ఆరు లక్షలలో సగం మంది యూదులు జర్మనీ నుండి వెడలిపోయారు. జాత్యహంకార సిద్ధాంతం ఆధారంగా నాజీలు అధికారంలోకి రాకముందు, వచ్చిన తరువాత కూడా యూదులను వేధించారు. తన దేశంలోను, తాను జయించిన దేశాలలోని లక్షలాది యూదులను సామూహిక నిర్బంధ శిబిరాలకు పంపి విషవాయువు గదుల ద్వారా విషవాయువులను ప్రయోగించటం ద్వారా. వారిని

హతమార్చివేశారు. నాజీలు 60 లక్షల మంది యూదులను ఈ మారణ హోమంలో సామూహికంగా చంపారు. యూదులను, కమ్యూనిస్టులను, సోషల్ డెమోక్రాట్లను తనను వ్యతిరేకించిన క్రైస్తవ మతాధికారులను వేటాడటం కోసం హిట్లర్ (హిమ్లర్)కి చెందిన పోలీస్ బలగాలను, "గెస్టపో" అనే రహస్య పోలీసు దళాలనే కాక తన పార్టీకి చెందిన స్టార్మ్ ట్రూపర్స్ (storm troopers) లేదా "బ్రౌన్ షర్ట్స్" అనే సాయుధ దళాలను కూడా రంగంలోకి దింపేవారు. ఈ విధంగా యూదులను (అంత మొందించడం) అనేది నాజీల భావజాలం యొక్క జీవశాస్త్ర సంబంధమైన మానసిక వైకల్యం (biologistic insanity) నుంచి ఉద్భవించింది అన్నట్లుగా బ్రేచర్ (Bracher) అను చరిత్రకారుడు పేర్కొన్నాడు. ఈ కారణంగా ఈ మారణహోమం విషయాల [illegible] వర్ణనలు, గతంలో జరిగిన యుద్ధాలలో జరిగిన జన నష్టాలను అన్నింటినీ: సెమెటిక్ జాతుల వ్యతిరేక ఉద్యమం హిట్లర్ నాజీల ప్రత్యేకమైనది. జర్మనీ ప్రజలు [illegible]

Q: "Metaphysically as well as materially, the roots of the German heaven were deeply embedded in the Jewish hell" Grunberger GRUNBERGER

(may be given for 200 words question)

Q. "The extermination of Jews grew out of the biologistic insanity of Nazi ideology" comment

(200 words question)

(7) స్త్రీలు - నాజీజం : స్త్రీలు, కుటుంబము పట్ల నాజీల వైఖరి అతి మితవాద పితృస్వామిక వ్యవస్థ పరంగాను, జాతి జీవ సంబంధమైనది గాను ఉండేది. ఆది రాజులలో జారీ చేయబడిన పార్టీ ఆర్డినెన్సులలో పార్టీ వ్యవస్థలో ముఖ్యమైన స్థానాలలో మహిళలు ఉండరాదని పేర్కొన్నారు. మహిళల సాంప్రదాయ పాత్రను "పిల్లలు, చర్చి, వంటగది" (kids. church, kitchen) అను నాజీల నినాదము వివరపరుస్తుంది. మహిళలను ఎక్కువగా గృహిణులుగా మార్చినారు. 1933లో జర్మనీలో ఉద్యోగాలలో ఉన్న శ్రామికులలో 37% మహిళలే. మగవారి వేతనంలో 66% మాత్రమే మహిళలకు (మగవారితో సమానమైన నిపుణత కలిగివున్నను) ఇచ్చేవారు. 1933లో విశ్వవిద్యాలయాలలో ఉన్న విద్యార్థులలో 20% స్త్రీలు ఉండేవారు. మొత్తం విద్యార్థులలో 10% కంటె మించి స్త్రీలు ఉండరాదని నిబంధన నాజీ ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. "స్త్రీల స్థానం వంటగదే.. పిల్లలను ఉత్పత్తి చేయటమే వారి ప్రధాన కర్తవ్యం." అంటాడు హిట్లర్. "స్త్రీ జాతి విముక్తి ప్రభుత్వానికి ప్రమాదకారి" అంటాడు గోబెల్స్. జాతిపరంగా పరిశుద్ధమైన పిల్లల పుట్టుక పట్ల మోహమైన వైఖరిని నాజీలు కలిగివుండేవారు. ఎక్కువమంది పిల్లలను కన్న మహిళలకు విశేషకరమైన ఆర్థిక, భావజాల ప్రోత్సాహకాలను

ఈ ప్రశ్నావళులు. వివాహానికి ముందు ఆరోగ్య పత్రం నుండి తల్లిదండ్రులకు పిల్లల పైన సమ్మతి పత్రం వరకు ఉండేవి. నేరస్థులు, పిచ్చివాళ్ళు, వికలాంగులు వంటి వారి కుటుంబాలకు "మానవ జాతి ఆరోగ్య జర్మన్ మాదర్" [illegible] [illegible], [illegible], [illegible] ([illegible]) మొదలైన [illegible].

దీనికి అనుగుణంగా మానసికంగా ఎదగని వాళ్ళ రోగి వారికి, అంగవైకల్యం కలవారికి, గుడ్డి, చెవిటి వాళ్ళకు నిర్బంధంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసేవారు. ఆ విధంగా సుమారు 4 లక్షల మందికి (గర్భస్రావాలను) విచ్ఛిత్తి చేసేవారు.

కుటుంబ వ్యవస్థను ఉద్ధరించటం కోసం ఎన్నో పెన్షన్ల పథకాలు చేపట్టడం జరిగితే, జననాలకి [illegible] [illegible] వారి సంఖ్య పెరగడం జరిగింది. ఆ విధంగా [illegible] పతనం చెందటం కూడా జరిగింది. ఆ [illegible] [illegible] [illegible] [illegible] పెరిగింది. ఆ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] పిల్లల [illegible] ([illegible]) కోసం [illegible] (Himmler) [illegible] కోసం [illegible] [illegible] విధానం ద్వారా [illegible] [illegible] SS [illegible] [illegible] జాతి పరంగా (racially) [illegible] [illegible] [illegible] [illegible].

(8) హింసారాధన : నాజీలు హింసను ఆరాధించారు. నిజమైన నాజీ రక్తంతో ఆలోచిస్తాడంటాడు గోరింగ్. ఆయన దృష్టిలో నాజీ రక్తం చెప్పే అంతర్యమే కాని, ఆలోచించేది మానవుడు కాదు. ఈ విషయంలో వారు సమకాలీన తత్వవేత్త ఆస్వాల్డ్ స్పెంగ్లర్ అభిప్రాయాలను ఆచరణలో పెట్టారు. "మానవుడు ధైర్యసాహసాలు, క్రూరత్వం, కుటిలత్వం గల వేట జంతువు"..... "నిరంతరం సంచరిస్తూ వేటాడి జీవించే జంతువులలో అత్యున్నతుడు"... ...."అంటే, మరే జంతువును తనతో సమానుడుగా చూడని సింహంలా ఒంటరిగా కాని లేదా జంతువులతో సమానంగా మందలో తిరిగే గొర్రెలా బతకకూడదు." ... "ఆదర్శం పరిపాలించే లక్షణం" ఇవీ స్పెంగ్లర్ మాటలు. ఆయన హింసను, అహంకారాన్ని, అసహనాన్ని ద్వేషాన్ని, అమానవత్వాన్ని కీర్తించాడు. అవే నాజీలకు ఆదర్శమయ్యాయి.

(9) 24-11-03 ప్రజాస్వామ్య వ్యతిరేకత : నాజీలు ప్రజాస్వామ్యానికి బద్ధ శత్రువులు. అధికారం మొదటి వారాల్లో హిట్లర్ తన ప్రత్యర్థులను అణచివేస్తూ నియంతృత్వంగా మార్చడానికి శక్తి కేంద్రీకరించాడు. ఎనేబులింగ్ యాక్ట్ (enabling Act) ద్వారా ప్రభుత్వానికి నియంతృత్వ అధికారాలు సంక్రమించాయి. దీని ప్రకారం 1వ తేదీన రీచ్‌స్టాగ్ తన అధికారాలను నాలుగేళ్ల పాటు హిట్లర్ ప్రభుత్వానికి కట్టబెట్టింది. అధికారంగా ప్రజాస్వామ్యయుతమైన జర్మన్ రిపబ్లిక్ మారినా, నాజీ నియంతృత్వంలో సాగింది

జర్మన్ సామ్రాజ్యం ప్రవర్తించింది.

ఒక్క నాజీ పార్టీ తప్ప 1933 జూలై నాటికి ప్రత్యర్థి రాజకీయ పార్టీలు రద్దు చేయబడినాయి. ఏక పార్టీ పాలన ప్రవర్తించింది. నాజీ పార్టీలో కూడ నిష్ఠుర ప్రత్యర్థి నాయకులను హింసా మార్గాల ననుసరించి అంతమొందించారు.

అంతేగాక రాష్ట్ర ప్రభుత్వాలను, స్థానిక ప్రభుత్వాలను, స్థానిక సంస్థలను గల అధికారాలను అధికారం కేంద్రీకరణ రద్దుచేసి, జర్మనీకి కేంద్ర పాలనా వ్యవస్థను ఏర్పరచారు (1933 ఏప్రిల్). 1934 ఆగస్టులో ప్రెసిడెంట్ హిండెన్‌బర్గ్ మరణించాక, ఛాన్సలర్ పదవితో పాటు ప్రెసిడెంట్ పదవిని కూడ చేపట్టి హిట్లర్ నాయకుడిగా (Der Fuhrer) తనకు తానే ప్రకటించుకున్నాడు.

~~[crossed out]~~: నాజిజం ప్రజాస్వామ్య స్వాతంత్ర్యాలని హరించి వేసింది. జర్మనీలో నాజీల పాలనలో ప్రజాస్వామిక హక్కులు హరించబడ్డాయి. వ్యక్తి స్వేచ్ఛ, పత్రికా స్వాతంత్ర్యం రద్దు చేయబడినాయి. ప్రసార సాధనాలైన రేడియో, సినిమాలు, వార్తా పత్రికలు నాజీ పార్టీ ప్రచార సాధనాలుగా మార్చబడినవి.

10 కమ్యూనిస్టుల పట్ల వ్యతిరేకత: జర్మనీ, కమ్యూనిజమ్ కుండ ప్రపంచానికి పోకుండ నివారించాలనే నాజీపార్టీ జనించినది. కనుక నాజిజమ్ కమ్యూనిజానికి బద్ధ వ్యతిరేకం. ఈ కారణంగానే (పారిశ్రామికులు) నాజీపార్టీకి జర్మనీలో [illegible] వర్గాల మద్దతు లభించింది. అధికారంలో

1921 ~~[crossed out]~~

స్టార్ పత్రిక నాజీలు కమ్యూనిస్టులను తీవ్రంగా విమర్శించారు.

1933 ఫిబ్రవరిలో జరిగిన రీచ్ స్టాగ్ (పార్లమెంటు) అగ్నిప్రమాదానికి కమ్యూనిస్టులను బాధ్యులుగా చేసి కమ్యూనిస్టు పార్టీని నిషేధించారు హిట్లర్. కమ్యూనిస్టులను కాన్సంట్రేషన్ క్యాంపులలో ఉరితీయించారు. పెక్కుమంది దేశం నుండి పారిపోయినారు.

1936-37లో కామినటరన్ వ్యతిరేక ఒప్పందాన్ని ఇటలీ, జపాన్‌లతో కుదుర్చుకున్నారు.

నాజీల కమ్యూనిస్టువ్యతిరేకత వల్లనే కార్మిక సంఘాల అణచివేతకు దారితీసింది. దేశంలో కార్మిక సంఘాలన్నీ రద్దుచేసి <u>నాజీపార్టీ ఆధ్వర్యంలో ఒకే కార్మిక సంఘాన్ని</u> నెలకొల్పారు.

Q: నాజీల ప్రచార విధానం, పారిశ్రామిక విధానం, కార్మిక విధానం, స్త్రీల విధానం, సామాజిక విధానం, మత విధానం.

జ: చూడుము p-533 కృష్ణారెడ్డి book.

Imp: <u>నాజీయిజం - ఫాసిజమ్ మధ్య పోలికలు, భేదాలు:</u>

జ: చూడుము పేజి-283 నార్ల book మరియు కృష్ణారెడ్డి పుస్తకం p-536.

1) హేతువాద వ్యతిరేకత
2) అధికార వ్యతిరేకత
3) తీవ్ర జాతీయవాదం
4) వ్యక్తి స్వామ్యం
5) యూదుల పై ద్వేషం
6) ప్రభుత్వాధిపత్యం
7) హింసారాధన
8) ప్ర. స్వా. వ్యతిరేకం
9) కమ్యూనిజం పై వ్యతిరేకం

మొదటి ప్రపంచయుద్ధ కారణాలు

24.11

1. రహస్య కూటముల ఏర్పాటు
2. సైనిక వాదం - ఆయుధ పోటీ
3. జాతీయోన్మాదం
4. శత్రు ద్వేషం
5. పత్రికలు, మేధావుల పాత్ర
6. సైనికాధికారులు, ఆయుధ వ్యాపారుల పాత్ర
7. వలసల కై వివాదం
8. రెండవ విలియం దురహంకార ధోరణి
9. అంతర్జాతీయ సంస్థ లేకపోవడం
10. బాల్కన్ సమస్య
    - → బాల్కన్ జాతుల మధ్య వివాదం
    - → రష్యా స్లావ్ ఉద్యమం
    - → తూర్పువైపు కదలిక సిద్ధాంతం.
11. 1904 – 1914 ల మధ్య వివాదాలు
    - మొరాకో సంక్షోభం
    -
    - బాల్కన్ యుద్ధాలు
12. తక్షణ కారణం

24.11.03

మొదటి ప్రపంచ యుద్ధము

Q: మొదటి ప్రపంచ యుద్ధమునకు కారణములు:

A: మొదటి ప్రపంచయుద్ధం ఒక్కసారిగా హఠాత్తుగా సంభవించినది కాదు. కొన్ని సంవత్సరములుగా వివిధ రాజ్యాలమధ్య వివిధసమస్యలవలన ఏర్పడ్డ విరోధాలు దినదినాభివృద్ధి చెంది చివరకు 1914లో ఒక యుద్ధంగా పరిణమించినది. ఈ యుద్ధమునకు ముఖ్య కారణములు:

1) రాజ్యాల మధ్య సంబంధాలు - విరుద్ధ కూటములు:

1870-71 యుద్ధంలో ఫ్రాన్స్ ఓడిపోయిన తర్వాత, ఆ దేశం (అల్సేస్-లోరేన్ ప్రాంతాలను జర్మనీకి కోల్పోయింది కనుక) జర్మనీ పై ప్రతీకారం ~~తీర్చుకొనే అవకాశం కొరకు ఎదురుచూస్తున్నది, బిస్మార్క్~~ చేస్తుందేమోనని బిస్మార్క్ భయపడ్డాడు. తాను జర్మనీకి ఛాన్సలర్‌గా ఉన్న 20 సంవత్సరాలు ఫ్రాన్సును యూరోపియన్ రాజకీయ, దౌత్య రంగాలలో ఏకాకిని చేయడమే తన ప్రధాన ధ్యేయంగా బిస్మార్క్ పెట్టుకొన్నాడు. దీనికోసం అనేక మైత్రి సంధులను ఏర్పరచాడు. 1879లో ఆస్ట్రియా-హంగేరీ జర్మనీ మైత్రి సంధిని కుదుర్చుకొంది. దీనిని ద్వయ మైత్రి (Dual alliance) అంటారు. ఇందులో ఉత్తర ఆఫ్రికాలోని ట్యునీస్ కొరకు ఇటలీ, ఫ్రాన్స్ ~~[illegible]~~లకు తగాదా వచ్చినది. ట్యునీస్‌ను ఫ్రాన్స్ ఆక్రమించినది. అందుకు కోపించిన ఇటలీ, జర్మనీ, ఆస్ట్రియాలతో

చేరటంలో బిస్మార్క్ అనేక విధాలుగా
~~కృషి చేశాడు~~ త్రైపాక్షిక సంధి
(Triple alliance) అనే ఒప్పందం చేశాడు.
బిస్మార్క్ అధికారంలో ఉన్నంతవరకు ఫ్రాన్స్, రష్యాలు
దగ్గరకు రాకుండా చేయగలిగినంతవరకూ చేశాడు.
కాని 1890లో బిస్మార్క్ అధికార విరమణ
చేసిన తర్వాత, రెండో విలియమ్ రష్యాపట్ల
నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించినందువల్ల, రష్యా, ఫ్రాన్స్‌లు
1894లో మిత్ర సంధిని కుదుర్చుకున్నాయి. 19వ
శతాబ్దంలో ఇంగ్లండ్ అంతర్జాతీయ రాజకీయాలకు
దూరంగా ఉంటూ వచ్చింది. ప్రపంచంలో లోకల్
ఏకాకి వైఖరిని మానుకొని ఇంగ్లండుకు
వచ్చింది. అందువల్ల జర్మనీకి దగ్గర కావాలని
ఇంగ్లండ్ ప్రయత్నించింది, కాని ఆ ప్రయత్నం
విఫలమైంది. 1902లో ఇంగ్లండ్, జపాన్‌లు
మైత్రీ సంధి కుదుర్చుకుంది. 1904లో ఇంగ్లండ్
ఫ్రాన్స్‌ల మధ్య సామరస్యం ఏర్పడింది. 1907లో
ఆంగ్లో-రష్యన్ కన్వెన్షన్‌పై సంతకాలు జరిగి
ఫలితంగా ఇంగ్లండ్, ఫ్రాన్స్, రష్యాల సామరస్యం
(Triple Entente) ఏర్పడింది. దీనిని జర్మనీ
తనపైన చక్రబంధంగా భావించింది. ఈ విధంగా
యూరప్ రెండు శిబిరాలుగా చీలి
పోయింది. ఈ శిబిరాలలో జర్మనీ,

1914 నాటికి ప్రపంచ సైనికులు ... 22.39 లక్షలు ... 12.39 లక్షలు ... 10.70 లక్షలు ... 33.58 లక్షలు ...

* ఆ రెండు కూటముల మధ్య ...

ఆస్ట్రియా - హంగరీ, టర్కీ, ఇటలీ సభ్యులు. మరో కూటమిలో ఇంగ్లాండ్, ఫ్రాన్స్, రష్యా, జపాన్ సభ్య దేశాలు. ఈ రెండు కూటాల మధ్య పరస్పర ద్వేషానికి కారణంగా కలుషభావం ఏర్పడింది. ఇది మొదటి ప్రపంచ యుద్ధానికి ప్రధాన కారణమని స్థూలంగా చెప్పవచ్చు. (119)

2. సైనిక వాదం: 1914 నాటికి యూరప్‌లో సైనిక వాదం బాగా వ్యాపించింది. ఐరోపా రాజ్యాలు ఒకరినొకరు పరస్పరం అనుమానించుకొంటూ భయాందోళనలలో సాయుధశాంతి అను పేరుతో విపరీతంగా సైనిక సంపత్తులను పెంచుకొంటూ నవీన ఆయుధాలు సేకరించుకున్నాయి.* ఏ విధంగా ఒకరికొకరు పోటీపడి సైన్యాన్ని పెంచుకొన్నారు.† విపరీతంగా పెరిగిన సైన్యాలను చూసుకొని ఎవరికి వారే తమ బలాన్ని నిరూపించుకోవాలని అత్యుత్సాహంతో ఒకరిపై ఒకరు యుద్ధానికి కాలుదువ్వారు.

ఈ సందర్భంలో ఇంగ్లాండ్, జర్మనీల మధ్య ఏర్పడ్డ నౌకాదళ విస్తరణకు సంబంధించిన పోటీ పేర్కొనదగినది. బ్రిటన్ తన నౌకా ప్రాబల్యం ఆనాడు ప్రపంచదేశాలకు తెలుసు. 20వ శతాబ్దం ~~ప్రారంభ~~ తొలి సంవత్సరాలలో నౌకాబలం పెంచుకొనే పనిలో కొంత జర్మనీ డ్రెడ్‌నాట్స్ (Dreadnaughts) అనే కొత్త యుద్ధ నౌకల నిర్మాణం ప్రారంభించింది. ఇలా అయితే 5 సంవత్సరాలలో నౌకాబలంలో జర్మనీ తనను మించిపోగలదని ఇంగ్లాండ్ భయపడింది. జర్మనీ నిర్మించే ప్రతి యుద్ధనౌకకు, ఇంగ్లాండ్ రెండు యుద్ధనౌకలు నిర్మించటం ద్వారా తన ఆధిపత్యం (నౌకాబలంలో) కొనసాగించాలని ఇంగ్లాండ్ భావించింది. ఆయుధం ఒక దశ వరకే మానవత్వాన్ని →

* త్రిరాజ్య సంధికి నాయకత్వం వహించిన జర్మనీ మంచి సైనిక సామాగ్రి, వ్యవస్థ, త్వర త్వరగా సైన్యాలను తరలించడానికి రైల్వేలలో కూడా ఇతర రాజ్యాల కన్నా సమర్థవంతంగా ఏర్పాటు చేసుకొంది. † త్రైరాజ్య కూటమి సామర్థ్యం వలన సైనిక సంపత్తి బలాన్ని, సముద్ర మార్గాలను, యుద్ధానికి అవసరమైన ఇతర వనరులను సమకూర్చుకున్నారు.

3. జాతీయోన్మాదం: నెపోలియన్ యుద్ధాల వల్ల యూరప్‌లో విపరీతంగా జాతీయభావం పెరిగిపోయింది. అది అతి త్వరలో మితిమీరిన జాతీయోన్మాదంగా మారింది. జాత్యహంకారం వల్ల వివేకం, సౌభ్రాతృత్వాలు యూరప్‌లో నశించిపోయాయి. మిగిలిన తమ దేశాలన్నీ తామే మిన్న అని, అనాగరికులైన ఇతర దేశాలవారిని నాగరికులుగా చేయడానికే భగవంతుడు తమను సృష్టించాడని చాలా దేశాలవారు భావించడం మొదలు పెట్టారు. శ్వేతజాతీయుల విసన జాతీయ దురహంకారం యూరోపియన్ రాష్ట్రాలవారి మధ్య వైషమ్యాలను తెచ్చిపెట్టింది. ఇట్లు జర్మనీ, ఫ్రాన్స్‌ల మధ్య, ఆస్ట్రియా, సెర్బియాల మధ్య, బాల్కన్ ప్రజలందు ఉద్రిక్తత రగులుకొనెను.

4. సామ్రాజ్య తత్వము - వలస వాదము - ఆర్థిక వాదాలు: మితిమీరిన జాతీయ భావము సామ్రాజ్యతత్వమునకు దారితీసెను. 19వ శతాబ్దములో ఐరోపాలో సంభవించిన పారిశ్రామిక విప్లవ ఫలితంగా ప్రతిదేశము ముడిపదార్థముల కొరకు, తాము ఉత్పత్తి చేసిన వస్తువుల మార్కెట్ కొరకు సువిశాల సామ్రాజ్యములను, నూతన వలస రాజ్యములను స్థాపింప నెంచెను. ఈ కారణముగా ఐరోపా రాజ్యముల మధ్య వలసల కొరకు తీవ్ర పోటీ ఏర్పడి ఉద్రిక్తతలకు దారితీసెను. నాటికే బ్రిటన్, ఫ్రాన్స్‌లకు చాలావరకు వలస రాజ్యములు ఉన్నవి. కానీ 19వ శతాబ్దములో పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన జర్మనీ, ఇటలీలు

వలసల స్థాపనలో బ్రిటన్, ఫ్రాన్సులతో పోటీపడటంతో వానిమధ్య సంఘర్షణలు ప్రారంభమైనవి. 1871 లో జర్మనీ వశపరచుకొన్న అల్సాస్-లోరేన్ తిరిగి సంపాదించుకొనుటకు ఫ్రెంచివారు ఎదురు చూశారు. అదే విధంగా ఆస్ట్రియా-హంగేరీ ఆక్రమణ క్రిందవున్న ట్రీస్టు, ట్రెంటినోలను తిరిగి సంపాదించుకోవటానికి ఇటలీ ఎదురు చూసింది. ఏడ్రియాటిక్ సముద్రం మీద ఎవరికి నియంత్రణ ఉండాలనే విషయం మీద కూడా ఇటలీ, ఆస్ట్రియా దేశాల మధ్య విభేదాలు తలెత్తాయి.

5. <u>పత్రికలు, మేధావుల పాత్ర</u>: జాతీయవాదం, యుద్ధ జ్వరం పెంపొందడానికి పత్రికలు కూడ తమవంతు పాత్ర పోషించాయి. ఉద్రిక్త పరిస్థితి ఏర్పడినప్పుడల్లా, దాన్ని ఉపశమింపచేయడానికి బదులుగా, దాన్ని ఇంకా రెచ్చగొట్టే విధానాన్ని ఆయా దేశాలలోని పత్రికలు అనుసరించాయి. ఈ విషయంలో బిస్మార్క్ కూడా తన అసమ్మతిని పత్రికలవారికి తెలియజేశాడు.

ప్రపంచ యుద్ధానికి ముందు జర్మన్ ఆలోచనాపరులు, చరిత్రకారులు, విద్యార్థులు యుద్ధం ద్వారా దేన్నయినా సాధించవచ్చనే నీతిని ప్రచారం చేశారు. డాల్మన్ (Dahlmann), సైబెల్ (Sybel), ట్రీట్స్కే (Trietcke) మొదలయిన చరిత్రకారులు యుద్ధం సాధించిన ప్రగతిని ప్రశంసించేవాళ్లు. ఆ యుగపు సాహిత్యం కూడ దురహంకారపూరితంగా తయారైంది. హెచ్. ఎస్. ఛాంబర్లైన్ (H.S. Chamberlain) వంటి రచయితలు ట్యూటన్ల ఆధిక్యతను బలపరిచారు. రష్యా

కిప్లింగ్ (Rudyard kipling) (బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని తెల్లవాడి అధికభారంగా ప్రస్తావించాడు.

6. రహస్య దౌత్యం: రహస్య దౌత్యం వల్ల కూడా అపోహలు, అనుమానాలు, అసహనాలతో పెరిగి ఉన్న వాతావరణం మరింత పెరిగింది. 1914 నాటికి ఉన్న చాలా ఒప్పందాలు స్పష్టంగా, ఉద్దేశ్యాలను బహిరంగపరిచేవి కావు. కాని వాటి నిబంధనలను రహస్యంగా ఉంచటంతో ప్రజలు వాటి గురించి తమ ఇష్టం వచ్చినట్లు అభిప్రాయపడ్డారు. జర్మనీ, ఆస్ట్రియాల మధ్య పొత్తు ఎందుకోసం ఏర్పడిందో అనే అనుమానంతో ఫ్రాన్స్, రష్యాలతో పొత్తు పెట్టుకుంది. ప్రపంచాన్ని జయించాలనే ఉద్దేశంతో ఆస్ట్రియాతో జర్మనీ పొత్తు పెట్టుకుందని నిందించారు. ముఖ్యంగా ఫ్రాన్స్‌ను నాశనం చేయటానికే ఆ పొత్తు కుదిరిందని అనుమానాలు బలపడ్డాయి. కాని యుద్ధానంతరం అసలు అర్థం తర్వాత ఒప్పందాన్ని బయటపెట్టాక, అది కేవలం ఆత్మరక్షణ ధోరణిలో ఉంది తప్ప, దురాక్రమణ ధోరణిలో లేదన్న నిజం బయటపడింది.

7. అంతర్జాతీయ సంస్థ లేకపోవటం: అంతర్జాతీయ సంబంధాలను క్రమబద్ధం చేయటానికి, ఆనాటికి ఏ విధమైన ప్రపంచ వ్యవస్థ లేదు. అంతర్జాతీయ నీతి, నియమాల గురించి ప్రవర్తన నియమావళి ఉన్నదికాని, దాన్ని అమలు చేయటానికి ఏ విధమైన

యంత్రాంగం లేదు. నిరాయుధీకరణ గురించి కొన్ని చర్చలు జరిగాయి. వాటిని అమలు పరచడానికి ఏ విధమైన యంత్రాంగం లేదు. 1899, 1907 లో జరిగిన హేగ్ సమావేశాల్లో ఆయుధాల తగ్గింపుల పరిమితులపై చర్చలు జరిగాయి. కానీ ప్రతి రాజ్యం తనకు ప్రయోజనాలున్న తీరులో హేగ్ ~~తీర్పులు~~ తీర్మానాలను భాష్యం చెప్పింది. అంతర్జాతీయ తీర్మానాలు తమకు వర్తించవని ప్రతి రాజ్యం అభిప్రాయ పడింది. ఎక్కడైనా ఉద్రిక్తతలు ఏర్పడితే దాన్ని సంప్రదింపుల ద్వారా తొలగించుకోవడానికి అనువైన అంతర్జాతీయ సంస్థ లేకపోవడం మొదటి ప్రపంచ యుద్ధానికి దారితీసిన పరిస్థితుల్లో ఒకటి.

8. సైనిక యోధులు, ఆయుధాల వ్యాపారుల వైఖరి:

జర్మనీ, రష్యా వంటి దేశాలలో అత్యున్నత స్థాయి సైనిక వర్గాలు రాజరిక భావనలను చాటి చెప్పేవారు. వారి వృత్తి యుద్ధం. సైనికులకు గౌరవాలు, ప్రమోషన్లు యుద్ధంలోనే లభిస్తాయి తప్ప, శాంతి నెలకొని ఉన్నప్పుడు కాదు.

ఆయుధాల వ్యాపారులు [జర్మనీలో క్రుప్స్ (Krupps), ఇంగ్లండులో వికార్స్ (Vickars), ఫ్రాన్స్‌లో ష్నీడర్స్ (Scheiders) ఆయుధ సామగ్రి అమ్మడమే కాకుండా. తమ వాణిజ్యాలను అనుకూలంగా యుద్ధాలను రెచ్చగొట్టారు.

9. కైజర్ విలియం II ప్రవర్తన (నడవడిక)/ విదేశీ విధానం.

బిస్మార్క్ పతనానంతరం జర్మనీ చక్రవర్తి అయిన కైజర్ విలియం II గద్దెనెక్కి. దురహంకారి. బిస్మార్క్ వంటి రాజనీతిజ్ఞుడు కాడు. గొప్ప సామ్రాజ్యవాది. బిస్మార్క్ అనుసరించిన విధానాన్ని వదిలివేశాడు. అంతర్జాతీయ సమస్యలలో విపరీత ధోరణులను అవలంబించాడు. అన్ని సమస్యలు యుద్ధంతోనే పరిష్కారం అవునని గాఢంగా నమ్మేవాడు. ప్రపంచమంతటినీ జర్మనీకరణ చేయవచ్చునన్నది అతని భావం. నాటి జర్మనీ పెట్టుబడిదారులు (Junkers) కూడ అటువంటి భావాలను బలపరిచారు. తమ జర్మనీ జాతి అన్ని జాతులకంటే గొప్పదని, విశ్వంలో సామ్రాజ్యవాద దేశాలలో జర్మనీ ప్రధాన స్థానం పొందవలెనని వారు కోరేవారు. ~~[illegible]~~ లాభార్జనాభిలాషగల పెట్టుబడిదారులు యుద్ధాలు కావలయునని, యుద్ధాల వలననే సమస్యలు పరిష్కారించబడునని విశ్వసించిరి. *

పందొమ్మిదో శతాబ్దంలో చాలావరకు ఇంగ్లండ్ అంతర్జాతీయ రాజకీయాలకు దూరంగా ఉంటూ వచ్చింది. ప్రపంచంలో తాను ఏకాకినైపోయానేమో అనే భావం ఇంగ్లండుకు వచ్చింది. అందుకు జర్మనీ స్నేహం కొరకు దగ్గరకు రావడానికి అది ప్రయత్నించింది. కానీ కైజర్ తన అహంకారంతో తిరస్కరించాడు. ఇంగ్లీషువారంటే చులకన భావం గల కైజర్ ఇంగ్లండును దూరంగా ఉంచినాడు. # అంతేకాక నౌకాబలాన్ని అభివృద్ధిచేసి

[illegible] (alliance) [illegible]

[illegible]

(125) (4)

ఇంగ్లండ్ తో పోటీపడి నౌకా బలాన్ని అభివృద్ధి చేసి ఆదేశంతో విరోధం తెచ్చుకున్నాడు. 1905 లో రష్యా-జపాన్ యుద్ధంలో రష్యాపై సానుభూతి చూపి జపాన్‌కు విరోధి అయ్యాడు. బాల్కన్ ప్రాంతాలలో టర్కీ మీద ప్రభావం చూపాడు. బెర్లిన్, బాగ్దాద్ రైలు మార్గాన్ని నిర్మించాలని ప్రయత్నించాడు. దీనితో రష్యాను దూరం చేసుకున్నాడు. జర్మనీకి యూరప్ జబ్బు మనిషియే (టర్కీ సుల్తాన్) మిత్రుడయ్యెను. కైజర్ విలియం II ను రాజనీతిజ్ఞుల ముఖ్యుడైనా వీడు. అంతేకాక అందుకే ఒక ముఖ్యమైన స్నేహితుని, మిత్రులేని వీడ తన ప్రజను సారంగా విడిచి జర్మనీకి అందరిని శత్రువులుగా చేశాడు. ఈ విధంగా కైజర్ దురహంకారం, దుందుడుకు స్వభావం, అవిశ్వాల మొదటి ప్రపంచ యుద్ధానికి కారణమైనది. P.T.O.

* కైజర్ ప్రపంచంలో జర్మనీ అగ్రరాజ్యంగా ఉండాలని, శక్తివంతమైన సైన్యాన్ని, నవీన ఆయుధాలను సేకరించి, జర్మనీని ఒక యుద్ధ శిబిరంగా, యుద్ధాన్ని ఒక పవిత్రమైన కర్తవ్యంగా మార్చాడు.

short ans:

Q: మొదటి ప్రపంచ యుద్ధానికి కైజర్ విలియం II ఎంతవరకు బాధ్యుడు? (200 words).

Q: "I shall not see the world war; but you will and it will start in the Near East" remarked Bismark. It proved correct. Comment. short ans:

10. సమీప ప్రాచ్య సమస్య : ఇక్కడ నుండి 14వ పేజీలు చూడాలి (129 పేజీ)

1.12.03

11. **1904-1914 మధ్య జరిగిన వివాదాలు:**

1904-1914ల మధ్య జరిగిన వివాదాలు దేశాలను సంక్షోభానికి దగ్గర చేస్తూ వచ్చాయి.

(i) **మొరాకో వివాదం:** ఆఫ్రికాలోని మొరాకో దేశంలో ఫ్రాన్స్ రాజకీయ పరంగా ఆర్థిక పరంగా చాలా ముందుగా ప్రవేశించింది. దీనికి బ్రిటన్ అంగీకారం ఉంది. (1904 లోని ఆంగ్లో ఫ్రెంచ్ ఒడంబడిక ప్రకారం) ఫ్రెంచ్ విస్తరణను అడ్డుకోవడానికి జర్మనీ ప్రయత్నించింది. 1905లో కైజర్ స్వయంగా మొరాకోలోని టాంజియర్స్ ని దర్శించి మొరాకో సుల్తానుకు తన సహకారం ఉంటుందని హామీ ఇచ్చాడు. దీనితో ఫ్రాన్స్ - జర్మనీల మధ్య ప్రత్యక్ష యుద్ధం జరుగగల ప్రమాదం ఏర్పడినది. అయితే అల్జెసిరాస్ (Algeciras) లో జరిగిన సమావేశం (1906) లో ఆఫ్రికా సంబంధ చర్చల్లో మొరాకోలో ఫ్రాన్స్ కు మొదట రాజకీయ హక్కును బలపరచుటలో జర్మనీకి ఎదురు దెబ్బ తగిలినది.

1911లో మొరాకోలో తిరుగుబాటుదారులు ఫ్రెంచ్ సామ్రాజ్య [illegible] పట్టణాన్ని ముట్టడించారు. అయితే మొరాకో పాలకుల ప్రభుత్వానికి అనుమతి పొంది కైజర్ తిరుగుబాటుదారుల సహాయంగా పాంథర్ అనే గన్ బోటును పంపాడు. అది అట్లాంటిక్ తీరంలోని అగాదిర్ రేవును చేరింది (1911). దీంతో పెను మార్పులు వచ్చి ప్రమాదం ఏర్పడింది. ఫ్రాన్స్, జర్మనీల మధ్య ప్రయత్నాలు మొదలైనవి. యుద్ధం ఫ్రెంచ్ మధ్యలో [illegible] కాంగోను

సహించాలంటూ ఒక అల్టిమేటం (ultimatum) ను
పంపింది. చివరకు జర్మనీ ~~ఫ్రా~~ ఫ్రాన్స్‌తో రాజీపడింది. మొరాకో ఫ్రెంచ్ రక్షిత ప్రాంతంగా గుర్తింపబడింది. జర్మనీకి ఆఫ్రికాలోని కామెరూన్, ఫ్రెంచ్ కాంగోలను ఇచ్చి ఫ్రాన్స్ ఆధిపత్యాన్ని వ్యాప్తి పరిచింది.

(ii) <u>బోస్నియా సంక్షోభం</u> (1908): టర్కీలో తలెత్తిన విప్లవాన్ని అవకాశంగా తీసుకొని ఆస్ట్రియా హంగేరి టర్కీ ప్రాంతమైన బోస్నియా హెర్జ్‌గోవినాలను ఆక్రమించింది. పొరుగు రాజ్యమైన సెర్బియాకు ఇది పెద్ద దెబ్బ. బోస్నియాలో 3 మిలియన్ల సెర్బ్‌లున్నారు. దాని తీసుకొనడం వలన సెర్బియా ఎదురు చూస్తుంది. దీంతో సెర్బియా, సహాయం కోసం రష్యాను అర్థిస్తే రష్యా సమావేశం నిర్వహించాలని కోరింది. కాని యుద్ధం జరిగిన పక్షంలో జర్మనీ ఆస్ట్రియాకు మద్దతు ఇస్తుందని తెలపడంతో ఫ్రాన్స్, ఇంగ్లాండ్‌లు వెనకంజ వేశాయి. రష్యాకూడ జపాన్ చేతిలో ఓడిపోయినందున నిస్సహాయస్థితిలో కొంతకాలంలో ఆస్ట్రియాను ఎదుర్కోలేకపోయింది. అయితే దీనివల్ల సెర్బియా, ఆస్ట్రియాల ~~సంబంధాలు~~ మళ్ళీ తగాదా పెరిగి మొదటి ప్రపంచ యుద్ధానికి దారితీసింది. రష్యాకూడ భవిష్యత్తులో సెర్బియాకు సహాయకారిగా ఉండేందుకు సైనిక పాటవాన్ని బాగా పెంచే ప్రయత్నం చేపట్టింది.

కాని సెర్బియాలోని యువకులు బోస్నియా, హెర్జ్‌గోవినాలలో రహస్య సంఘాలు స్థాపించి ఆస్ట్రియాకు వ్యతిరేకంగా విప్లవాలు ప్రారంభించారు. దీనితో ఆస్ట్రియా, సెర్బియాల సంబంధాలు పూర్తిగా విషమించినవి.

(iii) బాల్కన్ యుద్ధాలు: **Bismarc comment ans:**

(a) మొదటి బాల్కన్ యుద్ధం (1912): సెర్బియా, గ్రీస్, మాంటెనెగ్రో, బల్గేరియా లు టర్కీ పై దాడి వల్ల ఈ యుద్ధం ఏర్పడింది. టర్కీ కి ఐరోపాలో గల మిగిలిన ప్రాంతాలను ఈ దేశాలు ఆక్రమించాయి. బ్రిటన్ విదేశాంగ సెక్రటరీ గ్రే ప్రభుత్వంతో కలిసి, ఈ యుద్ధవ్యాప్తిని అరికట్టేందుకు, లండన్ లో ఒక సమావేశం నిర్వహించారు. దీని ద్వారా ఇంతవరకు టర్కీ ఆధీనంలో ఉన్న ప్రాంతాలను బాల్కన్ రాజ్యాల మధ్య పంపకం చేశారు. అయితే సముద్రతీరాన్ని కలిగిన అల్బేనియాను ఆశించిన సెర్బియా అది దక్కకపోవడంతో తీవ్ర నిరాశకు గురయింది. అల్బేనియా స్వతంత్ర రాజ్యంగా [illegible] అవతరించింది. సెర్బియా బలోపేతం కాకుండా నివారించింది, ఇది ఆస్ట్రియా పన్నిన వ్యూహం.

(b) రెండో బాల్కన్ యుద్ధం (1913): లండన్ సమావేశం బల్గేరియాకు నిరాశను మిగిల్చినది. ఆ దేశం మాసిడోనియాను ఆశించినది కానీ ఆ ప్రాంతంలో అధికభాగం సెర్బియాకు ఇవ్వబడింది. దీంతో బల్గేరియా, సెర్బియా పై దాడికి దిగడంతో రెండో బాల్కన్ యుద్ధం (1913) మొదలైంది. అయితే గ్రీస్, రుమేనియా, టర్కీ దేశాలు సెర్బియాకు మద్దతు ఇవ్వడంతో బల్గేరియా ఓడింపబడింది. బుకారెస్ట్ ఒప్పందం (1913) ద్వారా మొదటి బాల్కన్ యుద్ధం ద్వారా పొందిన ప్రాంతాల్లో

Mistake

చాలవరకు బల్గేరియా ~~[illegible]~~ కోల్పోయింది. 128
రెండో బాల్కన్ యుద్ధ సమయంలో ఆస్ట్రియా
బల్గేరియాను మధ్యలో విడిచి, ~~[illegible]~~ లేని చిరకాల
ప్రత్యర్థియైన సెర్బియాపై దాడి చేయాలని
భావించింది కాని ఆంగ్లో-జర్మన్ ప్రభావం వల్ల
విరమించుకొంది. బాల్కన్ యుద్ధాల వల్ల కొత్త
శత్రు పరిణామాలు తలెత్తినవి. సెర్బియా బలోపేతమై
ఆస్ట్రియా-హంగేరిలలో ఉండే (నివసించే) సెర్బులు. స్లావులలో
ఆస్ట్రియాకు సమస్యలు సృష్టించడం ప్రారంభించారు.
ఆస్ట్రియా కూడ సెర్బియా ఆటలకు గండి కొట్టాలని
నిర్ణయించుకొంది. ఈ విధంగా ఆ రెండు దేశాల మధ్య
సంఘర్షణ మొదలైంది. బ్రిటన్ విషయంలో కొన్ని
సరిహద్దు ప్రశ్న, జర్మనీలో చూపిన సహకారం వల్ల
బ్రిటన్ - ఫ్రాన్స్, రష్యాలకు దూరం కావడానికి
సన్నద్ధం అవుతోందని జర్మనీ భావించింది.

Miscalculation

10. సముద్ర (నావికా) పోటీ: పెరుగుతున్న వలసల కారణంగా
బ్రిటన్ ~~[illegible]~~ సంక్లిష్టమైనది. (4) టర్కీ సామ్రాజ్యంలోని
~~[illegible]~~ బాల్కన్లలో అసంతృప్తిని కలిగించింది.
పెరుగుతున్న నివసిస్తున్న మాసిడోనియాపై (1) ఆధిపత్యం
గ్రీసు, సెర్బియా, బల్గేరియాల మధ్య వైషమ్యం నెలకొంది.
రష్యా కూడ బాల్కన్ ప్రాంతంలో చాలా ఆసక్తి కలిగి
ఉండేది, 1908లో సెర్బియాను (బోస్నియా-హెర్జ్‌గోవినా
లను ఆస్ట్రియా ఆక్రమించినప్పుడు) బలపరిచింది.

భవిష్యత్తులో బాల్కనుల సైన్యాన్ని బలపరుస్తుందని రష్యా భావించింది. అఖిల స్లావుల ఉద్యమం గల (Pan-Slavism) (2) రష్యా కూడ బాల్కన్ సమస్యను మరింత క్లిష్టతరం చేశాయి.

ఈ జర్మనీ మద్దతు గల ఆస్ట్రియా బాల్కన్స్ లో విస్తరిస్తోంది. జర్మనీ బెర్లిన్ నుండి బాగ్దాద్ కు రైల్ రోడ్ నిర్మించాలని ఉద్దేశం. మెసపటోమియా సహజ వనరులను వినియోగంలోకి తెచ్చేందుకు, దూర ప్రాచ్యంతో వాణిజ్యం సాగించేందుకు జర్మనీ రైల్ రోడ్ నిర్మాణం చేపట్టింది. ఈ విధంగా ఆస్ట్రియా, జర్మనీ మరిన్ని దేశాలు టర్కీని బలపరచి, బాల్కన్స్ ను అణచివేయాలని తలపోశాయి. జర్మనీ, ఆస్ట్రియాల విస్తరణ వాదాన్ని ఇంగ్లాండ్ వ్యతిరేకించింది. ఎందుకంటే అది సమీప ప్రాచ్య దేశాలలో తన ప్రాబల్యానికి దెబ్బ అని బ్రిటన్ గ్రహించింది. ఈ వివాదం "సమీప ప్రాచ్య సమస్య" అని చరిత్రలో (3) ప్రసిద్ధి పొందింది. ఆస్ట్రియా-జర్మనీల 'తూర్పు వైపుకు తరలిక' (Drang nach Osten or Urge towards the East) అనే సిద్ధాంతం పరిస్థితిని మరింత విషమింప చేసినది.

12. తక్షణ కారణాలు: ఆస్ట్రియా యువరాజు హత్య

ఆస్ట్రియా-హంగెరీ, సెర్బియాల మధ్య విరోధం తారాస్థాయికి వచ్చి మొదటి ప్రపంచ యుద్ధం ప్రజ్వలనానికి కారణమైంది. ఆర్చిడ్యూక్ ఫ్రాన్సిస్ ఫెర్డినాండ్ (Archduke Francis Ferdinand) ఆస్ట్రియా-హంగెరీ సింహాసనానికి వారసుడు. ఆస్ట్రియాలోని బోస్నియా రాష్ట్రంలోని సారజెవో (Sarajevo) ను అతడు సతీసమేతంగా సందర్శించినప్పుడు 1914 జూన్ 28న ఆ యువరాజును, ఆయన భార్యను, సెర్బియా విప్లవ సంఘంలోని ఒక యువకుడు హత్య చేశాడు. దోషులను శిక్షించాలని ఆస్ట్రియా హంగెరీ డిమాండ్ చేసింది. ఒకవేళ తనపై గనక ఆస్ట్రియా-హంగెరీ దాడి జరిపితే సహాయపడగలమని రష్యా నుంచి హామీ పొందివున్న సెర్బియా అందుకు నిరాకరించింది. ఫ్రాన్స్, బ్రిటన్లు రష్యాను మద్దతు పలికాయి. 1914 జూలై 28న సెర్బియాపై ఆస్ట్రియా-హంగెరీ యుద్ధం ప్రకటించింది. రష్యా జర్మనీ సరిహద్దుల వెంబడి సేనలను సమీకరించడం ప్రారంభించింది. తన సరిహద్దులనుండి సైన్యాలను తరలించడానికి రష్యా నిరాకరించడంతో రష్యాపై జర్మనీ యుద్ధం ప్రకటించింది. రష్యాకి సహాయంగా ఫ్రాన్స్ రంగంలోకి దిగుతుందని భయపడిన జర్మనీ ఫ్రాన్స్‌పై కూడా యుద్ధం ప్రకటించి బెల్జియం మీదుగా కదిలింది. ఫ్రెంచి సముద్రతీరాన్ని రక్షిస్తామని మునుపే వాగ్దానం చేసివున్న బ్రిటన్ ఇప్పుడు జర్మనీపై యుద్ధం ప్రకటించింది. ఆగస్టు 6వ తేదీన జర్మనీ, ఆస్ట్రియా-హంగెరీ, టర్కీలపై ఫ్రాన్స్, రష్యా, ఇంగ్లాండ్, ఇటలీలు పోరు మొదలుపెట్టాయి. ఇట్లు 1914లో మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభమైనది.

Gist

మొదటి ప్రపంచ యుద్ధ కారణాలు

Intro → ఆకస్మికంగా రాలేదు .. అనేక కారణాలు

1) విరుద్ధ కూటముల ఏర్పాటు

1879 జర్మనీ – ఆస్ట్రియా Dual alliance

జర్మనీ, ఆస్ట్రియా, ఇటలీ Triple alliance

1902 ఇంగ్లాండ్ – జపాన్

1904 ఇంగ్లాండ్ – ఫ్రాన్స్

1907 ఆంగ్ల – రష్యా

1907 ఇంగ్లాండ్, ఫ్రాన్స్, రష్యా Triple entente

2) ఆయుధ పోటీ

3) జాతీయోన్మాదం

4) వలస పై పోటీ

5) పత్రికలు, మేధావుల పాత్ర

6) అంతర్జాతీయ సంస్థ లేకపోవడం

7) రహస్య దౌత్యం ...

8) సైనికాధికారులు, ఆయుధ ఉత్పత్తిదారుల పాత్ర

9) కైజర్ విలియం II దురహంకారం, అనిశ్చిత విదేశాంగ విధానం

10) సమీప ప్రాచ్య సమస్య

11) 1904-14 మధ్య సంఘటనలు

12) తక్షణ కారణం

Q: First World War - "A tragedy of miscalculation" - Explain.

జ: మొదటి ప్రపంచ యుద్ధం అనేక తప్పుడు అంచనాల ఫలితంగా జరిగినదని చెప్పవచ్చు. ఆ నాటి ప్రభుత్వ పాలకులు, రాజకీయ నాయకులు అసమర్థులు (incompetent)గా ఉండి చాలా తప్పిదములు చేశారని చెప్పవచ్చు.

1. ఆస్ట్రియన్లు సెర్బియాపై యుద్ధాన్ని ఒక నివారణ యుద్ధం (preventive war)గా భావించారు. స్థానిక (localized war) చిన్న యుద్ధం వలె ప్రాంతీయ యుద్ధంగానే అంతం అవుతుందని అంచనా వేశారు. ఇది తప్పుడు అంచనా అని తేలింది.

2. అంతేకాక ఆస్ట్రియన్లు, సెర్బియాకు రష్యా అండగా ~~నిలుస్తుందని~~ నిలవదని భావించారు (1908లో వలె). ఈ అంచనా తప్పయింది. *

3. ఆస్ట్రియాకు ఏ షరతులు లేకుండా మద్దతు తెలపడం జర్మనీ చేసిన కీలక తప్పిదం. ఇటువంటి మద్దతు వల్ల రష్యా భయపడి సెర్బియాకు మద్దతు (1908లో వలె) ఇవ్వకుండా తటస్థంగా ఉంటుందని జర్మనీ అంచనా వేసింది. ఇది తప్పుడు లెక్క అని తేలింది.

4. రష్యాలోను, జర్మనీలోను రాజకీయ నాయకులు సరిహద్దు వెంబడి సైనికులను సమీకరించడం తప్పనిసరిగా యుద్ధం కోసం కానక్కర్లేదని అనే తప్పుడు అంచనా వేశారు.

5. సైనిక జనరల్స్, ముఖ్యంగా మోల్ట్కే (Moltke)

(జర్మని కమాండర్ - వాన్ - ష్లీఫెన్)
లేదా ప్లాను ప్రకారం వేగంగా ఫ్రాన్సును
రష్యాను త్వరగాను, ఆలస్యంగాను ఓడించడం
సిద్ధాంతాలు తెరపైకి వచ్చాయి. కాని
యుద్ధ వ్యూహాలు తెరపైకి వచ్చింది.
* 1908 లో ఆస్ట్రియా-హంగరీ, సెర్బియాలో భాగమైన బోస్నియా-హెర్జిగోవినా
లను ఆక్రమించడంతో సెర్బియా రష్యా
సహాయాన్ని అర్థించింది. రష్యా ఈ
విషయంపై ఒక సమావేశం ఏర్పాటు
చేయడానికి ప్రయత్నించింది. కాని బ్రిటన్, ఫ్రాన్స్
బాల్కన్ల విషయంలో జోక్యం చేసుకోవటం
ఇష్టంలేక వెనకడుగు వేశాయి. దాంతో రష్యా
కూడా 1905 లో జపాన్ చేతిలో అవమానపు
ఓటమి నుండి పూర్తిగా కోలుకోలేదు.
అందువల్ల సెర్బియాకు సహాయం చేయ
దాని ఫలితంగా సెర్బియాలో ఆస్ట్రియా వ్యతిరేకత పెరిగింది.
లేకపోయింది. 1914 నాటికి రష్యా ఆ
అవమానం నుండి కోలుకుని ఉంది. రష్యా
మిత్ర దేశం సెర్బియాకు అండగా నిలవాలని
గట్టిగా కోరుకున్నారు.

Q: మొదటి ప్రపంచ యుద్ధం నకు జర్మనీ బాధ్యత ఎంతవరకు కలదో చర్చించండి

A: రెండో బాల్కను యుద్ధమప్పుడు 1913లో జర్మనీ, ఆస్ట్రియాను సెర్బియాతో యుద్ధమునకు దిగకుండా ~~...~~ నచ్చజెప్పినది. కానీ 1914లో యుద్ధానికి ప్రోత్సహించినది. కైజర్ ఆస్ట్రియాను సెర్బియాపై దాడిచేయమని కోరుతూ టెలిగ్రామ్ పంపాడు. ~~...~~ అంతేకాక ఎటువంటి షరతులూ లేకుండా ~~...~~ ఆస్ట్రియాకు జర్మనీ సహాయం చేస్తుందని వాగ్దానము చేసినాడు. ఇది ఆస్ట్రియాకు తన ఇష్టమొచ్చినట్లు చేసికొమ్మని బ్లాంక్ చెక్ (blank cheque) ఇచ్చినట్లయినది. ఆస్ట్రియా-హంగరీ పట్ల జర్మనీ విధానములలో ఈ విధముగా మార్పు రావడం ~~...~~ మొదటి ప్రపంచయుద్ధంలో జర్మనీ పాత్రపై అనేక రకములైన వివరణలు ఇవ్వబడ్డవి.

1. యుద్ధానంతరము వర్సైల్స్ సంధి జర్మనీపై తప్పిన నేర బాధ్యతను విధించినది. గెలిచిన దేశాలు యుద్ధమునకు ప్రధాన కారణము జర్మనీ అని భావించినవి. ~~ఆ సమయమున నాడు~~ అనాడు జర్మనేతర చరిత్రకారుల అభిప్రాయం కూడా ఇదే. అయితే జర్మన చరిత్రకారులు ఈ అభిప్రాయము పట్ల ~~...~~ అసంతృప్తి వ్యక్తపరిచారు. కానీ 1961లో జర్మన చరిత్రకారుడైన ఫ్రిట్జ్ ఫిషర్ (Fritz Fischer) మొదటి ప్రపంచ యుద్ధానికి జర్మనీయే ప్రధాన నిందితురాలని సూచించి సంచలనం సృష్టించాడు. ~~...~~ జర్మనీ ఆస్ట్రియా-హంగరీకి బ్లాంక్ చెక్ ను అందజేసి పెనుయుద్ధం ఏర్పడే ప్రమాదానికి

A-13

2·12·0

ప్రత్యామ్నాయం కాలేని ప్రణాళిక. అలాగే జర్మనీ ఉద్దేశ పూర్వకంగానే యుద్ధం కోసం ప్రణాళిక రచించి, రష్యా, ఫ్రాన్స్, బ్రిటన్లను యుద్ధానికి పురికొల్పినట్లయింది. దీనికి రెండు కారణాలు 1. ప్రపంచంలో జర్మనీని ఆధిపత్యంగా గానీ, రాజకీయపరంగా కానీ అగ్రబలమైన శక్తిగా నిలపాలి 2. దేశం లోని ~~అంతరంగ~~ అంతర్గతంగా ఉన్న ఉద్రిక్తతలను తప్పించుకునేందుకు ఒక మార్గం కావాలి. 1912లో జరిగిన ఎన్నికలలో జర్మన్ సోషలిస్టు పార్టీ (SPD) రీచ్‌స్టాగ్ (పార్లమెంట్ దిగువ సభ) లో 1/3 వంతుల పై బలంగా సీట్లు మార్క్సిస్టు సిద్ధాంతాల అత్యధిక స్థానాలు పొందిన ఏకైక పార్టీగా మార్క్సిస్టు అవతరించింది. 1914లో రీచ్‌స్టాగ్, ఛాన్సలర్ బెత్‌మాన్-హోల్‌వెగ్ (Bethmann-Hollweg) కు వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానాన్ని ఆమోదించింది. అయినా అలాగే కైజర్ ~~[illegible]~~ నిర్ణయమే అంతిమం కావటం లో అధికారంలో కొనసాగగలిగాడు. దీంతో పరిమిత అధికారాలు కలిగిన రీచ్‌స్టాగ్ ను, పార్టీలను నిర్వీర్యపరచి కైజర్ (అతని ఛాన్సలర్) ని పటిష్ఠ. ~~[illegible]~~ పెద్ద సంక్షోభం కు అవకాశం ఏర్పడింది. ~~[illegible]~~ రాజకీయ సమస్యల నుండి ప్రజల ఆలోచనలను దారి మళ్లించటానికి, కైజర్ (రాచరిక పాలన) చేతిలో అధికారం ఉండేట్లు చేసేందుకు యుద్ధంలో గెలుపు ఒక మార్గంగా యోచించాడు.

2.12.03

1912 December 8 న జరిగిన 'యుద్ధ సమావేశం' గురించి అడ్మిరల్ వాన్ ముల్లర్ డైరీలో వ్రాసి వున్నది. ఆ సమావేశంలో జర్మనీ యొక్క కమాండర్ ఇన్-చీఫ్ "యుద్ధం ఎంత త్వరగా వస్తే అంత మంచిది" ("war the sooner the better") అని అన్నారు. చరిత్రకారుడైన ఫిషర్ ఈ సాక్ష్యంపై ప్రాధాన్యంగా ఆధారపడ్డాడు. ప్రస్తుత జర్మనీ చరిత్రకారులు ఫిషర్ సిద్ధాంతాలను అంగీకరించటంలేదు. H.W. కోచ్ (Koch) అను జర్మన్ చరిత్రకారుడు ఫిషర్ సిద్ధాంతాలను ఖండించినాడు. ఆ యుద్ధ సమావేశంలో ఏ నిర్ణయాలు తీసుకొనబడలేదని వాదించినాడు. వారు వ్యాపారానికి సైన్య పెట్టుబడిదారి వ్యవస్థపై నింద గనుక యూద్ధ జర్మనీ (తప్పనిసరి పరిస్థితుల కారణంగా) చరిత్రకారులు ఫిషర్‌ను బలపరిచారు.

2. బ్రిటిష్ నౌకాదళముతో పోల్చినపుడు, జర్మనీ బలహీనమైన జర్మనీ నౌకాదళం కారణంగా, రష్యా యొక్క భారీ సైన్యము పెరుగుతున్న కారణంగా జర్మనీ యుద్ధమును కోరుకున్నదని కొందరు చరిత్రకారుల వాదన. జర్మనీ జనరల్ స్టాఫ్ నిర్ణయాలు వ్యూహం, అందువల్ల మనుగడకోసం యుద్ధము తప్పనిసరి అని, ఆ యుద్ధం కూడా 1914 వేసవిలోగా జరగాలని నిర్ణయించారు. ఎందుకంటే 1914 తర్వాత రష్యా బాగా బలపడటం అప్పుడుండదని భావించారు.

3. మరికొందరు చరిత్రకారులు పై రెండు వాదనలను తోసిపుచ్చారు. జర్మనీ పెద్ద యుద్ధమును కోరుకోలేదని

సూత్రీకరించారు. కైజర్ విలియం II, ఛాన్సలర్
బెత్‌మన్-హాల్‌వెగ్ (Bethmann-Hollweg) లు
జర్మన్ జనరల్స్ ఊహించిన రీతి యుద్ధము నిస్సే, రష్యా ఫ్రాన్సులతో
స్వల్పంగా ఉంటుందని భావించారు. ఈ అంచనా
వాస్తవ రష్యా పరిస్థితుల తెలియని నిరాధారమైనది.

1905లో రూపొందించబడిన ష్లీఫెన్
(Schlieffen) ప్రణాళిక, 1911లో మోల్ట్కే చే
మార్పు చేయబడింది. ప్రణాళికను బట్టి ఫ్రాన్స్
తొందరలో ఓడిపోగానే రష్యాలో సమీకరణలు ఉంటాయని,
అందువల్ల జర్మన్ సైన్యంలో పెద్ద భాగమును బెల్జియం ద్వారా
బెల్జియం సరిహద్దును దాటి ఫ్రాన్స్‌పై దాడిచేస్తే
6 వారాలలో ఫ్రాన్స్ ను ఓడించవచ్చని భావించబడింది.
అప్పుడు జర్మనీ బలగాలను త్వరగా రష్యా సరిహద్దులకు
తరలించవచ్చును. ఎందువల్లనంటే రష్యా సేనల
సమీకరణ మెల్లగా జరుగుతుందని తలచారు.
, రష్యా సాధారణమైన సమీకరణకు ఆదేశాలు
జారీ చేసినదని తెలియగానే, మోల్ట్కే తన ప్లానును
అమలులో పెట్టుటకు వెంటనే జర్మనీ సేనల
సమీకరణ జరగాలని అన్నాడు. అయితే రష్యా సేనల
సమీకరణ యుద్ధం కోసమే అని భావించనక్కరలేదు.
తన సరిహద్దు వద్ద సేనలు ఉంచి మోహరించే అవకాశం
లేకపోలేదు. కాని దురదృష్టవశాత్తు ష్లీఫెన్ ప్లాన
ప్రకారం బెల్జియంలోని 'లీజ్' (Liège) ని త్వరగా చేజిక్కించుకోవాలి.
జర్మనీ సేనలు ఆగష్టు 4న బెల్జియంలోకి

యుద్ధాలకు పోయిన ప్రజలు బాల్కను ప్రాంతాలను జయించి
మొట్టమొదటి ఆక్రమణ జర్మనీ జరిపినట్లయినది.
అయితే కైజర్, బెత్‌మాన్ ఆ చివరి నిముషంలో
యుద్ధమును నివారించుటకు ప్రయత్నం చేశారు.
జర్మనీ రెండవ ఆస్ట్రియాను, సెర్బియాతో సంప్రదింపులు
జరుపవలసినదిగా కోరారు. కైజర్ విలియం II,
పైన చెప్పిన ఆస్ట్రియా ప్రయత్నం బదులుగా
రష్యాను వైపు కేవలం పాక్షికంగా మాత్రమే సైనిక
సమీకరణమును సూచించారు. ఫ్రాన్స్
పై దాడి చేయకుండా ఉంటే బ్రిటన్ జర్మనీ పట్ల
తటస్థంగా ఉంటుందని కైజర్ భావించారు.
కానీ మొల్ట్కే రష్యా, ఫ్రాన్సుల మధ్య యుద్ధం తప్పదని
భావించాడు, ష్లీఫెన్ ప్లాన్ ను పూర్తిగా
అమలు చేయటం మంచిదని బలవంతపెట్టాడు.
అయితే అప్పటికే పరిస్థితులు మారి, సైనిక
దళాలను పశ్చిమం వైపు కాకుండా, రష్యా వైపు
తరలించుటకు సమయం లేదని చెప్పాడు.
దీని వల్ల సైనికాధికారులు (జనరల్స్) రాజకీయనాయకుల
నుండి నిర్ణయాధికారములను లాగుకొనుటకు
తెలుసుకున్నట్లు కనబడుతుంది.*

ఆంగ్లేయ చరిత్రకారుడైన ఎ.జె.పి.టేలర్,
జర్మనీ కావాలని ఉద్దేశపూర్వకంగా
యుద్ధమును రెచ్చగొట్టి ఉండక పోవచ్చునని, యుద్ధం
విపత్కరమైన తప్పుడు అంచనాల వల్ల జరిగినదని
ఒక వివరణ ఇచ్చాడు.

* జర్మన్ [illegible] ఉన్న జనాభా గల 4 ప్రాంతాల్లో ...

7.12.0

బెత్‌మాన్‌ను అసలు యుద్ధం ఎలా ప్రారంభమైనదని అడిగినప్పుడు తన చేతులను ఆకాశం వైపు చూపుతూ "అసలు నాకు తెలిస్తే కదా! (Oh-if I only knew!") అని సమాధానమిచ్చినందువల్ల ఆశ్చర్యపోనక్కర్లేదు.

ప్రస్తుత కాలములో, చరిత్రకారులలో ఎక్కువ మంది (జర్మనీలలోనూ ఒప్పుకొనని తగినదని సహా) ఫ్రిట్జ్ ఫిషర్ సిద్ధాంతమును అంగీకరించినారు. అనగా మొదటి ప్రపంచ యుద్ధము, జర్మనీ నాయకులు కారకులని కాలుదువ్వటం వల్లనే ప్రజ్వరిల్లినదని చెప్పవచ్చు -

* ముఖ్యంగా శత్రు రాజ్యాలచే ఆక్రమించబడిన ప్రాంతాలలో విధ్వంసం మరీ ఎక్కువగా ఉంది. యుద్ధ ప్రాంతాలైన ఉత్తర ఫ్రాన్స్, బెల్జియం, ఉత్తర ఇటలీ, రష్యా భాగంగా ఉన్న పోలాండ్ లలో పరిశ్రమలు పూర్తిగా విధ్వంసమైనవి. మూడు సంవత్సరాలలో అధ్వాన్నమైనవి. బొగ్గు గనులు నిరుపయోగంగా మారినవి. ఉత్తర ఫ్రాన్స్‌లో పెద్ద పట్టణాలు ధ్వంసమైనవి. బెల్జియం అపారమైన విధ్వంసాన్ని చవి చూసింది. ఆ దేశ పట్టణాలు ధ్వంసమై పెద్ద సంఖ్యలో మంది శరణార్థులుగా, యుద్ధ ఖైదీలుగా మారారు. దాని రైల్వే వ్యవస్థ 4000 (దాదాపు) కి.మీ. పొడవున ధ్వంసం అయింది.

17.12.03

మొదటి ప్రపంచ యుద్ధ ఫలితాలు

ఆర్థిక ఫలితాలు (1) భారీ వినాశనం: అపార ధన నష్టం: (అ) చరిత్రలో అంతవరకు ఎరుగని ఈ భారీ యుద్ధంలో ఎంతో భారీ వినాశనం జరిగింది. యుద్ధానికి 186 బిలియన్ డాలర్లు ఖర్చైనదని అంచనా. పరోక్షంగా 150 బిలియన్ డాలర్లు ఖర్చు అయింది. ఇదికాక ధ్వంసం చేయబడిన అనేక గ్రామాలు, పట్టణాలు, పరిశ్రమలు, సముద్ర జలాలలో ముంచివేయబడిన సరకుల నౌకలు మొదలైన ఆస్తి నష్టం లెక్కకు అందదు. ఊహించనశక్యమైన, లెక్కకు అందని అపారమైన వస్తుసంపద, శ్రమశక్తి మొదలైనవి నిర్మాణాత్మకంగా కాక, విధ్వంసకరమైన పనులలో ఉపయోగించబడ్డాయి. మానవసంపద

(ఆ) ఉత్పాదకాలు బాగా తగ్గించడం లేదా నిలిపివేయడం జరిగింది. జీవితగమనమునకు ముఖ్య అవసరాలైన తిండి, బట్ట, ఇల్లు, ఇంధనం మొదలైనవి వాటిలో మిలియన్ల కొలది ప్రజలకు కరువయ్యాయి.

(2) ఆర్థిక దివాలా అప్పులు: ఈ యుద్ధం వల్ల యూరోపు ఆర్థికంగా దివాలా తీయటం వల్ల యూరోపు దేశాలన్నీ ఆర్థిక సంక్షోభానికి గురై అప్పుల పాలైనవి. బ్రిటన్ జాతీయ ఋణం 1914-1918ల మధ్య 12 రెట్లు పెరిగింది. ఫ్రాన్సు జాతీయ ఋణం (national debt) 34,188 మిలియన్ ఫ్రాంక్స్ నుండి 1,47,472 మిలియన్ ఫ్రాంక్స్‌లకు, జర్మనీ జాతీయ ఋణం 5000 మిలియన్ మార్కుల నుండి 1,60,000 మిలియన్ మార్కులకు పెరిగింది.

దీనివల్ల ద్రవ్యోల్బణం పెరిగిపోయింది. విభిన్న దేశాల కరెన్సీ విలువ పడిపోయింది. 1919లో ఫ్రెంచ్ ఫ్రాంక్ విలువ అమెరికా డాలరుతో పోలిస్తే సగానికి పడిపోయింది. జర్మనీ మార్క్ విలువ మరింత దారుణంగా పతనం అయింది. 1923లో ఆగస్టు నెలలో డాలరుకు 46 లక్షల మార్కులు, నవంబరులో 42 కోట్ల మార్కులకు పడిపోయింది.

ఈ ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడానికి, పునర్నిర్మాణానికి, పునరావాసానికి (అంటే వంటివి) పెద్ద మొత్తాలు (4) ప్రజలపై ఆర్థిక పన్నులు విధించారు. దీనివల్ల ప్రజలు అనేక కష్టాలు పడ్డారు. వారి జీవన వ్యయం బాగా పెరిగిపోయింది. జీవన ప్రమాణాలు బాగా పడిపోయాయి.

విజేత రాజ్యాలు ఈ యుద్ధం వల్ల ఆర్థికపరమైన ప్రాబల్యం సంపాదించగలమని ఆశించాయి. కాని భయంకర ఆర్థిక సంక్షోభం ఏర్పడింది. విజేత రాజ్యాలు కూడా (రష్యా, ఇటలీ మొ॥) తీవ్ర ఆర్థిక వినాశనం చవిచూశాయి. ఓడిపోయిన రాజ్యాలు, మిత్ర రాజ్యాలకు (5) నష్టపరిహారం చెల్లించవలసి రావడంతో జర్మనీ, ఆస్ట్రియా, హంగేరీ, టర్కీల ఆర్థిక పరిస్థితి మరీ దారుణంగా మారింది. ఈ ఆర్థిక కష్టాలు మొత్తం అట్టడుగు కార్మిక తరగతి వర్గాలపై కష్టనష్టాలను మోపాయి.

ఆర్థిక పథకాలు: ఈ సమస్యల నియంత్రించడానికి

143

అన్ని దేశాలు, తమ ఆర్థిక వ్యవస్థలను మెరుగు పరుచుకోవటానికి ఆర్థిక పథకాలను అమలు చేసుకున్నాయి. అందువల్ల మొదటిసారిగా (6) "ప్లాన్డ్ ఎకానమీ" అను పద్ధతి ఆచరణలోకి వచ్చినది. ఇది ఆర్థికరంగంలో వచ్చిన గొప్ప మార్పు. ప్రణాళికాబద్ధ ఆర్థికవ్యవస్థ

దేశం యొక్క అవసరాలను ప్రతి అంశం తెలుసుకోవలసిందన్న యుద్ధకాలపు పరిస్థితి తరువాత కూడా కొనసాగింది. జర్మనీలో ప్రథమ ప్రపంచయుద్ధమును ~~~~ ఎదుర్కొనడానికి ~~ఒక ప్రత్యేక పరిస్థితి~~కి ధరల నియంత్రణ, ప్రణాళికలాగే ఒక ప్రత్యేక ఏజన్సీకి అప్పచెప్పడం జరిగింది. 1916 లో చేయబడిన సివిల్ సర్వీస్ లా క్రింద ప్రజలను పంపిణీ చేయబడేవారు. 17 నుండి 60 సంవత్సరాల గల మగవారందరు యుద్ధసంబంధ అవసరాలలో ఉంచబడ్డారు. ప్రతిదీ నియంత్రణ. ఇటువంటి నియంత్రణలో సమన్వయం చేయబడి దేశం యొక్క ఆర్థిక జీవనం యుద్ధీకరణం చేయబడింది. ఇట్టి నియంత్రణ (7) వారసత్వంగా పిలువబడి, ప్రపంచ యుద్ధానంతర కాలంలో ఆర్థిక ప్రణాళికారచనలో ఆదర్శప్రాయమైనది.

ప్రతిదేశము ఇటువంటి (8) ప్రణాళికాబద్ధమైన ఆర్థిక వ్యవస్థ~~కై~~ను కృషి చేయడం ప్రారంభించింది. ఫ్రాన్స్‌లో ప్రభుత్వ అధికారులు సిద్ధం చేయటానికి ముడిసరుకుల పంపిణీకి కార్టెల్ పద్ధతుల

ప్రత్యేక బాధ్యులు నియమించబడినారు] యు.ఎస్.ఎ.
యొక్క 'వార్ ఇండస్ట్రీస్ బోర్డు' ఇదే బాధ్యతను
నిర్వహించేది. బ్రిటన్లో యుద్ధానికి కావలసిన
ముడిసరుకుల సేకరణకి పరిశ్రమలకై నియంత్రణ
వైఖరి వంటి నియంత్రణ ప్రత్యేక సంస్థల ద్వారా
చేయబడింది.

(9) [ప్రతి దేశ ప్రభుత్వం విదేశీ వర్తకాన్ని
నియంత్రించడం. విదేశాల్లో ఉన్న ఆస్తులను
స్వాధీనం చేసుకుంది. బ్రిటన్, ఫ్రెంచ్ ఇన్వెస్టర్లు
అమెరికన్ల ఆస్తులను అమ్మివేయబడి,
వచ్చిన డాలర్లు ధనముగాలను వెచ్చించబడ్డాయి.]
ఇంటా బయటా బంగారం నిల్వలు ప్రభుత్వమిడి,
యుద్ధ ఋణాలు స్వీకరించబడ్డాయి. లెక్కాలి
-ఎంతో మాని అంతర్జాతీయ వ్యాపారం బాగా
తగ్గిపోయాయి.

U.S.A. బలోపేతం కావడం: ప్రపంచ యుద్ధం
వల్ల వచ్చిన కనిపించే ఫలితం ఒక్కటి
గొప్ప ఋణగ్రహీత నుంచి అమెరికా
మారడం.

యుద్ధంలో ప్రవేశించడానికి చాలా ముందు
నుంచే మిత్రరాజ్యాల వారికి అమెరికా ఋణాలు,
ముడిసరుకు సామాగ్రి సరఫరా చేస్తూ వచ్చింది.
అప్పులు తీర్చకుండా వల్ల మిత్రరాజ్యాల వారు
USA కు బాగా ఋణపడిపోయారు. పెట్టుబడిదారులు

* [illegible] U.S.A. [illegible]

తమ మూలధనాన్ని యూరప్ నుంచి అమెరికాకు తరలించడం మొదలు పెట్టారు. మొదటిసారిగా USA యూరప్‌లో చేసిన అప్పులకన్నా, యూరప్ అమెరికాలో చేసిన అప్పులు అధికమయ్యాయి. అమెరికా అప్పులదాతగా మారింది. న్యూయార్క్ స్టాక్ ఎక్స్ఛేంజ్, లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌ని మించిపోయింది. ప్రపంచంలోనే (10) USA ఆర్థికశక్తిగా అవతరించింది #

యుద్ధంలో U.S.A. డాలర్ బాగా ఖర్చు చేసిన దానికన్నా సంపాదించుకొన్నది ఎక్కువని యూరోపియన్ చరిత్రకారులు భావించారు. అంతేగాక సకాలంలో సహాయం అందించక పోయినట్లయితే, జర్మన్ యుద్ధయంత్రం క్రింద, మిత్రరాజ్యాలవారు నలిగిపోయి ఉండేవారు అని అమెరికన్లు అనుకొన్నారు.

(11) ఉత్పత్తి రంగాలలో ప్రతిష్టంభన

యుద్ధానికి అవసరమైన ఉత్పత్తులు మినహా అన్ని ఉత్పత్తి రంగాలు ప్రతిష్టంభనలో పడ్డాయి. యూరప్‌లో దేహ దారుఢ్యం కలవారినందరినీ సైన్యం, నౌకాదళంలోకి గాని, వారికి సరఫరాలు చేసే ఫ్యాక్టరీలలోనికి గాని తీసుకున్నారు. ప్రపంచ పారిశ్రామికరంగం నిలిచిపోయింది. అనేక దేశాలను ద్రవ్యోల్బణం ముంచెత్తింది. దీనికి తోడు 1918 నాటికి యూరప్‌లోని అనేక భాగాలలో తీవ్ర కరువు తాండవించింది. రైతులను కూడా సైన్యంలోకి తీసుకోవడంతో ప్రపంచంలోని అనేక

దేశాల్లో అరాచకత్వం ప్రబలంగా ఉంటుంది. ఉదాహరణకు
ఇరాక్ కువైట్ ప్రాంతం యొక్క సరస్సులను
జలాంతర్గాములు ధ్వంసం చేశాయి. సహజవాయువుల
మూసివేయడం, రవాణా మార్గాలను ధ్వంసం
చేయడంవల్ల సరస్సులు విచ్ఛిన్నం అయ్యాయి.
యుద్ధం సామాజిక క్రమంలో ఉన్న స్థిరత్వాన్ని
నాశనం చేసింది. (యుద్ధంలో అధికారంగా ఉండి
ప్రజల జీవనశైలికి ఆధారపడిన ప్రపంచ వర్తకాన్ని
గాడిలో పెట్టి నడిపించే ఆర్థిక వ్యవస్థను కూడ
ఈ యుద్ధం నాశనం చేసింది.) ఈ విధంగా ఆర్థిక
జీవనాన్ని అస్తవ్యస్తం చేయడం, ప్రపంచ వర్తకాన్ని
విచ్ఛిన్నం చేయడం మొదలైన ప్రపంచ యుద్ధ
ఫలితాలను, గడిచిన పెద్దలను వేలకొలది ఫలితాలని
చెప్పవచ్చు.

పాశ్చాత్యకంగా ఐరోపా ఉన్నత స్థితిలో విఘాతం:
మొదటి ప్రపంచ యుద్ధం ప్రపంచంలో ఐరోపాకు
(12) గల పారిశ్రామిక దిగ్గజాలను ఆర్థికలను
పట్టు సడలించేలా చేసింది. సాంకేతికంగా
పారిశ్రామికరణను చెందిన ఐరోపాను ప్రపంచ
ఆర్థిక వ్యవస్థకు దూరం చేసింది. అయితే
యుద్ధానంతరం ఐరోపా తిరిగి తన పాత్ర
నిర్వహణకాలం చూసినప్పుడు ఇతర ఖండాల
తన అవసరం తీర్చడానికి తయారయ్యే నిజం
తెలుసుకుంది. U.S.A. పారిశ్రామికత్వంలో
విపరీతంగా పెరిగి దాని ఉత్పత్తులు మార్కెట్లు
పెరిగాయి. రష్యా అమెరికాలోను, ఇండియాలోను

నూతన గృహ పరిశ్రమలు వృద్ధి చెందాయి. దూర ప్రాచ్యంలోని జపాను, చైనా, ఇండియా, పడమట అమెరికా మార్కెట్లను తన జోళ్ళ ఉత్పత్తులు, ఇతర తయారీ సరకులతో ముంచెత్తి, ~~[illegible]~~ అమ్మకాలలో పోటీ నుంచి ఏర్పడిన ఉత్పత్తుల సరఫరా వల్ల ఏర్పడిన పాలిని ప్రారంభించింది. (ఆధిక్యమునకు ప్రాధాన్యమున్న అంతర్జాతీయ వర్తకం క్షీణించి మార్పు చోటుచేసుకొనది.) 1913 నాటి బ్రిటిష్ ప్రపంచము ప్రాబల్య సామ్రాజ్యమునకు చరిత్ర గర్భంలో కలిసి పోయినది. విజయము నొందిన జాతీయవాద (nationalism) సమయాలలో పుట్టిన బ్రిటిష్ వ్యవస్థ [illegible] ప్రాముఖ్యత తగ్గింది. దీనికోసం (ప్రపంచ ప్రాబల్య వర్తకానికి బదులు, సుంకముల (దిగుమతులపై) లో కూడిన
(13) విధానాన్ని కొనసాగించవలెనని అనేక దేశాలు భావించాయి.) పూర్తిగా పారిశ్రామికీకరణ చెందిన దేశాలు తమ పరిశ్రమలను పోషించి, కాపాడుకోవాలని భావించాయి. పారిశ్రామికీకరణం చెందుతున్న (ఇటువంటి దేశాలు విస్తృతమైన తమ ఆర్థిక వ్యవస్థలను పరిరక్షించుకోవడం ~~[illegible]~~ (కొత్త పోటీదారుల నుండి) అవసరమని భావించాయి. ఈ పరిస్థితులలో, తమకు ~~[illegible]~~ వలసలు, నౌకా బలం ఇంకేమున్నదికంటే ఎక్కువ అవసరం అనిపించాయి.

(14)

నిరుద్యోగం పెరగడం: యుద్ధానంతరము నిరుద్యోగ సమస్య తీవ్రరూపము దాల్చినది. యుద్ధ అవసరముల కోసం ఉత్పత్తి చేసిన ఆయుధాలు, మందుగుండు సామగ్రి మొదలైన వాటి పెద్ద డిమాండ్ కోసం నడుపబడిన అసంఖ్యాకమైన ఫ్యాక్టరీలు యుద్ధానంతరం మూసివేయడంతో వాటిలో పని చేసిన కార్మికులు నిరుద్యోగులుగా మారిపోయారు. రద్దు పరచబడిన పటాలముల సంఖ్య సైనికులకు ప్రత్యామ్నాయ పని కల్పించవలసి వచ్చినది.

పారిశ్రామిక రంగంలో మార్పు: యుద్ధకాలంలో గ్రామీణ నిర్మాణాలకు డిమాండ్ ఏర్పడటం, తక్కువ కాలవ్యవధిలో అధిక ఉత్పత్తి (ముఖ్యంగా ఆయుధాలు, మందుగుండు సామగ్రి వంటివి) అవసరం కావటంతో పరిశ్రమలలో యాంత్రీకరణ అధిక ప్రాధాన్యం పొందాయి* అంతే (15) గాక, సాంకేతిక రంగంలో పరిశోధనల ఫలితంగా మెరుగైన ఉత్పత్తులు, యంత్రాలు [illegible] ఆధారపడటం [illegible] (ఉదా: [illegible] / నూతన ఉత్పత్తులు [illegible]) [illegible] ప్రత్యామ్నాయ [illegible] కొత్త రకాల [illegible] పెరిగింది. [illegible] మొదలైన్నే, [illegible] విమానాల [illegible] 'రబ్బరు' (rubber) ను ఉపయోగించటం [illegible] [illegible] పెరిగింది. విమానం [illegible] రవాణా యుద్ధానికి కూడా ఉపయోగపడి నిరంతరం

* పరిశ్రమలలో మహిళల వృత్తి [illegible] ముఖ్యంగా [illegible] పెరిగింది. [illegible] యుద్ధ కాలంలో [illegible] [illegible] మహిళలు [illegible] పాల్గొనటం [illegible]

పోయింది. రానున్న మరో ప్రపంచ యుద్ధానికి దారితీసిన ముఖ్యమైన పాత్ర నిర్వహించే అవకాశం కల్పించింది.

WWI ఫలితాలు

ఆర్థిక

1. భారీ వినాశనం
2. ఆర్థిక దివాళా
3. ద్రవ్యోల్బణం
4. ప్రజలపై పన్నుల భారం
5. నష్టపరిహారం – ఓడిన దేశాలకు భారం
6. ప్రణాళికాబద్ధ ఆర్థిక వ్యవస్థ ✓
7. వార్ సోషలిజం
8. జాతీయపరమైన ఆర్థిక వ్యవస్థ (దిగుమతులపై సుంకాలు) ✓
9. విదేశీ వర్తకం, క్రెడిట్ - నియంత్రణ
10. అమెరికా ప్రపంచ ఆర్థిక శక్తిగా ఆవిర్భవించింది. ✓
11. డాలర్ అంతర్జాతీయ మారక ద్రవ్యమైంది.
12. ఉత్పత్తి లో ప్రతిష్టంభన
13. ప్రపంచ వర్తకం విధ్వంసం
14. యూరోపా పారిశ్రామిక ఆధిపత్యం బీటలు వారింది. ✓
15. స్వేచ్ఛా వాణిజ్యానికి బదులు సుంకాల విధానమే మేలని
16. నిరుద్యోగం
17. యాంత్రీకరణ, S&T ద్వారా అధిక ఉత్పత్తి ✓
18. పొట్టిదైన పని దినం
19. వర్తకం, పరిశ్రమల నియంత్రణలకు బదులు జాతీయ నియంత్రణ

మొదటి ప్రపంచ యుద్ధం-సామాజిక ఫలితాలు:

మొదటి ప్రపంచ యుద్ధం అంతమైందన్న వార్త ప్రపంచాన్ని సంతోషంలో ముంచెత్తింది. నాలుగు సంవత్సరాలుపైగా సాగిన ఈ మారణహోమం దాంతో ఆగిపోయింది. నాటి సమకాలికులు ఊహించిన ~~అపార జన నష్టం~~ దానికంటే ఎక్కువ ఆర్థిక ప్రభావం చూపిన యుద్ధం, సామాజిక ప్రభావం విషయంలో మాత్రం ఊహాగానాలను మించిపోయింది.

1. అపార నష్టం: భారీ ఆస్తినష్టం ఈ యుద్ధం వల్ల భౌతిక వనరులకు, ఉత్పాదక సామర్థ్యాలకు, మానవ వనరులకు అపార నష్టాన్ని కలిగించింది. 65 మిలియన్ల మంది ఆయుధాలు ధరించి పోరాడిన ఈ యుద్ధంలో 8 మిలియన్లకుపైగా మరణించారు. దాదాపు 80 లక్షల మంది గాయపడ్డారు. వీరిలో ఒక వంతు మంది పూర్తిగా వికలాంగులయ్యారు. మరణించిన వారిలో ఎక్కువ మంది 40 సంవత్సరాల వయసు లోపు వారే. ఒక కోటి మంది అనాధలయ్యారు. రష్యా, మధ్య యూరప్, ఇటలీ, ఫ్రాన్స్, బ్రిటన్‌లలో దగ్గర బంధువునో, మిత్రులనో పోగొట్టుకోని కుటుంబం లేదు. ఈ యుద్ధంలో పాల్గొన్న దేశాల ప్రజలలో ఈ అనుభవం ఒక పీడకలగా మారింది. వృద్ధులు, పిన్న వయస్కులు ఈ యుద్ధంవల్ల మానసికంగా, శారీరకంగా బాగా కృంగిపోయారు.

యుద్ధానంతరం ప్రబలిన అంటువ్యాధులు ~~1918~~ 1918లో యుద్ధం అంతమైన వెంటనే ప్రబలాయి. 1918లో ఇన్‌ఫ్లుయంజా వ్యాధి ప్రబలి లక్షలాది మంది

2. జెనొసైడ్ (Genocide): ఒక వ్యవస్థీకృత ప్రభుత్వ
సాధారణంగా ప్రభుత్వాలు (ఒక దేశ ప్రభుత్వం), ఒక
జాతీయ (national) ~~[illegible]~~, రాజకీయ, జాతి
(తెగ) మత పరమైన (ethnic or religious)
సమూహాన్ని ఒక పద్ధతి ప్రకారంగా అంతం చేయడాన్ని
జెనొసైడ్ అంటారు. మొదటి ప్రపంచ యుద్ధకాలంలో
టర్కీ దేశంగా మొదటిసారి ఒక పెద్ద జాతిని
ఆర్మీనియన్ సామూహికంగా (2) నిర్మూలించే ప్రయత్నం
జరిగింది. టర్కీ దాదాపు 1.5 మిలియన్ల
ఆర్మీనియన్లను చంపివేసింది.

3. అపాట్రైడ్ (Apatride): భారీ యుద్ధ కారణంగా
~~[illegible]~~ వారి సొంత ఇంటి నుంచి వెళ్లగొట్టబడిన (uprooted)
లేదా రాజ్యము (దేశము) ఏదీ లేకుండా పోయిన
(Stateless) ప్రజా సమూహాలను అపాట్రైడ్ అంటారు.
మొదటి ప్రపంచ యుద్ధ ఫలితంగా భారీ సంఖ్యలో
ప్రజలు తమను దేశం అంటూ లేకుండా, ~~[illegible]~~ నివాసం లేకుండా
~~లేకుండా [illegible]~~ మిగిలిన వారయ్యారు.
రష్యన్ విప్లవం, దాని తో పాటు అంతర్యుద్ధం
కారణంగా 20 లక్షల మంది రష్యా నుండి పారిపోయారు.
1 కోటి 30 లక్షల మంది గ్రీకులు గ్రీస్ దేశానికి
బలవంతంగా టర్కీ నుంచి వలస వచ్చారు. 1914-22
సంవత్సరాల మధ్య కాలంలో దాదాపు 40 నుండి
50 లక్షల శరణార్థులు తయారయ్యారు. వీరికి
సహాయార్థము ~~[illegible]~~ నానాజాతి సమితి ఒక

శరణార్థుల సంస్థ నూ F. నాన్‌సేన్ (Nansen) నేతృత్వంలో ఏర్పాటు చేసింది. నాజీల నుండి పైకపడిన వర్గ సిద్ధాంతులలో, జాతి లేని అధికారాల చేత జాతి లేని బడిన వ్యక్తులకు (దీనిని నాన్‌సేన్ పాస్‌పోర్టు అని పిలిచేవారు) 50 దేశాలకు పైగా "ట్రావెల్ డాక్యుమెంట్"గా అంగీకరించబడింది.

(4) ప్రజలలో అసంతృప్తి: నూతన వాదాల పుట్టుక: యుద్ధ సమయంలో, రాబోయే ఆనందదాయకమైన ప్రపంచ గురించి రాజకీయ నాయకులు, ప్రభుత్వాలు వాగ్దానాలు చేశారు. దీని తరువాత గత యుద్ధాలు ఉండవు. ఆయుధాగారాలలో పనిలేదు, దేశాల మధ్య ఘర్షణలు శాశ్వతంగా తొలగిపోతాయి. నేరాలు అనేవి ఉండవు అని నమ్మించారు. కానీ యుద్ధం అనంతరం ఒప్పందాలలో కఠిన వస్తువుల మధ్య రాజీ పడడం, తూర్పు యూరప్‌లో ఆగని హింసా ఘర్షణలు, బాల్కన్ కల్లోలం, మధ్యప్రాచ్యం, ఆసియాలలో చెలరేగిన హింసాకాండ, దేశాల మధ్య నిరంతర అవిశ్వాసం, ఆర్థిక మాంద్యం అన్నీ ముఖ్యంగా సాధారణ ప్రజానీకంలో తీవ్ర అసంతృప్తి పెరుగుతుంది. కొంత మంది తాము సమ్మతిగా ఉటోపియన్ (Utopian) జీవనం గడుపుతున్నామని భావించగా, మరికొందరు ఆదర్శాలు ఆచరణలో విఫలమయ్యాయని భావించారు. సాధారణ మానవులు ప్రయోజనాలు పరిరక్షించడంలో అన్ని

(ప్రభుత్వాలు విఫలమవుతాయని మరికొందరు (153)
నిర్ణయానికి రాగా, మానవకృషి నష్టం అనేది వేళ్లు
తోడని రుజువైందని కొందరు నిర్ధారించారు.
ఈ వివిధ మానసిక ధోరణుల నుంచి బయటపడటానికి
రానురాను కొంతమందిలో ఉద్యమం బలం పుంజుకొంది.
ఇంకా హింసాత్మకమైన జర్మన్ నాజీయిజం వంటి
వాటికి నియంతల సిద్ధాంతాలు పుట్టాయి. అస్తిత్వ కర్తలు,
నవలాకారులు, వర్ణ చిత్రకారులకు విశేష ప్రచారం
లభింపజేసిన పలాయనవాదం వంటివి పుట్టాయి.
ఆ తరువాత విధివాదం (Fatalism) వంటివి
కూడ ప్రచారంలోకి వచ్చాయి. ఏదైనా అదృష్టాన్ని
బట్టి జరుగుతూ ఉంటుందని, అదృష్టం లేకపోతే
విధివ్రాతల నుంచి రక్షించుకోలేమని చెప్పే ఈ
విధివాద ధోరణులు ఓస్వాల్డ్ స్పెంగ్లర్ (Oswald
Spengler), సోరెన్ కీర్కగార్డ్ (Soren Kierkgard)
వంటివారి రచనల్లో గోచరిస్తాయి.

జననష్టం, సామాజిక సమస్యలు: మొదటి ప్రపంచ
యుద్ధంలో ~~జరిగి~~ ఒక దేశంకు జరిగిన జననష్టం,
ఆ దేశపు మొత్తం జనాభాకు ఎంత నష్టంలో
ఉంది అనే అంశం, ఆ దేశం తిరిగి పుంజుకోవడానికి
దానిపై ప్రభావం చూపింది. ఉదాహరణకు
రష్యా ~~దాదాపు~~ అన్ని దేశాలకంటే ఎక్కువగా దాదాపు 20లక్షల మందికి పైగా జనాన్ని కోల్పోయినా

~~అది~~ ~~అది~~ కాని సామాజిక పరంగా నష్టం ఎంతగానో లేదు
జనాభా ఎక్కువ గనుక. అది ఉత్పత్తిజనాభాలలో
మొదటి వారంలో ~~జ~~ జనాభాను మార్పు లేదు కలిగి ఉన్న
(ఫ్రాన్సు) కోల్పోయిన జనం 1.5 మిలియన్లు అయినా
దానికి సామాజిక పరంగా నష్టం ఎక్కువ
జరిగింది. కాని [పలు దేశాలలో జరిగిన జననష్టం
~~జ~~ లింగ (sex) పరంగాను, వయో గ్రూపుల (age groups)
పరంగాను జనాభా నిర్మాణాన్ని తీవ్రంగా
ప్రభావితం చేసింది.] మొగవారిలో చూసినట్లు (నాల్గవ భాగంలో)
~~ఈ~~ ఈ యుద్ధం 19 వ శతాబ్దం చివర [illegible]
పుట్టిన వారి ఎక్కువ మంది [illegible] ఉంది.
ఉదాహరణగా బ్రిటన్ లో ~~1~~ 1911 లో ప్రతి 1000 మంది
మగవారికి ~~1067~~ 1067 మంది స్త్రీలుండగా,
1921 లో ప్రతి 1000 మంది మగవారికి 1093
మంది స్త్రీలున్నారు. [అదే, మగ జనాభా నష్టం వల్ల
గల ఈ తేడా ఎక్కువగా పెరగడంతో
~~అధిక సంఖ్యలో~~ అధిక సంఖ్యలో గల స్త్రీల సమస్య
~~[illegible]~~ పెళ్ళి కాని యువతుల (పెరిగింది) యుద్ధ కాలం
~~సమయం~~ సంవత్సరాలలో జనన రేటు తగ్గినప్పటికి
తగ్గి, యుద్ధానంతరం తిరిగి ఎక్కువగా
పెరిగింది. చిన్న పిల్లల [యుద్ధ కాలంలో కుటుంబ
జీవనం విచ్ఛిన్నంగా అస్తవ్యస్తమయింది]
అర్థమవుతుంది. యుద్ధ ఫలితంగా 1955 వరకు
సుమారు 40 సంవత్సరముల వయసున్న వయో గ్రూపులో

తీవ్ర లోటు ఉంది. జనాభా పై యుద్ధం చూపిన
ప్రభావం, యుద్ధానంతర కాలంలో చాలా సంవత్సరాలు
పాటు కొనసాగింది. 1930 సం లో పాఠశాలల్లో
11 సం॥ - 15 సం॥ వయస్సు గలిగిన విద్యార్థుల
సంఖ్య చాల తక్కువగా వుంది, 6 సం॥ - 10 సం॥
వయసు గలిగిన విద్యార్థుల సంఖ్య చాల ఎక్కువ
గా వుంది, సమస్యలు సృష్టించాయి.

స్త్రీ విమోచనము : మొదటి ప్రపంచ యుద్ధం కోసం
సైనిక బలగాల అవసరాల వలన, పారిశ్రామిక ఉద్యోగాల
(ఆయుధాల తయారీ, మందు గుండు పరిశ్రమలలో)
అవసరాలు కూడా అంతే కావడంతో యువకుల
ఖాళీ భర్తీ చేయవలసిన అవసరం ఏర్పడింది.
మగవారు ఎక్కువ మంది యుద్ధభూమికి వెళ్లటంతో
స్త్రీలు ఫ్యాక్టరీలు, పొలాలు, ఆఫీసులు, స్వచ్ఛంద
సేవలు, ఆసుపత్రులు, పాఠశాలలు మొదలైనవాటిలో
ఎక్కువగా పని చేయటం ప్రారంభించారు. మగవారి
సరసన సమాన హోదాలో, స్థాయిలో పని చేశారు.
~~సమానత్వం~~ మగవారితో సమాన స్థాయి, హోదా
హక్కుల కోసం వారి శ్రమను గుర్తించబడింది.
వారి పట్ల పాత సంప్రదాయ పద్ధతిగా ఉండే గాదలు
కలవడంతో, వారికి ఫ్యాక్టరీలలోను, వ్యాపార సంస్థలలోను
ప్రత్యేకంగా ఉద్యోగం దొరకడం తేలికయింది.
ప్రతి దేశంలో స్త్రీ విమోచనోద్యమం వేగవంతం
అయినది. స్త్రీలకు స్వేచ్ఛ (6) పలు హక్కులు లభించాయి.

వారి రాజకీయాలలో ఇది ప్రాధాన్యత గల్గారు. (1918లో వారికి ఓటు హక్కు కూడ ఇవ్వబడింది)

సామాజిక విప్లవాత్మక మార్పులు: వీరంగా ఆయా వ్యక్తుల్లో (ప్రమాదకరం ఐయిన యుద్ధం వల్ల సామాజిక పోరాట సాధించబడింది. సారాంశాలలో నివాసం ఉండి యుద్ధం చేయటం వల్ల (వివిధ సామాజిక వర్గాలమధ్య ఉన్న పేద-ధనిక తేడాలు.

(7) సాంఘిక విధానాలలో తేడాలు వచ్చాయి)

సామాజిక నైతిక వర్తనంలో చెప్పదగిన మార్పులు వచ్చాయి. (వర్తక వ్యాపారాలలో పరిశ్రమలలో (కూడా) పోటీ తత్వానికి బదులు జాతీయ నియంత్రణ, (అదుపు చేయబడినాయి) ప్రైవేటు వ్యక్తుల లాభార్జించటం మంచి పనిగా భావింపబడక, అట్టి లాభార్జన పరులను ద్వేషించసాగారు (యుద్ధ భయం ప్రజలందరిని సహనశీలురుగా మార్చినది.)

ఆర్థిక ఫలితం

(8) (విద్య కుంటుపడటం) యువకులందరినీ సైన్యంలోకి తీసుకున్నందున ఐరోపా రాజ్యాలన్నింటిలో విద్య కుంటుపడినది. చదువుకునే విద్యార్థులు గణనీయంగా తగ్గారు. విద్యా సంస్థలు వెలవెల పోయినవి. విద్య, సాధారణ శాస్త్రీయ విజ్ఞాన కార్యకలాపాలను లేకుండా సైనిక అవసరాలకు అనువుగా మళ్లించారు.

(9) (ప్రచార సాధనాలపై నియంత్రణ: ప్రచార సాధనాలైన వార్తా పత్రికలు, రేడియో మొదలైన వాటిపై అదుపు నియంత్రణ బాగా పెంచబడి, వాటి పనితీరుకి అడ్డంకి ఏర్పడింది.

పలు దేశాల్ని సైనికదాడి కారణాలు, ప్రచారాలు (157)
వక్రీకరించారు.

కార్మికులకు గుర్తింపు (10): ఈ యుద్ధం వలన కలిగిన ముఖ్య ఫలితాలలో కార్మికులకు తగిన గుర్తింపు నివ్వటం ఒక ముఖ్యాంశం. యుద్ధానంతరం కార్మికుల సంక్షేమం పట్ల శ్రద్ధ వహించటం కోసం ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ (ILO) ను ఏర్పాటు చేశారు. ఏనిదినం అంతర్జాతీయ ప్రాధాన్యత ఉంది. నవంబరు 8/11 విరమణ దినం ఒక ఆచారంగా తనబడింది. సృష్టిపడిన యుద్ధము వుంది

మైనారిటీల సమస్య (11): ఈ యుద్ధం మైనారిటీల సమస్యను లేవనెత్తినది. ఉడ్రో విల్సన్ 14 సూత్రాలలో ఒకటైన జాతీయ స్వయం నిర్ణయాధికారాలు నూతన దేశాల ఏర్పాటు చేయటంలో కొంతవరకు) వహించబడినదని చెప్పబడినప్పటికి, ఇతర బలమైన కారణాలవల్ల ఈ సూత్రము పూర్తిగా పాటించబడలేదు. ఫలితంగా మిలియన్లకొలది జర్మన్లు, మగ్యార్లు తాము నివసిస్తున్న దేశం నుండి వేరుచేయబడ్డారు. ఆస్ట్రియా 4 మిలియన్ల జర్మన్లను కోల్పోయింది. ఈ జర్మన్లు, మగ్యార్లు చెకొస్లొవేకియాలో చేర్చబడ్డారు. జర్మనీకి చెందిన ఒక మిలియన్ మంది పోలాండ్‌లో చేర్చబడ్డారు. హంగరీ దాదాపు 3 మిలియన్ల మగ్యార్లను కోల్పోయింది. వారిలో 2 మిలియన్లు సరిహద్దుకు అవతల దగ్గరలో నివసించటం జరిగింది. తమ సహచరులు పరదేశీ ప్రభుత్వాల క్రింద మనుగడ

పాటించవలసి వస్తుందని, ధీర్ఘకాల ~~[illegible]~~ దేశాలు,
తన మార్కెట్లు పరదేశ మైనారిటీని కలిగివుండే
స్థితికి వచ్చింది. హంగరీ జనాభాలో మగ్యార్లు కాని
వారు దాదాపు 1/5 వంతు ఉన్నారు. దీని
పర్యవసానంగా, మైనారిటీల హక్కుల పరిరక్షణ
ఒప్పందాలున్నప్పటికీ, జాతుల మధ్య గొడవలు
జరగడం ప్రారంభించాయి. మిలటరీ ఒప్పందాల
నిబంధనలు బుజ్జగింపుగా, విశ్వాస ఘాతుకంగా
అమలు జరపబడక పోవడానికి దారి
తీశాయి. ~~ఈ~~ మైనారిటీల సమస్య యూరోప్
కల్లోలమునకు ముఖ్యకారణముగా పరిణమించినది.

సంధి ఫలితాలు

1. నానాజాతి సమితి
2. [illegible]
3. ఆర్బిట్రేషన్
4. మాండేట్ల ఏర్పాటు
5. [illegible]
6. (స్త్రీ) విమోచనం
7. సాంఘిక వర్గాల [illegible]
8. విద్య ↓
9. ప్రసార సాధనాలు [illegible]
10. [illegible]
11. మైనారిటీల సమస్య.

9.12.03 <u>మొదటి ప్రపంచ యుద్ధం</u>.. <u>రాజకీయ ఫలితాలు</u> (159)

1. <u>జాతీయ శక్తుల విజయం</u> [వియన్నా (1) కాంగ్రెస్ (1815) నందు విస్మరింపబడిన <u>జాతీయతా భావము</u> <u>వర్సైల్స్</u> సంధి (అనగా శాంతి 14 సూత్రములలో) లో చోటుచేసుకొని, దాని ప్రాతిపదికగా ఐరోపా రాజకీయ పటము పునర్వ్యవస్థీకరింపబడుట ఒక మహత్తర పరిణామము. జార్ రష్యన్ సామ్రాజ్యము నుండి ఎస్తోనియా (Esthonia), లాట్వియా (Latvia), ఫిన్లాండ్ (Finland), లిథుయేనియా (Lithuania) అను నాలుగు స్వతంత్ర రిపబ్లిక్‌లు ఏర్పడినాయి] 18వ శతాబ్దము చివర నాల్గవ భాగములో మూడు రాజ్యములు తమ పంచుకున్న ప్రాంతములను ఏకం చేసి పోలెండ్ దేశం తిరిగి ఏర్పాటు చేయబడింది. పూర్వమున్న ఆస్ట్రియా-హంగరీ అదృశ్యమై, దాని మధ్య భాగము నుండి జెకొస్లొవేకియా అను నూతన రాజ్యమేర్పడినది. ఆస్ట్రియా-హంగరీ యొక్క కొన్ని ప్రాంతములు రుమేనియా, ఇటలీ, సెర్బియా- (ప్రస్తుతం యుగోస్లావియా) లకు కలుపబడ్డాయి. ఆల్సేస్-లొరైన్ ప్రాంతాన్ని ఫ్రాన్సుకు తిరిగి ఇవ్వటం, స్లెష్విగ్ (Schelswig) ప్రాంతాన్ని (డేనిష్ భాష మాట్లాడే ప్రాంతం) డెన్మార్క్‌కు కలపటం జాతీయతావాదుల చిరకాల వాంఛను నెరవేర్చినట్లయినది.

[జాతీయతా భావము ప్రభావం <u>కేవలం</u> <u>ఐరోపాకు మాత్రమే పరిమితం కాక</u>, ఆసియా, ఆఫ్రికా

రెండాలకు కూడ వ్యాపించునది. అది జాతీయవాద
వాదము చైనాలో చెలరేగుట తెలియజేసినది. ఈజిప్టు
నాటు అనేక ఉద్యమాలు జరిపించునది. ఈజిప్టులో
ఏర్పడిన జాతీయవాద భావనను బ్రిటన్ అంగీకరించి
1922 లో 'రక్షిత రాజ్యం' (protectorate) ను
రద్దు చేసినది.

ఐర్లాండ్ లో జాతీయ వాదము సాధించిన
విజయము ఎంతో ప్రముఖమైనది సందర్భమున గమనార్హము
20 వ శతాబ్దం (మొదటి) సంవత్సరాలలో ప్రారంభమైన
సిన్ ఫిన్ (Sinn Fein) ఉద్యమం, విప్లవవాద
ఉద్యమంగా మార్పుచెందింది. 1918 లో సిన్ ఫినర్లు
డబ్లిన్ (Dublin) వద్ద ఒక స్వంత పార్లమెంటును
ఏర్పాటు (the Dail Eireann) ఏర్పాటు చేసినారు,
డి వలెరా (De Valera) ను అధ్యక్షునిగా ప్రెసిడెంట్‌గా
ఎన్నుకొన్నారు. అదే సమయంలో ఐరిష్
రిపబ్లికన్ ప్రకటించబడిన పార్లమెంటు చేయబడి
(బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా గెరిల్లా యుద్ధం
ప్రారంభం జరిగింది. హింసాత్మక చర్యలు,
హత్యలు దోపిడీలు జరుగుచున్నవి. చివరకు
క్రమంగా చివరకు సమాధానం ప్రయత్నం (ప్రయత్నాలు)
జరిగింది. చివరికి బ్రిటన్, ఐర్లాండ్ లో
సంప్రదింపులు జరిపింది. ఫలితంగా 1921 లో
ఒక ఒప్పందం కుదిరింది. దీని ప్రకారంగా

పాలస్తీనియన్ స్టేటస్ లో ఒక స్వేచ్ఛా ఐరిష్ రాజ్యం ఆవిర్భవించింది. ప్రస్తుతం ఉత్తర ఐర్లాండ్ గా పిలువబడుతున్న ఉల్‌స్టర్ (Ulster), స్వేచ్ఛా రాజ్యానికి బయటే ఉండటానికి నిర్ణయించుకొంది.

జాతీయ భావానికి ఆర్థిక ప్రాధాన్యత ఇవ్వబడింది *

వలసవాదానికి దెబ్బ: జర్మనీ ఓటమికి బాధ్యులు కూడా కర్తలయిన చైనీయులు, ఇండియనులు, ఇండో-చైనీయులు భావించి తమ జాతీయ వాంఛల కొరకు ఆందోళన ప్రారంభించారు. అమెరికా సంయుక్త రాష్ట్రాల వారి ఆసియా దేశాలు కూడా యూరోపియన్ ప్రభువులు, యుద్ధ సంబంధమైన సేవలు, సరఫరాలు అందించాయి. 1914-18 మధ్య జరిగిన సంఘటనలవల్ల విప్లవించిన జాతీయ భావం, వలసవాదాన్ని బాగా దెబ్బతీసింది. ఆసియా ఖండంలో "స్వయం నిర్ణయాధికారం" అనే నినాదం మార్మోగింది. స్వయం నిర్ణయాధికారవాదం వల్ల బ్రిటిష్ సామ్రాజ్యానికి గొప్ప ముప్పు ఏర్పడింది. 1918 తరువాత బ్రిటిష్ సామ్రాజ్యం కింద ఉన్న పాలిత ప్రజలు స్వాతంత్ర్యం కోసం ఉద్యమించిన ఉత్సాహంతో పోరాడారు. ఇండియా, మలయా, సింహళం, బర్మాలలో ప్రభవించిన జాతీయోద్యమాలు డచ్, ఫ్రెంచ్ సామ్రాజ్యాలకు పాకాయి.

(3) అంతర్జాతీయ భావవ్యాప్తి: ఈ యుద్ధం వల్ల మొదటిసారిగా ప్రపంచం అంతటా అంతర్జాతీయ భావం ఏర్పడింది. అంతర్జాతీయ అవగాహన పెరిగింది. ఇలాంటి

ఖండాల ప్రజలలో కూడ రాజకీయ చైతన్యం పెరిగినది.

ప్రజాస్వామ్య వ్యాప్తి : ఈ యుద్ధం తరువాత యూరోపియన్ దేశాలలో ప్రజాస్వామ్య వ్యాప్తి చెప్పుకోతగింది. శతాబ్దాల తరబడి ఐరోపాను పాలించిన నాలుగు ప్రసిద్ధి చెందిన సామ్రాజ్యాలు - వంశాలు (4) కూలిపోయినవి.

ఉదా. 1. ఆస్ట్రియా సామ్రాజ్యము, దానిని పాలించిన హాబ్స్ బర్గ్ వంశం

2. జర్మనీ సామ్రాజ్యము, దానిని పాలించిన హోహెంజలర్న్ వంశం

3. రష్యా సామ్రాజ్యం దానిని పాలించిన రోమనోవ్ వంశం

4. టర్కీ సామ్రాజ్యం దానిని పాలించిన ఒట్టోమన్ వంశం.

ఈ సామ్రాజ్యాలు కూలిపోవడంతో ఐరోపా రాజకీయ వ్యవస్థలో గొప్ప మార్పు వచ్చినవి కూలిపోయినవి. సామ్రాజ్యాలు కూలిపోయిన తర్వాత ఆయా దేశాలలో రిపబ్లిక్‌లు వెలసినవి. జర్మనీలో హిడెన్‌బర్గ్ నాయకత్వంలో వైమర్ రిపబ్లిక్, రష్యాలో బోల్షివిక్ రిపబ్లిక్, ఆస్ట్రియాలో ప్రజాస్వామ్య రిపబ్లిక్, టర్కీలో ముస్తఫా కెమల్ పాషా నాయకత్వంలో (ప్రజా రిపబ్లిక్) అమలు లోనికి వచ్చినవి. ఈ దేశాలలో ప్రజలు పరిపాలనలో భాగస్వాములయ్యారు.

యిది రాజకీయంగా, సాంఘికంగా కూడా వచ్చిన అతి పెద్ద మార్పు. పాలితులు, పాలకులు అన్న భేదం పోయింది. సర్వమానవ సమానత్వం అనేది ఉన్నత ఆశయానికి నాంది పలికింది.

1922లో టర్కీ దేశంలో సుల్తాను తర్వాత ఖలీఫాలో కూడ రాజరికం రద్దు చేయబడి, రిపబ్లిక్

స్థాపించబడింది.

చాలా సందర్భాలలో చర్చిలు ప్రజలు యుద్ధంలో విజయుడైన నాయకులకు రాబోయే పాలన అసమర్థులని అంటున్నట్లు, దేశంలోని రాజకీయ అస్థిరత అరాచకాలను అణచివేస్తూ ప్రజాస్వామ్య రాజ్యాల పట్ల వైఖరులకు మద్దతునిచ్చారు. ఒకటి రెండు చోట్ల కమ్యూనిజంను బలపరిచారు.

<u>రష్యాలో కమ్యూనిస్టు ప్రభుత్వం</u>: ఈ యుద్ధం రష్యాలో జార్ చక్రవర్తుల ~~పాలనను~~ అంతం ప్రభుత్వాన్ని తొలగి, బోల్షివిక్ విప్లవానికి విజయం తెచ్చింది. ఆ దేశంలో ప్రపంచంలో మొదటి సారిగా (5) కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడింది. అందుకు పరోక్షంగా తోడ్పడింది. మొదటి ప్రపంచ యుద్ధమే లేకుంటే రష్యాలో కమ్యూనిస్టు ప్రభుత్వం వచ్చేది కాదు. తరువాత మొదటి ప్రపంచ యుద్ధం రష్యాలో కమ్యూనిస్టు విప్లవ విజయానికి, ప్రపంచంలో కమ్యూనిస్టు సిద్ధాంతము అనే నూతన అధ్యాయం ప్రారంభం అగుటకు పరోక్షంగా కారణమైనది.

<u>నూతన సిద్ధాంతాలు: మధ్య యూరోపాలో నియంతృత్వ ప్రభుత్వాలు</u>: యుద్ధానంతరము యూరోపా దేశాలలో పెక్కు క్లిష్టమైన సమస్యలు ఏర్పడ్డాయి. కొన్ని దేశాలలో ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఈ సమస్యలను పరిష్కరించుటలో విఫలమైన కారణంగా ఆ దేశాలలో ప్రజాస్వామ్య వ్యవస్థల పట్ల ప్రజలకు విశ్వాసము సన్నగిల్లింది. దీని ఆసరాగా చేసుకొని నియంతలు

ప్రజాస్వామ్య వ్యతిరేక రూపమైన ఫాసిజం (ఇటలీలో ముస్సోలినీ నాయకత్వాన) బోల్షివిజం (రష్యాలో లెనిన్ నాయకత్వాన), నాజిజం (జర్మనీలో హిట్లర్ నాయకత్వాన, మిలిటరీ నియంతృత్వం (స్పెయిన్‌లో జనరల్ ఫ్రాంకో నాయకత్వాన) ఆ దేశాలలో ప్రభుత్వాలు నెలకొల్పారు. ఈ దేశాలలో ప్రజాస్వామ్య మౌలిక సూత్రాలైన వాక్ స్వాతంత్ర్యము, పత్రికా స్వేచ్ఛ, ప్రభుత్వం లో ప్రజల భాగస్వామ్యము లకు తిలోదకాలివ్వబడినవి. అధినేత, అన్ని అధికారాలను తన గుప్పెటలో ఉంచుకొని, తనను దేశాధిపతిగా ప్రకటించుకొని తనకు, తన ప్రభుత్వానికి ఎదురు చెప్పే వారినెవ్వరిని, విమర్శించే వారిని లేకుండా పాలన సాగించారు.

యుద్ధానంతరం, పశ్చిమ ఐరోపా దేశాలైన బ్రిటన్, ఫ్రాన్స్ మొదలైనవి ప్రజాస్వామ్య పరిపాలనను కొనసాగించాయి. కానీ పైన పేర్కొన్న ప్రజాస్వామ్య వ్యతిరేక పక్షాల మూలంగా ఇటలీలో ఫాసిజం అనే పేరుతో జాతీయ ప్రాతిపదికపై నూతన ఆర్థిక సిద్ధాంతం జనించింది. అదే పద్ధతిలో జర్మనీలో నాజిజం పేరుతో నూతన ఆర్థిక విధానం ఆవిర్భవించింది. ఫాసిజమ్, నాజిజంలను "ఫాసిస్టు శక్తు"లని పిలు రష్యాలో కమ్యూనిజం అనే నూతన ఆర్థిక సిద్ధాంతం అమలులోనికి వచ్చినది. ఈ విధంగా ఈ యుద్ధ

తరువాత [ఐరోపాలో ప్రజాస్వామ్యం, ఫాసిజం, (165)
కమ్యూనిజం అను (6) మూడు ~~ఆర్థిక~~ సిద్ధాంతాలు
అమలులోనికి వచ్చినవి.]

అమెరికా ప్రముఖ రాజ్యముగా : రెండవ ప్రపంచ యుద్ధం వల్ల సంభవించిన ఫలితాల్లో కొట్టవచ్చినట్లు కనబడేది ప్రపంచ రాజకీయ, సైనిక, ఆర్థిక గమనాలు యూరప్ నుంచి అ.సం.రా. మారడం. యుద్ధానికి ముందు యూరప్‌లో పలు దేశాలు మాత్రమే ఆదాయ) అన్ని రంగాల్లో ప్రధాన పాత్ర పోషించేవి. యుద్ధానంతరం ఆస్ట్రియా హంగేరి రాజ్యం అదృశ్యమైంది. విప్లవం, అంతర్యుద్ధం కారణంగా రష్యా పడిపోయినది. జర్మనీలో అరాచకం పెరిగింది. బ్రిటన్, ఫ్రాన్స్, ఇటలీలు మాత్రమే యూరప్‌లో ప్రధాన శక్తులుగా మిగిలాయి. అవి కూడా యుద్ధం వల్ల అలసి సొలసి పోయాయి. [యూరోపియేతర రాజ్యమైన అ.సం.రా, జపానుల శక్తి విపరీతంగా
(7) పెరిగింది. ముఖ్యంగా అమెరికా సం॥ రా॥ ఆర్థికంగా రంగం అన్ని రంగాల్లో విజృంభించి ప్రపంచంలో ప్రముఖ రాజ్యంగా రూపొందింది.]

[ఐరోపాలో ప్రాబల్యతలలో నూతన (8) శూన్యత ఏర్పడటం: పాత సామ్రాజ్యాలు కూలి పోవడం, చిన్న రాజ్యాల ఆవిర్భావం ఐరోపాలోని రాజ్యాల మధ్య గల ప్రాబల్య సంబంధాలలో పెను మార్పులకు దారితీసింది. యుద్ధానంతర పరిస్థితులు

మధ్య యూరప్‌లో జర్మనీ, ఆస్ట్రియా-హంగేరిలకు
గల ప్రాబల్యము, కొంతకాలము వరకు ~~ఉద్యోగా చెల్లుతున్నది.~~
నిర్మూలించబడినది. కాని ఒప్పందాలకు రూపు
దిద్దిన వారిలో లక్ష్యమేమనగా ప్రాబల్య
సంపన్నులు జర్మనీ ఎప్పటికీ కూడా బలమైన
దేశంగా ఎదగరాదని. కఠినమైన
కాని అంశాలు ఒప్పందంలో చేర్చి, భారీ
యుద్ధ పరిహారం జర్మనీపై మోపుట ద్వారా ఇది
సాధించబడింది.

9 జర్మనీ ప్రతీకార వాంఛ: వర్సైల్ సంధివల్ల జర్మనీకి
జరిగిన అవమానం జర్మనీ ప్రజలను కలచివేసింది.
అందువల్ల (జర్మనీ అవమానించబడి, శిక్షించబడినదని
జర్మనులు ఫ్రాన్స్, ఇంగ్లాండ్, అ.సం.రా. పై
తీవ్ర ద్వేషాన్ని పెంచుకున్నారు) అందువల్ల వారు
ప్రతీకారంగా రెండవ ప్రపంచ యుద్ధానికి కారకులైరి.

రెండవ ప్రపంచ యుద్ధానికి బీజం పడినదిలా:
[జర్మనులకు వర్సైల్ సంధి చేసిన అన్యాయాలే
రెండవ ప్రపంచ యుద్ధానికి విషబీజాన్ని నాటినది.
ఈ విధంగా మొదటి ప్రపంచ యుద్ధమే, రెండవ
ప్రపంచ యుద్ధానికి కారణమని చెప్పవచ్చు.]

10 నానాజాతి సమితి వైఫల్యములు: [మొదటి ప్రపంచ
యుద్ధము వల్ల జరిగిన అపార ఆస్తి నష్టం, ప్రాణ నష్టం,
భారీ విధ్వంసం, వినాశనాలు మొదలైన వాటివలన

౩౦౨

విదారక సంఘటనలు చూసి ఉడ్రో విల్సన్, లాయిడ్ జార్జ్, జనరల్ స్మట్స్ వంటి మానవతా వాదులు ఇటువంటి ఇట్టి సంఘటనలు జరుగకుండా నివారించుటకు ఒక అంతర్జాతీయ వ్యవస్థ ఉండవలెనని భావించారు. అంతేగాక అతడు ప్రతిపాదించిన 14 సూత్రాలలో ఇట్టి అంతర్జాతీయ వ్యవస్థ ఒకటి ఉండాలి అనేది కూడ ఉన్నది. అలాగే వర్సైల్స్ సంధిలో నానాజాతి సమితి స్థాపించవలెనని పట్టుబట్టి అందరిని ఒప్పించారు. అందువల్ల ప్రపంచ శాంతిని పరిరక్షించడానికి 1920లో నానాజాతి సమితి ఏర్పడింది.

రాజకీయ ఫలితాలు

1. జాతీయతా భావము
2. వలస వాదానికి దెబ్బ
3. అంతర్జాతీయ అవగాహన ↑
4. సామ్రాజ్యాలు, వంశాలు కూలిపోయాయి.
5. కమ్యూనిస్టు ప్రభుత్వ ఏర్పాటు రష్యాలో పరిణామం
6. నియంతృత్వ ప్రభుత్వాలు
7. లెనిన్ 3 సిద్ధాంతాలు
8. అమెరికా, జపాన్ ↑
9. మానవతావాదం
10. జర్మనీ ప్రతీకార వాంఛ
11. నానాజాతి సమితి

11.12.03 పారిస్ శాంతి సమావేశాలు (1919) లేదా కాంగ్రెస్ ఆఫ్ పారిస్

1918 నవంబరు 11వ తేదీన జర్మనీ యుద్ధ విరమణ పత్రంపై సంతకం చేసింది. 1919 జనవరి 18న విజేతలు సంధి షరతులు రూపొందించుటకు పారిస్‌లో సమావేశమయ్యారు. ఈ సమావేశం 1920 జనవరి 21వ తేదీ వరకు సాగినది.

పారిస్ సమావేశంలో మొత్తం 32 రాజ్యాలు పాల్గొన్నవి. ఈ రాజ్యాలన్నీ జర్మనీకి వ్యతిరేకంగా పోరాడినవి. ఓడిపోయిన జర్మనీ మరియు రాజ్యాలకు ప్రవేశం ఇవ్వలేదు. యుద్ధం మధ్యలో కమ్యూనిస్టు విప్లవంవల్ల యుద్ధవిరమణ చేసిన రష్యా కూడా పాల్గొనలేదు. కనుక దానిని విజేతల సమావేశం అని చెప్పవచ్చును.

Peace hopes and war psychology : 200 words question:

మధ్య యూరోపులో విప్లవాలు. జర్మనీ, ఆస్ట్రియా హంగేరీలలో ప్రజాస్వామ్య రిపబ్లిక్‌ల ఏర్పాటు వెంటనే జరిగిన కారణంగా ఓడిపోయిన దేశాలన్నీ ప్రజా బాహుళ్యం, శాంతి ఒప్పందాలలో విజేత రాజ్యాలు చెప్పకోదగినంత మర్యాదలో కాకున్న వెసులుబాటు కల్పిస్తాయని ఆశించింది. అ.సం.రా. అధ్యక్షుడైన ఉడ్రో విల్సన్ విజేత రాజ్యాల ఓడినరాజ్యాల దండన, ప్రజలపైనగాక నిరంకుశ ప్రభుత్వాలపైననే ఉంటుందని ప్రకటించాడు. అతని 14 అంశాలను దృష్టిలో

యూనియన్ కౌన్సిల్ ఆయుధ విరమణ పత్రం పై సంతకం
చేసింది.

అయితే విదేశీ రాష్ట్రాలలోని వాస్తవ పరిస్థితులు
కేంద్రియన రాష్ట్రాల ప్రజల అనుభవ దృష్టికి
విరుద్ధంగా ఉన్నాయి. మిత్ర రాష్ట్రాల రాజనీతిజ్ఞులు
అస్పష్టంగాను, పెక్కు రకాలుగా వివరణ ఇవ్వటానికి
వీలు కల్పిస్తున్న విల్సన్ 14 సూత్రములను మనః
పూర్వకంగా విశ్వసించలేదు. కాగా ఈ మిత్ర రాష్ట్రాలు
వాటికి విరుద్ధమైన రహస్య ఒప్పందములను
సాధ్యమైనంత మేరకు ఆచరణలో పెట్టటం చేసే
తల్లుపడి ఉన్నాయి. యుద్ధ సమయంలో, జర్మనీకి
వ్యతిరేకంగా యుద్ధ సేవల నందించినందుకు
ప్రతిఫలంగా ఆయా దేశాలకు
లబ్ధి చేకూర్చబడునని వాగ్దానములు చేసి
ఈ రహస్య ఒప్పందములు కుదుర్చుకొనబడినవి.
ఇతరవేళ ఈ రహస్య ఒప్పందముల ప్రసక్తి నుండి,
విల్సన్ 14 అంశాలకు అనుగుణంగా లేని
ఒప్పందాలు కుదుర్చుకుంటామని ప్రకటించినా,
~~విదేశీ మిత్ర రాష్ట్రాల~~ శత్రువు (జర్మనీ) పట్ల
విపరీతమైన ద్వేష భావములను రగిలించారు
మిత్ర రాష్ట్రాల ప్రజల మద్దతు పొందుటకు ప్రయత్నం.
నాలుగు సంవత్సరాలుగా సాగిన యుద్ధకాలంలో

జరిగిన రాచ గాంధ, అపార జన, ధన నష్టాలు, వినాశనము తమలను కల్పిన మిత్రరాజ్యాలలోని ముఖ్యంగా ఇంగ్లాండ్, ఫ్రాన్స్, ఇటలీ దేశాలలోని ప్రజలు మానసికంగా ఒక ఉద్విగ్న స్థితిలో ఉండి పోయారు. మిత్ర రాజ్యాలలో అధిక భాగం నుండి ప్రజలు యుద్ధము వలన. యుద్ధము సృష్టించిన భారీ వినాశనానికి జర్మనీదే బాధ్యత అని భావించారు.

మరియు 1918 మార్చిలో జర్మనీ రష్యాతో కుదుర్చుకున్న బ్రెస్ట్ లిటోవిస్క్ సంధి (దీని ద్వారా రష్యా ఎక్కువ చదరపు మైళ్ల విస్తీర్ణం గల సారవంతమైన ప్రదేశాన్ని కోల్పోయింది) ని దృష్టిలో ఉంచుకొని, ఒక వేళ పశ్చిమ సంకీర్ణము జర్మనీ గనుక 1918 వసంతంలో విజయం సాధించి ఉంటే ఇలాంటి సామ్రాజ్యవాద ధోరణి సంధినే మిత్ర రాజ్యాల పైన చూపెడిదే కాని; ఏ మాత్రం మిత్రరాజ్యాల పట్ల దయ చూపెడిది కాదని మిత్ర రాజ్యాల ప్రజలు విశ్వసించారు. అటువంటప్పుడు ఆ యుద్ధంలో ఓడిపోయిన జర్మనీ పట్ల దయ చూపాలి? అని వారు భావించి, ఉద్రిక్త వాతావరణాన్ని జర్మనీలో జరిగే వలె విప్లవం సామ్రాజ్యవాద ధోరణితో ఉండాలని ~~[illegible]~~ అనుకొన్నారు.

ఆయా దేశాలలోని ప్రజాభిప్రాయానికి లాయిడ్ జార్జి ఫ్రాన్స్ ప్రధాని క్లెమన్సో, ఇటలీకి చెందిన

ఐర్లాండ్, ఓడిన రాజ్యాలు స్వయంపాలన వలసినదని డిమాండ్ చేశారు. ఇంగ్లండులో 1918 డిసెంబరులో జరిగిన సాధారణ ఎన్నికలలో లాయిడ్ జార్జ్ ఇచ్చిన 'కైజరును ఉరితీయాలి" "జర్మనీ నష్టపరిహారం చెల్లించాలి" అనే స్లోగన్ల కారణంగానే బ్రహ్మాండమైన మెజారిటీ వచ్చింది. అమెరికా సంయుక్త రాష్ట్రములలో రిపబ్లికన్ పార్టీకి చెందిన ప్రత్యర్థులు మళ్లీ ప్రారంభించి, జర్మనీని శిక్షించిన తీరులో శాంతి సంధి ఉండవలెనుగాని, చర్చా వేదిక నుండి లభించే శాంతి సంధి లా ఉండరాదని ఉడ్రో విల్సన్‌ను హెచ్చరించారు. 1918 నవంబరులో కాంగ్రెసుకు జరిగిన ఎన్నికలలో రిపబ్లికన్ పార్టీకి మెజారిటీ వచ్చిందని ఇక్కడ గమనార్హం.

ఉడ్రో విల్సన్ 14 సూత్రాలు : అ.సం.రా. 1917 ఏప్రిల్ లో యుద్ధంలో ప్రవేశించింది. 1918 జనవరిలో ఆ దేశ అధ్యక్షుడైన ఉడ్రో విల్సన్ తన దేశ యుద్ధ లక్ష్యాలను వివరించే 14 సూత్రాలను ప్రకటించాడు. అవి.

1) రహస్య సంధులకు స్వస్తి చెప్పాలి
2) యుద్ధ కాలాల్లో కూడ అంతర్జాతీయ జలాలలో స్వేచ్ఛా నౌకాయానానికి అవకాశం ఉండాలి
3) అంతర్జాతీయ వాణిజ్యంపైగల అవరోధాలను సాధ్యమైనంత వరకు తగ్గించాలి

4) అన్యదేశాలు తమ సైన్యాలను ఉపసంహరించుకోవాలి
(తమ భద్రతకు అవసరమైనంత మేరకే ఉంచుకోవాలి)

5) వలస ప్రజల అభీష్టాన్ననుసరించి. వారి
సమస్యలను ~~[illegible]~~ నిష్పక్షపాతంగా పరిష్కరించాలి.

6) రష్యా భూభాగాన్ని ఖాళీ చేయాలి

7) బెల్జియం, ~~[illegible]~~ స్వతంత్ర రాజ్యం కావాలి

8) ఫ్రాన్సుకు విమోచనం కల్పించాలి. అల్సాస్-లారైన్
అలాగే ఫ్రాన్సుకు వదిలి వేయాలి.

9) జాతీయవాదాన్ని అనుసరించి ఇటలీ సరిహద్దులు
తిరిగి సవరించాలి

10) హంగేరీ ప్రాంత వాసులకు స్వయంపాలనా హక్కు

11) రుమేనియా, సెర్బియా, మాంటెనీగ్రోలు ఖాళీ
చేయించాలి, సెర్బియాకు సముద్ర మార్గం అవకాశం ఉండాలి

12) టర్కీ సామ్రాజ్యంలోగల టర్కీయేతరులకు
స్వయం పాలనా హక్కు, డార్డనెల్లస్ ను తెరచి ఉంచాలి

13) పోలండ్ స్వతంత్ర రాజ్యం కావాలి. దానికి
సముద్రం పైకి సురక్షితమైన మార్గం ఉండాలి

14) ప్రపంచ శాంతి భద్రతలను పరిరక్షణకు, ఒక
అంతర్జాతీయ సంస్థను ఏర్పాటు చేయాలి.

— o —